అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం 06-10-2024

సంపుటి : 10 | సంచిక : 278 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + (వెబ్‌లో సోపతి) | వెల : 8.00



కంచుకోటలో ఎదురు దెబ్బలు

అబూజ్‌మడ్‌లో కీలక నేతలు, శ్రేణులను కోల్పోతున్న మావోయిస్టులు

గత ఆరు నెలల్లో 97 మంది హతం

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ ప్రాంతం మావోయిస్టులకు కీలకమైన ప్రదేశం. దట్టమైన ఈ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు అధికం. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఛత్తీస్‌గఢ్‌లో 185 మంది మావోయిస్టులు చనిపోగా వారిలో 97 మంది అబూజ్‌మడ్‌లోనే మరణించారు. రాష్ట్రంలో అతి పెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ శుక్రవారం ఇక్కడే జరిగింది. భద్రతా దళాలతో జరిగిన ఎదురు కాల్పులలో 31 మంది మావోయిస్టులు చనిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతలో భాగంగా ఈ సంవత్సరం అబూజ్‌మడ్‌లో సుమారు యాభై ఆపరేషన్స్ నిర్వహించారు. వాటిలో తొమ్మిది భారీ ఆపరేషన్స్ ఏప్రిల్ నుండే జరిగాయి. వీటిలో 97 మంది మావోయిస్టులు హతమయ్యారు. అబూజ్‌మడ్, దాని పరిసర ప్రాంతాలలో ఈ ఏడాది నక్సల్స్ ఏరివేతకు అనేక ఆపరేషన్స్ నిర్వహించామని, వీటి కారణంగా మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బ తగిలిందని బస్తర్ రేంజ్ ఐజీ సుందరరాజ్ చెప్పారు. అబూజ్‌మడ్ కానీ, బస్తర్‌లోని ఇతర ప్రాంతాలు కానీ ఇక ఎంత మాత్రం మావోయిస్టులకు సురక్షిత ప్రదేశాలు కాకుండా చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. హింసకు స్వస్తి చెప్పి, జన జీవన స్రవంతిలో కలవడం మినహా...

13లో

అనాథలను చేయం

మూసీ నిర్వాసితులకు సీఎం రేవంత్ భరోసా



- రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడొద్దని విజ్ఞప్తి
- ప్రత్యామ్నాయం చూపుతామని హామీ
- కాలకేయ ముఠాలా అడ్డుకోవద్దంటూ ప్రతిపక్షాలకు హితవు
- ప్రభుత్వానికి తగిన సూచనలివ్వాలని విజ్ఞప్తి
- రుణమాఫీ కాని రైతులు రోడ్లు ఎక్కొద్దు
- సమస్య ఉంటే కలెక్టర్‌ను కలవాలి : గద్దం వెంకటస్వామి జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, ఎమ్మెల్సీ కోదండరామ్ తదితరులు

సోషల్ మీడియా ద్వారా వారికి అధికారం రాదు

బీఆర్ఎస్ సర్కారు గత ఐదేండ్లలో కేవలం రూ.11 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, కానీ తమ ప్రభుత్వం నెల రోజుల్లో రూ.18 వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని సీఎం రేవంత్ చెప్పారు. ఈ పథకంపై రైతులకు ఇంకా సమస్యలు ఉంటే కలెక్టర్లను కలవాలి తప్ప రోడ్లెక్కొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కొందరు రైతులను రెచ్చగొడుతున్నారనీ, సోషల్ మీడియా ద్వారా అధికారంలోకి వస్తామనే కలలుకంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రావటం కాదు, వారు జైలుకెళ్లటం ఖాయమని హెచ్చరించారు.

నవతెలంగాణ-కల్చరల్, హైదరాబాద్ బ్యూరో

'మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా. ప్రభుత్వం మిమ్మల్ని అనాథలను చేయదు, మీకు ప్రత్యామ్నాయం చూపే బాధ్యత మాదే...' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీనిచ్చారు. మూసీ రివర్‌బెడ్, బఫర్ జోన్‌లో ఉన్నవారిని ప్రభుత్వం ఆదుకుంటుందంటూ ఆయన స్పష్టం చేశారు. అందువల్ల రెచ్చగొట్టే వారి మాటలను నమ్మొద్దనీ, మూసీ సుందరీకరణ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకెళుతున్నదని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వెంకటస్వామి చిత్రపటానికి ఆయన ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించిన సభలో సీఎం మాట్లాడుతూ... హైడ్రా, మూసీ పరిరక్షణ అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. ప్రతిపక్షాలను, ముఖ్యంగా బీఆర్ఎస్, ఆ పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకుని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కొందరు తమ ఫామ్‌హౌస్‌లను కాపాడుకునేందుకు పేదల ముసుగును అడ్డం పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వారి మాటలను వినొద్దంటూ ప్రజలకు సూచించారు. అందరి మంచి కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. అందువల్ల మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదలు, ప్రజలు ఆందోళనకు గురికావొద్దని విజ్ఞప్తి చేశారు. వారిని ఆదుకునేందుకు రూ.10 వేల కోట్లు ఖర్చు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఎలా ఆదుకోవాలనే విషయమై సూచనలు ఇవ్వాలంటూ బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు కమ్యూనిస్టు నేతలను సీఎం ఈ సందర్భంగా...

6లో

మూసీ నిర్వాసితుల కోసం ప్రత్యేక కమిటీ

ఉత్తర్వులు జారీ


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ బాధితుల జీవనోపాధి కోసం 14 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి...

13లో

హైడ్రాకు చట్టబద్ధత

ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కి విస్తృతాధికారాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శనివారం ఆమోదం తెలిపారు. ఆ వెంటనే ఈ ఆర్డినెన్స్ గెజిట్ రూపంలో విడుదల అయ్యింది. దీనితో హైడ్రాకు చట్టబద్ధత లభించినట్టయ్యింది. ఈ చట్టాన్ని వచ్చే ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, ఆమోదించనుంది. అయితే ఈ ఆర్డినెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ఆమోదం కోసం పంపి చాలా రోజులు...

13లో

ఫోర్త్ సిటీ కాదు..ఫోర్ బ్రదర్స్ సిటీ

ఆ భూములను వెంటనే రైతులకివ్వాలి



- ఫార్మాసిటీ కోసం 14వేల ఎకరాల భూమి సేకరణ
- రియల్ ఎస్టేట్ కోసమే రద్దు చేశారు
- హైడ్రాతో కూల్చుడు కాదు..పేదలకు ఇండ్లు ఇవ్వండి : కేటీఆర్

నవతెలంగాణ-కందుకూరు

ఫార్మాసిటీ భూములను వెంటనే రైతులకు తిరిగి ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోర్త్ సిటీ కాదని.. నలుగురు అన్నదమ్ముల సిటీ అని విమర్శించారు. రియల్ ఎస్టేట్ దందా కోసమే ఫార్మాసిటీని రద్దు చేశారని ఆరోపించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ అధ్యక్షతన రుణమాఫీ పూర్తిగా చేయాలని డిమాండ్ చేస్తూ రైతు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు కేటీఆర్ హాజరై మాట్లాడారు. లక్ష మంది నిరుద్యోగులకు, రైతు బిడ్డలకు ఉపాధి కల్పించడం కోసం 14 వేల ఎకరాల భూమిని ఫార్మాసిటీ కోసం సేకరించినట్టు తెలిపారు. అప్పటి సీఎం కేసీఆర్ ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేద్దామని...

6లో

డ్రగ్స్ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ

భారత్‌కు వ్యతిరేకులతో హస్తం దోస్తీ

కాంగ్రెస్‌పై మోడీ ఆరోపణలు



ముంబయి: డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ప్రధాని మోడీ విమర్శించారు. ఇటీవల ఢిల్లీలో రూ.వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో ఓ కాంగ్రెస్ నేత ప్రమేయం ఉన్నట్టు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం మహారాష్ట్రలోని వాసింలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ...

13లో



హర్యానా హస్తందే

కాశ్మీర్‌లో కాంగ్రెస్-ఎన్‌సీకే మెజారిటీ స్థానాలు

బీజేపీకి భంగపాటే : ఎగ్జిట్ పోల్స్ అంచనా

న్యూఢిల్లీ : హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతున్న బీజేపీకి ఆశాభంగం తప్పేలా లేదు. శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు సూచిస్తున్నాయి. దశాబ్ద కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని అన్ని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు తేల్చి చెప్పాయి. ఇక జమ్మూకాశ్మీర్‌లో కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి అత్యధిక స్థానాలు లభిస్తాయని మెజారిటీ సర్వేలు అంచనా వేసినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన ఆధిక్యత రాకపోవచ్చు. మొత్తంగా చూస్తే ఈ రెండు రాష్ట్రాలలో బీజేపీకి శృంగభంగం తప్పదని సర్వేలన్నీ స్పష్టం చేశాయి. దేశంలో బీజేపీ ప్రాభవం నానాటికీ మసకబారుతోందని ఈ ఎగ్జిట్ పోల్స్ చాటిచెబుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

హర్యానాలో...

ఎన్డీటీవీ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం 90...

13లో

హర్యానా — సీట్లు -90 | టార్గెట్-46

పార్టీ	బీజేపీ	కాంగ్రెస్	జేజేపీ+	ఐఎన్ఎల్డీ+	ఆప్	ఇతరులు
దైనిక్ భాస్కర్	19-29	44-54	0-1	1-5	0-1	4-9
ధ్రువ్ రీసెర్చ్	22-32	50-64	0	0	0	2-8
ఇండియా టుడే-సీ-ఓటర్	20-28	50-58	0-2	0	0	10-14
జిస్ట్-టిఫ్ రీసెర్చ్	29-37	45-53	0	0-2	0	4-6
ఎన్డీటీవీ పోల్ ఆఫ్ పోల్స్	27	54	1	2	0	6

జమ్మూ-కాశ్మీర్ — సీట్లు -90 | టార్గెట్-46

పార్టీ	బీజేపీ	కాంగ్రెస్-ఎన్సీ	పీడీపీ	ఇతరులు
యాక్సిస్ మై ఇండియా	24-34	35-45	4-6	8-23
దైనిక్ భాస్కర్	20-25	35-40	4-7	12-18
గులిస్తాన్ న్యూస్	28-30	31-36	5-7	10-17
ఇండియా టుడే-సీ-ఓటర్	27-32	40-48	6-12	6-11
ఎన్డీటీవీ పోల్ ఆఫ్ పోల్స్	27	41	7	15

హర్యానా దంగల్ పూర్తి

6లో.. అసెంబ్లీ ఎన్నికల్లో 65 శాతం ఓటింగ్

యమునానగర్‌లో పోలింగ్ అత్యధికం : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పంకజ్ అగర్వాల్ వెల్లడి

ఇప్పుడు తలవంచి నమస్కరిస్తే లాభమేంటి?

ప్రధానిపై రాహుల్ విమర్శలు

ముంబయి: బీజేపీ ప్రభుత్వం ప్రజలను భయపెట్టడంతో పాటు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మహారాష్ట్ర లోని కొల్హాపూర్‌లో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

సింధుదుర్గ్ జిల్లాలోని రాజ్‌కోట్ కోటలో 35 అడుగుల శివాజీ విగ్రహం కుప్పకూలిన ఘటనను ఉద్దేశిస్తూ.. బీజేపీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "ప్రజలను భయపెడుతూ, రాజ్యాంగాన్ని, ఆయా సంస్థలను నాశనం...

13లో



రాహుల్ గాంధీకి సమన్లు


3లో..

'సావర్కర్' పరువు నష్టం కేసులో 23న రండి : పూణే ప్రత్యేక కోర్టు

ప్రభుత్వాన్ని విమర్శిస్తే క్రిమినల్ కేసులా ?

ఇలాంటి చర్యలు భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తాయి : సుప్రీంకోర్టు

- రాజ్యాంగం మీడియా హక్కులను పరిరక్షిస్తోందని స్పష్టీకరణ
- యోగి సర్కారుకు ఎదురు దెబ్బ



న్యూఢిల్లీ : ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వార్తలు, కథనాలు రాశారన్న సాకుతో పాత్రికేయులపై క్రిమినల్ కేసులు నమోదు చేయరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలాంటి చర్య భావ ప్రకటనా స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కును ఉల్లంఘించడమే అవుతుందని తెలిపింది. పాత్రికేయుడు అభిషేక్ ఉపాధ్యాయకు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బలవంతపు చర్యపై స్టే విధిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఉత్తరప్రదేశ్‌లో అధికారుల నియామకంలో కుల సమీకరణలు పాటిస్తున్నారంటూ అభిషేక్ ఉపాధ్యాయ రాసిన వ్యాసంపై యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం...

5లో

మేం సహనం కోల్పోయాం..ఇదే చివరి ఛాన్స్

నవంబర్ 19లోగా చర్యలు తీసుకోవాలి

లేదంటే కోర్టు ధిక్కార నేరం కింద నోటీసులిస్తాం

వలసకార్మికులకు రేషన్ కార్డుల జారీలో జాప్యం తగదు : సుప్రీంకోర్టు

3లో..

సామాన్యులపై చార్జీల భారం వద్దు

విద్యుత్ సంస్థల ప్రతిపాదనలు తిరస్కరించండి

టీజీఈఆర్సీ సలహామండలి సమావేశంలో విద్యుత్‌రంగ నిపుణులు ఎమ్ వేణుగోపాలరావు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) ఎదుట రాష్ట్ర విద్యుత్‌సంస్థలు చేసిన ప్రతిపాదనలను తిరస్కరించాలని సీనియర్ జర్నలిస్ట్, సెంటర్ ఫర్ పవర్ స్టడీస్ కన్వీనర్ ఎమ్ వేణుగోపాలరావు చెప్పారు. టీజీజెన్‌కో ట్రూఅప్ చార్జీలు, టీజీట్రాన్స్‌కో లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్-ఎల్‌డీసీ) మల్టీ ఇయర్ టారిఫ్ చార్జీలు (ఎమ్‌వైటీ), టీజీఎస్ డిస్కంల వీలింగ్ చార్జీల ప్రతిపాదనలను సకాలంలో ఈఆర్సీకి సమర్పించలేదన్నారు. వీటిపై ఆయా విద్యుత్ సంస్థలకు జరిమానాలు విధించినా, అవి చివరికి విద్యుత్ వినియోగదారులపైనే పడతాయి తప్ప, ప్రయోజనాలు ఏమీ లేవన్నారు. శనివారంనాడిక్కడి విద్యుత్ నియంత్రణ్ భవన్‌లో టీజీఈఆర్సీ ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థల 8వ సలహామండలి సమావేశం చైర్మెన్ టీ శ్రీరంగారావు అధ్యక్షతన జరిగింది. దీనిలో డిస్కంలు, జెన్‌కో, ట్రాన్స్‌కో, సెస్ సంస్థలు ఇచ్చిన పలు ప్రతిపాదనల స్వీకరణపై సభ్యుల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలు ఏడు నెలలు ఆలస్యంగా రూ.1,200 కోట్ల వసూళ్ల కోరుతూ ప్రతిపాదనలు ఫైల్ చేశాయనీ, వాటిపై ఇప్పుడు ఈఆర్సీ ఆర్డరు ఇచ్చినా కేవలం ఐదు నెలలు మాత్రమే అవి అమల్లో ఉంటాయని గుర్తుచేశారు. త్వరలో కొత్త కమిషన్ బాధ్యతలు స్వీకరిస్తుందనీ, అప్పుడు దానిపై నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని సూచించారు. దీనిపై కమిషన్ చైర్మెన్ డిస్కంల సీఎమ్‌డీల అభిప్రాయాలు కోరగా, వారు మౌనం వహించారు. విద్యుత్ సంస్థలు సకాలంలో ఈఆర్సీకి ప్రతిపాదనలు ఇవ్వకుంటే, సుమోటోగా స్వీకరించాలని గతంలోనే చెప్పామనీ, కానీ దాన్ని ఈఆర్సీ అమలు చేయట్లేదన్నారు. టీజీజెన్‌కో ఐదేండ్ల ఎమ్‌వైటీలో 37వేల మిలియన్ యూనిట్లు మిగులు చూపారనీ, దీనవల్ల థర్మల్ కేంద్రాలు బ్యాకింగ్‌డౌన్ చేసి, ఫిక్స్‌డ్ చార్జీలు చెల్లించాల్సి వస్తుందని వివరించారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధి వినోద్‌కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించి వీలింగ్ చార్జీలు, క్రాస్ సబ్సిడీలు ఓపెన్ యాక్సెస్ వినియోగదారులకు భారంగా మారాయని చెప్పారు. సలహామండలి సభ్యులు దొంతి నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల్లో మరణిస్తున్న వ్యక్తులు, పశువులకు ఇస్తున్న నష్టపరిహారాన్ని పెంచాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉత్తర, దక్షిణ ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) సీఎమ్‌డీలు వరుణ్‌రెడ్డి, ముషారఫ్ ఫారూఖీలు తాము ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను స్వీకరించాలని కమిషన్‌ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మెన్ శ్రీరంగారావు మాట్లాడుతూ ప్రతిపాదనలు ఆలస్యంగా ఫైల్ చేసినందుకు ఆయా విద్యుత్ సంస్థలకు జరిమానాలు విధించామని తెలిపారు. సుమోటోగా కేసుల్ని స్వీకరించేందుకు అవసరమైన సమాచారం ఈఆర్సీ వద్ద లేనందున ఆ నిర్ణయాలను సత్వరం తీసుకోలేకపోతున్నామని చెప్పారు. వినియోగదారులపై అధికభారాలు పడకుండా, విద్యుత్ సంస్థలు ఆర్థికంగా నష్టపోకుండా చట్ట ప్రకారం నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. సమావేశంలో కమిషన్ (టెక్నికల్) సభ్యులు ఎమ్‌డీ మనోహరరావు, కమిషన్ (ఫైనాన్స్) సభ్యులు బండారు కృష్ణయ్యతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యే కావాలి

అర్జెంటైనాలో వేలాదిమంది ఆందోళనకారుల ప్రదర్శన



బ్యూనస్ ఎయిర్స్ : ప్రభుత్వ విద్యను సమర్థిస్తూ వేలాదిమంది ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చారు. రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో అతిపెద్ద ప్రదర్శన జరిగింది. ప్రభుత్వ విశ్వవిద్యాలయ విద్యను రద్దు చేయాలని జేవియర్ మిలీ నయా ఉదారవాద ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విడనాడాలని వారు డిమాండ్ చేశారు. నేషనల్ కాంగ్రెస్ వరకు సాగిన ఈ ప్రదర్శనలో పలు రాజకీయ పార్టీల నేతలు, సామాజిక ఉద్యమకారులు, యూనియన్లు, మానవ హక్కుల సంఘాల నేతలు విద్యార్థులు, ప్రొఫెసర్లు, గ్రాడ్యుయేట్లు, యూనివర్శిటీ సిబ్బందితో చేతులు...

13లో

ఆన్‌లైన్ బెట్టింగ్‌తో అప్పులపాలు

కొడుకుతో సహా..ఉరేసుకొని తల్లిదండ్రుల ఆత్మహత్య

13లో..



9న డీఎస్సీ అభ్యర్థులకు నియామకపత్రాలు

- ఎల్బీస్టేడియంలో ఇచ్చేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు
- జిల్లాల్లో ముగిసిన ధ్రువపత్రాల పరిశీలన
- 95 శాతం మంది హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ)కి తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థులకు జిల్లాల్లో ధ్రువపత్రాల పరిశీలన శనివారంతో ముగిసింది. 1:3 నిష్పత్తి చొప్పున జిల్లాల వారీగా కేటగిరీల వారీగా మెరిట్ జాబితాను విద్యాశాఖ విడుదల చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నుంచి అన్ని జిల్లాల్లో ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభమైంది. జిల్లా స్థాయిలో అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. అన్ని జిల్లాల్లో సుమారు 93 నుంచి 95 శాతం వరకు అభ్యర్థులు హాజరైనట్టు విద్యాశాఖ అధికారులు చెప్తున్నారు.

ఈనెల తొమ్మిదిన డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలను అందజేస్తారు. ఇందుకు సంబంధించి విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించింది. గతనెల 30న డీఎస్సీ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు.

రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మొత్తం 25,924 మంది అభ్యర్థులను దరఖాస్తుల పరిశీలనకు ఆహ్వానించగా, వారిలో 24,466 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. 1,458 మంది గైర్హాజరు అయ్యారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 1,530 మందిని ఆహ్వానిస్తే, వారిలో 1,525 మంది వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. అత్యధిక గైర్హాజరు హైదరాబాద్ జిల్లాలో జరిగింది. ఇక్కడ 1,537 మందిని వెరిఫికేషన్ కోసం ఆహ్వానించగా, వారిలో 1,355 మంది మాత్రమే హాజరయ్యారు. 182 మంది గైర్హాజరు అయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ప్రధానికి లేదు : మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ప్రధాని నరేంద్ర మోడీకి లేదని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఒక ప్రకటనలో విమర్శించారు. నల్ల చట్టాలు తెచ్చి అన్నదాతకు నరకం చూపిన బీజేపీ ప్రభుత్వం, ఢిల్లీ వీధుల్లో 700 మంది రైతుల మరణానికి కారణమైందని ఆరోపించారు. కిసాన్ సమ్మాన్ నిధితో పాటు 60 ఏండ్లు దాటిన వారికి పెన్షన్ పెంపు తదితర హామీలు ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రైతు సంక్షేమాన్ని పట్టించుకోని బీజేపీ, వారిపై పెట్రోల్, డీజిల్ ధరల భారం మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు.

అన్నదాతను దగా చేసిన మోడీ, మహారాష్ట్ర ఎన్నికల కోసం తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏకకాలంలో 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిన చరిత్ర తమదని గుర్తు చేశారు. కాంగ్రెస్‌ను విమర్శించడం మానుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని సూచించారు.

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగం : మంత్రి సీతక్క

- సచివాలయంలో ఘనంగా వేడుకలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయం ప్రాంగణంలో సచివాలయ ఉద్యోగులు నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మంటేనే చెరువులతో ముడిపడి ఉన్న బంధమని చెప్పారు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా పూర్వీకులిచ్చిన సంప్రదాయాన్ని భవిషత్ తరాలకు అందించాలని సూచించారు.

ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా పువ్వులను, చెరువులను పూజించే పండుగ బతుకమ్మని అన్నారు. పూర్వం చెరువులపై మన జీవితాలు ఆధారపడి ఉండేవని గుర్తు చేశారు. పసుపులో యాంటీబైటిక్ ఉండటం మూలంగా చెరువులు శుద్ధి అవుతాయని చెప్పారు. ఈ వేడుకల్లో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుంచి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులంతా ఒకే చోట చేరి ఆటపాటలతో అలరించారు. దాండియా, బతుకమ్మ ఆడుతూ సంబురాలు జరుపుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మోసాలు

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మోసాలు, ఎగవేతలు, అబద్ధాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా, రూ. రెండు లక్షల రుణమాఫీ హామీని ఎగబెట్టారని తెలిపారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలని చెప్పి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. పెన్షన్ దారులను, మాదిగలను కాంగ్రెస్ వంచించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు అమలు చేస్తారా? చేయరా? చెప్పాలని నిలదీశారు. దామాషా ప్రకారం వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జూనియర్ అసిస్టెంట్‌లకు పదోన్నతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)134 ద్వారా 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్-3 ఈవోలుగా పదోన్నతి లభించింది. శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ వారికి ఆ పత్రాలను అందచేశారు. ప్రజాప్రభుత్వంలో దసరా పండుగ సంతోషాన్ని కలిగించిందని ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, అడిషనల్ కమిషనర్ జ్యోతి, దేవాదాయ శాఖ దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతిపై చర్చలు

- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రం నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతిపై ఆ దేశంతో చర్చలు జరుపుతున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని పౌర సరఫరాల భవన్ నుంచి ఫిలిప్పీన్స్ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి రోజేర్స్‌తో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాణ్యతా పరమైన కారణాల వల్ల గత కొన్నేండ్లుగా భారత్ నుంచి ఫిలిప్పీన్స్ బియ్యం దిగుమతి చేసుకోవడం లేదనే విషయం ప్రస్తావనకు వచ్చిందని మంత్రి అన్నారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు గణనీయంగా పెరగడంతో పాటు నాణ్యత మెరుగుపడినందున బియ్యం ఎగుమతిపై చర్చలు జరిపినట్టు చెప్పారు. త్వరలో ఈ ఎగుమతిపై ఒప్పందం కుదిరే అవకాశముందని తెలిపారు.

సీఎం సహాయనిధికి రూ.50 లక్షల విరాళం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షల విరాళాన్ని ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ అందజేసింది. శనివారం హైదరాబాద్.జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని కంపెనీ ప్రతినిధులు అల్లూరి శ్రీనివాస్, పరుచూరి మురళీ కృష్ణ, రామారావు, ఎం.చంద్రారెడ్డి కలిసి చెక్‌ను అందజేశారు. వారిని సీఎం అభినందించారు.

మహిళలకు సమాన హోదా కావాలని సమానత్వ బతుకమ్మ

- అడుగడుగునా వివక్షకు గురవుతున్న స్త్రీలు : తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్‌కే) రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు
- హైదరాబాద్ ఎస్వీకే ఎదుట సంబురాలు



నవతెలంగాణ - ముషీరాబాద్

సమాజంలో మహిళలకు సమాన హోదా కావాలని సమానత్వ బతుకమ్మ నిర్వహిస్తున్నామని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్‌కే) రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు తెలిపారు. టీపీఎస్‌కే ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఎదుట శనివారం 'సమానత్వ బతుకమ్మ సంబురాలు' ఘనంగా జరిగాయి. ఈ సంబురాల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో స్త్రీలు అడుగడుగునా వివక్షకు గురవుతున్నారని తెలిపారు. ప్రతిరోజూ సుమారుగా 77 మంది స్త్రీలపై లైంగికదాడులు జరుగుతున్నాయన్నారు. షెడ్యూల్డ్ కులాలు-తెగలపై జరుగుతున్న కేసుల్లో 1989 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని పలు సెక్షన్లు జత చేయాలనే పట్టింపే లేకుండా పోతున్నదని ఆరోపించారు. నిమ్న కులాలు, జాతుల వారిని దొంగతనాలు కారణం చూపి పోలీసులు కూడా వేధిస్తున్నారని, అది తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో మరణాల దాకా పోవడం మనం చూస్తున్నామన్నారు. బాలికలపై జరుగుతున్న లైంగికదాడులను నిరోధించడానికి పోక్సో చట్టం ద్వారా 1,023 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పర్చి త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్లో 597 మాత్రమే పనిచేస్తున్నాయని, ఆన్‌లైన్ ఇన్వెస్టిగేషన్, ట్రాకింగ్ సిస్టమ్, ఫోరెన్సిక్ లాబరేటరీ, పాన్ ఇండియా హెల్ప్ లైన్, బాధితులకు వసతి గృహాలు, 33 శాతం మహిళా పోలీసుల నియామకం ఇలా ఏ ఒక్కటీ ఆచరణ రూపం తీసుకోలేదని తెలిపారు. నిర్భయ ఫండ్స్‌లో కేవలం 39శాతం నిధులే ఖర్చు చేశారన్నారు. స్త్రీలపై నేరాల పెరుగుదలలో మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాలు, బూతు మీడియా, సులభ పద్ధతుల్లో కొందరికే సమకూరుతున్న సంపద, క్లబ్బులు, పబ్బులు అన్నీ పాత్ర వహిస్తున్నాయన్నారు. ప్రపంచంలోనే దేశ ప్రతిష్టను పెంచిన మల్లయోధులైన వారు సైతం లైంగిక వేధింపులకు అతీతం కాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ముంచెత్తుతున్న వరదల్లో లైంగికదాడికి గురవుతున్న స్త్రీల కన్నీళ్లు కలిసి పారుతున్న సమయంలో, ప్రకృతిని, స్త్రీలను కాపాడుకునే లక్ష్యంగా సాగుతున్న ఈ ఉద్యమంలో యావత్ తెలంగాణ సమాజం భాగం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షులు కె.సుజావతి, నాయకులు జోసిలా, రజిత, లక్ష్మి, బ్రహ్మణి, ప్రేమక్క, ఝాన్సీ, న్యూయెక్రసర్ విద్యార్థులు, బాలోత్సవం పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం జెన్‌కోకే ఇవ్వాలి

- సింగరేణితో జాయింట్ వెంచర్ వద్దు : విద్యుత్‌సౌధలో టీజీపీఈజేఏసీ నిరసన



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రామగుండం థర్మల్ స్టేషన్ (ఆర్టీఎస్-1x800 మెగావాట్లు) నిర్మాణ పనుల్ని జెన్‌కోకే అప్పగించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి (టీజీపీఈజేఏసీ) డిమాండ్ చేసింది. సింగరేణి కాలరీస్‌లో కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతం ఉన్నదనీ, అందువల్ల ఆ సంస్థతో జాయింట్ వెంచర్ అంటే ప్రయివేటీకరణను ప్రోత్సహించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. శనివారంనాడిక్కడి విద్యుత్ సౌధలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు భోజన విరామసమయంలో ఆర్టీపీఎస్‌ను జెన్‌కోకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన ఆందోళన నిర్వహించారు. జేఏసీ చైర్మెన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్‌రావు, కో కన్వీనర్ బీసీ రెడ్డి, వైస్‌చైర్మెన్లు వజీర్, మేడి రమేష్, సదానందం, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాత రామగుండం థర్మల్ స్టేషన్ కొత్త యూనిట్ నిర్మాణాన్ని జెన్‌కో ద్వారానే నిర్మించాలని కోరారు. సింగరేణితో జాయింట్ వెంచర్‌ను ఒప్పుకోబోమని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు కావలసిన ఈక్విటీ జన్‌కో దగ్గర ఉన్నదనీ, గడచిన మూడేండ్లుగా సంస్థ లాభాల్లో ఉన్నదని తెలిపారు. 2020-2021 ఆర్థిక సంవత్సరంలో రూ. 168 కోట్లు, 2021-22లో రూ.394.46 కోట్లు, 2022-23లో రూ. 472.94 కోట్లు లాభాలు ఆర్జించిందని వివరించారు. ప్రభుత్వం ఉద్యోగుల మనోభావాలను గౌరవించి, ప్రభుత్వ రంగ సంస్థ బలోపేతానికి సహకరించాలని కోరారు. ఇప్పటికే పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నామనీ, ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి భవిష్యత్ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు వెంకట్ నారాయణరెడ్డి, బాలకృష్ణ, నగేష్, శ్రీనివాస్, ఈశ్వర్‌గౌడ్, నెహ్రూ, సురేష్ కుమార్, విద్యాసాగర్, పీవీ రావు, కిశోర్‌కుమార్, ధనలక్ష్మి, ఉమా మహాలక్ష్మి, స్వప్న, సంధ్య, మౌనిక, సుధా తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులకు తమిళనాడు, కేరళ కళ్లెం

- జస్టిస్ చంద్రు ప్రశంసలు



కోచి : లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ భారీ మెజారిటీ సాధించకుండా కేరళ, తమిళనాడు ప్రజలు అడ్డుకోగలిగారంటూ మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి కె చంద్రు ప్రశంసలు కురిపించారు. ఈ ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు కళ్లెం వేసినందుకు ఇరు రాష్ట్రాల ప్రజలను అభినందితీరాలని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో వచ్చిన తీర్పు కారణంగా టిడిపి, జెడియుతో సహా సంకీర్ణ భాగస్వాముల మద్దతుతో మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సివచ్చిందన్నారు. ఫోరం ఫర్ జెండర్ ఈక్వాలిటీ అమాంగ్ ముస్లిమ్స్ శనివారం నిర్వహించిన సమానత్వ సదస్సులో జస్టిస్ చంద్రు మాట్లాడారు. రాజ్యాంగంలో పేర్కొన్నట్లుగా చట్టమనేది స్త్రీ, పురుషులకు ఒకేలా వుండాలన్నారు. 2029 తర్వాతనే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేస్తామని కేంద్రం తీసుకున్న వైఖరిని చంద్రు విమర్శించారు. చట్టాన్ని రూపొందించిన తర్వాత నిర్వహించిన మొదటి జనాభా లెక్కల నుండి తీసుకున్న గణాంకాల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపట్టిన తర్వాత అమలు చేస్తామనడాన్ని విమర్శించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందేందుకే ప్రధాని దీన్ని పక్కకు నెట్టివేశారని అర్థమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేత అనీ రాజా తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform that we are not collecting any amount against the MSME Zed Facilitator recruitment. We are getting to know that some people are collecting amount against the job offer for which management is not responsible.

Sourcing Experts Pvt Ltd.
Secunderabad, Telangana
Sd/- G.S.V.R Murthy
Authorized Signature

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

SAREES

మా వద్ద కంచి, అరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణ పేట్ అన్ని రకముల పట్టు చీరలు, బెనారస్, కలకత్తా, సూరత్, ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. మియాపూర్, జర్విన్ కాలనీ, హైదరాబాద్. Ph: 7396099834

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "నవతెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంకి అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
చీఫ్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్, ఎల్.బి.నగర్ జోన్
షార్ట్ టెండర్ నోటీసు ప్రకటన

నెం. 07/CTO/LBNZ/GHMC/2024-25, తేది : 04.10.2024

పనిపేరు : ఎల్‌బి నగర్ జోన్, జిహెచ్ఎంసి యొక్క వివిధ సర్కిళ్లలో సం॥ 2024-25కొరకు దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేయుటకు మరియు వాహనాలు & యంత్రాలతో సహా మ్యాన్‌పవర్ ఉపయోగించుటకు క్రేన్‌లు (మొబైల్ & స్టాటిక్) నియామకం మొత్తం రూ.లక్షలలో : 12.70 బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/సమయం తేది & సమయం : బొసిలోడ్ ప్రారంభ తేది & ముగింపు తేది : 07/10/2024 సా.03.00 గం. 10/10/2024 సా.03.00 గం. అధికారి పేరు & చిరునామా, ఫోన్ నెం. సిటిఓ, ఎల్‌బినగర్, జిహెచ్ఎంసి జోనల్ ఆఫీసు, గడ్డిఅన్నారం, హైదరాబాద్, 7995009122, తదుపరి వివరాలను @ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎస్ఇ(ఎం) & సిటిఓ
ఎల్.బి.నగర్ జోన్,జిహెచ్ఎంసి.

DIPR R.O.No.5001-PP/CL/ADVT/1/2024-25, Dt: 05.10.2024

గౌరవనీయ VIII అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో-
ఆర్థిక నేరాల కొరకు ప్రత్యేక న్యాయమూర్తి, హైదరాబాద్
సి సి నెం. 01 ఆఫ్ 2023

టు
1. శ్రీ అందె శ్రీనివాసులు, తండ్రి శ్రీ శంకరయ్య అందె
ఆర్ఎస్‌పి ఎయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్
వయసు : సుమారు 43 ఏళ్లు, వృత్తి : వ్యాపారం
నివాసం : 42-386, ఫ్లాట్ నెం. 209, శ్రీ వెంకటశివ టవర్, రాఘసగర్, హౌసింగ్ కాలనీ, మౌలాలీ, సికింద్రాబాద్-500040, తెలంగాణ. నిందితుడు నెం.1
2. శ్రీ రాజీవ్ వర్మ, తండ్రి : శ్రీ మదన్‌లాల్ వర్మ
ఆర్ఎస్‌పి ఎయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్
వయసు : సుమారు 54 ఏళ్లు, వృత్తి : వ్యాపారం, నివాసం : బ్లాక్ నెం. ఎబి-36, ఫ్లాట్ నెం. 208, సంస్కృతి టౌన్‌షిప్, ఘట్‌కేసర్, పోచారం, రంగారెడ్డి-500088, తెలంగాణ (లేదా) నివాసం : ఇ.నెం.1-1-258/159, శ్రీనివాస్‌నగర్ కాలనీ, ఎ.ఎస్.రావు నగర్, సికింద్రాబాద్-500062, తెలంగాణ. నిందితుడు నెం. 2

ఎక్కడైతే మీ హాజరీ తప్పనిసరి.. కంపెనీల చట్టం, 2013, సెక్షన్ 120-బి, ఐపిసితో చదవదగిన సెక్షన్లు 447,448 మరియు 452 క్రింద ఫైల్ చేయబడిన ఫిర్యాదు/ఛార్జ్‌కు సమాధానమివ్వడానికి, గౌరవనీయ VIII అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, హైదరాబాద్ ఎదుట 28, అక్టోబర్ 2024న మీరు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉన్నది. విఫలం కారాదదు.

యొక్క ఆదేశం ద్వారా
VIII అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి -
ఆర్థిక నేరాల కొరకు ప్రత్యేక న్యాయమూర్తి, హైదరాబాద్

తేది : 05.10.2024,
ప్రదేశం : హైదరాబాద్

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్లు ఎం/ఎస్.ఎస్‌జిఎస్ఎల్, ఇన్‌ఫ్రా ఎల్ఎల్‌పి, దాని యొక్క రిజిస్టర్డ్ ఆఫీసు: ప్లాట్ నెం.8, సర్వే నెం.74, ధనలక్ష్మి సొసైటీ, ఈస్ట్ మారేడ్‌పల్లి, హైదరాబాద్, సికింద్రాబాద్, తెలంగాణ వద్ద ఉన్నది. ఎం.నెం. 8-2-603, విస్తీర్ణం: 2985 చ.గజాలు, రోడ్ నెం. 10 వద్ద ఉన్నది, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ మరియు సరిహద్దులు:- ఉత్తరం : జివెల్ అపార్ట్‌మెంట్స్, దక్షిణం : ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్స్, తూర్పు: రోడ్ మరియు శ్రీ నవీన్ గోయెల్ మరియు శ్రీమతి. అర్చనా గోయెల్‌కు చెందిన ఎం.నెం.8-2-603 కలిగిన ఆస్తి యొక్క భాగం. పడమర: ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్స్., ఆస్తి యొక్క భాగాన్ని, ఎం/ఎస్. నవీన్‌కుమార్ గోయెల్ హెచ్‌యుఎఫ్, దానియొక్క ప్రాతినిధ్యం వహించునది :- కర్తా శ్రీ నవీన్‌కుమార్ గోయెల్, తండ్రి : శ్రీ కమలా ప్రసాద్ గోయెల్, అభివృద్ధిపై, రాబర్ట్ అరబిందో పాల్, తండ్రి : కీ.శే. డబ్ల్యు.డి.పాల్ కు చెందినది. నుండి పొందుటకు ఉద్దేశించారు.

చెప్పబడిన ఆస్తి విషయంలో ఏదైనా ఆసక్తి లేదా హక్కు లేదా అక్కడ ఏదైనా భాగం.. అమ్మకం, గిఫ్ట్, లీజు, వారసత్వం, మార్టిగేజ్, ఛార్జ్, తాత్కాలిక హక్కు, ట్రస్ట్, స్వాధీనతా సౌలభ్యం, అటాచ్‌మెంట్ లేదా ఇతరత్రా మార్గంలో క్లెయిమ్‌లున్న అందరూ, దానిని క్రింద సంతకం చేసినవారికి, మద్దతునిచ్చే అన్ని పత్రాలతో, ఈ తేదీ నుంచి 15(పదిహేను) రోజుల్లోగా తెలియజేయాలి, విఫలమైనచో లావాదేవీ పూర్తి చేయబడును, ఏదైనా అటువంటి క్లెయిమ్‌ను పరిగణనలోకి తీసుకోకుండా, మరియు అదే విషయంలో ఏదైనా పరిశీలనలోకి తీసుకోబడదు.

సం/-
ఎం/ఎస్. పురుషోత్తమ్‌లాల్.
అడ్వొకేట్స్ & అసోసియేట్స్,
104, ఎల్‌బికె (లక్ష్మీ బాలకృష్ణ) నివాస్,
ఇ.నెం. 3-4-758, బర్కత్‌పుర, హైదరాబాద్, తెలంగాణ,
(ఎం) 9246349717.

బహిరంగ ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మనహళ్లి హొసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఎ తేది
1.	లాబ్ మార్కెటింగ్, ప్రతినిధియైన దీని యజమాని అక్షత్ ఓజా, శైలేంద్ర శర్మ & కీర్తి శర్మ/ నెం.3-4-336, బాగ్ లింగంపల్లి, బర్కత్‌పురా, హైదరాబాద్-500027/ 630505500797.	మునిసిపల్ నెం.21-7-317 & 318 కలిగిన ఆవరణ, మిట్టి-కా-షేర్, చర్మమాన్, హైదరాబాద్‌లోని జవ్హారిలాల్ రెసిడెన్సీలోని 2వ అంతస్తులోగల 48.0చ.గ.ల విడదీయలేని స్థల భాగంతోసహా ఉమ్మడి ఏరియా మరియు రెండు కార్ పార్కింగ్‌తోకలిపి 1827 చ.అ.ల విస్తీర్ణపు రెండవ అంతస్తులోని నెం.21-7-317, 318/201 కలిగిన రెండవ అంతస్తులోని నార్త్‌ఈస్ట్ పోర్షన్ అనగా ఫ్లాట్ నెం.201 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: (1827చ.గ.ల విస్తీర్ణంలో ఏరియా) సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు మరియు కారిడార్, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: ఉమ్మడి దారి మరియు పొరుగువారి ఆస్తి.	September 09,2024 Rs. 69,81,603.00/-	07/07/2024
2.	పాలరపు ప్రవీణ్ కుమార్, ప్రతినిధులైన దీని డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్ పాలరపు & పాలరపు పద్మ ప్రియ/ 2వ అంతస్తు, ఎస్ఆర్టీ 213, ప్రవీణ్ ఛాంబర్స్, జవహర్‌నగర్, ఆర్టీసి × రోడ్, సికింద్రాబాద్-500020/ 194205001308.	తెలంగాణ రాష్ట్రంలో ఇండస్ట్రియల్ హౌసింగ్ కాలనీ, జవహర్‌నగర్, చిక్కడ్‌పల్లి, హైదరాబాద్ లోగల మున్సిపల్ నెం.1-1-364/76/4 కలిగిన 214.28 చ.గ.ల విస్తీర్ణపు స్థలంలోని ఎస్ఆర్‌టి నెం.213 కలిగిన ఇంటి ఆస్తి మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా (214.28చ.గ.ల విస్తీర్ణపు ఏరియా. సరిహద్దులు: ఉత్తరం: ఎస్ఆర్‌టి నెం.212, దక్షిణం: ఎస్ఆర్టీ నెం.14, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: రోడ్డు.	September 12,2024 Rs. 57,56,275.66/-	02/07/2024

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: అక్టోబర్ 5, 2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ప్రకటన

Rc.No: 3083/ART/CST/TSACS/2023-24

దరఖాస్తులు తేదీ: 07-10-2024 నుండి 16-10-2024 వరకు

1 ఒక రీసెర్చ్ ఫెలో క్లినికల్ ఉద్యోగం : 1 ప్రాధాన్యత అర్హత : MD మెడిసిన్ లేదా ఇతర క్లినికల్ డిసిప్లిన్ / కమ్యూనిటీ మెడిసిన్ / మైక్రో బయాలజీ / MBBS తో Ph.D (ప్రత్యామ్నాయంగా : MBBS తో పాటుగా డిప్లొమా మెడికల్ స్పెషలిటీస్, పబ్లిక్ హెల్త్ లేదా HIV ఫెలో షిప్ ప్రోగ్రాం లో 3 సంవత్సరముల అనుభవం) లేదా MBBS
2 వయో పరిమితి : 70 సం॥ వరకు 3. పురుషులు / స్త్రీలు
4 . శాలరీ నెలకు రూ॥ 72,000 /- కన్సాలిడేటెడ్ చెల్లింపు మాత్రమే.
పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించ బడును మరియు వాటి ఫలితాలు తర్వాత తెలియచేయబడును.
PLHIV కమ్యూనిటీ కొరకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ ఉద్యోగాలు పూర్తిగా నెలవారీ కన్సాలిడేటెడ్ చెల్లింపుతో కాంట్రాక్టుల్ ప్రాతిపదిక పై ఉంటుంది.

Address : COE, OP Block, 1st Floor, Room No.50, Gandhi Hospital, Secunderabad

సం/- మెడికల్ సూపరింటెండెంట్ , గాంధీ హాస్పిటల్,సికింద్రాబాద్

ప్రకటన

Rc.No: 3083/ART/CST/TSACS/2023-24

దరఖాస్తులు తేదీ 07-10-2024 నుండి 16-10-2024 వరకు

1. స్టాఫ్ నర్స్ (1 Post): i) అర్హత B.Sc (నర్సింగ్ తో అనుభవం) కంప్యూటర్ లో M.S ఆఫీస్ మరియు ఇంటర్నెట్ నైపుణ్యం కలిగి ఉండాలి. లేదా అందుబాటులో లేకుంటే GNMని నియమించవచ్చు అతను / ఆమె తప్పనిసరిగా రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్‌లో నమోదు చేయబడి ఉండాలి మరియు కంప్యూటర్ అక్షరాస్యత కలిగి ఉండాలి.M S ఆఫీస్, ఇంటర్నెట్ మరియు ఎల్క్ట్రానిక్ మెయిల్ వినియోగంపై కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి.
ii) వయో పరిమితి : 18 నుండి 44 సం॥లు 4) పురుషులు / స్త్రీలు 5) శాలరీ నెలకు రూ॥ 21,000/- కన్సాలిడేటెడ్ చెల్లింపు మాత్రమే.
2. డేటా మేనేజర్ (1 Post) : i) ఏదైనా గ్రాడ్యుయేట్ (ముఖ్యంగా కంప్యూటర్/ మ్యాథమ్యాటిక్స్/ స్టాటిస్టిక్స్ / బిజినెస్ మేనేజ్మెంట్ / అడ్మినిస్ట్రేషన్ లేదా సంబంధిత సబ్జెక్ట్ లో చదివి ఉండాలి)
ii) కంప్యూటర్ MS ఆఫీస్, ఇంటర్నెట్ వినియోగం మరియు ఎలక్ట్రానిక్ మెయిల్‌పై నైపుణ్యం కలిగిన పరిజ్ఞానంతో డేటా మేనేజ్‌మెంట్‌లో శిక్షణ,అనుభవం మరియు health related software సంబంధించిన పరిజ్ఞానం ఉన్న అభ్యర్థికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది
iii) వయో పరిమితి : 18 నుండి 44 సం॥లు iv) పురుషులు / స్త్రీలు v) శాలరీ నెలకు రూ॥ 21,000/- కన్సాలిడేటెడ్ చెల్లింపు మాత్రమే.
పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించబడును మరియు ఫలితాల గురించి తర్వాత తెలియచేయబడును. PLHIV కమ్యూనిటీ కొరకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ ఉద్యోగాలు పూర్తిగా నెలవారీ కన్సాలిడేటెడ్ చెల్లింపుతో కాంట్రాక్చువల్ ప్రాతిపదికపై ఉంటుంది.

Address : ART Centre, OP Block, 1st Floor, Room No.50, Gandhi Hospital, Secunderabad

సం/- మెడికల్ సూపరింటెండెంట్ , గాంధీ హాస్పిటల్,సికింద్రాబాద్

నవభారత్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
1-19-72/12/101, ప్లాట్ నెం.12, బృందావన్ కాలనీ, డా.ఎ.ఎస్.రావు నగర్, హైదరాబాద్ - 500 062. ఫోన్: 9440670956, 9290574004
e-mail: navabharatbank@yahoo.co.in e mail: navbharatbank@gmail.com

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (SARFAESI చట్టం)

క్రింది సంతకందారులు నవభారత్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, SARFAESI చట్టం క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8& 9తో చదవగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను ఒప్పందం ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో తిరిగిచెల్లించమని రుణగ్రహీతలు, తాకట్టుదారులు/ హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసు (డిఎన్) జారీచేయడమైనది. రుణగ్రహీతలు, తాకట్టుదారులు/ హామీదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు, తాకట్టుదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్8& 9తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనం/ లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనది. ప్రధానంగా రుణగ్రహీతలు, తాకట్టుదారులు/ హామీదారులను మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏదేని లావాదేవీలను జరపదలచిన వారు నవభారత్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ వారికి బాకీ మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీని మరియు ఇతర చార్జీలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

1) రుణగ్రహీత 1: శ్రీ.గోగినేని సదా శివరావు తండ్రి జి పాండురంగారావు, ఫ్లాట్ నెం.24, ఈసి ఎక్స్‌టెన్షన్, కుషాయిగూడ, హైదరాబాద్-500062 మరియు శ్రీ.గోగినేని సదా శివ రావు తండ్రి జి.పాండురంగా రావు, ఫ్లాట్ నెం.707, కోరల్ బ్లాక్, హై హెరామ్ జ్యువెల్ అపార్ట్‌మెంట్స్, ప్లాటినం ఇ, మదీనాగూడ, హైదరాబాద్- 500 050. రుణగ్రహీత 2) : శ్రీమతి గోగినేని భవాని, భర్త జి. సదాశివ రావు, ఫ్లాట్ నెం.24, ఈసిఎక్స్‌టెన్షన్, కుషాయిగూడ, హైదరాబాద్-500062 మరియు శ్రీమతి గోగినేని భవాని, భర్త జి. సదాశివ రావు, ఫ్లాట్ నెం.707, కోరల్ బ్లాక్, హై హెరామ్ జ్యువెల్ అపార్ట్‌మెంట్స్, ప్లాటినం ఇ, మదీనాగూడ, హైదరాబాద్ -500050, మరియు తనఖాదారు: శ్రీ జి.శివ రామ కృష్ణ తండ్రి జి.పాండురంగారావు, డోర్ నెం.21-75, కాకాని నగర్, నేవల్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ (ఎన్ఏడి), విశాఖపట్నం -530 009., లోన్ నెం.100205000124, లిమిట్ రూ.30,00,000.00 మరియు లోన్ నెం.100205000123, లిమిట్ రూ.35,00,000.00. సరాసరి బకాయి మొత్తం: 30.09.2024 నాటికి రూ. 10,55,61,045.00.

తనఖాపెట్టిన ఆస్తి 1: ఎల్లపువానిపాలెం గ్రామం (హెచ్/ఓ. గోపాలపట్నం), ఎల్లపువానిపాలెం పంచాయితీ, విశాఖపట్నం ఉప-జిల్లాలోని సొసైటీ కాలనీ ఇపుడు "భగత్‌సింగ్ నగర్"గా పిలుస్తున్నారు సర్వే నెం.115, 118, 119, 120, 121, 123, 136 మరియు 138లోని వుడా ఎల్.పి.నెం.34/89 యొక్క ఆమోదిత లేఅవుట్ లోని 267 చ.గ.లు, 323.24 చ.మీ.ల విస్తీర్ణపు ఫ్లాట్ 18 సైటు మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.19, దక్షిణం: 40"రోడ్, తూర్పు: ఫ్లాట్ నెం.27, పడమర: 33" రోడ్డు. ఆస్తి జి.శివ రామకృష్ణ పేరున కలదు. డిమాండ్ నోటీసు 19.06.2024న జారీచేయబడినది, 04.10.2024న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడింది. తనఖాపెట్టిన ఆస్తి 2: గుర్రమ్మపాలెం గ్రామం, పెందుర్తి మండలం, గోపాలపట్నం ఎస్.ఆర్.ఓ. లిమిట్స్, విశాఖపట్నం జిల్లాలోని (వుడా ఆమోదించిన లేఅవుట్ సర్వే నెం.లు93/పి, 94/పి, 95/పి, 96/పి, 97/పి& 101/పి ప్రకారం) సర్వే నెం.లు 93/1,94/2, 2A,2 B,2C,3,4A,4C, 4F,5,6,7 ,8,9,10,10E ,11B &C,11A,D,E,F,12,13, 14D, [illegible]

ప్రదేశం: హైదరాబాద్
తేది: 04-10-2024

జి.వి.సుబ్రహ్మణ్యం
అధీకృత అధికారి

గాజా నుంచి ఢాకా వరకూ..

భారతీయులకు అరకొరగానే ప్రపంచ వార్తలు | పొరుగు దేశాల్లో సైతం కరస్పాండెంట్లు లేని మీడియా సంస్థలు

న్యూస్ ఏజెన్సీల వార్తలు, కథనాలే దిక్కు



న్యూఢిల్లీ : గతేడాది అక్టోబర్ 7న గాజాపై ఇజ్రాయిల్ యుద్ధం ప్రారంభించింది. అది నేటికీ కొనసాగుతోంది. దానికి ముందు ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి చేసింది. ఈ ఏడాది కాలంలో ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి అభం శుభం ఎరుగని చిన్నారులు సహా వేలాది మంది పాలస్తీనా ప్రజలు బలయ్యారు. గాజాలోని అనేక ప్రాంతాలు శిథిలాలను తలపిస్తున్నాయి. ఎక్కడ చూసినా శ్మశాన వాతావరణమే కన్పిస్తోంది. మరోవైపు హమాస్ వద్ద ఉన్న ఇజ్రాయిల్ బందీలు నేటికీ నిర్బంధంలోనే కాలం గడుపుతున్నారు.

స్థానిక పాత్రికేయుల సమాచారమే ఆధారం

వివిధ పత్రికలు, వార్తా ఛానల్స్ ద్వారా ప్రపంచం యుద్ధ వార్తలను తెలుసుకుంటోంది. యుద్ధానికి కేంద్ర స్థానంగా ఉన్న గాజాలో ఇతర ప్రాంతాలకు చెందిన పాత్రికేయులకు ప్రవేశం లేదు. స్థానిక జర్నలిస్టులు పంపే వార్తలతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. వాటిపై కూడా సవాలక్ష ఆంక్షలు. స్థానిక పాత్రికేయుల వార్తలు, కథనాలు సామాజిక మాధ్యమాల్లో కన్పిస్తున్నాయి. అక్కడ జరుగుతున్న విధ్వంసానికి సంబంధించిన వాస్తవ సమాచారం వాటిలోనే లభిస్తోంది. అయితే పలువురు పాత్రికేయులు ఇజ్రాయిల్ సైనికుల కిరాతక చర్యలకు ప్రాణాలు కోల్పోయారు. విధి నిర్వహణలో లేని జర్నలిస్టులను కూడా సైనికులు వెంటాడి చంపేశారు.

పశ్చిమ దేశాల మీడియా నుంచే...

ఈ ఘర్షణలపై గతేడాది అక్టోబర్ నుంచి పశ్చిమ దేశాల మీడియా వార్తలు, విశ్లేషణలు అందిస్తోంది. గాజాలో జరుగుతున్న విధ్వంసాన్ని కళ్లకు కట్టినట్టు చూపుతోంది. న్యూయార్క్ టైమ్స్ వంటి పత్రికలకు ఆ విధ్వంసాన్ని వర్ణించేందుకు మాటలు కూడా రావడం లేదు. ప్రజల ఆవాసాలపై ఇజ్రాయిల్ జరుపుతున్న బాంబు దాడులతో పిల్లలు సహా అనేక మంది చనిపోతున్నారని మీడియా సంస్థలు చెబుతున్నాయి. మృతుల సంఖ్యను అవి బయటపెట్టడం లేదు. మరి ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణపై భారతీయులు ఏమనుకుంటున్నారు? అక్కడ జరుగుతున్నది వారు ఎలా అర్థం చేసుకుంటున్నారు? మన దేశానికి చెందిన పాత్రికేయులు ఆ ప్రాంతం నుంచి వార్తలు, కథనాలు అందించి ఉంటే ఎలా ఉండేది?

విదేశాల నుంచి అందని సమాచారం

ఒకప్పుడు అనేక జాతీయ వార్తా పత్రికలకు ఈ దేశాలన్నింటిలో కరస్పాండెంట్లు ఉండే వారు. అయితే అది ఎంతో కాలం సాగలేదు. కేవలం 'ది హిందూ' పత్రిక మాత్రమే పొరుగు దేశాల వార్తల కోసం కరస్పాండెంట్లను పంపుతోంది. బంగ్లాదేశ్‌కు చెందిన సీనియర్ పాత్రికేయుడు హరూన్ హబీబ్ కొన్ని దశాబ్దాల పాటు ఢాకా నుంచి 'ది హిందూ'కు వార్తలు పంపారు. ఆయన పంపే వార్తలపై అనేక మంది ఆధారపడే వారు. అవి నిక్కచ్చిగా, నిష్పక్షపాతంగా ఉండేవి. అయితే కొన్నేండ్ల నుంచి ఆయన వార్తలు, కథనాలు పంపడం లేదు. అప్పటి నుంచి ఆ దేశంలో జరుగుతున్న అల్లకల్లోల పరిణామాల సమాచారం అందించేందుకు ది హిందూకు కానీ, ఇతర పత్రికలకు కానీ ఢాకాలో పూర్తి స్థాయి కరస్పాండెంట్ లేరు.

శ్రీలంకలో కూడా ది హిందూ పత్రికకు కరస్పాండెంట్ ఉన్నారు. నేడు కొలంబోలో కరస్పాండెంట్‌ను కలిగి ఉన్న ఏకైక పత్రిక ది హిందూయే. ఆ దేశంలో జరుగుతున్న పరిణామాలను ఆ పత్రిక ఎప్పటికప్పుడు పాఠకులకు అందిస్తోంది. పాకిస్తాన్‌లో కూడా కొన్ని దశాబ్దాల పాటు ది హిందూకు కరస్పాండెంట్ ఉన్నారు. అయితే 2014లో ఆయనను, పీటీఐ పాత్రికేయుడిని దేశం విడిచి వెళ్లాల్సిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం కోరింది. అప్పటి నుంచి ఆ దేశంలో భారతీయ జర్నలిస్టులు ఎవరూ లేరు. పీటీఐ వార్తా సంస్థకు మాత్రం స్థానిక పాత్రికేయుడు వార్తలు, కథనాలు పంపుతున్నారు. భారతీయులకు ఎక్కువ సంబంధాలు ఉన్న నేపాల్‌లో సైతం ఏ వార్తా పత్రికకు పూర్తిస్థాయి కరస్పాండెంట్ లేరు. ఈ నేపథ్యంలో పొరుగు దేశాల్లో జరుగుతున్న పరిణామాలపై మనకు సమగ్ర సమాచారం అందడం లేదు. వార్తా సంస్థలు అందించే అరకొర సమాచారంపైనే ఆధారపడాల్సి వస్తోంది. పొరుగు దేశమైన చైనాలో సైతం భారతీయ పాత్రికేయులెవ్వరూ లేరు. పశ్చిమాసియాలోనూ అదే పరిస్థితి.

భారతీయ మీడియా సంస్థల అనాసక్తత

భారతీయ పత్రికల్లో ప్రపంచ వార్తలకు ఎంతో కొంత స్థానం లభిస్తోంది. అయితే అక్కడ మనకు కన్పించే వార్తలు, కథనాలు రాయిటర్స్ వంటి న్యూస్ ఏజెన్సీలు లేదా పశ్చిమ దేశాల వార్తా పత్రికల విభాగాలు అందించేవే. ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణ కారణంగా భారతీయులకు వచ్చిన ప్రమాదమేమీ లేదన్న అభిప్రాయం ఉంది. అందుకే మన దేశంలోని మీడియా సంస్థలు డబ్బు ఖర్చు చేసి అక్కడికి పాత్రికేయులను పంపడం లేదు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ది న్యూస్ మినిట్, న్యూస్‌లాండ్రీ అనే రెండు చిన్న స్వతంత్ర డిజిటల్ వేదికలు సీనియర్ టీవీ పాత్రికేయుడు శ్రీనివాసన్ జైన్‌ను అక్కడికి పంపాయి. ప్రపంచంలో ఎక్కడో ఓ మూల జరిగే ఘర్షణపై భారతీయులకు ఆసక్తి ఎందుకు ఉంటుందని ప్రధాన స్రవంతి వార్తా సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. కానీ మన పొరుగునే ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్, నేపాల్‌లో జరుగుతున్న పరిణామాల సంగతేమిటి?

రాహుల్ గాంధీకి సమన్లు

'సావర్కర్' పరువు నష్టం కేసులో 23న హాజరుకావాలి.

పూణే ప్రత్యేక కోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ : హిందూత్వ నాయకుడు సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సమన్లు జారీ అయ్యాయి. పూణేలోని ప్రత్యేక న్యాయస్థానం రాహుల్‌కు ఈ సమన్లను పంపింది. హిందూత్వ సిద్ధాంతానికి వ్యతిరేకంగా అభ్యంతరకర మైన వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆరోపిస్తూ రాహుల్‌కు వ్యతిరేకంగా సత్యకి సావర్కర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

తమ ఎదుట ఈనెల 23న హాజరు కావాలంటూ న్యాయస్థానం రాహుల్‌ను ఆదేశించింది. ఈ విషయంలో సత్యకి సావర్కర్ గతేడాది రాహుల్‌పై పూణే కోర్టులో ఫిర్యాదు కూడా చేశారు. గతనెల, ఈ కేసు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (ఎఫ్ఎంఎఫ్‌సీ) కోర్టు నుంచి ఎంపీలు, ఎమ్మె ల్యేల ప్రత్యేక కోర్టుకు బదిలీ అయింది. రాహుల్ గాంధీకి ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసిందని సత్యకి సావర్కర్ తరఫు న్యాయవాది సంగ్రాం కోల్హాట్కర్ తెలిపారు. ఐపీసీలోని సెక్షన్ 500 కింద ఆయన శిక్షార్హమైన అభియోగానికి సమాధానమివ్వటానికి ఆయన హాజరు తప్పనిసరి అని చెప్పారు. రాహుల్ ఈనెల 23న కోర్టు ముందు హాజరు కావాల్సినవసరం ఉన్నదని అన్నారు.

పెరుగుతున్న కాలుష్య నగరాల సంఖ్య

• భారత్‌లో గతనెలలో 220కి చేరిన వైనం • ఆగస్టులో వీటి సంఖ్య 177



డబ్ల్యూహెచ్ఓ కాలుష్య ప్రమాణాలను మించుతున్న రక్కసి

న్యూఢిల్లీ : భారత్‌లో కాలుష్య నగరాల సంఖ్య పెరిగిపోతున్నది. రోజువారీ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రమాణాలను మించిన నగరాల సంఖ్య గతనెలలో 220కి పెరిగింది. అంతక ముందు నెల (ఆగస్టు)లో ఈ సంఖ్య 177గా ఉన్నది. హర్యానా, యూపీ, రాజస్థాన్‌లలో మార్పుల కారణంగా ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబర్ నెల 'మంచి' నుంచి 'సంతృప్తికరం' కేటగిరికి చేరింది. గతనెలలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఏరియా (సీఆర్ఈఏ) విశ్లేషణ ప్రకారం.. 201 భారత నగరాలు పీఎం2.5 ఏక్యూఐ స్కేల్‌పై 'మంచి' (0-30 మైక్రోగ్రామ్ పర్ క్యూబిక్ మీటర్) కేటగిరిలో ఉన్నాయి. 59 నగరాలు 'సంతృప్తికరం' (31-60), నాలుగు నగరాలు 'మధ్యస్తం' (61-90)గా ఉన్నాయి. భారత్‌కు చెందిన నేషనల్ ఆంబియంట్ ఏయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ (ఎన్ఏఏక్యూఎస్) వార్షిక సగటు పరిమితులను పీఎం2.5 వద్ద 40 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్‌గా, పీఎం10 వద్ద 60 మైక్రోగ్రామ్ పర్ క్యూబిక్ మీటర్‌గా నిర్ణయిం చింది. డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాల ప్రకారం పీఎం2.5 వద్ద 5 మైక్రోగ్రామ్ పర్ క్యూబిక్ మీటర్‌గా, పీఎం10 వద్ద 15 మైక్రోగ్రామ్ పర్ క్యూబిక్ మీటర్‌గా నిర్ణయించటం గమనార్హం. అసోం, మేఘాలయలోని బైర్నిహట్ భారత్‌లోని అత్యంత కాలుష్య నగరంగా ఉన్నది. నెలలో సగటున పీఎం2.5కి 73 మైక్రోగ్రామ్ పర్ క్యూబిక్ మీటర్‌గా ఇక్కడ నమోదవుతున్నది.

దసరాలోపు పెండింగ్ వేతనాలను చెల్లించండి

పీఎంహెచ్ కార్మికుల సమస్యలపై తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పోస్ట్‌మెట్రిక్ హాస్టల్స్ (పీఎంహెచ్)లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు గత 19 నెలల నుంచి వేతనాలను చెల్లించడం లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరాలోపు వారి వేతనాలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 2022 అక్టోబర్ వరకు నెలకు రూ.12 వేల చొప్పున వేతనం చెల్లించారని పేర్కొన్నారు. కానీ 2017 సంవత్సరంలో 527 జీవో తెచ్చి క్యాటరింగ్ విధానాన్ని అమలు చేసి వారి వేతనంలో రూ.2,800 తగ్గించారని వివరించారు. గతంలో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కూడా తొలగించారని తెలిపారు. వేతనాలు, సౌకర్యాలను పెంచి కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వాటిని తగ్గించడం, తొలగించడం సరైందికాదని పేర్కొన్నారు. కాబట్టి కార్మికులకు నష్టం కలిగిస్తున్న 527 జీవోను రద్దు చేసి, పాత జీవో 60ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 12న దసరా పండుగ ఉన్నందున మానవతా దృక్పథంతో పెండింగ్ వేతనాలను మొత్తం వెంటనే చెల్లించాలనీ, పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.



సెబీ చీఫ్‌కు సమన్లు


23న హాజరు కావాలని మాధబి బచ్ సహా ప్రభుత్వ శాఖల అధికారులకు నోటీసులు

హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో పీఏసీ నిర్ణయం

న్యూఢిల్లీ : హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణల నేపథ్యంలో చెలరేగిన వివాదంపై ఈ నెల 24న తన ఎదుట హాజరు కావాలని సెబీ అధిపతి మాధబి పురి బచ్‌ను పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) ఆదేశించింది. ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ శాఖల అధికారులు కూడా హాజరు కావాలంటూ సమన్లు జారీ చేసింది. పీఏసీకి ప్రస్తుతం కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నేతృత్వం వహిస్తున్నారు. అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ఇందులో సభ్యులు. దర్యాప్తు సంస్థ పనితీరుకు సంబంధించిన ఆధారాలను నమోదు చేసే నిమిత్తం తన ఎదుట హాజరు కావాల్సిందిగా వీరికి పీఏసీ సమన్లు జారీ చేసిందని అధికార వర్గాలు తెలిపాయి. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై కూడా పీఏసీ సభ్యులు ఈ సందర్భంగా ప్రశ్నలు సంధిస్తారు. అదానీ గ్రూప్ కంపెనీలకు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయడంలో సెబీ నిష్పాక్షిక పనితీరును వీరు ప్రశ్నిస్తారని తెలుస్తోంది. బచ్ దంపతులపై హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై పార్లమెంటరీ కమిటీ చేత విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే తమపై వచ్చిన ఆరోపణలను బచ్, ఆమె భర్త ఓ సంయుక్త ప్రకటనలో తోసిపుచ్చారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను అదానీ గ్రూప్ కూడా ఖండించింది. బచ్‌ను విచారణకు పిలవాలని పీఏసీలోని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టగా బీజేపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

దద్దరిల్లిన అబూజ్‌మాడ్ అడవులు

- నెందుర్- తులతులి దండకారణ్యంలో..
- పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎన్‌కౌంటర్
- 31 మంది మావోయిస్టులు మృతి
- రూ.25 లక్షల రివార్డు గల నీతి అలియాస్ ఊర్మిళ హతం
- మృతదేహాలను గుర్తించి, తరలించిన పోలీసులు
- 1500 మంది జవాన్లు.. 2 రోజుల అపరేషన్..



నవతెలంగాణ-చర్ల

కాకుల దూరని కారడవి.. చీమ చిటుక్కుమన్న అలజడి అయ్యే అబూజ్‌మాడ్ దండకారణ్యం దద్దరిల్లింది. పోలీసులు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మంది మహిళా మావోయిస్టులతో సహా 31 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు నారాయణపూర్, దంతేవాడ ఎస్పీలు ప్రభాత్ కుమార్, గౌరవరాయులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో డీకేఎస్‌జెడ్‌సీ, డీవీసీ, పీఎల్‌జీఏ కంపెనీ నం. 6కి చెందిన అనేక కేడర్‌లతో సహా 18 మంది పురుషులు, 13 మంది మహిళలు.. సాయుధ యూనిఫామ్ ధరించిన మావోయిస్టుల మృతదేహాలను శనివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరేకాక, పెద్ద సంఖ్యలో మావోయిస్టులు గాయపడి ఉంటారని పోలీసులు తెలుపుతున్నారు. మృతిచెందిన డీకేఎస్‌జెడ్‌పీ ఈస్ట్ బస్తర్ ఇన్‌చార్జి నీతి అలియాస్ ఊర్మిళపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇలా మృతిచెందిన వారిలో 16మందిపై కలిపి 1.36 కోట్ల రివార్డు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో గాయపడిన సైనికుడు రాయ్‌పూర్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి నిలకడగా ఉంది. మిగతా సైనికులందరూ సురక్షితంగా ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

మావోయిస్టులకు చెందిన ఈస్ట్ బస్తర్ డివిజన్, పీఎల్‌జీఏ కంపెనీ 6, ఇంద్రావతి ఏరియా కమిటీ, ప్లాటూన్ 16 దళాలు గవాడి, థుల్‌థులి, నెందూరు; రెంగవయా గ్రామాల్లో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం మేరకు దంతెవాడ డీఆర్‌జీ, నారాయణపూర్ డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ ఉమ్మడి బృందం 3వ తేదీన మావోయిస్టులపై సెర్చ్ ఆపరేషన్‌కు వెళ్లారు. భారీ వర్షాల సమయంలో పొంగిపొర్లుతున్న నది కాలువలు, చెరువులు కొండలను దాటుకుంటూ మావోయిస్టుల కంటపడకుండా వారు ఉండే ప్రదేశాలకు వెళ్లడానికి పక్కా వ్యూహంతో వెళ్లారు. దండకారణ్యంలో మావోయిస్టులు ఉన్నారన్న దాన్ని నిర్ధారించుకొని శుక్రవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో నేందుర్ - తులతులి అడవిలో భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన కాల్పులు ప్రారంభమయ్యాయి. రాత్రి వరకు కాల్పులు కొనసాగాయి.

కాగా, శుక్రవారమే 28 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా, శనివారం మరో 3 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, మృతిచెందిన మావోయిస్టులను పీపుల్ లిబరేషన్ ఆర్మీకి చెందిన వారిగా గుర్తించినట్టు తెలిపారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్‌సాస్, ఎల్ఎంజీతో పాటు మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు చెప్పారు. దంతెవాడ పోలీస్ సూపరింటెండెంట్ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ.. మృతిచెందిన మావోయిస్టుల్లో 16మందిపై 1.30 కోట్ల రివార్డులున్నట్టు పోలీసులు తెలిపారు. మరో 15 మంది మావోయిస్టులను గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. తూర్పు బస్తర్ డివిజన్ ప్రాంతంలో దట్టమైన అడవులు క్లిష్ట భౌగోళిక పరిస్థితుల్లో నివసిస్తున్న స్థానికులను మావోయిస్టు భావజాలం నుండి రక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. మావోయిస్టులు వారి భావజాలాన్ని విడనాడి, లొంగిపోయి సమాజ స్రవంతిలో చేరాలని విజ్ఞప్తి చేశారు.



ఎలక్టోరల్ బాండ్ల తీర్పుపై రివ్యూ పిటిషన్ తిరస్కరణ

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

2024 ఫిబ్రవరి 15న కొట్టివేసిన ఎలక్టోరల్ బాండ్లపై తీర్పును సవాలు చేస్తూ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. న్యాయవాది మాథ్యూస్ జె నెదుంపర దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ జె.బి. పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. ఫిబ్రవరి 15న ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీం కోర్టు ఏకగ్రీవంగా రద్దు చేసింది. 2019 ఏప్రిల్ 12 నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నుంచి బేరర్ బాండ్లు కొనుగోలు చేసిన తరువాత ఎలక్టోరల్ బాండ్ల దాతలు అజ్ఞాతంగా రాజకీయ పార్టీకి నిధులు పంపడానికి అనుమతించింది. అయితే దీన్ని సవాల్ చేస్తూ సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో పాటు పలువురు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన సుప్రీంకోర్టు, రాజ్యాంగ ధర్మాసనానికి రిఫర్ చేసింది. ఈ ధర్మాసనం సుదీర్ఘంగా విచారించిన తరువాత 2024 ఫిబ్రవరి 15న తీర్పు ఇచ్చింది. ఎలక్టోరల్ బాండ్ల పథకం సమాచార హక్కును ఉల్లంఘించిందని, తద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం స్వేచ్ఛగా మాట్లాడే, భావవ్యక్తీకరణ హక్కును దెబ్బతీస్తుందని కోర్టు పేర్కొంది. రాజకీయ పార్టీలకు విరాళాలు గోప్యంగా ఇవ్వడానికి అనుమతించడంతో పారదర్శకత లోపిస్తుందని స్పష్టం చేసింది. ఈ పథకాన్ని రద్దు చేస్తున్నట్టు తీర్పులో పేర్కొంది. అనంతరం తీర్పుపై సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలైంది. ఈ రివ్యూ పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది.

బెంగాల్‌లో బాలికపై హత్యాచారం

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో తొమ్మిదేండ్ల బాలికపై లైంగిక దాడి చేసి, హత్య చేసిన ఘటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. హత్యాచార ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు శనివారం ఉదయం పోలీస్ ఔట్‌పోస్టుకు నిప్పు పెట్టారు. ఈ దారుణ సంఘటనపై స్థానిక పోలీసులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బాలిక కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారు అందించిన సమాచారం ప్రకారం... శుక్రవారం మధ్యాహ్నం బాలిక కోచింగ్ కేంద్రానికి వెళ్లింది. ఆమె ఎంతకూ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెదకడం ప్రారంభించారు. ఆమె జాడలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించారు. అయితే మరో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సిందిగా పోలీసులు వారికి సలహా ఇచ్చారు. కాగా, బాలిక మృతదేహం శుక్రవారం రాత్రి ఓ చెరువులో లభ్యమైంది.

మేం సహనం కోల్పోయాం.. ఇదే చివరి ఛాన్స్

నవంబర్ 19లోగా చర్యలు తీసుకోవాలి | లేదంటే కోర్టు ధిక్కార నేరం కింద నోటీసులిస్తాం

వలస కార్మికులకు రేషన్ కార్డుల జారీలో జాప్యం తగదు : సుప్రీంకోర్టు

ఇదేనా కేంద్రం సీరియస్ నెస్?

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు వాటి జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై అత్యున్నత న్యాయ స్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళన కరమని, ఈ విషయంలో తాము సహనం కోల్పోయామని, ఇదే చివరి అవకాశమని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం అర్హులైన వలస కార్మికులకు రేషన్ కార్డుల మంజూరులో జాప్యాన్ని తీవ్రంగా పరిగణిం చింది. నవంబర్ 19 లోగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత (యూటీ) ప్రభుత్వాలకు తుది అవకాశం ఇచ్చింది. చర్యలు లేని పక్షంలో కోర్టు ధిక్కార నేరం కింద డీఫాల్ట్ రాష్ట్రాల కార్యదర్శులకు సమన్లు పంపుతామని ధర్మాసనం హెచ్చరించింది.

ఇదేనా కేంద్రం సీరియస్ నెస్?

కేంద్ర ప్రభుత్వం తరపు అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపిస్తూ "రాష్ట్రాలు స్పందించాలి. కట్టుబడి ఉండాలి. ఇది డైనమిక్ ప్రక్రియ" అని అన్నారు. అంత్యోదయ అన్న యోజన (సమాజంలోని నిరుపేద వర్గాలకు రేషన్ పంపిణీ పథకం) కింద ప్రాధాన్యత కలిగిన ప్రతీ ఇంటికి ఒక రేషన్ కార్డు మాత్రమే జారీ చేయబడు తుందని తెలిపారు.

అర్హులైన వలస కార్మికులకు రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని ప్రభుత్వాలను హెచ్చరించామని ఐశ్వర్య భాటి పేర్కొన్నారు. దీనికి జస్టిస్ అమానుల్లా "ఇదేనా యూనియన్ సీరియస్‌నెస్? ఇదేనా నిరుపేదల గురించి ఆలోచించడం. వారికి ముఖ్యం కాదు గనుకనే క్యాబినెట్ సెక్రటరీ సమావేశాలు నిర్వహించడం లేదా?" అని వ్యాఖ్యానించారు. ఈ కేసు తదుపరి విచారణలోగా చర్యలు తీసుకోవాలని ధర్మాసనం సూచించింది. రెండు నెలల్లోగా ఇందుకు సంబంధించిన కసరత్తును పూర్తి చేయాలని ఆదేశించింది. సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది



ప్రశాంత్ భూషణ్, సామాజిక కార్యకర్తలు అంజలి భరద్వాజ్, అమృతా జోహ్రీలు ఈ కేసులో వలస కార్మికుల తరఫున వాదించారు. కరోనా సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు 2020 మే 26న దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశిస్తూ తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తిగా చేశాయని గుర్తుచేసింది.

ఎదుటి మనిషికి చెప్పేటందుకే...

సమధర్మ పాటింపే నేటి కాల ధర్మము. అందరినీ సమంగా చూడాలనేదే అందరూ పాటించాల్సిన ధర్మం. శాశ్వతమైన నీతులు, ధర్మాలు, ఆచరణలు ఉండవు. కాలాన్ని బట్టి ఆచారాలు, నీతులు మారతాయి. అట్లాంటిది, తిరిగి వెనక్కి వెళతామని ఎవరు చెప్పినా అది వాస్తవం కాదని అర్థం చేసుకావాలి. ఎదుటి వాళ్లకు చెప్పటానికే అన్ని విషయాలూ ఉన్నాయని సద్గురులు నిరూపించారు. ఆ అపర సనాతన ధర్మాలూ నిరూపిస్తున్నాయి. వినేవాళ్లంగా మనమంతా అప్రమత్తంగా ఉండాలి మరి!



సంపాదకీయం

నీతులు, ధర్మాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఏదైనా సరే ఇతరులకు చెప్పటానికి, బోధించటానికి ఉంటాయి. తాము ఆచరించటం ప్రారంభించగానే చాలా కష్టంగా మారతాయి. అందుకే మన సినీ కవి ఏనాడో చెప్పాడు 'ఎదుటి మనిషికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయి' అని. మనకో ఉటంకింపూ ఉంది. హరిదాసుగారు, వారి కథా సందర్భంగా ఉల్లి తినడం వల్ల కలిగే అనర్థాలను ఏకరువు పెట్టి దానిని విసర్జించాలని చెప్పాడట. ఇంటికి వెళ్ళి భోజనం చేస్తున్నపుడు భార్య ఉల్లి లేకుండా చేసిన పాకాన్నీ వడ్డిస్తే, ఇదేమిటీ? అని ప్రశ్నించి, ఓసి పిచ్చిదానా! ఉల్లి గురించి ప్రేక్షకులకు చెప్పానే కానీ, నాకు వద్దన్నానా? అని తిట్టి పారేశాడని చెప్పుకుంటాం మనం. అంటే చెప్పడానికి ఎన్నయినా చెబుతాం. అవన్నీ మన కోసం కాదని అర్థం. ఇప్పుడు నాయకుల మాటలు, బాబాలు, ప్రవచనకారులు మాట్లాడుతున్న మాటలు, బోధనలు విన్నపుడు హరిదాసుగారు గుర్తుకు రాక మానదు. మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేక పోవడం అనేది మనల్ని పట్టి పీడిస్తున్న పెద్ద జాడ్యం. విన్న వన్నీ చాలా బాగా అనిపిస్తాయి. చెబుతున్న వాళ్ల గొప్పవాళ్లుగా కీర్తించబడతారు. కానీ అసలు ఆచరణకు వచ్చే సరికి చేతులెత్తేస్తారు. ఇదీ మన బోధకుల వరుస. ఒకసారి మహాత్మాగాంధీ గారిని వారి అనుచరులు ఇలా దీన్ని ఆచరించటం సాధ్యమవుతుందా? అని అడిగారట. అప్పుడు గాంధీ ఏమన్నాడంటే, నేను పది రోజుల తర్వాత చెబుతానని చెప్పి తాను ఆ పదిరోజులు ఆచరించి సాధ్యమేనని తెలుసుకుని అడిగిన వారికి చెప్పాడని ప్రతీతి. ఇప్పుడలా ఎవరున్నారు! మాటలు కోటలు దాటుతాయి. చేతలు గడపలు దాటవు అన్నట్లు గానే సాగుతున్నది.

ఈ మధ్య మనం చాలా ఇష్టంగా సోషల్ మీడియాలో వింటున్న ప్రబోధాలు.. ముఖ్యంగా ఈష ఫౌండేషన్ అధినాయకుడు జగ్గీ వాసుదేవ్ ఆలోచనలూ, వివరణలు, బోధనలు చాలా మందిని ఆకట్టుకుంటున్నాయి. ఆయన తమిళనాడులో పెద్ద ఆశ్రమం, శిష్య బృందం, దాని నిర్వహణ చాలా పెద్ద వ్యవస్థనే ఉంటుంది. డ్యాన్సులు, పాటలు, మాటలు, క్షేత్ర పర్యటనలూ, ప్రకృతి ఆస్వాదనలు, ఇన్నీ అన్నీ కావు, పెద్ద ఫాలోయింగ్ ఉన్న గురువర్యులు ఆయన. అయితే ఇటీవల ఒక రిటైర్డ్ ప్రొఫెసర్ కామరాజు మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్‌ను వేసారు. అదేమంటే తన ఇద్దరు కుమార్తెలను ఈష ఫౌండేషన్ నుండి విడిపించాలని హైకోర్టును కోరారు. ఈ కేసు విచారణను చేపట్టిన హైకోర్టు, సద్గురు జగ్గీ వాసుదేవ్ ఒక ప్రక్క తన కుమార్తెకు చక్కగా పెళ్లి చేసి, జీవితంలో స్థిరపడేట్లు చేసి, మరో ప్రక్క ఇతర యువతులను ఐహిక జీవితాన్ని వొదిలి యోగా కేంద్రాల్లో సన్యాసినులుగా బతికే విధంగా ఎందుకు ప్రోత్సహిస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. తన కూతుళ్ళను ఫౌండేషన్ మాయలో పడేసి ఆశ్రమానికి బంధీలుగా చేశారని తండ్రి ఆవేదనకు కోర్టు జగ్గీని అలా ప్రశ్నించింది. "ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నామని భావిస్తున్న మీకు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం పాపంగా కనపడటంలేదా?" అని ధర్మాసనం ఆ ఇద్దరు కుమార్తెలనూ ప్రశ్నించింది. ఇదీ మన 'సద్గురు' ఆచరణ! విచారణ చేస్తున్నా చివరికి కోర్టు ఏం చేస్తుంది అనేది. ఆయన ప్రభావ పలుకుబడిల మీద ఎలా పరిణమిస్తుందనేది వేరే విషయం.

ఇక్కడే ఇంకో ప్రస్తావన చూడవచ్చు. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో సనాతన ధర్మాచరణ కోసం బయలు దేరిన పవన్ కళ్యాణ్ మాటలే ఎలా మారాయో గమనించవచ్చు. 'నేను బలమైన సనాతన ధర్మాన్ని ఆచరించే వాడిని, దాన్ని కాపాడటానికి కృషి చేస్తాను' అని ప్రకటించాడు. అంతకు ముందు ఓ ఇంటర్వ్యూలో ఇదే పవన్ 'గోమాంసం గురించి ఇపుడు ఇంత గొడవ జరుగుతోంది. నాకు ఆకలివేసి, వేరే దారిలేక పోతే, బీఫ్ తినాల్సి వస్తే తిని ముందుకు పోతాను' అని కుండబద్దలు కొట్టారు. మన చాగంటివారు చేసిన ఒక బోధనలో ఏమన్నారంటే, 'భార్యకు విడాకులు ఇవ్వటం, దంపతులు విడిపోవటం అనే మాట సనాతన ధర్మంలో లేనే లేదని చెప్పారు. ఒకవేళ పొరపాట్లు ఏమైనా చేసినా ఉద్ధరించి మళ్లీ తన ప్రక్కకు తెచ్చుకోవడమే చేయాలి గౌతమునిలా' అని ప్రవచించారు. ఇది ఆయనకు వర్తిస్తుందా? అని మాత్రం ప్రశ్నించకండి. నిజంగా ధర్మాన్ని ఆచరించాలని వీరికి ఉందా? సనాతనధర్మం అనే ఒక భావాన్ని పట్టుకుని రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవటం తప్ప. సమధర్మ పాటింపే నేటి కాల ధర్మము. అందరినీ సమంగా చూడాలనేదే అందరూ పాటించాల్సిన ధర్మం. శాశ్వతమైన నీతులు, ధర్మాలు, ఆచరణలు ఉండవు. కాలాన్ని బట్టి ఆచారాలు, నీతులు మారతాయి. అట్లాంటిది, తిరిగి వెనక్కి వెళతామని ఎవరు చెప్పినా అది వాస్తవం కాదని అర్థం చేసుకావాలి. ఎదుటి వాళ్లకు చెప్పటానికే అన్ని విషయాలూ ఉన్నాయని సద్గురులు నిరూపించారు. ఆ అపర సనాతన ధర్మాలూ నిరూపిస్తున్నాయి. వినేవాళ్లంగా మనమంతా అప్రమత్తంగా ఉండాలి మరి!

సొంతంగా దర్యాప్తు చేయడం తప్ప ప్రైవేటు ఫిర్యాదులపై పెద్దగా రంగంలోకి దిగని సీబీఐ ఇంత ప్రత్యేక శ్రద్ధ చూపడం కేవలం కక్షసాధింపు కోసమే. సీబీఐతో పాటు ఈడీ మరో కేసు పెట్టడమూ అందుకే. ఈ దొంగదారి స్వాధీనాన్ని, వేధింపు కేసులను మీడియా సంస్థలు, రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాయి. తాను కేంద్రానికి తలవంచలేదు గనకే ఇంత దారుణానికి వొడిగట్టారని అయినా తాను లొంగబోనని రాయ్ ప్రకటించారు. తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదనీ, ఇంతవరకూ అక్రమధనం తాకలేదని జాతీయ ప్రెస్‌క్లబ్‌లో విశ్వాసంగా చెప్పారు.

2022 తర్వాత ప్రణయ్ రాయ్, రాధికారాయ్‌లు ఎన్‌డీటీవీ డైరెక్టర్ స్థానాలను కూడా వదులుకుని వచ్చేశారు. దేశంలో మీడియా స్వేచ్ఛపై, మానవహక్కులపై దాడి గురించి ప్రత్యేకంగా ప్రణయ్‌రాయ్‌లపై గురిపెట్టడం గురించి ఐక్యరాజ్యసమితిలో కూడా ప్రస్తావనకు వచ్చిందంటే పరిస్థితి ఎంత దిగజారిందో తెలుస్తుంది. తీరా చూస్తే ఢిల్లీ, డెహ్రాడూన్‌లలోని రాయ్‌ల నివాసాలతో సహ ఎన్‌డీటీవీ కార్యాలయాలపైన ఖాతాలపైన సీబీఐ విచ్చలవిడిగా గాలింపు జరిపినా ఏమీ దొరక్కపోవడం పాలకులకు చెంపపెట్టులాటిది.

నిబద్ధ మీడియా నిర్బంధానికి లొంగేనా?



తెలకపల్లి రవి

గురువారం నాడు ఢిల్లీ ప్రెస్‌క్లబ్‌లో ప్రముఖ మీడియా సంస్థల సీనియర్ ప్రతినిధులు అనేక మంది సమావేశమై దేశంలో మీడియా స్వేచ్ఛను కాపాడుకోవడం ఎలా? ముప్పు ఎటు వైపు నుంచి వస్తోంది? వంటి అంశాలు చర్చించారు. ప్రజాస్వామికంగా ఈ పోరాటం ఏ ఏ రూపాల్లో చేయొచ్చునో కూడా వారు ప్రస్తావించుకున్నారు. న్యూస్‌క్లిక్‌పై మోడీ సర్కారు దాడి మొదలై ఏడాది గడుస్తున్న సందర్భంలో వారు ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం కూడా ఆసక్తికరమైందే. ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియాతో సహా పలు పాత్రికేయ సంఘాలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయి. ఈ సమావేశంలో వారు మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించడం విశేషం. జీవించే హక్కు, పని హక్కు రెండూ విడదీయరానివే. అంతగా అవి ముడిపడి వుంటాయని పేర్కొన్నారు. దాడులు, గాలింపులు జరిపి లాప్‌టాప్‌లు, ఫోన్లు, కంప్యూటర్ల వంటి వృత్తి పరికరాలు ఇష్టానుసారం స్వాధీనం చేసుకుని తీసుకుపోవడమే గాక మళ్లీ తిరిగి ఇవ్వకపోతే ఎలా? అది జీవనోపాధి హక్కుపైదాడి లాటిదే అవుతుంది కదా అని ప్రశ్నించారు. న్యూస్‌క్లిక్‌పై దాడి భారతదేశ మీడియా స్వేచ్ఛా సమరంలో అతి దారుణమైన సందర్భం. 1975లో ఎమర్జన్సీ తర్వాత కాలంలో అదే చెప్పుకోవలసిన ఘటన అని హిందూ మాజీ ప్రధాన సంపాదకుడు ఎన్.రామ్ ఈ సందర్భంలో పేర్కొన్నారు కూడా. అయితే దీన్ని కేవలం మీడియా వ్యవహారంగానే గాక పోలీసుల పెత్తనంతో సాగిన రాజకీయ కథగా చూడవలసి వుంటుందని ఆయన స్పష్టం చేశారు. వామపక్ష ప్రజాస్వామిక భావజాలంతో పనిచేసే ఓ స్వతంత్ర మధ్యతరహా మీడియా సంస్థపై జరిగిన ఈ దాడి అలాంటి జర్నలిజానికి పొంచి వున్న సవాళ్లకు సంకేతమని రామ్ స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం స్పష్టమైన నిర్దేశిత లక్ష్యంతో భయోత్పాతం సృష్టిస్తూ దేశ ద్రోహం వంటి కేసులు బనాయిస్తూ మీడియా సంస్థలు, మీడియా ప్రతినిధులు, మానవ హక్కుల కార్యకర్తలు, పౌర సమాజ సంస్థల వంటి వాటిపై నిరంతరాయంగా దాడి కొనసాగించడం విమర్శకుల నోరు నొక్కడం కోసమేనని కూడా తేల్చి చెప్పారు. సాంకేతిక మార్పుల కారణంగానూ సామాజిక అవసరాల కోసం అవతరించిన స్వతంత్ర మీడియా వేదికలు కూడా ఈ దాడిని ఎదుర్కోవడానికి సిద్ధం కావలసి వుంటుందని వైర్ సంపాదకుడు సిద్ధార్థ వరదరాజన్ పేర్కొన్నారు. పత్రికా స్వాతంత్ర్యం పై జరిగే దాడికి ప్రతిఘటనలో ఈ అక్టోబరు 3 ఒక వార్షికోత్సవ ఘట్టంగా చూడాల్సి వుంటుందని ప్రముఖ పాత్రికేయుడు పాలగుమ్మి సాయినాథ్ అభివర్ణించారు.

వాస్తవానికి ఈ నేపథ్యంలోనే మరో ప్రఖ్యాత మీడియా వేదిక పీక నులిమేందుకు మోడీ సర్కారు, కార్పొరేట్ శక్తులు కలిసి సాగించిన మహా పథకం కూడా గుర్తుకు వస్తుంది. కాకుంటే సరిగ్గా ఈ సమయంలోనే ప్రణయ్, రాయ్ రాధికారాయ్‌లను గత ఏడేళ్లుగా వెంటాడి వేధించిన కక్ష సాధింపు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేతులెత్తేయడం కూడా గమనిస్తాం. ఈ మేరకు ఇది కోర్టులో ముగింపు నివేదిక సమర్పించింది. ఎన్‌డీటీవీలో ప్రణయ్‌రాయ్ ప్రయాణం ఆధునిక భారత మీడియా గమనానికి సాక్షీభూతం వంటిది. ఐసీఐసీఐ నుండి తమ వ్యాపార ప్రయోజనాల కోసం రుణాలు తీసుకున్న రాయ్ దంపతులు సెక్యూరిటీలకు సంబంధించిన వివరాలు చెప్పకుండా దాచిపెట్టడం ద్వారా ఆ బ్యాంకుకు 48 కోట్లు నష్టం కలిగించారనేది ఆరోపణ. ఇది ఏ స్థాయిలో ఎన్ని మెలికలతో ముందుకు తెచ్చారో, రాజకీయ వ్యాపార ఘనాపాటీలు ఎందరు కక్షగట్టి పనులు చేశారో గుర్తు చేసుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఈడీ అధికారికంగా అపజయాన్ని అంగీకరించిన రీత్యా వాటిని ఒకసారి నెమరేసుకోవడం అవసరం, లెక్కలు సాంకేతిక వాదనలు అలా వుంచి సారాంశం ఏమిటో చూద్దాం.

ప్రణయ్, రాధికారాయ్‌ల సమరం

మీడియా దాడులలో అనేకం కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగితే ఎన్‌డీటీవీ కథ ఆయన ప్రధాని అభ్యర్థి అయినప్పుడే మొదలైంది. ఇంకా చెప్పాలంటే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం వుండగానే బీజేపీ సంఘ పరివార్ ప్రణయ్‌రాయ్‌ని టార్గెట్ చేయడం చూస్తాం, ఇరవయ్యేళ్లకు ముందు స్టార్ టీవీ మర్డోక్ ఇండియాలో ప్రసారాలు ప్రారంభం చేయాలనుకున్నప్పుడే ఆయనతో చర్చలు జరిపిన ప్రణయ్ రాయ్ ఆ షరతులు, పెత్తనం నచ్చక బయిటకు వచ్చేశారు. మిత్రులతో కలసి బ్యాంకుల సహకారంతో ఎన్‌డీటీవీ ప్రారంభించారు. అప్పట్లో దూరదర్శన్ బయిట సంస్థలతో ఉమ్మడి, ప్రత్యేక స్పాన్సర్డ్ కార్యక్రమాలకు అవకాశమిచ్చేది. ప్రణయ్ రాయ్ వరల్డ్ దిస్‌వీక్ వంటివి ఈ క్రమంలో బాగా పేరుపొందాయి. సాంకేతిక పరిజ్ఞానం, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సమయస్ఫూర్తి కలిగిన ఆయన శైలి వీక్షకులను కట్టిపడేసి ఐకాన్‌గా మారారు. ఇదంతా కాంగ్రెస్‌కు అనుకూలంగా వారి మద్దతుతోనే చేస్తున్నారని బీజేపీ, ఆరెస్సెస్ వర్గాలు వారి అనుకూల మీడియా అదేపనిగా ప్రచారం సాగించేవి. మనీ లైఫ్ పత్రికలో 2004లోనే ఇలాటి కట్టుకథలు రాస్తే, డీడీ డైరెక్టర్ రతికాంతబాసు, ప్రణయ్ రాయ్ కూడా తీవ్రంగా ఖండించారు. ప్రణయ్ రాయ్ కేసు వేస్తే కోర్టు ఆ ప్రచారకులను మందలించింది కాని ఆ బృందం అదేపనిగా ప్రచారాలు ఆపలేదు. 2010లోనే సండే గార్డియన్ పత్రిక డీడీతో ఒప్పందంపై ఆరోపణలు ప్రచురించింది. బీజేపీ ఎంపీగా పనిచేసిన ఎడిటర్ ఎంజె అక్బర్ కుమారుడి ఆధ్వర్యంలోని ఈ పత్రిక రాసిన కథలనే మాజీ కేంద్రమంత్రి యశ్వంత్ సిన్హా పార్లమెంటరీ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఆఖరుకు వాటినే గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్న మోడీ కూడా 2013లో అంబానీల యాజమాన్యంలోని న్యూస్ 18 నిర్వహించిన చర్చలో ప్రస్తావించారు. రాయ్‌లకు సహాయం చేసేందుకే ప్రాజెక్టు టైగర్ పేరుతో 200 కోట్లు ఖర్చు కేటాయించినట్టు ప్రణాళికా సంఘంలో చర్చ జరుగుతున్నదని అపహాస్యం చేశారు. ఇదే ఆరోపణలను మధు కిన్వర్ 'మానిషి' పత్రికలో ప్రచురించగా లూత్రా లూత్రా సంస్థ రాయ్‌ల తరపున న్యాయపోరాటం చేసింది. ఇవే విషయాలను ఆరెస్సెస్ అనధికార వ్యాఖ్యాత ఎస్.గురుమూర్తి, బీజేపీ ఎంపీ వీరేంద్ర కపూర్, ఐఆర్ఎస్ అధికారి ఎస్‌కె శ్రీవాత్సవ కూడా మీడియాలో విస్తారంగా ప్రచారం చేస్తూ వచ్చారు. ప్రణయ్, రాధికా రాయ్‌లు సంస్థ షేర్లను అధిక విలువ చూపించి అప్పు తెచ్చుకున్నారనీ, ఇక్కడ చూపించిన షేర్లనే మరో చోట కూడా ఉపయోగించారని ఆరోపణ.



ఏఐ సాయంతో ప్రణయ్ రాయ్ కొత్తగా స్థాపించిన డీ కోడర్ ప్లాట్‌ఫాం ఇప్పుడు నడుస్తూవుంది. వయసు పెరిగినా మొన్నటి ఎన్నికల తరుణంలోనూ తనదైన విశ్లేషణ ఇచ్చి మెప్పించారు. ఇదిగో ఇలాంటి నేపథ్యంలోనే ఈడీ రాయ్‌ల కంపెనీపై పెట్టిన కేసు ముగిస్తున్నట్టు ప్రకటించింది. సీబీఐ కొత్తగా ఎలాంటి సాక్ష్యాధారాలు సేకరించలేకపోయిన కారణంగానే కేసు మూసివేయాలని నిర్ణయానికి వచ్చినట్టు సంస్థ వర్గాలు వెల్లడించాయి. కాని దీనిపై కోర్టు తుది నిర్ణయం ప్రకటించాల్సివుంది. మొత్తం కేసే మూసేస్తారా లేక మరింత దర్యాప్తు కోసం ఆదేశాలిస్తారా చూడాలి. కానీ ఇప్పటికే మోడీ హయాంలో మీడియా అణచివేత ఏ స్థాయిలో వుందో మాత్రం ప్రపంచమంతటికీ తెలిసింది.

ఐక్యరాజ్యసమితిదాకా...

మోడీ అధికారంలోకి వచ్చాక సహజంగానే అదానీ మీడియా రంగంలోకి ప్రవేశించడం, ఇక్కడ అర్నాబ్ గోస్వామి వంటివార్ల ప్రాబల్యం మధ్య ప్రణయ్ రాయ్ ఎదురీత సాగిస్తూ వచ్చారు. నిజానికి రెండుమూడు సార్లు మోడీని కలుసుకోవడం, ఆయన ఆహ్వానంపై గుజరాత్ సందర్శన కూడా చేశారు కానీ విధానాల విషయంలో రాజీ పడలేదు. ఈ నేపథ్యంలోనే 2017లో విదేశీ పర్యటనకు బయిలుదేరబోతున్న రాయ్ దంపతులను నిలిపేసి పాత కేసు తిరగదోడారు. దానికి నాలుగు రోజుల ముందే ఎన్‌డీటీవీ చర్చలో పాల్గొన్న బీజేపీ ఎం.పీ సంబిత్ పాత్ర ఛానెల్‌పై విశృంఖల ఆరోపణలు చేస్తే బయిటకు నడవాలని ఆదేశించారన్నది గుర్తుంచుకోవాలి. అప్పటికే అదానీ ఎఎంజి మీడియా నెట్‌వర్క్స్ పెట్టుబడుల సంస్థ ప్రారంభించి పలు సంస్థలలో ప్రవేశించారు. విశ్వ ప్రధాన్ కమర్షియల్స్ లిమిటెడ్(వీసీపీఎల్) అనే మరో కంపెనీ ద్వారా అక్రమ పద్ధతిలో ఎన్‌డీటీవీని అధీనంలోకి తెచ్చుకున్నారు. వీసీపీఎల్‌లో అదానీ హస్తం వుందని తెలియని ఆర్ఆర్ పిఆర్ రాధికారాయ్, ప్రణయ్‌రాయ్ హోల్డింగ్స్ లిమిటెడ్ దానితో కుదిరిన ఒప్పందం మేరకు అప్పుతీసుకుంది. ఐసీఐసీఐ బ్యాంకుకు 48 కోట్ల నష్టం తెచ్చిన పాత అప్పునుంచి తప్పించుకోవడానికే ఈ కొత్త అప్పు తీసుకున్నారని సీబీఐకి సంజయ్ దత్ అనే సెక్యూరిటీ ఏజంటు ఫిర్యాదుచేశారు. సొంతంగా దర్యాప్తు చేయడం తప్ప ప్రైవేటు ఫిర్యాదులపై పెద్దగా రంగంలోకి దిగని సీబీఐ ఇంత ప్రత్యేక శ్రద్ధ చూపడం కేవలం కక్షసాధింపు కోసమే. సీబీఐతో పాటు ఈడీ మరో కేసు పెట్టడమూ అందుకే. ఈ దొంగదారి స్వాధీనాన్ని, వేధింపు కేసులను మీడియా సంస్థలు, రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాయి. తాను కేంద్రానికి తలవంచలేదు గనకే ఇంత దారుణానికి వొడిగట్టారని అయినా తాను లొంగబోనని రాయ్ ప్రకటించారు. తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదనీ, ఇంతవరకూ అక్రమధనం తాకలేదని జాతీయ ప్రెస్‌క్లబ్‌లో విశ్వాసంగా చెప్పారు. 2022 తర్వాత ప్రణయ్ రాయ్, రాధికారాయ్‌లు ఎన్‌డీటీవీ డైరెక్టర్ స్థానాలను కూడా వదులుకుని వచ్చేశారు. దేశంలో మీడియా స్వేచ్ఛపై, మానవహక్కులపై దాడి గురించి ప్రత్యేకంగా ప్రణయ్‌రాయ్‌లపై గురిపెట్టడం గురించి ఐక్యరాజ్యసమితిలో కూడా ప్రస్తావనకు వచ్చిందంటే పరిస్థితి ఎంత దిగజారిందో తెలుస్తుంది. తీరా చూస్తే ఢిల్లీ, డెహ్రాడూన్‌లలోని రాయ్‌ల నివాసాలతో సహ ఎన్‌డీటీవీ కార్యాలయాలపైన ఖాతాలపైన సీబీఐ విచ్చలవిడిగా గాలింపు జరిపినా ఏమీ దొరక్కపోవడం పాలకులకు చెంపపెట్టులాటిది.

ఇకనైనా ముగింపు?

ఏఐ సాయంతో ప్రణయ్ రాయ్ కొత్తగా స్థాపించిన డీ కోడర్ ప్లాట్‌ఫాం ఇప్పుడు నడుస్తూవుంది. వయసు పెరిగినా మొన్నటి ఎన్నికల తరుణంలోనూ తనదైన విశ్లేషణ ఇచ్చి మెప్పించారు. ఇదిగో ఇలాంటి నేపథ్యంలోనే ఈడీ రాయ్‌ల కంపెనీపై పెట్టిన కేసు ముగిస్తున్నట్టు ప్రకటించింది. సీబీఐ కొత్తగా ఎలాంటి సాక్ష్యాధారాలు సేకరించలేకపోయిన కారణంగానే కేసు మూసివేయాలని నిర్ణయానికి వచ్చినట్టు సంస్థ వర్గాలు వెల్లడించాయి. కాని దీనిపై కోర్టు తుది నిర్ణయం ప్రకటించాల్సివుంది. మొత్తం కేసే మూసేస్తారా లేక మరింత దర్యాప్తు కోసం ఆదేశాలిస్తారా చూడాలి. కానీ ఇప్పటికే మోడీ హయాంలో మీడియా అణచివేత ఏ స్థాయిలో వుందో మాత్రం ప్రపంచమంతటికీ తెలిసింది. ఈ పూర్వ రంగంలోనే యూపీ ప్రభుత్వం కులతత్వంతో నడుస్తుందని ఆరోపించినందుకు అభిషేక్ బెనర్జీ అనే పాత్రికేయుడిపై క్రిమినల్ కేసు మోపడం సరికాదని 'సుప్రీం' ప్రభుత్వానికి తలంటడం ఆసక్తికరం. ■

దసరా బొనాంజా...

'దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా...' అని తెలుగు రాష్ట్రాల ప్రజలు పాడుకుంటున్నారిప్పుడు. అవును మరి... పిల్లలందరికీ ఈ నెల 13 వరకు సెలవులు. దీంతో స్కూలు బ్యాగులను పక్కకు పడేసిన చిన్నారులు ఆటపాటల్లో తేలిపోతున్నారు. కొత్త బట్టల కొనుగోళ్లు, ఊళ్ల ప్రయాణాలు... వెరసి హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాల్లో ఒకటే రద్దీ. బతుకమ్మ సంబురాలు, దేవీ నవరాత్రి ఉత్సవాలతో తెలంగాణ, ఏపీ మార్మోగిపోతున్నాయి. పలు రకాల వ్యాపార సంస్థలు... టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు వగైరా వస్తువులకు 'దసరా బంపర్ బొనాంజా' అంటూ ఆఫర్ల మీద ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. దీంతో ఆయా షాపుల ముందు వినియోగదారులు బారులు తీరుతున్నారు. ఇక్కడే 'మరో బొనాంజా' జనాలకు పిచ్చెక్కిస్తోంది. అదే ధరల మంట. కూరగాయలు, ఉప్పులు, పప్పులు, నూనెల రేట్లు అదిరిపోతున్నాయి. పండక్కి ఏం కొందామన్నా... ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. వీటిని చూసి సామాన్యుడు 'ఏం కొనేటట్టు లేదు, ఏం తినేటట్టు లేదు...' అని వాపోతున్నాడు. ఇక పండగ దగ్గరకొచ్చేసరికి ఆర్టీసీ, ప్రయివేటు ట్రావెల్స్ బాదే బాదుడికి బస్ టికెట్ రేట్లు ఆకాశానికెక్కటం ఖాయం. ఈ రకంగా దసరా పండుగ సంతోషంతోపాటు భారాలను కూడా మోసుకొస్తోందన్నమాట.

-బి.వి.యన్.పద్మరాజు

ఎటు వెళుతున్నాం?

గాడిద, సన్నాసి, దున్నపోతు, దూలం పెరిగినట్టు పెరిగినా దూడకున్న తెలివిలేదు, వెధవ, లిల్లీపుట్ (పత్రికా బాషలో రాయలేని మరెన్నో) ఇవన్ని బూతు పురాణం పోటీలకు పంపిన పదాలు కాదు. ఎవరో సాదాసీదా వ్యక్తులు మాట్లాడిన మాటలు అంత కన్నా కావు. సాక్షాత్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, పదేండ్లు మంత్రులుగా అధికారం వెలగబెట్టిన కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధుల నోటి నుంచి జాలువారిన 'ఆణిముత్యాలు'. కొందరైతే ఓ అడుగు ముందుకేసి సినీ సెలబ్రిటీలతో అక్రమ సంబంధాలను అంటగట్టే స్థాయికి దిగజారుతున్నారు. సిద్ధాంతాలు, విలువలకు తిలోదకాలిచ్చి, అధికారం, పదవీ, డబ్బే ప్రధానంగా తెలంగాణలో రాజకీయ క్రీడ సాగుతోంది. మనం ఎటువైపు వెళుతున్నామనే ఒకింత భయం కూడా కలుగుతోంది. బాధ్యాతాయుతమైన పదవుల్లో ఉండే ప్రజా ప్రతినిధులు, సెలబ్రిటీలు మాట్లాడేటప్పుడు రాజ్యాంగానికి లోబడి మానవీయ కోణాన్ని ఆవిష్కరించాలి. వ్యక్తిగతంగా ఎలాంటి అభిప్రాయాలున్నా అది ప్రజా బాహుళ్యంలోకి వెళ్లే సందర్భంలో చట్టాలను, బాధ్యతలను పరిగణనలోకి తీసుకోవాలి. అత్యున్నత హోదాలో ఉన్న వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి. ఎందుకంటే సమాజం వారిని అనుసరిస్తుంది. వారి అడుగుల్లో అడుగులేస్తుంది. వారు తప్పటడుగేస్తే సమాజంపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. సీఎంతో పాటు మంత్రులు, ప్రతిపక్షాలు సంయమనం పాటించాలి. భావోద్వేగాలకు లోనై ఇష్టం వచ్చినట్టు మాట్లాడి, వెంటనే నాలిక్కరుచుకుని సారీ అంటే చెల్లుబాటు కాదు. జనం మనకు ఓట్లేసి గెలిపించింది బూతులు వల్లేవేయడానికి కాదు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడించేందుకు అనే విషయాన్ని గమనించాలి. ఒక్క అధికార పక్షమనే కాదు అన్ని పక్షాలూ పార్లమెంటరీ భాషను వాడటం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు దోహద పడాలి.

- ఊరగొండ మల్లేశం

తిట్టుడు.. పడగొట్టుడు.. విడగొట్టుడు..



జంధ్యాల రఘుబాబు
9849753298

కట్టె కొట్టె తెచ్చె ముచ్చటగా మూడు ముక్కల్లో రామాయణాన్ని చెప్పారట ఎవరో. అన్ని సినిమాలు, సీరియళ్ళు వాటిలో ఎన్నో ఎపిసోడులు తీసినా పూర్తి కాని ఆ కావ్యాన్ని మూడు ముక్కలో చెబితే అది ఎలా సరిపోతుంది అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. బాల రాముడి గురించి కూడా అందులో ఉంది అనే కామెంటు కూడా చేయొచ్చు కొందరు. ఎన్నో కాండలున్న ఆ కళా ఖండాన్ని మూడు పదాలతో రామాయణం 3.0 తో సరిపెడితే ఇంకా 4.0, 5.0 ఇలా ఎన్నో రావాలనుకుంటుంటున్న మేము ఈ మూడు ముక్కల నిర్వచనాన్ని అస్సలు ఒప్పుకోము అనే వాళ్ళ ఆశకు అది విఘాతమే మరి. అలాగే భారతాన్ని చదివి ఓ పెద్ద మనిషి ఏక్ బుడ్డా, ఏక్ లడ్‌కా బినా ఉస్‌మే క్యా హై అన్నాడట అంటే ఓ భీష్ముడు, ఓ అభిమన్యుడు వీరిద్దరిని తప్పించి తనకు ఏ పాత్రా నచ్చలేదన్నాడట.

ఈ ఉపోద్ఘాతం ఎందుకంటే రాష్ట్ర రాజకీయాలను చూసినా, దేశ రాజకీయాలను చూసినా తిట్టుడు పడగొట్టుడు విడగొట్టుడు అని మూడు ముక్కల్లో చెప్పొచ్చు. ఏ దేశ చరిత్ర చూసినా అన్న మహాకవి మాటల్ని గుర్తుకు తెచ్చుకుంటే నిజంగా మనం గర్వపడాల్సినంత ఏముంది, ఎందులో ఉంది అని మన మీద మనకే అనుమానం వస్తుంది. ఇక్కడ మన మీద అంటే మన తరం మీద అని అర్థమన్న మాట. నిజంగా ఈ తరం చరిత్రగా మారినప్పుడు ఏమున్నది గర్వకారణం అనే ప్రశ్న వచ్చినా, ఇదిగో ఫలానా పనులు చేశాం, ఫలానా ప్రాజెక్టులు కట్టాం, ఇన్ని ఉద్యోగాలు తెచ్చాం, అన్ని మతాలవాళ్ళను ఒక తాటి మీదకు తెచ్చాం... ఇలా చెప్పుకోడానికి ఇంకా ఎన్నో మంచి పనులు చూపించగలగాలి. అప్పుడే నిజమైన గర్వం. లేకుంటే సర్వం విషతుల్యం.

తిట్టుడు పని మీదున్నోళ్ళ నోరు ఊరకే ఉండకపోగా అవతలి నోళ్ళకూ పని కల్పిస్తుంది. అసలు ఆ తిట్టుడే తమను పైన కూచోబెట్టిందని ఆనందపడ్డవాళ్ళు అదే తమను మళ్ళీ ఇండ్లలో కూచోబెట్టిందని బాధ పడినా అది కనబడనీయక తమ నోటి దురుసును అలాగే కొనసాగిస్తూ తమ వారసత్వ మిదేనని పొంగిపోతా రన్నమాట. ఆవు మీద వ్యాసంలా మాకు వచ్చేది ఇదే, ఆ తరువాత మీ ఖర్మ అని ప్రజలకు, మీడియాకు తెలిసేలా ఉంటుంది వాళ్ళ ప్రవర్తన. ఐనా ఎవరి నోళ్ళు బాబున్నాయి చెప్పండి? మేమన్నా ఒకరిని తిడితే వారి మీదే ఉంటాయి మా తిట్లు అంతేగాని మీలాగ ఒకరిని తిట్టడం మొదలు పెట్టి దాన్ని ఇంకొకరి మీదికి తీసుకుపోయి కోర్టుకు పోయేలాగ ఉండవు మా మాటలు అని కూడా పొంగి పోవచ్చు. తిట్టుడుకు కూడా కొన్ని రూల్సుంటాయి బాబూ, వాటిని దాటితే తిప్పలే. అలా మేమూ దాటినందుకే అనుభవిస్తున్నామనీ తమ అనుభవాలను నెమరేసుకోవచ్చు కూడా.



సురుకు

పడగొట్టుడు వాళ్ళు మొదట మామూలుగానే అవి కడతాం, ఇవి కడతామని చెప్పి వచ్చినోళ్ళే. కానీ కొన్ని సరిచేయవలసిన సంగతులున్నాయని చేస్తున్నామని, అవి కొందరికి సరిపడని సంగతులుగా కనబడతాయని, అంతెందుకు దురాచారాలను రూపుమాపడానికి సరిపడని సంగతులు అన్న సాంఘిక నాటకం రాసిన బళ్ళారి రాఘవని కూడా విమర్శించినోళ్ళు ఉన్నారనీ, కాబట్టి మేము ఎవ్వరినీ పట్టించుకోమని, చేసేది చేసుకుంటూ, పడగొట్టేది పడగొట్టుకుంటూ, కట్టేది కట్టుకుంటూ, విగ్రహాలు పెట్టేది పెట్టుకుంటూ పోతామని, ఎవరి విగ్రహం ఎక్కడ పెట్టాలో మాకు తెలుసునని ఇతరులు మాకు సలహాలు ఇవ్వనవసరంలేదనీ చెప్పొచ్చు. ఐనా పాత దాన్ని పడగొట్టకుండా కొత్తవి కట్టలేరని ఒక సూత్రం ఉంది, మా సూత్రమూ అదే ఇప్పటికే మధ్యలో వచ్చిన వాళ్ళని పడగొట్టి మేమొచ్చాము. అలాగే రూల్సుకు వ్యతిరేకంగా కట్టినవాళ్ళెవరైనా రాజకీయులైనా, సినిమా వాళ్ళైనా, అధికారులైనా, పెద్దోళ్ళైనా ఎవరైనా సరే కట్టకూడని చోట కడితే పడగొట్టుడే. మా అన్న కట్టింది కూడా పడగొట్టేలోపు ఆయనే పడగొట్టుకుంటానన్నాడు కదా, అదీ మా నిజాయితీ అనీ అనొచ్చు.

ఇక మూడో టీము అంటే జట్టు విడగొట్టుడు టీం, వీళ్ళకు దేశమైనా, ఏ రాష్ట్రమైనా, జిల్లా ఐనా, లేక ఒక ఊరైనా వారి వరస ఒకటే, విడగొట్టుడు, విషమెక్కించుడు. తెల్లవాళ్ళు విభజించు పాలించు అన్న సూత్రాన్ని ఎలాగైతే మన పైన ఉపయోగించారో దాన్ని మనమే మన పైన వాడుకుంటె ఎలాగుంటదని మేము ఎన్నో ప్రయోగాలు చేస్తున్నామని, ఆ ప్రయోగాలు కొన్ని ఫలితాలిచ్చాయని చెబుతారు. మొన్న అవి తారుమారైనాయి కదా అంటే మేమిప్పుడు మూడు పాయింట్ సున్నా దగ్గర ఉన్నమని, నాలగు పాయింట్ సున్నాకు కూడా పోతామన్న మా ధీమాను వ్యక్తం చేసి దానిని ఎవ్వరూ ఆపలేరనీ కూడా ప్రకటించవచ్చు. నాలగు పాయింట్ సున్నా ఏమో కాని సున్నా మాత్రం ఈసారి మీకు గ్యారెంటీ అని అవతలి వాళ్ళు వ్యంగ్యంగా అనవచ్చు కూడా.

దంచుడు, బాదుడు, తోలు తీసుడు దాటి నేనూ విడగొట్టుడే అని ఆ అరుపులు ఢిల్లీదాకా వినబడాలని ఇంగ్లీషులో షౌటుతారు అంటే అరుస్తారు. మనిషిగా దిగజారుతున్నా రాయకీయల్లో రోజూ ఓ మెట్టు పైకి ఎక్కుతున్నానా లేదా అన్నదే ఇలాంటోళ్ళ జీవిత లక్ష్యం. ప్రజలేమి, వాళ్ళ బాగోగులేమి, వాళ్ళను ఎలా కలిపి ఉంచాలి అన్న ఆలోచన మరచి విడగొట్టుడే పనిగా పెట్టుకున్నోళ్ళ సరసన చేరి సినిమా చూసే రకం చూపే రకం, చూసే రకం. ఇలాంటోళ్ళను చూసే ప్రజలు మాత్రం తమను తాము రక్షించుకొడు ఏలా అని మాత్రమే చూడాలి. భావావేశాలకులోనై నాయకులు చెప్పే మాటల్ని ఎలా ఉన్నా పాటిస్తూ పోతే చివరకు తల బరుకుడు చేసుకోవాల్సి వస్తుంది. క్లౌడ్ బరస్టింగ్స్ అని వింటున్నాం కాని ఎలా మాటల ద్వారా, వాటిని మబ్బులు పేలినట్లుగా పేల్చి జనాలపై విషాన్ని చల్లే వారిగురించి జాగ్రత్త పడాలి.

ప్రజలకు నష్టాన్ని తెచ్చే వారెవరైనా సరే కనుక్కోని వారిని విరగ్గొట్టుడు చేయాలి. అప్పుడే తమ శక్తి తాము తెలుసుకున్నట్టు లెక్క. ఆ తెలుసుడు జరిగాక ఇక ఎలాంటి వారినైనా వాళ్ళ మాటలను బట్టి, చేతలను బట్టి ఈ నాయకులు ఏ "డు" కిందికి పోతారు అసలు ప్రజలకు చెందినవాడు ఎవ్వరు అని తెలుస్తుంది. మాటలు కోటలు దాటడం కాదు ఆ కోటలో ఉన్నవారే ప్రజల వద్దకు వచ్చుడు ముఖ్యం. ■

ప్రజలకు నష్టాన్ని తెచ్చే వారెవరైనా సరే కనుక్కోని వారిని విరగ్గొట్టుడు చేయాలి. అప్పుడే తమ శక్తి తాము తెలుసుకున్నట్టు లెక్క. ఆ తెలుసుడు జరిగాక ఇక ఎలాంటి వారినైనా వాళ్ళ మాటలను బట్టి, చేతలను బట్టి ఈ నాయకులు ఏ "డు" కిందికి పోతారు అసలు ప్రజలకు చెందినవాడు ఎవ్వరు అని తెలుస్తుంది. మాటలు కోటలు దాటడం కాదు ఆ కోటలో ఉన్నవారే ప్రజల వద్దకు వచ్చుడు ముఖ్యం.

ఆర్టీసీని రక్షించుకుంటాం

- ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు
- బస్‌భవన్ వద్ద అమరులకు నివాళి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాదు

ఆర్టీసీని నిర్వీర్యం చేసేందుకు ఎన్ని కుయుక్తులు పన్నినా, కార్మికుల అండతో సంస్థను రక్షించుకుంటామని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) ప్రధాన కార్యదర్శి వి.ఎస్. రావు అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బస్‌భవన్ ఎదుట అమరులైన కార్మికులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధనకు 2019లో జరిగిన 55 రోజుల సమ్మెలో 32 మంది అమరులయ్యారని, వారిని స్మరించుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల వద్ద 'రక్షణ - కార్మికుల త్యాగాల దినం"గా పాటిస్తున్నట్టు తెలిపారు. యూనియన్లకతీతంగా అమరుల ఆశయ సాధన కోసం అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. విద్యుత్ బస్‌లను సంస్థే కొనుగోలు చేసి నిర్వహించేందుకు సర్కారు తగిన నిధులు కేటాయించాలని, మహాలక్ష్మి పథకం వల్ల వస్తున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్పీఎస్-2017తో ముడిపెట్టకుండా 173 నెలల డీఏ, అరియర్స్ చెల్లించాలని, ఆర్టీసీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి, తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. పీఎఫ్, హయ్యర్ పెన్షన్ సమస్యల పరిష్కారానికి ఈ నెల 7న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద జరిగే నిరసనలో కార్మికులు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జోనల్ కార్యదర్శి జి.ఆర్.రెడ్డి, ముషీరాబాద్ డిపో కార్యదర్శి లింగం, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఛత్తీస్‌గడ్‌లో 36 మందిని కాల్చి చంపడం దుర్మార్గం : మాస్‌లైన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్ పేరుతో 36 మందిని పోలీసులు కాల్చిచంపిన మృత్యుకాండను సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నారాయణపూర్ దంతెవాడ సరిహద్దు నేందురు తులతులి అడవుల్లో మావోయిస్టులు సమావేశం అయినట్టు సమాచారంతో కూంబింగ్ చేసి ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చేశారని, ఇది దుర్మార్గపు చర్య అని విమర్శించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించినట్టు కగార్ ఆపరేషన్ ఎన్‌కౌంటర్‌గా స్పష్టమవుతున్నదని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో 180 మందికిపైగా బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని తెలిపారు. చట్టప్రకారం అరెస్టు చేయకుండా, విచారణ ద్వారా శిక్షించకుండా ఇలా చంపడం రాజ్యాంగ వ్యతిరేకమని విమర్శించారు. ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. చట్ట వ్యతిరేక చర్యలను రాజ్యాంగబద్ధంగా శిక్షించాలని కోరారు. రాజ్యం ఇలా మూకుమ్మడి హత్యాకాండకు పూనుకోవడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు.

27, 28 తేదీల్లో ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

- పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఈ నెల 27, 28 తేదీల్లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరగనుంది. ఇందుకు సంబంధించి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర శనివారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో యువతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అందువల్లే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదన్నారు. ఉపాధి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేవని చెప్పారు. ఈ వర్క్‌షాప్‌లో నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు, పాలకుల విధానాలు తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు వెంకటేశ్వర్లు, కునుకుంట్ల శంకర్, బిజ్జ శ్రీనివాసులు, టి సత్య ప్రసాద్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని విమర్శిస్తే క్రిమినల్ కేసులా ?

(మొదటిపేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై క్రిమినల్ చర్యలకు ఉపక్రమించింది.

యూపీ ప్రభుత్వం చేపట్టిన చర్యను వ్యతిరేకిస్తూ అభిషేక్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ద్విసభ్య బెంచ్ 'ప్రజాస్వామిక దేశాల్లో వ్యక్తుల భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవించాల్సి ఉంటుంది. పాత్రికేయుల హక్కులను రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) పరిరక్షిస్తోంది' అని తెలిపింది. ఒక పాత్రికేయుడు ప్రభుత్వాన్ని విమర్శించినంత మాత్రాన అతనిపై క్రిమినల్ కేసులు బనాయించకూడదని స్పష్టం చేసింది. అభిషేక్ తరఫున హాజరైన న్యాయవాది అనూప్ ప్రకాష్ అవస్థి వాదనలు విన్న సుప్రీంకోర్టు బెంచ్, ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తనపై వివిధ సెక్షన్ల కింద నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని అభిషేక్ ఉపాధ్యాయ న్యాయస్థానాన్ని కోరారు.

ఏం జరిగింది?

'యాదవ్ రాజ్ వర్సెస్ ఠాకూర్ రాజ్ (లేక సింగ్ రాజ్)' పేరిట అభిషేక్ ఓ వ్యాసాన్ని రాశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ అధికార గణంలో ఠాకూర్ల ప్రాబల్యం అధికంగా ఉన్నదని ఆయన అందులో ఎత్తిచూపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఠాకూరేనన్న విషయం తెలిసిందే. ఈ వ్యాసంపై పంకజ్ కుమార్ అనే వ్యక్తి చేసిన ఫిర్యాదును పురస్కరించుకొని యూపీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ముఖ్యమంత్రి యోగిని అభిషేక్ 'దేవుని అవతారం'గా తన వ్యాసంలో వ్యంగ్యంగా అభివర్ణించారు. ఈ వ్యాసం ప్రచురితమైన తర్వాత మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తన ఎక్స్ హ్యాండిల్‌లో దానిని పోస్ట్ చేసి, పాత్రికేయుడిని అభినందించారు.

చంపుతామంటూ బెదిరింపులు

ఆ తర్వాత అభిషేక్ ఉపాధ్యాయను హతమారుస్తామంటూ హెచ్చరికలు వచ్చాయి. ఎన్‌కౌంటర్‌లో చంపేస్తామని కూడా కొందరు బెదిరించారు. దీనిపై ఆయన రాష్ట్ర డీజీపీకి తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా ఫిర్యాదు చేయగా వదంతులు, తప్పుడు సమాచారం వ్యాపింపజేస్తున్నావంటూ పోలీసులు ఆయనకే హెచ్చరికలు జారీ చేశారు.

పాత్రికేయుడి చర్యలు సమాజంలో అస్థిరతకు దారితీస్తాయని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదని కూడా బెదిరించారు. కాగా తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ అభిషేక్ ఉపాధ్యాయపై ఎలాంటి తొందరపాటు చర్యలు చేపట్టరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆదిత్యనాథ్ పేరును ప్రతివాదిగా చేర్చవద్దని పిటిషనర్‌కు సూచించింది. దీనిపై ఆయన న్యాయవాది వెంటనే సానుకూలంగా స్పందించారు.

'పరిమితి'పై పరేషాన్..!



- ఎకరాకు 6 క్వింటాళ్ల కొనుగోలుకే అనుమతి
- ఆంక్షలు విధించడంతో అన్నదాతల్లో ఆందోళన
- అధిక దిగుబడి రావడంతో విక్రయించేందుకు ఇబ్బందులు
- సర్కారు నిర్ణయంతో సోయా రైతుల్లో దిగులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఖరీఫ్ సీజన్ ముగిసిపోవడంతో పంటలు ఇంటికొచ్చే సమయం వచ్చింది. ఇప్పటికే సోయా పంట కోతలు పూర్తికాగా.. పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. అధికార యంత్రాంగం సైతం జిల్లాలోని పది మార్కెట్లలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోళ్లు ప్రారంభించింది. ఆదిలాబాద్, ఇచ్చోడ, బేల, జైనథ్, బోథ్, తాంసి, ఇంద్రవెల్లి, నార్నూర్, సిరికొండ మార్కెట్లతో పాటు నేరడిగొండలోనూ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఆదిలాబాద్ మార్కెట్‌లో రెండు రోజుల క్రితమే ప్రారంభించడంతో రైతులు పంటను మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.4892 వరకు ఉండగా ప్రయివేటులో ఈ ధర రూ.4670 వరకు ఉన్నట్టు తెలుస్తోంది.

కాగా, ప్రభుత్వ మద్దతు ధరనే అధికంగా ఉండటంతో అనేక మంది రైతులు మార్క్‌ఫెడ్‌కు విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు. కానీ ప్రభుత్వం ఎకరాకు 6 క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తామని స్పష్టం చేయడం రైతులకు మింగుడు పడటంలేదు. పండిన పంటను ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేయకపోతే ఎలా అని మదనపడుతున్నారు.

ఆంక్షలపై అసంతృప్తి..!

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో సుమారు 1.10లక్షల ఎకరాల్లో సోయా పంట సాగు చేశారు. ఈ లెక్క ప్రకారం 5 నుంచి 6లక్షల క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కానీ వాస్తవానికి ఎకరాకి 9 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. నూతన పద్ధతులు అవలంభించడం.. వాతావరణం అనుకూలించడం.. భూముల రకాలను బట్టి ప్రస్తుతం అధిక దిగుబడి వస్తోంది. గతంలో ఎకరానికి 5 నుంచి 6 క్వింటాళ్ల వరకు మాత్రమే రాగా.. ఇప్పుడు దిగుబడి కాస్త పెరిగింది.

> సోయా కొనుగోళ్లలో సర్కారు విధించిన ఆంక్షలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఎకరాకు 6 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం నిబంధనలు విధించడంతో అన్నదాతలు దిగులు చెందుతున్నారు. తాజాగా సోయా పంట దిగుబడి గతం కంటే అధికంగా వస్తోంది. ఎకరాకు కనీసం 9 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడంతో.. మిగితా పంటను ఎక్కడ అమ్ముకోవాలా అని మదనపడుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితిల్లో ప్రయివేటులో తక్కువకు విక్రయించాల్సిన పరిస్థితి తలెత్తుతోందని వాపోతున్నారు. తాజాగా జిల్లాలో సోయా కొనుగోళ్లు ప్రారంభమైన దృష్ట్యా ప్రభుత్వం పరిమితిని పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

దాంతో అన్నదాతలు ఈ పంటనంతా మార్కెట్‌కు తీసుకొచ్చేందుకు సిద్ధమయ్యారు. అయితే సర్కారు విధించిన ఆంక్షలతో మిగిలిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే ప్రయివేటులో తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దాంతో ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక నష్టపోవాల్సి ఉంటుందని వాపోతున్నారు.

సోయా పరిమితి పెంచాలి

ప్రభుత్వం మార్కెట్‌లో సోయా పంట కొనుగోలు పరిమితి పెంచాలి. ఎకరాకు కేవలం 6 క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించడం సరికాదు. ఒక్కో రైతుకు ఎకరాకు 9 నుంచి 12క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ప్రయివేటులో తక్కువకు విక్రయిస్తే నష్టపోతారు. ప్రభుత్వం 10క్వింటాళ్ల వరకు పరిమితిని పెంచాలి. అప్పుడే రైతులందరికీ న్యాయం జరుగుతుంది.



బండి దత్తాత్రి, అఖిలపక్ష రైతు సంఘం నాయకులు

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

ప్రభుత్వం ఎకరానికి 6 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. అధికంగా కొనుగోలు చేయాలనే విషయం రైతులు మా దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. అక్కడ్నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

ప్రవీణ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం, ఆదిలాబాద్

69 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది

గ్రామంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో ఏడు ఎకరాల్లో సోయా పంట వేశాను. ఎకరాకు 9.50 క్వింటాళ్ల చొప్పున 69 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ప్రభుత్వం మాత్రం కేవలం 6 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేస్తామని చెబుతోంది. ఇలా పరిమితి విధించడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మిగితా పంటను విక్రయించడం ఇబ్బందికరంగా మారుతోంది.



బోడకుంట రాకేష్, రైతు, దోప్టాల

హైడ్రా, మూసీ ఓ మహాయజ్ఞం

- అది ఆపితే హైదరాబాద్ మరో వాయనాడ్
- హైడ్రాను జిల్లాలకు విస్తరిస్తాం
- మంత్రివర్గంలో నిజామాబాద్‌కు త్వరలో చోటు : టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్



నవతెలంగాణ-కంఠేశ్వర్

హైడ్రా, మూసీ ఓ మహాయజ్ఞంలా కొనసాగుతోందని, అది ఆపే ప్రసక్తే ఉండదని, ఆపితే హైదరాబాద్ మరో వాయనాడ్ అవుతుందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. హైడ్రాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింపజేస్తామని వెల్లడించారు. పేద ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుకు కొనసాగుతుందని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో చిట్‌చాట్ నిర్వహించారు. రాష్ట్ర మంత్రివర్గంలో నిజామాబాద్‌కు త్వరలో చోటు దక్కుతుందని అన్నారు. అందుకు అనుగుణంగానే సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని చెప్పారు. నిజామాబాద్ జిల్లాకు మరో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని, 2025 నాటికి ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిచ్‌పల్లిలోని సీఎంసీ భవనంలో నూతన కాలేజీ ఏర్పాటయ్యేలా చూస్తామన్నారు.

జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని, నిజాంషుగర్‌ను తెరిపించేందుకు అధ్యయనం కొనసాగుతోందని, ఇచ్చిన మాట ప్రకారం ఫ్యాక్టరీని తెరిపిస్తామని స్పష్టం చేశారు. నిజామాబాద్.. స్మార్ట్ సిటీ జాబితాలో ఉండాల్సిందని, కానీ కొందరి అసమర్థత వల్ల ఆ అవకాశం దక్కలేదన్నారు. పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా రైతు రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీశ్‌రావు మాట తప్పారని విమర్శించారు. జిల్లాలో విద్యా వైద్యం, క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

నామినేటెడ్ పదవుల ప్రక్రియ త్వరలోనే చేపట్టనున్నామని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశం లభిస్తుందని చెప్పారు. అమెరికాలో కేటీఆర్ చదివాడా, లేదా సర్టిఫికెట్ కొన్నాడా అని అంటూనే కేటీఆర్‌పై కోపంతో కొండా సురేఖ అలా మాట్లాడారని, పీసీసీ సూచనతో ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఎంతటి వారినైనా హైడ్రా వదిలిపెట్టదని, తమ కుటుంబ సభ్యులు కబ్జా చేసినా, పార్టీ నాయకులు కబ్జా చేసినా కూల్చి వేస్తామని స్పష్టం చేశారు.

మూసీని జీవనదిగా మారుస్తాం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- శంషాబాద్ మున్సిపాలిటీ నూతన భవనం ప్రారంభం



నవతెలంగాణ-శంషాబాద్

మూసీని జీవనదిగా మారుస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మూసీ నిర్వాసితులపై బీఆర్‌ఎస్ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. శనివారం రంగారెడ్డి శంషాబాద్‌లో హెచ్‌ఎండీఏ స్థలంలో రూ.5.70 కోట్లతో నిర్మించిన మున్సిపాలిటీ నూతన భవనాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు సాగు, తాగు నీరు అందించిన మూసీనదిని ఆ స్థాయిలో అభివృద్ధి చేయడం కోసమే సీఎం రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. నిర్వాసితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు లక్ష్యాలతో పరిపాలన సాగించడం ప్రభుత్వ ప్రాధాన్యత కాదని, అంతకంటే కూడా ప్రజలకు మెరుగైన జీవనశైలిని రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిజిటల్ కార్డు ప్రక్రియకు ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. ఎంపీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి మున్సిపాలిటీకి అధిక నిధులు వస్తున్నప్పటికీ వాటిని వాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బహదూర్‌గూడ, ఘాన్సిమియగూడ, కొత్వాల్‌గూడ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని మంత్రిని కోరారు. జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం అనుమతులివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీయూఎఫ్ఐడీసీ చైర్మెన్ చల్లా నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కె. సుష్మ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అప్పీళ్లను పరిష్కరించండి



విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డికి జాక్టో వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో జరిగిన తప్పిదాలపై వచ్చిన అప్పీళ్లను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని శనివారం హైదరాబాద్‌లో జాక్టో చైర్మెన్ జి సదానందంగౌడ్, సెక్రెటరీ జనరల్ రాధాకృష్ణ, కోశాధికారి కె కృష్ణుడు నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. బదిలీ అయి సబ్‌స్టిట్యూట్ లేని కారణంగా రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల సమయపాలన ఒక పీరియెడ్ తగ్గించి సాయంత్రం 3.30 గంటలకు ముగింపు సమయంగా మార్చాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలకు తరగతి గదికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులను నియమించుకోవాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినందున సంబంధిత నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎల్ఎఫ్ఎల్ పోస్టులను 5,571పైగా మంజూరు చేసి, బీఎడ్ అర్హత కలిగిన ఎస్జీటీలకు పదోన్నతి కల్పించాలని తెలిపారు.

పీఈటీ, భాషాపండితుల అప్‌గ్రెడేషన్ కంటే ముందు ఖాళీ అయిన 900లకు పైగా ఉన్న పీడీ, ఎస్ఏ (తెలుగు, హిందీ) పోస్టులను అర్హత ఉన్న ఎస్జీటీలకు పదోన్నతి కల్పించాలని సూచించారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైంస్కేల్‌ను ఇవ్వాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా సెలవులివ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన జిల్లాలు, డివిజన్‌లు, మండలాలకు డీఈవో, డిప్యూటీఈవో, ఎంఈవో పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని కోరారు. ప్రతి మండలానికి ఇన్‌చార్జీ ఎంఈవో పోస్టుల్లో సీనియర్ ప్రధానోపాధ్యాయులకు అవకాశం కల్పించాలని సూచించారు. 317 జీవోను సమీక్షించి తక్షణమే బాధితుల అప్పీళ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాక్టో నాయకులు ఎం పర్వత్‌రెడ్డి, కె చైతన్య, మోహన్‌రెడ్డి, జి హేమచంద్రుడు, టి అంజయ్య, బి నాగేశ్, ఎం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

జాక్టోలోకి పీఆర్టీయూ తెలంగాణ

పీఆర్టీయూ తెలంగాణ జాక్టోలో చేరింది. ఈ మేరకు పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఎం చెన్నయ్య శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో జాక్టో ఏర్పాటులో తాము కీలకంగా వ్యవహరించామని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై వ్యక్తిగతంగా కాకుండా ఒక జట్టుగా పోరాడాలనే సంకల్పంతోనే తాము తిరిగి జాక్టోలో చేరామని పేర్కొన్నారు.



ప్రకృతిని పూజించే

అరుదైన పండుగ బతుకమ్మ

ఓయూ సంబురాల్లో మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఓయూ

ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని, సంస్కృతిని ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క అన్నారు. శనివారం హైదరాబాద్ ఓయూలో ఉద్యోగ సంఘాలు నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు ఆమె హాజరై మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహజసిద్ధమైన వాతావరణం, స్థితిగతులను దాటి ప్రస్తుత సమాజం చాలా దూరం ప్రయాణించిందన్నారు. బతుకమ్మ పూల పండుగకు తెలంగాణ సమాజానికి వందల ఏండ్లుగా ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. పూలు, చెట్టు, పుట్ట, నీటిని పూజించుకునే అద్భుతమైన సమాజం తెలంగాణ అని తెలిపారు. సహజమైన ఔషధ గుణాలు కలిగిన పూలను పూజించి చెరువుల్లో నిమజ్జనం చేయటం ద్వారా నీరు శుద్ధి అవుతుందన్నారు. ఇలా తెలంగాణలోని ప్రతి సంప్రదాయం వెనుక విజ్ఞానం ఉందన్నారు. ఈ సందర్భంగా ఓయూ మహిళా ఉద్యోగులకు సీతక్క బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పప్పుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పోరాటాలకు ప్రతిరూపమైన సమ్మక్క సారలమ్మల ప్రాంతం నుంచి వచ్చిన సీతక్క ఉస్మానియా గడ్డపై జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనడం ఓయూకు గర్వకారణమన్నారు. ఏటా ఓయూ ఉద్యోగ సంఘాలు ఏర్పాటు చేస్తున్న బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటున్న మహిళా ఉద్యోగులకు ఓఎస్డీ ప్రొ॥రెడ్యానాయక్, యూజీసీ డీన్ ప్రొ॥జి. మల్లేశం అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని మంత్రి సీతక్కకు ఓయూ ఎన్జీవో సంఘం అధ్యక్షులు జ్ఞానేశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ లా డీన్ విజయలక్ష్మి, ప్రొఫెసర్ లావణ్య, ఉద్యోగ సంఘాల నాయకులు నాగరాజు, శివశంకర్, అక్బర్ బేగ్, విజయ్ కుమార్, రాకేష్, అవినాష్, ప్రణీత, హైమావతి, స్వాతిరెడ్డి, సుధ, సహాసిని, లక్ష్మి, మహిళా ప్రొఫెసర్లు, బోధన, బోధనేతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చొరవతో హైదరాబాద్ చేరుకున్న సౌదీ బాధితుడు

- రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నిర్మల్ జిల్లావాసి రాథోడ్ నాందేవ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కువైట్-సౌదీ అరేబియా సరిహద్దుల్లోని ఎడారిలో ఒంటెల కాపరిగా కష్టాలు అనుభవించిన నిర్మల్ జిల్లావాసి రాథోడ్ నాందేవ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో స్వదేశానికి చేరుకున్నారు. రియాద్ నుంచి హైదరాబాద్‌కు క్షేమంగా వచ్చారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రూవి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ అనే గిరిజనుడు ఇంటిపని వీసాపై కువైట్ వెళ్లారు. అరబ్బు యజమాని అతన్ని కువైట్ నుంచి అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరిగా పనిచేయించారు. యాజమాని హింసను తట్టుకోలేకపోతున్నానంటూ, నిత్యం నరకం అనుభవిస్తున్నాననీ, ఎడారి తనను రక్షించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డిని ఆ బాధితుడు వేడుకున్నారు. సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. సీఎం ఆదేశాల మేరకు జీఏడీ ఎన్నారై శాఖ అధికారులు కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని ఇండియన్ ఎంబసీలతోపాటు అక్కడి సామాజిక సేవకులు, ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయం చేశారు. నాందేవ్‌ను రక్షించి స్వదేశానికి వచ్చేలా చేశారు. సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) బృందం కూడా ఆయన స్వదేశానికి వచ్చేందుకు కృషి చేసింది. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ అనిల్ ఈరవత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్‌తోపాటు గల్ఫ్ బాధితుడు రాథోడ్ నాందేవ్ తన కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



హైదరాబాద్ బుక్ ఫెయిర్ గౌరవ సలహాదారులుగా ఎమ్మెల్సీ ప్రొ॥ కోదండరాం, సాహితీవేత్త రామచంద్రమూర్తి

- డిసెంబర్‌లో నిర్వహణకు సన్నాహాలు

నవతెలంగాణ - ముషీరాబాద్

హైదరాబాద్ బుక్‌ఫెయిర్ గౌరవ సలహాదారులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సాహితీవేత్త రామచంద్రమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అలాగే కొత్త నిబంధనలను ఆమోదించింది. బుక్ ఫెయిర్ డిసెంబర్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. త్వరలోనే వాటి సమాచారం, తేదీలతో పాటు స్టాళ్ల ఏర్పాటు వివరాలను వెల్లడి స్తామని బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకూబ్ తెలిపారు. అనంతరం రాంచం ద్రమూర్తిని కమిటీ పక్షాన సత్కరించారు. సమావేశంలో బుక్ ఫెయిర్ కమిటీ ప్రధాన కార్యదర్శి వాసు, ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శి సూరిబాబు, ఎమ్మెస్కో అధినేత విపయ్కుమార్, వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్త్ సిటీ కాదు..ఫోర్ బ్రదర్స్ సిటీ

(మొదటిపేజీ తరువాయి)

భావించారని గుర్తు చేశారు. రూ.200 కోట్లతో మెడికల్ కళాశాల, లా కళాశాల, 400 పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫార్మాసిటీ రద్దుచేసి, ఫోర్త్ సిటీగా నిర్మాణం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. ఫార్మాసిటీకి తప్ప, ఇతర ఏ అవసరాలకు కూడా ఈ భూములను వాడుకోవద్దనే నిబంధన ఆనాడే చేశామన్నారు. ఫార్మాసిటీ రద్దుతో ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ, రైతుబంధు, కల్యాణలక్ష్మి తులం బంగారం, మహిళ ఎకౌంట్ నెలకు రూ.2500, పంటలకు బోనస్ వంటి హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు. మంత్రులు అభివృద్ధిపై మాట్లాడకుండా గబ్బు మాటలు మాట్లాడుతున్నారని, సంస్కారం నేర్చుకోవాలని హితవు పలికారు. మూసీ ప్రక్షాళన పేరుతో రూ.1.50 లక్షల కోట్లు కొట్టేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. హైడ్రా పేరుతో ఇండ్లను కూల్చడం కాదని, ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైడ్రాను రద్దు చేయాలని, ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు.

మహిళలను గౌరవించే సంస్కారం సీఎంకు లేదు : ఎమ్మెల్యే సబిత

మహిళలను గౌరవించే సంస్కారం సీఎం రేవంత్‌రెడ్డికి లేదని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. తన కొడుకులకు మూడు ఫామ్ హౌస్‌లు ఎక్కడ ఉన్నాయో చూపించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పక్కదారి పట్టించడానికి హైడ్రా పేరుతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు.

మంత్రులకు కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని, మాట్లాడే విధానం నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ హెూంశాఖ మంత్రి మహమ్మద్ అలీ, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, నవీన్‌కుమార్, శంభీపూర్ రాజు, పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, అంజయ్య యాదవ్, జైపాల్‌యాదవ్, యువజన సంఘం రాష్ట్ర నాయకులు కార్తీక్‌రెడ్డి, రైతు బంధు మాజీ చైర్మెన్ వంగవీటి లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, కందుకూరు మార్కెటింగ్ మాజీ చైర్మెన్ సురసాని సురేందర్‌రెడ్డి, సింగల్ విండో చైర్మెన్ దేవరశెట్టి చంద్రశేఖర్, లక్ష్మీ నరసింహరెడ్డి, జిల్లా డైరెక్టర్ పొట్టి ఆనంద్, నాయకులు అంజయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జానీ మాస్టర్‌కు జాతీయ అవార్డు నిలిపివేత

- పోక్సో కేసు నమోదుతో ఆపేశాం : కమిటీ ప్రకటన



(ఫైల్)

హైదరాబాద్: కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్టు అవార్డు కమిటీ ప్రకటించింది. పోక్సో చట్టం కింద ఆయనపై కేసు నమోదైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. 2022 ఏడాదికి గానూ నేషనల్ ఫిల్మ్ అవార్డు ఫర్ బెస్ట్ కొరియోగ్రఫీకి జానీ మాస్టర్ ఎంపికయ్యారు. 8న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డు అందుకునేందుకు జానీ మాస్టర్‌కు ఆహ్వానం అందింది. ఆయన మీద కేసు నమోదు కావడంతో ఆహ్వాన పత్రికను ఉపసంహరించు కుంటున్నట్టు నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ సెల్ వెల్లడించింది. ఈ అవార్డు ఫంక్షన్ కోసం జానీ 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్ పొందిన విషయం తెలిసిందే.

అప్పుల భారంతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య

- ఆటో స్టార్ట్ వైరుతోనే ఫ్యాన్‌కు ఉరి
- అంతంత మాత్రంగానే ఉపాధి



(ఫైల్)

నవతెలంగాణ-బోనకల్

అప్పుల భారంతో ఓ ఆటో డ్రైవర్ తన ఆటో స్టార్ట్ చేసే వైరుతోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖమ్మం జిల్లా బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. కుటుంబ సభ్యులు, ఆటో డ్రైవర్లు తెలిపిన వివరాల ప్రకారం.. చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అమరబోయిన పాపారావు (ధనయ్య)(30) సుమారు పదేండ్లుగా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, పాపారావు ఇటీవల ఓ ఆటోను కొనుగోలు చేశాడు. ప్రతినెలా పదివేల రూపాయలు కిస్తీ చెల్లించవలసి ఉంది. ఇంకా 10 కిస్తీలు చెల్లించాల్సి ఉంది. ఆటో ద్వారా ఆదాయం గణనీయంగా పడిపోయింది. దాంతో అప్పుల భారం పెరిగింది. కిస్తీలు, కుటుంబ పోషణ భారంగా మారింది. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించని సమయంలో ప్రతిరోజు రూ. 800 నుంచి రూ. 1000 వరకు ఆటో ద్వారా ఆదాయం వచ్చేది.

ప్రస్తుతం రూ.300 నుంచి రూ.400 కూడా రావడంలేదు. ప్రతిరోజులాగే శుక్రవారం రాత్రి ఇంటికి వచ్చిన దగ్గర నుంచి ఈ నెల ఆటో కిస్తీ ఎలా కట్టాలంటూ ఆవేదన వ్యక్తం చెందాడు. తీవ్ర మనస్తాపనకు గురైన పాపారావు శుక్రవారం రాత్రి బలవంతంగా భార్య పిల్లలను బయటకు పంపించి తన ఆటోని స్టార్ట్ చేసే వైరుతోనే ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొన్నాడు. గమనించిన భార్య చుట్టుపక్కల వారిని పిలిపించి తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లేసరికే పాపారావు మృతి చెందాడు. వెంటనే భార్య 100కు ఫోన్ చేసి సమాచారం అందించింది. బోనకల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని శనివారం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కడగండ్ల మధుబాబు తెలిపారు. కాగా, మృతుడు అమరబోయిన పాపారావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె వెన్నెల ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. మరో కూతురు యశ్విత, కొడుకు యశ్వంత్.. కవల పిల్లలు. వీరికి నాలుగేండ్లు మాత్రమే ఉన్నాయి. చిన్నపిల్లలు కావటంతో భార్య నీలావతి ముగ్గురు పిల్లలను పెట్టుకొని ఇంటి వద్దనే ఉంటుంది. పాపా రావు మృతితో ఆ కుటుంబం వీధిన పడింది. తండ్రి మృతదేహంపై కుటుంబ సభ్యులు రోదిస్తుండగా అభం శుభం తెలియని చిన్నారులు ఆడుకుంటూ ఉన్నారు. ఆ సంఘటనను చూసిన ప్రతి ఒక్కరూ కన్నీరు పెట్టారు.

హర్యానా దంగల్ పూర్తి

అసెంబ్లీ ఎన్నికల్లో 65 శాతం ఓటింగ్

- యమునానగర్‌లో పోలింగ్ అత్యధికం : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పంకజ్ అగర్వాల్ వెల్లడి
- ఈ నెల 8న తుది ఫలితాలు
- కాంగ్రెస్‌దే అధికారమంటున్న ఎగ్జిట్‌పోల్ రిజల్ట్స్



చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరిగింది. 65 శాతం పోలింగ్ నమోదైనట్టు హర్యానా ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తమై ఉన్నది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్న హర్యానా అసెంబ్లీలో ప్రధాన పోటీ అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్య ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. హ్యాట్రిక్ విజయంపై బీజేపీ, దశాబ్దం పాటు అధికారానికి దూరం కావటంతో ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉన్నది. ఈనెల 8న తుది ఫలితాలు వెల్లడై అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది. తదుపరి సీఎం ఎవరో తేలనున్నది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు మాత్రం కాంగ్రెస్ తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నదని చెప్తున్నాయి. సీఎం నాయబ్ సింగ్ సైనీ, కాంగ్రెస్‌కు చెందిన భూపిందర్ సింగ్ హుడా, వినేశ్ ఫొగాట్, జేజేపీ నేత దుశ్యంత్ చౌతలాతో పాటు 1027 మంది అభ్యర్థుల గెలుపోటములను ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు.

హర్యానా ప్రధాన ఎన్నికల అధికారి పంకజ్ అగర్వాల్ తెలిపిన వివరాల ప్రకారం.. మొత్తం 2.03 కోట్ల మంది అర్హులైన ఓటర్లున్నారు. 20,632 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో 8,821 మంది శతాధిక వయస్కులైన వృద్ధులున్నారు. పలు పార్టీల నుంచి, ఇండిపెండెంట్లు కలుపుకొని మొత్తం 1031 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో 101 మంది మహిళలు. 464 మంది స్వతంత్రులు. యమునానగర్‌లో అత్యధికంగా 56.79 శాతం ఓటింగ్ నమోదైంది. తర్వాతి స్థానాల్లో మేవాట్ (56.59 శాతం) ఉన్నది. పంచకుల, గుర్గావ్, సోనిపట్‌లలో తక్కువ పోలింగ్ రికార్డయ్యింది. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలుగా బీజేపీ, కాంగ్రెస్, ఆప్, ఐఎన్ఎల్‌డీ-బీఎస్పీ, జేజేపీ-ఆజాద్ సమాజ్ పార్టీలు ఉన్నాయి. గత 2019 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 40 సీట్లతో అధికారాన్ని దక్కించుకోగా.. కాంగ్రెస్ 31 సీట్లకు పరిమితమైంది. జేజేపీ 10 స్థానాలను గెలుచుకున్నది.

ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్‌కు జై

హర్యానా అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత ఎగ్జిట్ పోల్ ఫలితాలు సాయంత్రం ఆరు తర్వాత వెలువడ్డాయి. ఇందులో దాదాపు అన్నీ కూడా హర్యానాలో కాంగ్రెస్‌దే అధికారం అని చెప్తున్నాయి. రిపబ్లిక్ టీవీ-మాట్రైజ్ పోల్.. హస్తం పార్టీకి 55-62 సీట్లను, బీజేపీకి 18-24 స్థానాలను కట్టబెట్టింది. పీపుల్ పల్స్ కాంగ్రెస్ 44-54 స్థానాలను, బీజేపీ 15-29 సీట్లను గెలుస్తుందని అంచనా వేసింది. దైనిక్ భాస్కర్ సర్వే కూడా ఇదే ఫలితాన్ని ప్రతిధ్వనించింది. ధ్రువ్ రీసెర్చ్ పోల్స్ ప్రకారం హస్తం పార్టీకి 50-64 స్థానాలు, బీజేపీకి 22-32 అసెంబ్లీ సీట్లు రానున్నాయి. టీవీ-టుడే సీ ఓటర్ అంచనాల ప్రకారం కాంగ్రెస్ 50-58 స్థానాలు, బీజేపీ 20-28 సీట్లను దక్కించుకోనున్నాయి. అయితే, కింగ్‌మేకర్‌గా నిలుస్తుందనుకున్న జేజేపీ.. అలాంటి అవకాశాలేమీ లేవని ఎగ్జిట్ పోల్ ఫలితాలు స్పష్టం చేశాయి.

మూసీ ప్రక్షాళన పై బీజేపీ, బీఆర్ఎస్ అసత్య ఆరోపణలు

- వారికి సరైన సమాధానం చెప్పాలి : భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల మూసీ నది పరివాహక రైతులతో సదస్సు



నవతెలంగాణ- నాగోల్

మూసీ నది ప్రక్షాళనపై అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీకి సరైన సమాధానం చెప్పేందుకు సిద్ధం కావాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మూసీ నది ప్రక్షాళనపై శనివారం నాగోల్ డివిజన్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల రైతుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రారంభమైన మూసీనది నల్లగొండ జిల్లాలో ప్రవహిస్తూ కృష్ణానదిలో కలుస్తుందన్నారు. పూర్వం మూసీ నది హైదరాబాద్ నగరానికి తాగునీరును అందిస్తూ ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో రైతాంగానికి సాగునీరు అందించేదని తెలిపారు. అలాంటి నది నేడు మురికి కూపంగా మారి ఒకవైపు నగర ప్రజలను అనారోగ్యాలకు గురి చేస్తుందని, మరోవైపు ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లా రైతాంగానికి తీరని నష్టాన్ని కలిగిస్తున్నదని అన్నారు. నగరంలోని ఫ్యాక్టరీల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను, మురికి నీటిని మూసీలోకి వదలడంతోనే నది పూర్తిగా కాలుష్యమైందని తెలిపారు. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నదిని ప్రక్షాళన చేసి నగరానికి తాగునీటిని అందించి, ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల రైతాంగానికి స్వచ్ఛమైన సాగునీటిని అందించేందుకు కృషి చేస్తోందన్నారు. అయితే ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ.. తప్పుడు ఆరోపణలు చేస్తూ పరివాహక ప్రాంత ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న పేదలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఇల్లు కోల్పోయిన వారికి ఇతర ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయిస్తూ వారికి తక్షణ సహాయం కింద రూ. 25 వేల నగదును, వారి పిల్లల చదువులకు, వారి ఆరోగ్యాలకై కమిటీలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ఆరోపణలు, మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు. జహీరాబాద్ ఎంపీ సునీల్ కుమార్ మాట్లాడుతూ.. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కేవలం 10 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, దాన్ని జీర్ణించుకోలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. హైడ్రా వేరు, మూసీ నది ప్రక్షాళన వేరన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, మందుల సామెల్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కి గౌడ్, రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు చైర్మెన్లు, రంగారెడ్డి, నల్లగొండ, భువనగిరి జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కవిత్వం చెప్పడంలో యూత్ ట్రెండ్‌సెట్

ప్రాచీన సాహిత్యాన్ని వర్తమాన తెలుగు కవులు అధ్యయనం చేయాలి



- వచన కవిత్వంలో చమత్కారాలు ఉండాల్సిందే : యూత్ లిటరరీ ఫెస్ట్ ముగింపులో ఏనుగు నర్సింహారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మారుతున్న కాలంలోనూ కవిత్వం చెప్పడంలో యూత్ ట్రెండ్ సెట్ చేయడం సంతోషంగా ఉందని ప్రముఖ సాహితీవేత్త ఏనుగు నర్సింహారెడ్డి చెప్పారు. కవిత్వం పట్ల వారిలో అభిలాష ఉందన్నారు. వచన కవిత్వం విస్తృతంగా వస్తున్నదని తెలిపారు. అయితే నవల, పాట, కవిత్వం, నాటకం, కథ తదితరాంశాల్లో నోటి మీద చెప్పగలిగే వారున్నారని గుర్తు చేశారు. అంపశయ్య నవల రాసిన నవీన్‌కు అది ఇంటిపేరుగా మారిపోయిందని, రష్యా రచయిత ఎలెక్స్ హేలీ రచించిన రూట్స్ నవలా కూడా ప్రపంచంలోని అన్ని భాషల్లోకి తర్జుమా అయిందని గుర్తు చేశారు. ఆయన దాన్ని రాయడానికి 12 ఏండ్లు కష్టపడ్డారని తెలిపారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహితి, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) సంయుక్తంగా రెండు రోజుల పాటు నిర్వహించిన యూత్ లిటరరీ ఫెస్ట్ శనివారం ముగిసింది. తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే సలీమ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవల రాయడం ద్వారా జీవితాన్ని నిలబెట్టుకోవడం చాలా కష్టమని తెలిపారు. ప్రాచీన సాహిత్యాన్ని వర్తమాన కవులు అధ్యయనం చేయాలని సూచించారు. వందల నవలలు మార్కెట్లోకి వస్తున్నా, వడబోసిన వాటిని మాత్రం తప్పసరిగా చదవాల్సిన అవసరముందని తెలిపారు. కథలోనూ జీవితపు లోతులు ఉండాలంటూ రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన కాబూలీవాలా నవలను గుర్తు చేశారు. ఆ నవల ఎన్నో భాషల్లోకి తర్జుమా చేయబడిందన్నారు. 'కొత్త పుస్తకాలు చదవని, కొత్త ప్రాంతాలను సందర్శించని, కొత్త మనుషులను కలవని కవులు మరణిస్తారు' అని లాటిన్ ఆఫ్రికా నానుడిని ఈ సందర్భంగా ఉదాహరించారు. సొంత అనుభావాలను రాస్తూనే, సమాజ సమస్యలతో అనుసంధానం కావాలని యువ కవులకు ఉద్బోధించారు. ఈ సందర్భంగా చిగురారపల్లి ప్రసాద్ రాసిన చాట ప్రస్తానం అనే కథను గుర్తు చేశారు. పొట్లపల్లి రామారావు 'నీరు, బండరాయి'తో పలికించిన మాటలను ప్రస్తావించారు. వర్తమాన కవులకు ఒక దోరణి ఉండాలని సూచించారు. ప్రతి అంశాన్ని జాగురూకతతో పరిశీలించాలని కోరారు. వచన కవిత్వం గుత్తాధిపత్యంగా మారిందనే అపవాదును తొలగించి చమత్కారాలను జొప్పించాలని సూచించారు. తెలుగునేలపై కవిత్వం ఆ దిశగా పయనించాలని కోరారు. స్త్రీ కవిత్వం కూడా బాగా రాస్తున్నారని కవులను అభినందించారు.

సాహిత్యం పతనావస్థలో కాదు.. ఎదుగుతున్న దశలో ఉంది : ఆనందాచారి

తెలుగు నేలలో సాహిత్యం పతనావస్థలో లేదని, ఎదుగుతున్న దశలో ఉందని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఆనందాచారి చెప్పారు. సాహిత్యంలో ఇంకా ప్రగతి, పురోగతి సాధించాలని అభిప్రాయపడ్డారు. సాహిత్యరంగంలోకి యూత్ రావడం లేదనే అపవాదు లిటరరీ ఫెస్ట్‌లో పటాపంచలైందన్నారు. 'తెలుగు నేల మీద సాహిత్యం పతనావస్థకు చేరుకుంది. వారికి ఆదరణ లేదు. వారిలో ఉత్సాహం లేదు. గ్రూపులుగా విడిపోయారు. ఐక్యత లేదు' అనే విమర్శలు పాక్షికమేనన్నారు. ప్రజల ఆవేదన, కన్నీళ్లు, కష్టాలను కవులు గుర్తించినప్పుడే కవిత్వానికి ఆదరణ పెరుగుతుందని సూచించారు. కవిత్వం ఒక సామూహిక ఉద్వేగం నుంచి వస్తుందన్నారు. ఉనికిని (స్థితి-మతి) బట్టి చైతన్యం ఆధారపడి ఉంటుందన్నారు. దళితులు ఎదుర్కొంటున్న బాధలు అన్నీ ఇన్నీ కావనీ, అవి బయట నుంచి చూస్తే అర్థం కావని, లోతుల్లోకి పోవాలన్నారు.

మతోన్మాదంపై విస్తృతంగా కవిత్వం రావాలి : కోట రమేష్

దేశంలో మతోన్మాదం పెచ్చరిల్లుతున్నదనీ, అవి ప్రమాదకరంగా మారాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి అంశాలపై విస్తృతంగా సాహిత్యం రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మతోన్మాదంతో దేశానికి వచ్చే ప్రమాదం పొంచి ఉందన్నారు. సమాజ మార్పు కోసం కథలు, కవితలు, నవలు రావాలని సూచించారు. యూత్ లిటరరీ ఫెస్ట్ ద్వారా కవులు తమ భావాలను చెప్పేందుకు అవకాశం ఏర్పడిందని, ఈ ప్రక్రియను కొనసాగిస్తామన్నారు. యూత్ లిటరరీ ఫెస్ట్‌కు తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహనకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, నగర కార్యదర్శి జావెద్, అధ్యక్షులు హష్మీబాబు, తెలంగాణ సాహితి రాష్ట్ర నాయకులు బూర్గు గోపికృష్ణ, పురిమళ్ల సునంద తదితరులు ఉన్నారు. అంతకు ముందు పలువురు యువకవులను సన్మానించారు. డాక్టర్ తిరునగరి శరత్‌చంద్ర అధ్యక్షతన జరిగిన 'పాటపై చర్చ'లో ప్రముఖ సినీగీత రచయితలు పూర్ణాచారి, కడలి సత్యనారాయణ, గడ్డం వీరు, కువ్వారపు నాగరాజు, మల్లెగోడ గంగాప్రసాద్ గీత రచయితలుగా తమ ప్రస్థానాన్ని, అందులో ఉండే సాదకబాధకాలను పంచుకున్నారు. అనంతరం తండ హరీశ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కవిత్వంపై చర్చలో తగుళ్ల గోపాల్, శ్రీనిధి విప్లవశ్రీ, నాగిళ్ల రమేష్, కుడికాల వంశీధర్, దొంతం చరణ్ యువత రాస్తున్న కవిత్వంపై విశ్లేషణ చేస్తూ తమ స్వీయ కవితలు వినిపించారు. చివరగా బూర్గు గోపికృష్ణ ఆధ్వర్యంలో యువకవులు తమ కవితలు వినిపించారు.

ఆశాలకు సెప్టెంబర్ పారితోషికం చెల్లించాలి

- వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌కు ఆశా వర్కర్స్ యూనియన్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశాలకు సెప్టెంబర్ పారితోషికం, రెండేండ్ల లెప్రసి సర్వేలో చేసిన పల్స్ పోలియో డబ్బులను తక్షణమే చెల్లించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కర్ణన్‌ను శనివారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి జయలక్ష్మి, ఉపాధ్యక్షులు టి యాదమ్మ, నాయకులు మీనా, పి సంపూర్ణ కలిసి వినతిపత్రం సమర్పించారు. కమిషనర్ స్పందిస్తూ రెండు, మూడు రోజుల్లో చెల్లిస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. లెప్రసి, పల్స్ పోలియో డబ్బుల చెల్లింపుపై ఎలాంటి హామీ ఇవ్వలేదని పేర్కొన్నారు.

బతుకమ్మ వీడియో పాటను ఆవిష్కరించిన వాణీప్రసాద్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సూపధా క్రియేషన్స్ సంయుక్తంగా రూపొందించిన బతుకమ్మ సంబురాల వీడియో పాటను సాంస్కృతిక, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్ శనివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ అంటే ప్రకృతికి ధన్యవాదాలు చెప్పడమని అన్నారు. పూలనే దేవతలుగా పూజించే ఇలాంటి పండుగ ఎక్కడా లేదన్నారు. రాష్ట్రంలోని ప్రతి పల్లె పూల తెరులై బతుకమ్మ పండుగను ఆడుతున్నదని వివరించారు. ఈ పాట చిత్రణ బాగుందని ఆమె ప్రశంసించారు. గాయని శృతి ఆలపించగా, సాహిత్యం తంగిళ్ల శ్రీదేవిరెడ్డి, సంగీతం ఎంఎం శ్రీలేఖ సమకూర్చగా, నాగదుర్గ, వీణా, స్వాతి బృందం ఈ పాటలో అభినయించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సీనియర్ జర్నలిస్టు పొన్నం రవిచంద్ర, డైరెక్టర్ చేతన్, డీవోపి తిరుపతి, రచయిత్రి అయినంపూడి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో బతుకమ్మ పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఈ సుధారాణి, అకడమిక్ డైరెక్టర్ ఘంటా పుష్పా చక్రపాణి, మహిళా విభాగం ఇన్‌చార్జి డైరెక్టర్ జి మేరీ సునంద శనివారం ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లవి కబ్డే, రజని, ఎ.రమాదేవి, మంజుల, సులోచన, సుహాసిని, రుశేంద్ర మణి, కామాక్షి, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడారు.

తెలంగాణ భవన్‌లో..

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో శనివారం బతుకమ్మ పండుగ సంబురంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ పాటలను పాడుతూ ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్‌రెడ్డి, గొంగిడి సునిత బతుకమ్మ పాటలు పాడారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ భవన్ కోలాహలంగా మారింది.

అనాథలను చేయం : సీఎం

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. తమ ప్రభుత్వానికి ఎవరిపైనా కోపం లేదనీ, ప్రజలకు మేలు చేయటమే ఏకైక ఎజెండాగా పని చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ సబర్మతీ నదిని అభివృద్ధి చేస్తే చప్పట్లు కొట్టి గొప్పగా పొగిడిన వారు, మూసీని అభివృద్ధి చేస్తామంటే ఎందుకు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్‌లకు పేదలపై నిజంగా ప్రేమ ఉంటే వారి వారి ఫామ్ హౌస్‌ల్లోని కొంత భూమిని పేదలకు దానం చేయాలంటూ ఎద్దేవా చేశారు. 'మీరు ఫామ్‌హౌసుల్లో జమీందారుల్లా బతుకుతారు... పేదలు మాత్రం మూసీ ముంపులో బతకాలా?' అని ప్రశ్నించారు. అవసరమైతే మలక్‌పేట రేస్ కోర్సును, అంబర్‌పేట పోలీస్ అకాడమీని హైదరాబాద్ బయటకు తరలించి, పేదలకు ఇండ్లు కట్టిద్దామంటూ సూచించారు. వారి సంక్షేమం కోసం ఏం చేయాలనే విషయమై ఆలోచిద్దాం, ముందుకు రండి అంటూ సీఎం ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 'మీ ఆస్తులు ఇవ్వకపోయినా ఫరవాలేదు, మీ అనుభవంతో ఏం చేద్దామో చెప్పండి...' అంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలకు చురకలంటించారు. అంతేగానీ.. ప్రభుత్వం ఏం చేసినా, కాలకేయ ముఠాలా అడ్డుకోవటం సరికాదని హితవు పలికారు.

కాకా.. ప్రజల ఆస్తి...

కాకా (వెంకటస్వామి)... ప్రజల ఆస్తి, పేదోళ్ల ధైర్యం అని సీఎం వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయి నేతల్లో కాకా వెంకటస్వామి ముఖ్యులన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా కాకా జయంతిని అధికారికంగా నిర్వహించడం ప్రభుత్వాల బాధ్యత అని చెప్పారు. 80 వేల మందికి పైగా నిరుపేదలకు ఇండ్లు ఇప్పించిన నేత కాకా అని, సింగరేణి సంస్థ కార్మికులకు అండగా నిలిచారని తెలిపారు.

ఆయన సేవలు చిరస్మరణీయం : ఉప ముఖ్యమంత్రి భట్టి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం గతంలో కాకా సలహాలు తీసుకున్నామని.. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రజా సమస్యల కోసం కాకా అహర్నిశలు పాటుపడ్డారని చెప్పారు. కాంగ్రెస్‌లో అంచెలం చెలుగా ఎదిగిన కాకా.. హైదరాబాద్‌లో ఉండే నిరుపేదలకు ఆశ్రయం కల్పించిన మహానేత అని కొనియాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. వెంకట స్వామి ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ.. విద్యా సంస్థల ద్వారా అంబేద్కర్ ఆశయా లను కాకా నెరవేర్చారని చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ పోరాటం లోనూ ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. ఎన్ని కష్టాలొచ్చినా కాంగ్రెస్‌ను వీడలేదని, కాకా జీవితంపై డాక్యుమెంటరీ తేవాలని అభిప్రాయపడ్డారు. మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. ప్రాణహిత ప్రాజెక్టు కార్యరూపానికి కాకానే కారణం అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కాకా మనందరికీ మార్గదర్శి అన్నారు. ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కోసమే అంబేద్కర్ విద్యా సంస్థలు ఏర్పాటు చేసినట్టు గుర్తుచేశారు. డొనేషన్లు లేకుండా విద్య అందించడమే అంబేద్కర్ విద్యా సంస్థల లక్ష్యమని చెప్పారు. అంబేద్కర్ విద్యాసంస్థలు జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న విషయాన్ని వివరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్, కాంగ్రెస్ సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

వేములవాడలో నూలు డిపో ఏర్పాటు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిరిసిల్ల జిల్లా వేములవాడలో నూలు డిపో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ శనివారం ఉత్తర్వులు (జీవో నెంబర్18) జారీ చేశారు. పవర్‌లూమ్ సెక్టార్ అవసరాల కోసం డిపో ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. నూలు డిపోకు తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్, వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (టీజీఎస్‌సీవో) నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. నూలు సేకరణ, నిర్వహణ, అవసరమైన నిల్వలు ఉంచడానికి కార్పస్ ఫండ్ కింద రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది.

శారదానగర్‌లో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్‌లో మార్నింగ్ వాక్‌లో భాగంగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకట్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చలో దామగుండం.. అటవీ ప్రాంతంలో బతుకమ్మ





- పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ

నవతెలంగాణ - వనస్థలిపురం

అటవీ ప్రాంతంలో చెట్లు నరికి పర్యావరణ విధ్వంసానికి కారణభూతమవుతున్న నేవీ రాడార్ కేంద్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ పిలుపునిచ్చారు. అనేక ప్రజా పర్యావరణ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా (రేపు) ఆదివారం వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, దామగుండం అటవీ ప్రాంతంలో బతుకమ్మ ఆట, పాట, మాట కార్యక్రమంలో ప్రజలు, ప్రజా సంఘాలు విరివిగా పాల్గొనాలని కోరారు. సకల జీవులకు ప్రాణాధారమైన పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రజలు విరివిగా కదలి రావాలని విజ్ఞప్తి చేశారు.

15 నుంచి 20 వరకు సీపీఐ(ఎం) ప్రచారోద్యమం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్

నవతెలంగాణ-చంపాపేట్

ఈ నెల 15 నుండి 20 వరకు సీపీఐ(ఎం) ప్రచార ఉద్యమాన్ని నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ తెలిపారు. హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మీనా, జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్ కుమార్, అబ్దుల్ సత్తార్, కిషన్‌లతో కలిసి ఎం.డి అబ్బాస్ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, రిటైల్, నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని, జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యాన్ని కాలరాసే నిరంకుశ విధానాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ.. సీపీఐ(ఎం) దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచారోద్యమంలో భాగంగా అక్టోబర్ 15 నుండి 20 వరకు హైదరాబాద్ సౌత్ జిల్లాలో ప్రచార ఉద్యమం నిర్వహించాలని కోరారు. దేశంలో ప్రజలు పెరిగిన ధరలతో విలవిలలాడుతుంటే.. ప్రధానమంత్రి మోడీ పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు, విద్వేష ప్రసంగాలతో బిజీగా గడుపుతున్నారని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ రిటైల్ ధరలు తగ్గించడం లేదని, ఆయిల్ కంపెనీలు కోట్ల రూపాయల లాభాలు దండుకునేలాగా కేంద్ర ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. డీజిల్, పెట్రోల్ ధరల వలన కూరగాయలు, ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పండుగ రోజుల్లో కూడా ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై బీజేపీ భారాలు వేయడం దారుణమని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక బీజేపీ విధానాలను సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు.

సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం..

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, నిరుద్యోగం, పేదరికం తీవ్రంగా పెరిగిపోయిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇది అత్యంత దుర్మార్గమని అని అన్నారు. జమిలి ఎన్నికల పేరుతో ప్రజల ప్రజాస్వామిక హక్కులను, రాష్ట్రాల హక్కులను హరించి, నిరంకుశ విధానాలను దేశంపై రుద్దాలని, ప్రజాస్వామ్యాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీయాలని బీజేపీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. దీన్ని ప్రజలు తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని శాఖలు ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించాలని, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రచార ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పెద్దలు, అభిమానులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నం పెట్టే రైతులకు అండగా కాంగ్రెస్







వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం
ఇప్పటికి ఎక్కడికి వెళ్లినా దర్శనమిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు
గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సీతక్క

నవతెలంగాణ- అబ్దుల్లాపూర్‌మెట్

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద వాడికి సంక్షేమ ఫలాలు అందుతాయని, ఇదీ పేదల ప్రభుత్వమని, దేశ చరిత్రలోనే ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని మహిళా శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, బాటసింగారంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ యెగ్గం మల్లేషలు హాజరయ్యారు. వారి సమక్షంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మెన్‌గా భాస్కరాచారిలతోపాటు పాలకవర్గ సభ్యులను మార్కెట్ ప్రథమ శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ రాజ్యాంగం బద్దంగా ప్రమాణస్వీకారం చేయించారు. సభాధ్యక్షత వహించిన చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల, వ్యవసాయ మార్కెట్ ఏజెంట్స్, ట్రేడర్ల సంక్షేమం, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, తన పదవీకాలం ముగిసేలోపు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సొంత ప్రాంగణాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సీతక్క, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణలు మాట్లాడుతూ.. వేలకోట్ల రూపాయల ఋణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభి వృద్ధి పనులను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు రోడ్ల మీద పడి ధర్నాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్న గత పది సంవత్సరాల కాలంలో రైతులకు చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తుందని అన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించుకోవడం బీఆర్ఎస్ నాయకులకు పరిపాటిగా మారిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతుల అండగా నిలిచిందనన్నారు. తెలంగాణ మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, అది చూసి తట్టుకోలేక బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తుందని, ఇష్టమైన వారే ఉచిత బస్సు ప్రయాణాలు చేస్తారని, నచ్చని వారు ఉచిత బస్ సౌకర్యాన్ని పొందకున్న వచ్చే నష్టమేమీ లేదనన్నారు. గత ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసం ప్రస్తుతం కొనసాగుతున్న వ్యవసాయ మార్కెట్ ప్రాంగణాన్ని నెలకు 70 లక్షల అద్దె చెల్లిస్తూ నడిపించిందని, దీంతో కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు. బీఆర్ఎస్ నాయకులకు చెందిన వారి షెడ్లు ఉండడంతో అద్దెకు నడుపుతున్నారని ఆరోపించారు. కోహెడలో వ్యవసాయ మార్కెట్ కు కేటాయించిన భూమిలో అత్యాధునిక హంగులతో, అన్ని రకాల సదుపాయాలతో సొంత భవనాన్ని త్వరలోనే నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, బుగ్గవరపు దయానంద్ గుప్తా, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్స్ పండుగల జయశ్రీ రాజు, మర్రి నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెట్రో ప్రయాణికులకు
ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కొనసాగించాలి



- ఎల్ అండ్ టీ సంస్థ ఎండీకి యువజన సంఘాల వినతి

నవతెలంగాణ- నాగోల్

మెట్రో రైల్ ప్రయాణికుల నుండి పార్కింగ్ చార్జీలు వసూళ్లు చేయడం అక్రమమని ఎల్ అండ్ టి సంస్థ తక్షణమే ఉపసంహరించుకోవాలని, మెట్రో ప్రయాణికులకు పార్కింగ్ సౌకర్యాన్ని ఉచితంగా కొనసాగించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, పీవైఎల్ రాష్ట్ర నేత బి.కృష్ణ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎల్ అండ్ టి సంస్థ పార్కింగ్ స్థలంలో సౌకర్యాలు కల్పించకుండా పేయిడ్ ఛార్జీల వసూళ్లకు వ్యతిరేకంగా యువజన సంఘాలు, మెట్రో ప్రయాణికులు సంయుక్తంగా నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ఎల్ అండ్ టి సంస్థదే అని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు.

ప్రయాణికుడు అప్పటికే వందల రూపాయలు చార్జీలు మెట్రో ట్రైన్ కి చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, అది కూడా రవాణా చార్జీలతో సమానంగా, అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని డిమాండ్ చేశారు. చిన్నపాటి వర్షానికే నాగోల్ మెట్రో పార్కింగ్ స్థలంలో చిత్తడిగా మారిందని, అదేవిధంగా ప్రయాణికుల వాహనాలకు ఎటువంటి రక్షణ లేదని, మౌలిక సదుపాయాలు లేవని విమర్శించారు. దీనిపై ఎల్ అండ్ టి సంస్థ సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎల్ అండ్ టీ సంస్థ పరిధిలో గల అనుబంధ సంస్థ అయిన ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్మెంట్ ద్వారా మెట్రో రైల్ సౌకర్యాల నిర్వహణకు సంబంధించిన బాధ్యతలు చూస్తున్నదని అన్నారు. అయితే మెట్రో సంస్థ ఎల్ అండ్ టీ సంస్థకు 30 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ ఇచ్చిందని, నిబంధనలకు లోబడే నిర్వహణ విషయంలో ఎల్ అండ్ టీ వ్యవహరించాలి..కానీ నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ఛార్జీలను వసూళ్ళు చేస్తున్నదని ఆరోపించారు. ఛార్జీలు వసూళ్లు చేయాలంటే పార్కింగ్ స్థలంలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని, షెడ్లు, సీసీ కెమెరాలు, టాయిలెట్స్, సెక్యూరిటీ తదితర సౌకర్యాలు కల్పించకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సత్య ప్రసాద్, శేఖర్, గిరి బాబు, కళ్యాణ్, సురేష్, మురళి(ఏ.ఐ.వై.ఎఫ్), కొల్లూరు భీమేష్, బంగారి శ్రీనివాస్, జీ. మహేష్, శంకర్, బి. సాయి, రాజు (పి.వై.ఎల్) నాయకులు పాల్గొన్నారు.

దసరాకు ఊరెళ్తున్నారా..? ఇండ్లు భద్రం

- తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తున్న దొంగలు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పోలీసులు



నవతెలంగాణ - మీర్‌పేట్

దసరా పండుగ వచ్చిందంటే చాలు ఇంటిల్లిపాది సొంత ఊర్లకు పయనం అవుతుంటారు. ఇదే అదునుగా దొంగలు ఇండ్లను దోచేస్తుంటారు. ఊర్లకు తొందరగా వెళ్లేందుకు హడావిడిగా ఇంట్లోని విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, డబ్బులు జాగ్రత్తగా పెట్టుకోకుండా..బీరువాలకు, లాకర్స్‌కు తాళం వేయకుండా వెళ్తుంటారు. ఇదే అదునుగా భావించి దొంగలు రెచ్చిపోయి ఇళ్లు గుల్ల చేస్తారు. అందుకే ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు మీర్‌పేట్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కీసర నాగరాజు సూచించారు. ప్రజలను అవేర్నెస్ చేయడం కోసం వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగకు వెళ్ళే ప్రజలకు దొంగతనాల నివారణకు మీర్ పేట్ పోలీస్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు ప్రజలకు పలు సూచనలు చేశారు. మీరు ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు నగదు, బంగారం ఆభరణాలు పెట్టకుండా, వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవడం ఉత్తమం. బీరువా తాళం చెవులు బీరువాపైన కానీ, బీరువాలోని బట్టల క్రింద, ఇంట్లో పెట్టి వెళ్లవద్దు అని సూచించారు. అలాగే విలువైన వాహనాల తాళం చెవులు కూడా వెంట తీసుకుని వెళ్తే మంచిదన్నారు. ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్లం పెట్టకండి, ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి, ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దు, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలి, ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి, పేపర్ బాయ్ మరియు పాలు వేసే వాళ్లకు రావద్దని చెప్పాలని అన్నారు. మీరు ఊరికి వెళ్ళేటప్పుడు మీకు నమ్మకమైన వారికి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని అని సూచించారు. బయట గేటుకు లోపల నుంచి తాళం వేయాలన్నారు. మీ ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచాలన్నారు. ఊరికి వెళ్ళిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలని పేర్కొన్నారు. బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలను వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిదని చెప్పారు.

మీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉంది, భద్రత ఎక్కువగా ఉంటుందన్నారు. మీ ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకొని, వాటిని మీ మొబైల్‌కి అనుసంధానం చేస్తే, మొబైల్ ఫోన్ ద్వారా సీసీ కెమెరా దృశ్యాలను ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మీ ఇంటి సమీపంలో కానీ, మీ కాలనీలో కానీ ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, మీకు ఎవరిమీదైనా అనుమానం వచ్చిన వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ నెంబర్: 8712662646, కీసర నాగరాజు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సెల్ నెంబర్: 8712662303..

'కళాకారులను ప్రభుత్వమే ఆదుకోవాలి'



నవతెలంగాణ-పెద్దఅంబర్‌పేట్

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ -2 సీపీఐ ఆఫీస్‌లో తెలంగాణ ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా నిర్మాణ బాధ్యులు ముత్యాల యాది రెడ్డి హాజరై ఆగస్టు 7న రవీంద్రభారతిలో ప్రజా కళల పండుగ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆరోజు కళాకారులకు స్వతంత్ర పత్రాలు ఇవ్వడానికి కుదరని పక్షంలో ఈరోజు సమావేశమై ప్రతి ఒక్క కళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పల్లె నరసింహ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజానాట్యమండలి భారత కమ్యూనిస్టు పార్టీకి ఒక ఉత్తేజాన్ని కొత్త నడ వడికనీ ఇస్తుందన్నారు. ఎప్పటికప్పుడు కవులు, కళాకారులచే నూతన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కళారుపాలు రూపొందించుకుంటూ పేద, మధ్య తరగతి ప్రజలలో ప్రదర్శిస్తూ ముందుకు తీసుకెళుతుందని చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రజల మధ్య నిరంతరం ఆటపాటలతో ప్రజల బాధలు ప్రభుత్వాలకు తెలియజేస్తూ ముందుండి పోరాడుతుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులే ముందు భాగాన నిలబడి తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగమయ్యారని గర్వంగా కొనియాడారు. అలాంటి కళాకారుల జీవితాలను ప్రభుత్వమే కాపాడాలని, తెలంగాణ కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రభుత్వమే ఆయా వృత్తి కళాకారులకు శిక్షణ తరగతులు ఇప్పించి కళలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా బాధ్యులు ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ ప్రజా పోరాటాల్లో మహిళలకు జరిగే అన్యాయాలను, రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధరలను, నిరుద్యోగ యువకుల ఉద్యోగ ప్రస్తావనలో ప్రజానాట్యమండలి ముందుండి వారి యొక్క బాధలు ఈ ప్రభుత్వాలకు తెలిపి, వాటి సాధనలో ముందుండే విధంగా పాటలను రాయాలన్నారు. ఇల్లు లేని నిరుపేదల కోసం జరుగుతున్న పోరాటంలో మీ వంతుగా పాటల ద్వారా వారి కష్టాలను ప్రభుత్వాలకు తెలపాలని, అలాంటి కార్యక్రమాలకు జిల్లా నిర్మాణ బాధ్యులుగా నా వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా సహా కార్యదర్శి అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ముచ్చ పోతు రాము, ఆర్ఎన్ఆర్ కాలనీ ఇంచార్జ్ చిర్ర శేఖర్, కాలనీ సహాయ కార్యదర్శినిరంజన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు హరి సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మానస, జిల్లా కోశాధికారి పగడాల మహేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

'కాంటినెంటల్'కు
ది బెస్ట్ హాస్పిటల్ ఎక్సలెన్స్ అవార్డు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరానికి చెందిన కాంటినెంటల్ హాస్పిటల్స్‌కు హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగిన ప్రతిష్టాత్మక జీ-స్పార్క్ 2024 వేడుకలో బెస్ట్ హాస్పిటల్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్, యాంటీమైక్రోబయల్ స్టీవార్డ్‌షిప్‌లో అత్యుత్తమంగా గుర్తించినందుకు, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను అమలు చేస్తున్నందుకు ఈ విజయాన్ని సాధించింది. ఈ అవార్డును కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపక చైర్మెన్ డాక్టర్ గురు ఎస్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ రఘు ఎస్ రెడ్డికి జీ-స్పార్క్ చైర్మెన్ డాక్టర్ రంగారెడ్డి, వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ బీజే రావు అందజేశారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఛాన్సలర్ కో చైర్, జీ-స్పార్క్ డాక్టర్ బీఆర్ షామన్న, కో చైర్ ఆర్ గోవింద్ హరి, ఇతర జీ-స్పార్క్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గురు ఎస్ రెడ్డి మాట్లాడుతూ ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌తోపాటు దేశవ్యాప్తంగా ఇన్‌ఫెక్షన్ ప్రివెన్షన్ కంట్రోల్, యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్‌లో బెస్ట్ హాస్పిటల్ అవార్డును అందుకోవడం గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. తాము హాస్పిటల్‌ను స్థాపించినప్పటి నుంచి, 11 ఏండ్లుగా ఇన్‌ఫెక్షన్‌లను నియంత్రించడానికి నివారణ చర్యలు తీసుకుంటున్నామనీ, దీని ఫలితంగా ఆరేండ్లుగా తాము వివిధ అక్రిడిటేషన్‌లను పొందామని తెలిపారు. ఇప్పుడు 0.02శాతం ఇన్‌ఫెక్షన్ రేటును కొనసాగించినందుకు ఈ అవార్డుతో గుర్తింపు పొందినట్టు తెలిపారు.

పూలు, పండ్ల వ్యాపారులకు
ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపండి

- వనస్థలిపురం తూర్పు 22 కాలనీల జాయింట్ యాక్షన్ కమిటీ



నవతెలంగాణ-వనస్థలిపురం

పూలు, పండ్ల వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపాలని వనస్థలిపురం తూర్పు 22 కాలనీల జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హుడా సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో వనస్థలిపురం తూర్పు 22 కాలనీల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతు బజార్ వద్ద పూలు, పండ్ల వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతకాలి అని కోరారు. ఈ చర్యలను వనస్థలిపురం తూర్పు (22) కాలనీల అసోసియేషన్ తరపున మేమందరం ముక్త కంఠంతో ఏకగ్రీవంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఇక్కడ జరిగే ప్రమాదాల వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, చుట్టుపక్కల కాలనీలలో కొన్ని లక్షల మంది జీవిస్తూ నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. వీరందరి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఏ రాజకీయ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, స్థానిక ఏ రాజకీయ పార్టీ నేతలు ఈ విషయాన్ని సమర్థించకూడదు అనేది మా అభిప్రాయం.. మేము వారికి వ్యతిరేకం కాదు, వారి జీవనోపాధి గురించి ఇంతమంది ప్రజలను ఇబ్బందులకు గురి చేయటం సబబు కాదన్నారు. వనస్థలిపురం రైతుబజార్ చౌరస్తా వద్ద సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం తూర్పు కాలనీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్, కార్యదర్శి గుత్తా లక్ష్మణ్ రెడ్డి, కోశాధికారి బి.శ్రీనివాస్, హుడా సాయి నగర్ కాలనీ అధ్యక్షులు రమణా రెడ్డి, కార్యదర్శి తిరుమల్ రెడ్డి, వనస్థలిపురం తూర్పు (22) కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎలైట్ పారామెడికల్ కాలేజీలో బతుకమ్మ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎలైట్ పారామెడికల్ కాలేజీలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు పారామెడికల్ కాలేజ్ చైర్మెన్ ఎండి మౌలానా, కరస్పాండెంట్ ఎండి జాంగిర్ బాషా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ అంటే ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని అన్నారు. పూలు బాగా వికసించే కాలంలో జలవనరులు సమృద్ధిగా పొంగిపొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి భూమితో జలంతో మానవ అనుబంధాన్ని సంబ రముగా జరుపుకోనే వారం అంతటా స్త్రీలు బొడ్డెమ్మను బతుకమ్మతో పాటు చేసి నిమజ్జనం చేస్తారని వివరించారు.

బతుకమ్మ జీవిత పండగనే అర్థం అని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆశ్రయజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులపాటు జరుగుతుంటారని ఈ బతుకమ్మ పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి. రాఘవేంద్ర, లెక్చరర్స్ విశ్వ శాంతి, ఎం. శ్వేత, ఏ. కవిత, యాదగిరి, జోష్న, స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జలమండలి అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాల యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ సంతోష్, మేనేజర్ వేణుగోపాల్‌తో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో డ్రయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందన్నారు. డ్రయినేజీ పైపులల్లో సిల్ట్ ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పాడైపోయిన చోట పైపులు వేయాలన్నారు. అవసరమైన నిధులపై ఉన్నతాధికారులతో మాట్లాడతానని చెప్పారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం :మేయర్ అమర్ సింగ్



నవతెలంగాణ-బోడుప్పల్

క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ అన్నారు. శనివారం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్‌లో యువజన కాంగ్రెస్ నాయకులు చిలుముల అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ ఇన్‌చార్జి వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఆటలు, వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దసరాకు ఊరు వెళ్తున్నారా..! జర భద్రం..!

- దొంగతనాల నివారణకు
- కీసర సీఐ వెంకటయ్య పలు సూచనలు



నవతెలంగాణ-కీసర

దసరా పండుగ సందర్భంగా ఎవరైనా ఊరు వెళ్తున్నారా..మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని కీసర సీఐ వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా సెలవులలో ఇంటి నుండి బయటకు వెళ్తున్నపుడు సెక్యూరిటీ అల్లారం, మోషన్ సెన్సార్‌ను ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. ఇంటికి సెంట్రల్ లాక్ ఉన్న తాళం అమర్చుకోవాలని తెలిపారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే మీ స్థానిక పోలీసు స్టేషన్ సమాచారం ఇవ్వాలన్నారు. మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే కీసర పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, లేదా డయల్ 100కు ఫోన్ చేయాలని కోరారు. వాహనాలను మీ ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయాలని, చక్రాలకు చైన్స్‌తో కూడా లాక్ వేయడం మంచిదని తెలిపారు. నమ్మకమైన వాచ్‌మెన్‌లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియమించుకోవాలన్నారు. ఇంట్లో అమర్చిన కెమెరాలు ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని సూచించారు. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్తా చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కాకుండా చూడాలన్నారు. మెయిన్ డోరుకు తాళం వేసి కనిపించకుండా కర్టెన్ తో కవర్ చేయడం మంచిదన్నారు. బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిదన్నారు. ఇంటి ఇరుగు పొరుగు వాళ్ళకు ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పాలన్నారు. మీ ఇంటికి వచ్చే వెళ్లే దారులు ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో ఉంచాలన్నారు. అల్మారా, కబోర్డ్స్‌కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియా చెప్పుల స్టాండ్, పరుపులు దిండ్ల క్రింద, అల్మారా పైన, డ్రెస్సింగ్, టేబుల్, కాబోర్డుపై ఉంచకుండా ఇంట్లోనే రహస్య ప్రదేశంలో ఉంచాలన్నారు. బంగారు ఆభరణాలు వేసుకొని ఫంక్షన్లకు వెళ్లేటప్పుడు తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడం మంచిది కాదన్నారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలన్నారు.

చేతబడి పేరుతో హత్యలు చేయడం దారుణం

- జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బురాన్



నవతెలంగాణ-కాప్రా

చేతబడి పేరుతో హత్యలు చేయడం దారుణమని జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బురాన్ అన్నారు. కుషాయిగూడ ఏరియాలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో రోజు రోజుకు మూఢనమ్మకాలు అధికంగా పెరగడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రపంచం సాంకేతిక రంగంలో దుసుకెళ్తుంటే దేశ ప్రజలు ముఢనమ్మకాలలో కూరుకుపోవడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. మెదక్ జిల్లా రామాయం పేట మండలం కాత్రియాలలో దాయాదులే ముత్తవ్వ (45) అనే మహిళను తీవ్రంగా కొట్టి పెట్రోల్ పోసి తగులబెట్టడం అమానుషమన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని తీసుకురావాలని కోరారు. గతంలో లాగ రాత్రి బడులు నిర్వహించి శాస్త్రీయ ధృక్పధాన్ని పెంపొందించేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి నాగరాజు మాట్లాడుతూ.. చేతబడులు, బాణామతి వాటిని నిషేధించాలన్నారు. ప్రజల అమాయకత్వాన్ని బాబాలు సొమ్ము చేసుకోవడమే కాకుండా వారి ప్రాణాలు పోయేలా ప్రేరేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముత్తవ్వను సజీవ దహనం చేసిన నిదితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భక్షిగూడలో శ్రీపోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన



- ముఖ్యతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని భక్షిగూడ కాలనీలో శనివారం శ్రీపోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బండారి నీలంరెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ పోచమ్మ అమ్మవారి పునఃప్రతిష్టాపన మంత్రోచ్చారణల మధ్య సాగింది. విగ్రహ శిఖర స్థాపనలు, అర్చన, నివేదన, నీరాజన, మంత్ర పుష్పములు తదితర పూజలు జరిగాయి. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, జంపాల్ రెడ్డి, హరినాద్ రెడ్డి, భూపాల్ గౌడ్, నవీన్ గౌడ్, సంతోష్, అమరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కె.వెంకట రామ్ రెడ్డి, బి. సత్తిరెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ యువకులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యం

- సీపీఐ(ఎం) ఉప్పల్ కార్యదర్శి జె వెంకన్న
- చిల్కానగర్ శాఖ కార్యదర్శిగా జె. లలిత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం)లక్ష్యం అని సీపీఐ(ఎం) ఉప్పల్ కార్యదర్శి జె వెంకన్న అన్నారు. శనివారం డివిజన్‌లో నిర్వహించిన శాఖ మహాసభ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ మహాసభలో చిల్కానగర్ శాఖ కార్యదర్శిగా జె.లలితను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం సీపీఐ(ఎం) పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను సక్రమంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివిజన్‌లోని బీరప్ప గడ్డ, ప్రాంతాలలో పేద ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారని, వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించే వరకు సీపీఐ(ఎం) పోరాడుతుందని చెప్పారు. కళ్యాణపురి కాలనీలోని అనేక సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు అంతర్జాతీయంగా బేరల్ తగ్గినా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ తగ్గించడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజల మీద నిత్యావసర సరుకుల మీద భారం పడుతుందన్నారు. రాబోయే కాలంలో చిల్కానగర్ గడ్డపై ఎర్రజెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలరాజు, రంగయ్య శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను పారదోలాలి

- డాక్టర్ ఏఎస్‌రావు జీవిత చరిత్ర అందరికీ ఆదర్శం
- విజ్ఞాన దర్శిని ఫౌండర్ డాక్టర్ రమేష్



నవతెలంగాణ - జవహర్ నగర్

ముఢనమ్మకాలను పారదోలాలని విజ్ఞాన వేదిక ఫౌండర్ రమేష్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈసీఐఎల్ కంపెనీ స్థాపనకు ముఖ్య కారకులైన డాక్టర్ ఏఎస్ రావు జీవిత చరిత్ర డాక్యుమెంటరీ ఫిల్మ్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలకు కొన్నేండ్లుగా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తూ అనేక ప్రదర్శనలు ఇస్తున్న విజ్ఞాన వేదిక ఫౌండర్ రమేష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నతనంలో ఆయన పడ్డ కష్టాలు వివరించారు. ఏఎస్‌రావు దాతల సహకారంతో కష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగారని తెలిపారు. అమెరికాలో గొప్ప ఉద్యోగం ఇస్తామన్నా అక్కడికి వెళ్లకుండా ఇండియాలోనే ఉన్నారని చెప్పారు. అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీని ఒప్పించి హైదరాబాద్‌లో ఈసీఐఎల్ సంస్థను స్థాపించడానికి కృషి చేశారని తెలిపారు. ఈసీఐఎల్ కంపెనీలో పదివేల మందికి ఉద్యోగాలు ఇప్పించారని, మరో లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించారని చెప్పారు. ఈసీఐఎల్ చుట్టుపక్కల ప్రాంత అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించిన గొప్ప సైంటిస్టు ఏఎస్‌రావు అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకొని గొప్ప సైంటిస్టులు కావాలని కోరారు.కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి, వెంకటాద్రి, శివనారాయణ, కె బాలు, రషీద్, మాధవి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్ పరిధిలోని గణేష్ మార్బుల్ వద్ద, వినాయక నగర్, అరుణ్ కాలనీలో, బంజారా కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద రూ.75 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి అందరూ ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సూరజ్, బీఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షుడు బద్రుద్దీన్, మాజీ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, నాయకులు ఇంద్రయ్య శ్రీకాంత్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకెళ్తున్న చిల్కానగర్

- కార్పొరేటర్ బన్నాల గీత
- డివిజన్‌లో రూ.59 లక్షలతో సీసీ రోడ్డు పనులు



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ అభివృద్ధిలో శరవేగంగా దూసుకెళ్తుందని డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు.శనివారం డివిజన్‌లోని ఇందిరానగర్, ఎక్స్టెన్షన్ బ్యాంక్ కాలనీ మధ్యలో సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని ఇందిరానగర్, ఎక్స్టెన్షన్ బ్యాంక్ కాలనీ మధ్యలో ఉన్న పోచమ్మ ఆలయం వద్ద రోడ్డు బాగా దెబ్బతిన్నదని అసోసియేషన్ సభ్యులు కోరిన వెంటనే సీ సీ రోడ్డు నిర్మాణం చేపట్టామని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు ఎదుల కొండల్ రెడ్డి , ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్ద శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫోటో బాలు, కొల్లూరి శ్యామ్ , బంటి గౌడ్ , చిన్న , బ్యాంకు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మనోజ్, శ్రీనివాస్ ముదిరాజ్, రమేష్, పాల్గొన్నారు.

ఘట్కేసర్ మున్సిపల్ అభివృద్ధికి కృషి



- మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. శనివారం ఘట్కేసర్ మున్సిపల్ మీటింగ్ హాల్‌లో చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో

1)ప్రతి వార్డుకు రూ.20 లక్షలతో రూ.3 కోట్ల 60 లక్షలు అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నట్లు పాలకవర్గం తీర్మానం చేశారు.

2)నూతనంగా విలీనమైన గ్రామాలలో నిర్వహణ, సిబ్బంది వేతనాలు మార్చ్ 2025 వరకు

3)బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహణ

4)నూతనంగా విలీనమైన గ్రామాలలో వీధి దీపాల ఏర్పాటుకు సీసీ చార్జీలు చెల్లింపు

5)చెత్త సేకరణ ఆటోల నిర్వహణ, అభివృద్ధి

6)నూతనంగా విలీనమైన గ్రామాలలో పారిశుధ్య నిర్వహించేందుకు సామాగ్రి, సిబ్బందికి బట్టలు, చెప్పులు, కొబ్బరి నూనే, అందించడం

8)నూతనంగా విలీనమైన గ్రామాలలో ఇంటిపన్నులు వసూళ్ల చేసేందుకు నూతన హెచ్ హెచ్ డి డివైస్ లు కొనుగోలు చేసేందుకు మున్సిపల్ పాలవర్గం సమక్షంలో తీర్మానం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. నాలుగున్నర సంవత్సరాలు కంప్లీట్ చేసుకున్నామని, మిగిలిన నాలుగు నెలల్లో ప్రతి వార్డుకు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రయినేజీలైన్, స్వచ్ఛ సర్వేక్షన్ సంబంధించి ఏవైనా పనులు ఉంటే పూర్తి చేస్తామన్నారు. విలీనమైన గ్రామ పంచాయతీలకు మున్సిపల్ నుండి సహకరిస్తామన్నారు. పెండింగ్ పనులను తొందరలోనే కంప్లీట్ చేస్తామని తెలిపారు. దీనికి ఘట్కేసర్ ప్రజలు, శానిటేషన్ సిబ్బంది, కార్మికులు, ల్యాండ్ ఆర్డర్ వ్యవస్థ కూడా సహకారం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ యం.డి సాబేర్ అలీ, పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు రమాదేవి, సంగీతారెడ్డి, ఆంజనేయులు, అనురాధ, నస్రీన్ సుల్తానా, నాగజ్యోతి, సి.హెచ్ హేమలత, పద్మారావు, షేక్ జహంగీర్, వసంత, బి. నరేష్ యాదవ్, బి. నర్సింగ్ రావు, కే రవీందర్, కో-ఆప్షన్ మెంబెర్స్ పి అరుణ, యస్.కే శౌకత్ మియా , మేనేజర్ ఎన్. వెంకట్ రెడ్డి, ఏఈఎం రాజశేఖర్, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీను, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ డిజిటల్ కార్డు ఇవ్వడమే లక్ష్యం



- కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వన్ స్టేట్ వన్ కార్డ్ తరహాలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందించాలన్నదే ప్రభుత్వం ధ్యేయమని కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఆండాల్ నగర్, మారుతి నగర్‌లలో శనివారం ఫ్యామిలీ డిజిటల్ కార్డు కొరకు జీహెచ్ఎంసీ అధికారులు ఇంటింటి సర్వేను నిర్వహించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఇంటింటకీ తిరుగుతూ అధికారులకు కుటుంబ సభ్యుల వివరాలను క్లుప్తంగా తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని, రేషన్, ఆరోగ్య, ఇతర సంక్షేమ పథకాలన్నింటికీ ఉపయోగపడేలా ఒకే కార్డు అందించాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రతి కుటుంబ సభ్యుడి హెల్త్ ప్రొఫైల్ పొందు పరచడమే కాకుండా దీర్ఘకాలంలో వైద్య సేవలకు ఉపయోగపడేలా ఉండాలన్నదే సీఎం లక్ష్యమని, డిజిటల్ కార్డుతోనే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు, హెల్త్ కార్డుకు ఉపయోగపడుతుందని, కాలనీలలోని ప్రజలందరూ తమ కుటుంబ సభ్యుల వివరాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు మహిమదా, సలీం భాయ్, మల్లేష్, షకీల్, అజయ్, జగదీష్, పాండురంగ చారి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి కాకా

- మేయర్ శాంతి కోటేష్ గౌడ్



నవతెలంగాణ - జవహర్‌నగర్

పేదల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి (కాకా)గడ్డం వెంకట స్వామి అని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ, పేదల పెన్షిధి, గుడిసెల కోసం చాలా పోరాటాలు చేసి పేదలకు న్యాయం చేశాడని కొనియాడారు. అనంతరం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డితో కలిసి కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ రాజ్ కుమార్, మున్సిపల్ కృష్ణ గౌడ్, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలి

- శామీర్‌పేట సీఐ శ్రీనాథ్
- దుర్గాదేవి మండప నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరిమితులకు లోబడి డీజే సౌండ్ పెట్టుకోవాలని శామీర్ పేట సీఐ శ్రీనాథ్ మండప నిర్వాహకులకు, సౌండ్ ఆపరేటర్లకు సూచించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గాదేవి మండప నిర్వాహకులు, సౌండ్ సిస్టం ఆపరేటర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 20 మండపాల నిర్వాహకులు, సౌండ్ సిస్టం ఆపరేటర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. అధిక సౌండ్‌తో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండాలని సూచించారు. నివాస స్థలాలలో రాత్రి పది గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు 45 డిసిబెల్స్ ఉదయం నుంచి సాయంత్రం వరకు 55 డిసిబెల్స్ మించారాదని తెలిపారు. సౌండ్ సిస్టం ఆపరేటర్లు మేడ్చల్ డీసీపీ వద్ద, బిజినెస్ లైసెన్స్‌ను, మండప నిర్వాహకులు సౌండ్ స్పీకర్స్ అనుమతిని పేట్ బషీరాబాద్ ఏసీపీ వద్ద తీసుకోవాలని చెప్పారు. ప్రజలు సుఖసంతోషాలతో దేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సీఐ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు పరుశురాం, సిబ్బంది పాల్గొన్నారు.

లయోలా అకాడమీలో బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ - మేడ్చల్

లయోలా అకాడమీలో శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యా యులు రెవరెండ్ ఫాదర్ డాక్టర్ ఎన్‌బీ బాబు ఆధ్వర్యం లో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి వేడుకలు అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో నృత్యాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యువతీ, యువకులు అందరూ సంప్రదాయబద్ధమైన దుస్తులు ధరించి సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ ఫేత్ కో ఆర్డినేటర్ హేబ్షిబ, పాల్గొన్నారు.

కస్టమర్ల నమ్మకమే మా పెట్టుబడి : మలబార్ గ్రూపు చైర్మెన్



నవతెలంగాణ-బోడుప్పల్

నాణ్యమైన నగల అమ్మకమే మాకు పెట్టుబడి అని మలబార్ ఎండీ అహమ్మద్ అన్నారు. శనివారం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్, డైమండ్ షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీర్జాదిగూడలో "మైన్ డైమండ్ జ్యువెలరీ షోరూం ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన బంగారు, డైమండ్ నగలను అందిస్తున్నామని అన్నారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పక్క ప్రాంతాల ప్రజలకు ఉత్తమ బంగారు, డైమండ్ నగలను అందించేందుకు గాను మలబార్ గోల్డ్, డైమండ్ కు చెందిన 22వ బ్రాంచ్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ షోరూం లో కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా అవసరమైన అన్ని రకాల డిజైన్లు అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్ తూంకుంట్ల ప్రసన్న లక్ష్మీ శ్రీధర్ రెడ్డి,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి కమలమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి రామ్మోహన్ కుటుంబ సభ్యులను శనివారం వారినివాసానికి వెళ్లి పరామర్శించారు. కమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మందమల పరమేశ్వర్ రెడ్డి, హరి వర్ధన్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, జునుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, చిందం బాల నరసింహ, బాల్రెడ్డి, సురేందర్, కుందన పెళ్లి నరసింహ, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు ఉన్నారు. నవతెలంగాణ, కాప్రా

లూసీ క్లినిక్ ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్‌ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ జితేంద్రనాథ్, అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లడ్ డొనేషన్ చేసిన వారికి సీఐ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. - నవతెలంగాణ అల్వాల్



హకింపేటలో అన్నపూర్ణ దేవిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-శామీర్‌పేట

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. శ్రీ వనదుర్గ శరన్నవరాత్రి 8వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా శనివారం తూంకుంట మున్సిపాలిటీ హకింపేటలో అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. మున్సిపల్ చైర్మన్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శేఖర్ యాదవ్ , మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ , నిర్వాహకులు కృష్ణ శ్రీను, రాజు యాదవ్, భిక్షపతి పాల్గొన్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం ప్రజా సేవకై అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం నియోజకవర్గానికి చెందిన పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేని షాపూర్ నగర్‌లోని తన నివాసం వద్ద కలిసి, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలువురు తమ కాలనీలో నెలకొన్న సమస్యల పై వినతి పత్రాలు అందజేశారు. వారి సమస్యలు విన్న మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అధికారులతో మేయర్ సమీక్ష సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు,పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,కావల్సిన మౌలిక సదుపాయాలు, అదే విధంగా వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులకు సూచించారు.

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో
ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల పండుగ బతుకమ్మను పురస్కరించుకొని మైసమ్మ గుడిలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలను ప్రకృతి 2కే24 పేరుతో కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె శ్రీలత పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రకృతిని, పువ్వులను దేవతలుగా భావిస్తూ.. బతుకమ్మ సంబురాలు నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతిలో ఒక భాగం అని కొనియాడారు. కళాశాల సెక్రటరీ టివి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పాల్గొన్న విద్యార్థులను, మహిళా అధ్యాపకులను అభినందించారు. కళాశాల విద్యార్థులు, మహిళా అధ్యాపకులు సిబ్బంది సాంప్రదాయ దుస్తుల్లో కళాశాలకు చేరుకొని భక్తిశ్రద్ధలతో బతకమ్మలను పేర్చారు. అనంతరం కళాశాలలోని విద్యార్థులు అందరూ కలిసి బతుకమ్మ ఆట పాటలు, దాండియా డాన్సులతో ఆకట్టుకున్నారు. మూడవ రోజు అయిన అన్నపూర్ణ దేవి విశిష్టతను నాటకం రూపంలో విద్యార్థులు చక్కగా వివరించారు. బతుకమ్మను పేర్చిన వారిలో ఉత్తమ బతుకమ్మలకు ఎన్నుకొని బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.శ్రీలత, అకడమిక్ డైరెక్టర్ సరోజ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, అకడమిక్ డీన్ డా.పి.లక్ష్మీదేవి, కోఆర్డినేటర్స్ హర్ష రెడ్డి, డా.ఎం.సరిత, డా.మణి, పిఆర్ఓ రవి సుధాకర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ సెట్ ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు..



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మేడ్చల్ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్ ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు విద్యార్థులు దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మలను తయారుచేసి ఆడి పాడి కనువిందు చేశారు. అనంతరం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కళాశాలలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సిహెచ్. గోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. వి ఏ నారాయణ. వివిధ విభాగాల డీన్స్, వివిధ విభాగాలు హెచ్ ఓడీలు, కల్చరల్ హెడ్ రోహిణి రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాయల్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట

చింతల్‌లోని రాయల్ డిగ్రీ కళాశాలలో నాలుగో రోజు ఘనంగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.

చందమామ, వలలో, ఉయ్యాలో, అనే పాటలతో చప్పట్లని తాళాలతో ఆడి పాడారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి అలరించారు. ఈ కార్యక్రమంలో అందమైన బతుకమ్మను పేర్చిన వారికి యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. ప్రకృతి అంతా పచ్చదనంతో కూడుకున్న సమయంలో ఆ ప్రకృతిలో మనం మమేకం కావాలని.. ఈ బతుకమ్మ సంబరాలు ఉద్దేశమని విద్యార్థులకు తెలిసేలా యాజమాన్యం సాంప్రదాయ వేషాధారణతో వేడుకను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మలకు వీడ్కోలు పలికారు. విద్యార్థులు తెచ్చుకున్న భోజనాలు ఒకరి నొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సి.హెచ్ గోవిందరెడ్డి, ఎన్.వెంకట్ రెడ్డి, జి.రమేష్ బాబు ,కే.రామకృష్ణ, ఎన్.జైశంకర్ గౌడ్,ప్రిన్సిపాల్ మేనకా పాటిల్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

భాగ్యరధి డిగ్రీ కాలేజీలో
ఘనంగా బతుకమ్మ వేడుకలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భాగ్యరధి డిగ్రీ కాలేజీ లో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వేషధారణలతో పండుగలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. సేకరించి తెచ్చుకున్న వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి తయారు చేసుకొని, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ ఉయ్యాల పాటలతో నృత్యాలతో ఆడుతూ పాడుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. బతుకమ్మ ఆటపాటలతో కళాశాల పండుగ వాతావరణం నెలకొంది. అకాడమిక్ డైరెక్టర్ నల్ల జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులకు చదువు , మానసిక , ఉల్లాసంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో కళాశాలలో బతుకమ్మ వేడుకలను ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ డైరెక్టర్ నల్ల జయ శంకర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ చల్లా గోవింద రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజర య్యారు. అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- పీఏసీ చైర్మెన్ అరెకెపూడి గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మ్యాన్‌హోల్ పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన తెలిపారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీలో.. అకస్మాత్తుగా మ్యాన్ హోల్ కుంగిపోవడం వలన అక్కడ జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మ్యాన్‌హోల్ అకస్మాత్తుగా కుంగిపోవడం వలన సమస్య ఏర్పడిందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలన్నారు. వాహన దారులకు, పాదచారులకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా మ్యాన్ హోల్ వైపు వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. రోడ్డు పై మ్యాన్ హోల్ మరమత్తులు చేపట్టి,రోడ్డు పునరుద్ధరణ చర్యలు తీసుకొని, రోడ్డు పై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేల చర్యలను తీసుకోవాలని గాంధీ అధికారులకు తెలియచేసారు. మళ్ళీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండలని అధికారులకు తెలియజేశారు.

మ్యాన్ హోల్ పునరుద్ధరణ పనులపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్ రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ప్రాంగణంలో
ఘనంగా బతుకమ్మ వేడుకలు



- రెవెన్యూ, వైద్య, ఆరోగ్యశాఖ అధ్వర్యంలో నిర్వహణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఆచార సంప్రదాయమైన బతుకమ్మ పండుగను మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ, వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ హాజరై, కలెక్టరేట్‌లోని మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలందరూ బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో ఆనందోత్సహాలతో గడిపారు.

వికలాంగుడి కుటుంబానికి సరుకులు పంపిణీ



- బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మానవతా దృక్పథంతో వికలాంగుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్పలో 34వ బ్లాక్‌లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే వికలాంగుడి యొక్క కుటుంబం చాలా కష్టంలో ఉందని ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు, వికలాంగులకు చేయూతనిచ్చేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటికే పరిమితమైన పేదల, వికలాంగుల ఆకలి తీర్చడం కోసం... దాతలు తగిన సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బతుకమ్మ పండుగకు తెలంగాణ రాష్ట్రంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత కల్వకుంట్ల కవితకే దక్కుతుందని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ భవన్‌లో శనివారం జరిగిన బతుకమ్మ వేడుకలలో ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, గొంగిడి సునీత, తోటి కార్పొరేటర్లతో కలసి బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈరోజు బతుకమ్మ వేడుకలు ఇంత గొప్పగా జరుపుకుంటున్నా మంటే, దానికి కారణం కల్వకుంట్ల కవిత అని కొనియాడారు. ఉద్యమ కాలం నుంచి బతుకమ్మపై, తెలంగాణ వ్యాప్తంగా ప్రజలందరికీ తెలంగాణ ఆవశ్యకతను ప్రజలకి వివరించి మేల్కొలిపి తెలంగాణ సాధించుకోవడంలో బతుకమ్మది ముఖ్య పాత్ర అని తెలిపారు. ఈరోజు తెలంగాణలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో బతుకమ్మని తీసుకపోవడంలో కవిత కే సాధ్యమైందన్నారు. మరి ఈనాడు కొన్ని పరిస్థితుల వలన ఆరోగ్యం సరిగా లేక బతుకమ్మ వేడుకలకు రాలేకపోయినందుకు, మేమందరం కూడా ఎంతో బాధపడుతున్నామని మరి రాబోయే బతుకమ్మ వేడుకలలో ఆరోగ్యం సహకరించి కవిత పాల్గొంటారని ఆశిస్తున్నాం అని అన్నారు. మాధవి రెడ్డి, స్వప్న, శైలజ, అనిత పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి జయంతి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయములోశనివారం చైర్-పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యములో కేంద్ర మాజీ మంత్రి వర్యులు జి.వెంకటస్వామి జయంతి కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమములో వైస్ చైర్మెన్ రత్లావత్ గంగయ్య,కె.శ్రీహరి, మున్సిపాల్ కమిషనర్ కౌన్సిల్ సభ్యులు, కొ-ఆప్షన్ సభ్యులు, యస్. వెంకటేశం, మేనేజర్, యస్.రాజు, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ అధికారులు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.



రామాలయంలో లాకర్ రూమ్ ప్రారంభం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, ఎమ్మెల్సీ నవీన్ రావుల చేతులమీదుగా కూకట్‌పల్లిలోని అతి పురాతనమైన రామయం లో లాకర్ రూమ్‌ని ప్రారంభించారు. అనం తరం సహస్ర దీపాలంకరణ మంటపానికి శంకుస్థాపన చేశారు. అలాగే రామాలయం గర్భగుడికి ఇత్తడి తొడుగు చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కార్పొరేటర్ రోజా దేవి రంగారావు, ఎలమంచిలి రాధాకృష్ణ , గోనే వెంకటరమణ, మోహన్ లక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు పగుడల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, దేవాలయ కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.

పార్థీవా దేహాన్ని మమతా అకాడమీ అఫ్ మెడికల్ సైన్స్‌కు అప్పగించిన కుటుంబ సభ్యులు



నవతెలంగాణ-దుండిగల్

మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ బాచుపల్లి మదినగూడ మియాపూర్ వాస్తవ్యులైన సింగమనేని హనుమంతరావు భార్య సింగమనేని విజయలక్ష్మి అనారోగ్యంతో మరణించింది. ఉదయం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కుటుంబ సభ్యులందరూ కలిసి పార్థివదేహాన్ని శనివారం రోజున స్వచ్ఛందంగా మమత అకాడమీ మెడికల్ సైన్స్ బాచుపల్లి మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేశారు. మరణించిన తర్వాత శరీరాన్ని పూల్చడం దహనం చేసే దానికన్నా వైద్య కళాశాలకు ఇవ్వడం ద్వారా ఎంతో మంది వైద్య విద్యార్థులకు ఉపయోగపడుతుందని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వారి కుటుంబ సభ్యులను మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కుమార్‌లు అభినందించారు.

ఘనంగా దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు..



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చింతల్ డివిజన్ పరిధి, చింతల్ రెసిడెన్షియల్ కాలనీలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మంటపం వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతోపాటు స్థానికులు బసంత్ రెడ్డి, భాగ్యలక్ష్మి భారతమ్మ అంజమ్మ, భారతమ్మ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్‌ను
పరామర్శించిన ఎమ్మెల్యే గాంధీ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి మృతి చెందడంతో కేపీహెచ్‌బీలోని ఆయన నివాసంలో విషాద చాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కేపీహెచ్‌బీలోని వారి నివాసానికి వెళ్లి గాయత్రి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కేపీహెచ్‌బీలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేపీహెచ్‌బీ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఆయన సతిమణి శేరి మమతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నృత్య కళాకారులకు ప్రోత్సహకాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జార్జ్, హార్బర్, రాజేష్ గౌడ్, లక్ష్మి రేష్మ, మేకల మైకల్, ప్రవీణ్ కుమార్, నలినీకాంత్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీకాంత్ గుప్తా, లక్ష్మీనారాయణ, రామకృష్ణారెడ్డి, ఆర్కే మనీ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్ 10
ఆదివారం | అక్టోబర్ 06, 2024 | www.navatelangana.com

వృధాగా పోతున్న తాగునీరు



నవతెలంగాణ చాంద్రాయగుట్ట

లాల్ దర్వాజా పత్తర్ కి దర్గా వద్ద రోడ్డుపై ఉన్న మంచినీటికి సంబంధించిన వాల్ చెడ *పోయి తాగునీరు వృధాగా పోతుంది. ఈ వాల్ ఆరు నెలలకు ఒక్కసారి ఈ విధంగా వృధాగా పరుతూనే ఉంటుంది. జలమండలి అధికారులు శాశ్వత పరిష్కారం మార్గం చేయలేక పోతున్నారు. ఈ వాల్ లీగ్ కావడంతో బస్తీ వాసులకు నల్లా ప్రెషర్ తగ్గి ఇండ్లలోకి నీరు సరిగ్గా రావడం లేదు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కార మార్గంగా పర్మనెంట్ వర్క్ చేస్తే బాగుంటుందని బస్తీ వాసులు వాపోతున్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజక వర్గం రాంనగర్ సుందరయ్య పార్క్‌లో జాహ్నవి గ్రూప్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు జాహ్నవి గ్రూప్ చైర్మెన్ పరమేశ్వర్, వైస్ చైర్మెన్ లక్ష్మి , అకాడమిక్ డైరెక్టర్ నర్సింగ్ రావుల హాజరై బతుకమ్మ సంబరాల విశిష్టతను తెలియజేశారు. ఈ సంబరాలలో మహిళలు పెద్ద ఎత్తున హాజరై సంప్రదాయ నృత్యాలు చేశారు.

'రాష్ట్రపతి ఆర్డర్‌ను రద్దు చేయాలి'



● మధ్యప్రదేశ్ విశ్రాంత అదనపు డీజీపీ డాక్టర్ కూచిపూడి బాబురావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

1950 ఆగస్టు 10న రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డర్ రాజ్యాంగంలోని మౌలిక లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని, ఇది ప్రాథమిక హక్కులను హరించిందని, కావున ఈ ఆర్డర్‌ను వెంటనే రద్దు చేయాలని మధ్యప్రదేశ్ విశ్రాంత అదనపు డీజీపీ డాక్టర్ కూచిపూడి బాబురావు డిమాండ్ చేశారు. వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ ప్రధాన కార్యదర్శి డా.రాధ మాథ్యూ అధ్యక్షతన శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో దళిత క్రైస్తవులను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చడంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కూచిపూడి బాబురావు మాట్లాడుతూ రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని, కానీ ఈ ఆర్డర్ ద్వారా దళితుల హక్కులను దుర్వినియోగం చేశారన్నారు. ఆర్టికల్ 16 ప్రకారం ప్రభుత్వ నియామకల్లో మతం, కులం, జాతి, జన్మస్థానం వంటి అంశాలను ఆధారంగా తీసుకుని నియామకాలు నిరాకరించరాదని రాజ్యాంగం స్పష్టం చేస్తుందన్నారు. రాష్ట్రపతి ఆర్డర్ ద్వారా దళితులను మత ప్రాతిపదికన వేరు చేసి, విభజనలు సృష్టించడం దేశానికి మంచిది కాదన్నారు. 1950లో తీసుకొచ్చిన రాష్ట్రపతి ఆర్డర్‌ను వెంటనే రద్దు చేసి, దళితులకు మత స్వేచ్ఛను కల్పించి, ఉద్యోగ నియామకాలు, విద్య, రాజకీయ రంగాల్లో వారి ప్రాతినిధ్యం పెంచాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ స్థాయి అందించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో మద్దతు తెలుపుతానని హామీ ఇచ్చారు. మతం కారణంగా రిజర్వేషన్లు కోల్పోయిన దళితుల న్యాయమైన డిమాండును సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందని, త్వరలో సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులను అంటరాని వారిగా చూస్తే వారికి ప్రత్యేక దేశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనిటీ నేషనల్ ప్రెసిడెంట్ డా.సాధు సత్యనాథ్, బిషప్ సింగం, ప్రముఖ సామాజిక రాజకీయ విశ్లేషకులు పులుగుజ్జు సురేష్, బిషప్ ముల్కల భాస్కర్, డా.ఎడ్వర్డ్ శ్యాముల్, బ్రదర్ సుధాకర్, మహిళా నాయ కులు స్వరూప, లీలా, రెబెకా, ఈరేనా రోజ్, సునీత, శాంతి, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

'3వ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ పోటీల్లో

తెలంగాణకు రజత, కాంస్య పతకాలు

● కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు డా.రొయ్యూరు సురేష్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఈ నెల 3 నుంచి 5 వరకు రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం (పుదుచ్చేరి)లో జరిగిన 3వ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ నుండి మిక్స్ డ్ డబల్స్ లో పాల్గొన్న లయన్ వి.వసంత మాధురి, టి.అనుదీప్ రెడ్డి కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని కర్లింగ్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ అధ్యక్షులు డా.రొయ్యూరు సురేష్, ప్రధాన కార్యదర్శి వి.వసంత మాధురి శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ ఉమెన్స్ టీంలో పాల్గొన్న లయన్ వి.వసంత మాధురి, ఎం.నాగ అక్షయ, ఎం. లక్ష్మీ చైతన్య, మేజర్ పద్మజ రజత పతకాలు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి సీఎం ఎన్.రంగసామి, డా.రష్మీ సలూజా రెలిగేర్ ఎంటర్‌ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ ఆటగాళ్ళను సత్కరించి ప్రోత్సహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హర్షద్, కర్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ డ్యానిష్, టెక్నికల్ డైరెక్టర్ పిఎన్.రాజు పాల్గొన్నారు. ఈ పోటీల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, జమ్ము కాశ్మీర్, కర్నాటక, తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ మొత్తం 18 రాష్ట్రల నుండి 500 లకు పైగా క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు.

అంబర్‌పేట బొడ్రాయి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించండి



ఆక్రమణలను తొలగించండి

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట ప్రధాన రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో అంబర్‌పేట బొడ్రాయి (పోతలింగన్న) మందిరం పునః నిర్మించడానికి స్థలం కేటాయించాలని, ఇ.నెం.2-2-400 స్థలంలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని కోరుతూ అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ శనివారం వినతిపత్రం సమర్పించారు. బొడ్రాయి పోతలింగన్న ఉన్న ప్రాంతం బహిరంగంగా ఉండాలని, బొడ్రాయిపైనా సూర్యకిరణాలు, వర్షం కురవాలని శాస్త్ర ప్రకారంగా బొడ్రాయిని మరో చోట పునః ప్రతిష్టించాలని చెప్పారు. దానికి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఖాళీ అనువైనదిగా తెలిపారు. ఈ స్థలానికి సంబంధించిన యజమానులు రోడ్డు విస్తరణలో భాగంగా స్థల యజమానులకు జీహెచ్ఎంసీ డబ్బులు చెల్లించారని, అయినా కూడా ప్లాస్టిక్ కవర్‌తో ఆ స్థలాన్ని పూర్వ యజమానులు కబ్జా చేయడం జరిగిందని డీసీ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షుడు వై.శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బి. మల్లిఖార్జున్ గౌడ్, బొడ్రాయి పునఃనిర్మాణ కమిటి కన్వీనర్ సి.శ్రీనివాస్ ముదిరాజ్, ప్రతినిధులు డి.జగన్, పి.మహేందరౌడ్, జెల్లి శ్రీమంతు గిరీ , పి.రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

'విశ్వ హిందూ వాహిని కార్యకర్తలను అరెస్టు చేయాలి'



● దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

● మధ్యప్రదేశ్ విశ్రాంత అదనపు డీజీపీ డాక్టర్ కూచిపూడి బాబురావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇబ్రహీంపట్నం, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతంలో గల ఎడ్యుకేషనల్ చారిటబుల్ క్రిస్టియన్ ఫెలోషిప్ సెంటర్ పై అకారణంగా దాడి చేసి క్రైస్తవ విద్యార్థులను గాయపర్చిన విశ్వ హిందూ వాహిని కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయించి, కఠినంగా శిక్షించాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పలు క్రైస్తవ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశ్రాంత అదన పు డీజీపీ డాక్టర్ కూచిపూడి బాబురావు, సీఏ.డానియల్, బి.రవికుమార్, బాధితుడు, క్రిస్టియన్ ఫెలోషిప్ సెంటర్ నిర్వాహకుడు ప్రభాకర్ రావుతో కలిసి మాట్లాడారు సెప్టెంబర్ 28న సాయంత్రం 5 గంటల సమయంలో ఇబ్రహీంపట్నం, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతంలోని సోడా బాబు బిల్డింగ్ రెండవ అంతస్తులో విశ్వహిందూ వాహిని కి చెందిన దాదాపు 25 మంది క్రిస్టియన్ ఫెలోషిప్ సెంటర్‌లో చదువుకుంటున్న 20 మంది విద్యార్థులపై కులం పేరుతో దూషిస్తూ, మత మార్పిడీలకు పాల్పడు తున్నారంటూ ఆరోపిస్తూ విచక్షణ రహితంగా దాడులు చేసి విద్యార్థులను, ప్రొఫెసర్, టీచర్లను గాయపర్చారని ఆరోపించారు. ఈ విషయం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికి పోలీసులు ఎలాంటి చర్యలు తీసు కోకుండా వారికే వత్తాసు పలుకుతున్నారని ఆరోపిం చారు. జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేసి వారం రోజులు గడుస్తున్నప్పటికి ఇప్పటికి ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం దారుణమన్నారు. నేటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేసిన ఇబ్రహీంపట్నం ఏసీపీ పీటర్ వాత్సల్య రాజు, సీఐ సత్యనారాయణలను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. దాడులు చేసిన విశ్వహిందూ వాహిని కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర సీఎం, హెూం శాఖ మంత్రి ఎ.రేవంత్ రెడ్డి, డీజీపీలకు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పలు క్రైస్తవ సంఘాల నాయకులు సింగం విల్సన్, గడ్డం అశోక్, అరుణజ్యోతి, న్యాయవాది సుధీర్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఇక హార్వెస్టింగ్ పిట్స్‌గా హ్యాండ్ పంప్స్..!

వరద నీటి సంరక్షణ, భూగర్భజలాల పెంపు లక్ష్యం

ఇంకుడు గుంతల స్పెషల్ డ్రైవ్‌లో సరికొత్త ప్రయోగం

ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో జలమండలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహానగర పరిధిలో భూగర్భ జలాల పెంపు కోసం చేపట్టిన 'ప్రతి ఇంటా ఇంకుడు గుంత' 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా cరుపయోగంలో ఉన్న బోరు బావులను సైతం హార్వెస్టింగ్ పిట్‌లతో ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చేందుకు జలమండలి సరికొత్త ప్రయోగాcకి సిద్ధమైంది. ఇటీవల వేసవిలో భూగర్భ జలాలు స్థాయి తగ్గిపోవడంతో తాగునీటితో పాటు గృహ అవసరాలకు సైతం అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే పరిస్థితి తలెత్తింది. తిరిగి ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా జలమండలి ముందస్తు ప్రణాళితో ప్రత్యేక కార్యాచరణకు దిగింది. నగరంలో వాన చినుకు భూమిలో ఇంకే పరిస్థతి లేక వరద నీరు రోడ్ల పై చేరి ఒక వైపు ట్రాఫిక్‌కు అంతరాయం, మరోవైపు డ్రయినేజీల పైప్‌లైన్‌లో వరద నీరు చేరి సీవరేజీ సమస్య తలెత్తడం సర్వ సాధారమైంది. దీన్ని తీవ్రంగా పరిగణించిన జల మండలి.. వరద నీటిని సైతం మళ్లించి భూగర్భజలాల పెంపు కోసం నిరుపయోగంగా ఉన్న బోర్‌వెల్స్ పై దృష్టి సారించింది.

3,222 బోర్‌వెల్స్ గుర్తింపు

మహా నగరంలో వర్షం నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాల పెంపు కోసం నిరుపయోగం ఉన్న సుమారు 3,222 బోర్ వెల్స్‌లను జలమండలి గుర్తించింది. జీహెచ్ఎంసీ సహకారంతో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చేందుకు చర్యలకు ఉపక్రమించింది. నగర వ్యాప్తంగా పవర్ బోర్‌వెల్స్ 1,045 ఉండగా, వాటిలో కోర్ సిటీ పరిధిలో 246, శివారు పరిధిలో 799 బోర్లు ఉన్నట్లు గుర్తించింది. మొత్తం హ్యాండ్ బోర్‌వెల్స్ 2,177 ఉండగా వాటిలో కోర్‌సిటీలో 1665, శివార్లలో 1557 బోర్లు ఉన్నట్లు తేలింది. వాటిని ఇంకుడు గుంతల నిర్మాణాలతో పూర్తిగా ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చేందుకు జలమండలి సిద్ధమైంది.

భూగర్భజలాలు పెంపే లక్ష్యం



నగరంలో వర్షం నీటిని సంరక్షించి భూగర్భ జలాలు పెంపొందించేందుకు నల్లా కనెక్షన్ ఉన్న ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తప్పనిసరి నిబంధన పాటిస్తున్నాం. ఇందు కోసం 90 రోజుల స్పెషల్ ప్రారంభించాం. రోడ్లపై పారే వరదనీటిని కూడా మళ్లించి నిరుపయోగంగా ఉన్న బోం వెల్స్ రీచార్జి చేసేందుకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తు న్నాం. ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న బోర్లు భవిష్యత్తులో పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాల పెంపు కోసం ఇంజక్షన్ బోరువెల్‌గా పని చేయనున్నాయి. నగరవాసులందరూ సహకరించాలి. జలయజ్ఞానికి కలసి రావాలి. ప్రతి వర్షపు చుక్కను రక్షించుకుంటే నీటి సమస్య ఉండదు.

- అశోక్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, జలమండలి

'బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన కాకా'

రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ సీనియర్ నేత జి.వెంకటస్వామి (కాకా) అహర్నిశలు ఎంతో కృషి చేశారని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. స్వర్గీయ జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న జి.వెంకటస్వామి విగ్రహానికి ఎమ్మెల్యేలు జి.వివేక్, వినోద్ లతో కలిసి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో నైతిక విలువలు, ప్రజాస్వామ్య విలువలను ఏ విధంగా పరిష్కరించ రించలేని అంశాలను ఆయన అవలీలగా అధిగమించిన నేత వెంకటస్వామి అని కొనియాడారు. ఎన్ఎస్ యూఐ నాయకుడిగా ఉన్నప్పటి నుంచి తమను ప్రోత్సహించి వెనుకుండి నడిపించారని గుర్తు చేశారు. సహకార సంఘాలలో తమకు అండగా నిలిచారన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడానికి ఆయన గొంతుకగా మేమంతా ముందుకు వెళ్తున్నామన్నారు. కాకా వారసులు జి.వివేక్, వినోద్‌లు రాజకీయాల్లో ఉన్నత శిఖరాలకు చేరారన్నారు. వెంకటస్వామి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు..





● బతుకమ్మ ఆటలతో అదరకొట్టిన మహిళా పోలీసులు..

● దాండియా బతుకమ్మ అడిన సీపీ ఆనంద్ దంపతులు..

● హ్యాపీగా ఉద్యోగాలు చేసుకోండి..

● నగర్ కమిషనర్ ఆనంద్..

నవతెలంగాణ-ధూల్ పేట్

పాతబస్తీ పెట్ల బూర్జ్ పోలీస్ కార్ హెడ్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబురాలు అంబురానంటాయి. మహిళా పోలీసులు విధి నిర్వహణ లో కాదు.. బతుకమ్మ ధూమ్ దాం ఆడి ఆట పాటలతో ఆకట్టుకున్నారు. రంగు రంగుల ముగ్గులు, పూల బంతులతో చేసిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలి చాయి. దీంతో బతుకమ్మ ఆధ్యాత్మిక వాతావరణ సంతరించుకుంది. కార్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ రక్షిత కృష్ణ మూర్తి, పోలీస్ మహిళా ఉన్నాతాధికారులు, సతీమణి లలిత ఆనంద్‌లతో కలిసి నగర్ కమిషనర్ సీపీ ఆనంద్ బతుకమ్మ ఆడారు. డీజే పాటలతో దాండియా, బతుకమ్మ ఆడి తోటి పోలీసులను సంతోషపరిచారు. ఆ హెడ్ క్వార్టర్స్ బతుకమ్మ, డీజే పాటలు, ఆటలతో హెూరెత్తింది. మహిళలు పోలీసులు సందడి చేశారు.

హ్యాపీగా ఉద్యోగాలు చేసుకోండి : నగర్ కమిషనర్ ఆనంద్

మహిళా పోలీసులు హ్యాపీగా ఉద్యోగాలు చేసుకోం డి. ఎవరి ఒత్తిడి ఉండదని నగర్ కమిషనర్ సీపీ ఆనంద్ అన్నారు. బతుకమ్మ సంబరాలు సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ప్రత్యేకతను, విశిష్టతను సంతరించుకుంద న్నారు. మన రాష్ట్రంలో బోనాలు, బతుకమ్మ నవ రాత్రుల రెండు ప్రధాన పండుగ్లన్నారు. రాష్ట్రం ఏర్పాడ్డాక బతుకమ్మ రాష్ట్ర పండుగ ఏర్పడిందన్నారు. ఈ పది రోజుల పండుగ తన చిన్న తనంలో ఊరిలో చిన్నమ్మలు, నాన్నమ్మలు చెరువుల దగ్గరకు తీసుకెళ్ళి చేసేవారని, అప్పుదంత తెలియదని గుర్తు చేశారు. ఎప్పుడు పాత స్టెప్పులేనా అని మా ఇంట్లో అనేవారని, ఇక్కడ చూస్తే మా అధికారులు విభిన్న రకాల స్టెప్పులు సంతోషంగా చేశారని సంతోషం వ్యక్తం చేశారు. అందరి సంతోషంగా ఉండి, ఉద్యోగాలు చేసుకోవాలని సూచించారు.

పోగొట్టుకున్న పర్సును మహిళకు అందజేసిన ట్రాఫిక్ పోలీసులు



నవతెలంగాణ బేగంపేట్

ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డుకు రోడ్డుపై లభించిన పర్సును భద్రపరిచి బాధిత మహిళకు గోపాలపురం ట్రాఫిక్ పోలీసులు అందజేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గోపాలపురం ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌కు చెందిన హెూమ్‌గార్డు ఓబులేసు ఈనెల 4న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నాడు. రోడ్డుపక్కన ఓ పర్సు పడి ఉండటాన్ని గుర్తించిన ఆయన ఆ పర్సును తీసుకుని పరిశీలించగా అందులో ఒక సెల్ ఫోన్‌తో పాటు రూ.3వేల నగదు ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే ఆ పర్సును ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో అందజేసి సదరు మహిళ ఫోన్‌లో ఉన్న ఇతర నంబర్లకు కాల్ చేసి ఆమె వివరాలు తెసుకుని పోగొట్టుకున్న పర్సు గురించి సమాచారం ఇచ్చారు. మహిళలకు పర్సును అందజేశారు.

పరారీలో ఉన్న వీరాచారి పాస్‌పోర్టును రద్దు చేయాలి

నవతెలంగాణ-ముషీరాబాద్

పరారీలో ఉన్న వీరాచారి పాస్‌పోర్టును రద్దు చేయాలని దైవ సేవకులు ఏలీయా జయరాజు, జయ ప్రకాష్ , ఎంఎఫ్ క్రిస్టోఫర్, జేమ్స్ (జిమ్మీ)రాష్ట్ర ప్రభుత్వ ను పత్రికా ప్రకటన ద్వారా కోరారు. గోల్కొండ క్రాస్ రోడ్ లోని ప్రతిష్టాత్మక హెబ్రోన్ చర్చ్‌లో ఆగస్టు 31న ఓ వ్యక్తిని బంధించి కర్రలు, ఇనుప రాడ్డులతో దాడి చేసిన ఘటనలో బాధిత వ్యక్తి ఫిర్యాదు మేరకు వీరాచారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును వీరాచారి ఆశ్రయించారు. వీరాచారిపై 34 కేసులు నమోదై ఉన్నాయని, అతనికి బెయిల్ ఇవ్వొద్దని చేసిన విజ్ఞప్తి మేరకు మొదటిసారి హైకోర్టు బెయిల్ నిరాకరించిందని తెలిపారు. రెండవసారి రాగి వీరాచారి అతని ప్రధాన అనుచరుడు బబ్బీ అలియాస్ ఎం. ప్రదీప్ కుమార్‌తో కలిసి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా రెండోసారి కూడా కోర్టు బెయిల్ నిరాకరించిందని తెలిపారు. గత నెల రోజులుగా రాగి వీరాచారి అజ్ఞాతంలోనే ఉంటున్నారని ఇతర దేశాలకు పారిపోకుండా పాస్‌పోర్టుని ప్రభుత్వం జప్తు చేసుకోవాల్సిందిగా కోరారు.

మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా)కి ఘనంగా నివాళి..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాంపల్లి మండల కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డి ఏ ఓ శ్రీదేవి, మండల తహసిల్దార్ ఎం ప్రేమ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ విశ్వేశ్వర్, వీఆర్వోలు నరేష్, నరసింహారెడ్డి, శివ, స్పెషల్ ఆర్ఐ అశ్విని కుమార్, సీనియర్ అసిస్టెంట్‌లు ఉమా లక్ష్మి, విజయ్, జూనియర్ అసిస్టెంట్‌లు జ్యోతి, శ్యామల, అశోక్, రికార్డ్ అసిస్టెంట్ పోచయ్య, బాలరాజ్ సాయి కిరణ్, ఎమ్ఆర్ఐ స్వాతి, అక్షయ్, ఆర్‌డిఓ సిబ్బంది, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సగరుల ఆత్మగౌరవానికి చిహ్నాం బతుకమ్మ

సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



నవతెలంగాణ-ముషీరాబాద్

సగరుల ఆత్మగౌరవానికి చిహ్నాం బతుకమ్మని సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ అన్నారు. శనివారం సాయంత్రం ట్యాంక్ బండ్ బతుకమ్మ చౌక్ లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సగర సంఘం మహిళ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. దాదాపు అన్ని జిల్లాల నుంచి వెయ్యి మందికి పైగా మహిళలు హాజరై అత్యంత వైభవంగా ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ సగర సంఘం మహిళలు పెద్ద ఎత్తున హాజరై సంఘటితంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర సంగం మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, కోశాధికారి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





నవతెలంగాణ - సుల్తాన్‌బజార్

కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ప్రత్యేక అధికారిని ప్రొఫెసర్ కే.సరస్వతమ్మ పాల్గొని బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ అల్లరించారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రొఫెసర్లు, విద్యార్థినిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ముషీరాబాద్ వద్దనున్న శృంగేరి జ్ఞాన సరస్వతి దేవాలయంలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నృత్య నాటక కళాకారులను సత్కరిస్తున్న ఆలయ ధర్మాధికారి కళా జనార్థన మూర్తి అతిథిగా పాల్గొన్న జర్నలిస్ట్ ఆర్‌వీ రమణ. నవతెలంగాణ-కల్చరల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
11
హైదరాబాద్
HMDA
ఆదివారం | అక్టోబర్ 06, 2024 | www.navatelangana.com



వరల్డ్ ఫోరం ఫర్ ఆర్ట్స్ అండ్ కల్చర్ (డబ్ల్యూఎఫ్ఏసీ) వేదిక పై బెంగళూర్ లోని పండిట్ రవిశంకర్ ఆశ్రమం లో హైదరాబాద్‌కు చెందిన అర్పణ డాన్స్ ఫెస్టివల్ 2024 లో శక్తి రూపకంను గురువు మద్దాలి సౌందర్య కౌశిక్ శిష్య బృందం లాస్య మన్విత వెన్నెల శ్రద్ధ శ్రేష్ఠ తదితరులు కన్నుల పండుగగా ప్రదర్శించి వీక్షకుల ప్రశంస అందుకున్నారు. నవతెలంగాణ-కల్చరల్

జలమండలిలో వన్‌టైమ్ 'వడ్డీ' రాయితీ

- పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపునకు తెరపైకి ఓటీఎస్
- ఆలస్య రుసుము, వడ్డీ మాఫీ
- అక్టోబర్ 1 నుంచి 31 వరకు ఛాయిస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిల్లో పెండింగ్ బిల్లులను వసూలు చేసేం దుకు అధికారులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నష్టాల నుంచి గట్టేక్కాలంటే జలమండలికి చాలా కాలం నుంచి రావాల్సి పెండింగ్ బిల్లులను వసూలు చేయడమే మార్గంగా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా(ఓటీఎస్-2024) వన్ టైమ్ సెటిల్ మెంట్‌ను తెరపైకి తీసుకొచ్చారు. వన్‌టైమ్ సెటిల్ మెంట్ ద్వారా పెండింగ్ బిల్లులు చెల్లించిన వారికి వడ్డీలో రాయితీతో పాటు ఆలస్య రుసుమును సైతం మాఫీ చేస్తామని ప్రకటించారు. ఈనెల 1 నుంచి 31 వరకు ఈ పథకం అమలులో ఉంటుంది.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ వర్క్స్ ఆధ్వర్యం లో నగరంలో నీటి సరఫరా జరుగుతుంది. దాదాపు 10లక్షల నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతిరోజు 475ఎంజీడీల నీటిని కృష్ణా, గోదావరి నదుల నుంచి తరలించి, శుద్ధి చేసిన నీటిని జలమండలి ఇంటింటికి అందజేస్తోంది. ప్రతి కిలో లీటర్ నీటిని తరలించి, శుద్ధి చేయడానికి రూ. 47 ఖర్చు చేస్తోంది. ఎంతో విలువైన నీటిని వినియోగించాల్సిన బాధ్యత నగరవాసులపై ఉంది. కానీ కొందరు నగర వాసులు అక్రమ నల్లా కనెక్షన్లను తీసుకున్నారు. మరికొం దరు మీటర్ లేకుండానే నీటిని వినియోగిస్తున్నారు. ఇంకొం దరైతే ఏకంగా నల్లాకే మోటార్ పెట్టి తోడేస్తున్నారు. దానికితోడు పెండింగ్ బిల్లులు సైతం చెల్లించక పోవడంతో జలమండలికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. నష్టాల్లో ఉన్న జలమండలిని గట్టేక్కించేందుకు ఎండీ అశోక్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా జలమండలి వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించేందుకు చక్కటి అవకాశం కల్పించింది. ఇందుకోసం వన్ టైమ్ సెటిల్ మెంట్ (ఓటీఎస్-2024) పథకాన్ని మళ్లీ తీసుకొచ్చింది. విజయ దశమి పండగను పురస్కరించుకుని ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకురాగా, ఈ నెల మొదటి నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుంది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించకుండా ఉన్న వారికి ఎలాంటి ఆలస్య రుసుము, వడ్డీ లేకుండా బకాయిలు చెల్లించే సువర్ణ అవకాశాన్ని కల్పించింది.

నిబంధనలు ఇలా....

- నల్లా కనెక్షన్ యాక్టివ్‌లో ఉన్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.
- గతంలో ఓటీఎస్ పథకాన్ని వినియోగించుకోని వారు, ఒకేసారి బిల్లు చెల్లిస్తే ఆలస్య రుసుం, వడ్డీ మాఫీ అవుతాయి.
- గతంలో ఓటీఎస్ పథకం ద్వారా ప్రయోజనం పొందిన వినియోగదారులకు 50 శాతం వరకు బిల్లు మాఫీ అవుతుంది.
- ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వినియోగదారులు.. భవిష్యత్తులో 24 నెలల పాటు తప్పనిసరిగా క్రమంగా బిల్లులు చెల్లిస్తామని అఫిడవిట్ రాసి ఇవ్వాలి. అంతేకాకుండా.. బిల్లు చెల్లింపుల విషయంలో వారు విఫలమైతే, ఈ పథకం కింద వారు పొందిన ప్రయోజనాన్ని రద్దు చేస్తారు.
- తమ నల్లా కనెక్షన్.. డిస్ కనెక్షన్ స్థితిలో ఉన్న వినియోగదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలనుకుంటే ఇప్పటి దాకా పెండింగ్‌లో ఉన్న బిల్లు చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వానికి వాటర్ బోర్డు లేఖ

జలమండలిలో నీటి బకాయిలు పెరిగిపోతుండటంతో వాటిని తగ్గించేందుకు ఓటీఎస్ అమలు చేయాలని వాటర్ బోర్డు ప్రభుత్వానికి గత నెల 19న లేఖ రాసింది. దీనికి స్పందించిన ప్రభుత్వం అందుకు అనుమతులిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువరించింది. ఈ ఓటీఎస్ కింద వినియోగదారులు తమ బకాయిలను ఎలాంటి ఆలస్య రుసుం, వడ్డీ లేకుండా చెల్లించవచ్చు. ఈ పథకం అక్టోబర్ నెలాఖరు వరకు అమల్లో ఉంటుంది. జలమండలిలో గతంలో రెండు సార్లు ఈ వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్‌ను అమలు చేశారు. 2016, 2020లో అమలు చేసిన విషయం తెలిసిందే.

వడ్డీ మాఫీ పరిధి ఇలా..

నల్లా బిల్లుల బకాయిలపై వడ్డీ మాఫీ కోసం అధికారు లకు స్థాయిని బట్టి అమౌంట్ పరిధిని నిర్ణయించారు. ఈ విషయాన్ని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. దీని ప్రకారం.. మేనేజర్ స్థాయిలో రూ.2000 వరకు, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.2001 నుంచి రూ.10,000 వరకు, జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.10,001 నుంచి రూ.1,00,000 వరకు, చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.1,00,001 నుంచి అంతకంటే ఎక్కువ మాఫీ చేసే అధికారం ఉంది.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించని వినియోగదారుల కోసం ఈ ఓటీఎస్ పథకాన్ని తీసుకొచ్చామని ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ చివరి అవకాశాన్ని వియోగదారులు ఉపయోగించు కోవాలని ఆయన కోరారు. ఈ నెలాఖరు లోగా పెండింగ్ బకాయిలు చెల్లించి.. ఆలస్య రుసుం, వడ్డీ నుంచి మినహాయింపు పొందాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.





మా కూతురి వివాహానికి రండి

- ఎమ్మెల్యే కేటీఆర్, హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రికలు అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 27వ తేదీన జరుగనున్న తన కూతురు మర్రి శ్రేయారెడ్డి, ఆదిత్యారెడ్డిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం మాజీ మంత్రుల కేటీఆర్, హరీష్‌రావుకు వివాహ ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి అందజేశారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

- హనుమంతు ముదిరాజ్
- అమరులకు టీజేఎంయూ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు



నవతెలంగాణ- సిటీ బ్యూరో

టీజీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు ముదిరాజ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. 2019 అక్టోబర్ 5వ తేదీ నుంచి 55 రోజులు సమ్మె సమయంలో సుమారు 38 మంది ఆర్టీసీ కార్మికులు అమరులైన సందర్భంగా శనివారం తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులతో కలిసి ఆయన మెహదీ పట్నం డిపో యందు, పరిగి డిపో యందు వారికి ఘనంగా నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ పెండింగ్ బకాయిలను చెల్లించాలని, పే స్కేల్ చేయాలని కోరారు. రిటైర్మెంట్ అయిన వారికి అన్ని బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలన్నారు. అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పోరాటం చేయడానికి ముందుకు రావాలని, అప్పుడే వారి ఆత్మకు శాంతి జరుగుతుందని వారి ఆశయాలు సాధిస్తేనే వారికి నిజమైన నివాళులు అర్పించినట్టు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీజీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయు అపాయింట్మెంట్ డేటును ప్రకటించాలని, యూనియన్లను అనుమతిం చాలని, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రస్తుతం ఎండీ సజ్జనార్ వచ్చినప్పటినుంచి ఆర్టీసీ ఉద్యోగులను మరమనుషుల మాదిరిగా వాడుకుం టున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించడం లేదన్నారు. ఈ విధానాలతో గత ప్రభుత్వం బద్నామైందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బద్నాం అవుతుందన్నారు . ఎండీ, వారు చేస్తున్న చర్యలపైన ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి ని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ రీజినల్ సెక్రటరీ బుల్లెట్ పాండు,వెంకట రాములు,కృష్ణ,జే ఆర్ ప్రసాద్, శంషాద్దీన్, సురేష్ నాయకులు ఉమర్, జీఎస్ రావు, శ్రీనివాస్, తోతారామ్, నజీర్, సురేష్, శ్రీనివాస్, ప్రవీణ్, వినోద్ సింగ్, శ్రీకాంత్, మల్లేష్, అనిల్, నవీన్,రమేష్, బాబురావు, విజయ్, హనుమంతు, డీఎస్ రావ్, నారాయణ, లక్ష్మన్, నర్సింలు, జంగయ్య, కె.హనుమంతు, వీరయ్య డిపో నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ తరువాతే నియామకాలు చేపట్టాలి'



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే డీఎస్సీ నియామక పత్రాలు అందించాలని మాదిగ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, రాష్ట్ర అధ్యక్షులు బుషిపాక గణేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఇచ్చిన తీర్పును వాటి మార్గదర్శకాలను తక్షణమే అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి డీఎస్సీ నియామకలు చేపట్టాలని కోరుతూ శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆయన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓయూ న్యాయ కళాశాల మాజీ డీన్ ప్రొ. గాలి వినోద్ కుమార్ హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 1న అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు తక్షణమే చేపడతామని, భారత దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా వర్గీకరణ చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అవసరమైతే ప్రస్తుత ఉద్యోగ నోటిఫికేషన్లలోనే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొస్తానని సీఎం మాట్లాడడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్ళ అజయ్ టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు గుమ్మడిపల్లి తిరుమలేష్ మాదిగ, కూరపాటి ఆంజనేయులు మాదిగ. సందీప్ మాదిగ ,పాల్గొన్నారు.



'6 శాతం ఉన్న వారికి 10 శాతం.. 55 శాతం ఉన్నోళ్లకు 27 శాతమా..'

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుం దని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో బీసీ లకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈడబ్ల్యూఎస్‌కు ఉద్యోగాలలో 10శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని తెలిపారు. అయితే సమాజంలో 6 శాతం ఉన్న వారికి 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. దీనివల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉండగా, సమాజంలో 55శాతం పైగా ఉన్న బీసీలకు 27శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి ఒక్కసారి పున పరిశీలించాలని కోరారు. ప్రధాని మోడీ రాత్రికి రాత్రి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చి బీసీలను నట్టేట ముంచారని అన్నారు. ఎవరి జనాభా దామాషా ప్రకారం వాళ్లకు రిజర్వేషన్లు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య యాదవ్, తెలంగాణా స్టూడెంట్స్ అసోసియేషను రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, విజయ్ నాయక్ పాల్గొన్నారు.

టీజీఎస్‌ఆర్టీసీ కార్మికుల సమస్యను పరిష్కరించాలి

- అమరులైన కార్మికులకు టీజీఎస్‌ఆర్టీసీ డబ్ల్యూఐ- ఎన్‌టీయూసి ఆధ్వర్యంలో నివాళి



నవతెలంగాణ -సిటీ బ్యూరో

టీజీఎస్ ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ -ఐఎన్‌టీయూసీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. 55 రోజుల సమ్మెలో అమరులైన 32 మంది కార్మికులకు శనివారం బస్ భవన్ ఎదుట ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూ -ఐఎన్‌టీ యూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్ మాట్లాడుతూ టీజీఎస్ ఆర్టీసీ సంక్షోభంలో ఉందని, కార్మికులకు పని భారం పెరిగిందన్నారు. కార్మికులపై వేధింపులు పెరిగాయని, ఆర్టీసీకి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. మిగిలిన కార్మికులకు బాండ్ డబ్బులు విడుదల చేయాలని, పెండింగ్ డీఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటంలోకి దీ గతామని సయ్యద్ మహమ్మద్, రాజిరెడ్డి అబ్రహం ఆర్టీసీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జక్కుల మల్లేష్, ఇతర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST. AT : HAYATHNAGAR
O.S.No. 262 of 2022

BETWEEN:-
Balapuram Vinod Kumar ... Plaintiff
AND
Mohammad IzzathAli and another ...Defendants

To,
1) Mohammad Izzath Ali S/o Late Mohammd Amzath Ali Aged 61 years, Occ: Business
2) Mohammad Rahamath Ali S/o Late Mohammd Amzath Ali Aged 56 years, Occ: Business
Both are R/o H No. 14-1-2517/1, Seetharampet, Mangalhat, Hyd. (Defendants No. 1 and 2)

Please take notice that, the Plaintiffs have filed the above SUIT for perpetual injunction against you in respect of suit schedule property and upon hearing the Plaintiff the Hon'ble Court was pleased to order the service of summons against you(Defendants No. 1 and 2) by way of the publication and the matter has been posted to **28-10-2024** at 10:30 AM for your appearance. Hence, you are advised to appear before the Hon'ble Court on the said date and time, otherwise the matter will be decided against you.

SCHEDULE OF PROPERTY

All that agricultural Land admeasuring Ac.2-00 gts., in Survey No. 2/1, situated at Bacharam Village, Abdullapurmet Mandal,(erstwhile Hayathnagar Mandal), Ranga Reddy District, bounded by:
North : Land in Survey No. 2 part
South : Land of Survey No.s 3 and 4,**East :** Land of Survey No.s 14 and 9,**West :** Land in Survey No. 2 part

\\ **By order of the court** \\
M/s. K. Surender Reddy Advocates
Plot No. 31, Sushma Sai Nagar, Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

IN THE COURT OF THE HON'BLE Ist ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT COURTS. AT: KUKATPALLY.
O.S.NO. 1274 OF 2022

Between:
STATE BANK OF INDIA RACPC-II,Madhuranagar, rep by Its Dep Branch Manager. .....Plaintiff
AND
Ganta Kranthi Kumar ...Defendant

NOTICE

To,
1)Ganta Kranthi Kumar.S/o.Mr. Yohan,R/o.H.No.14-1-98/23.Jvothi Nagar,Allapur,Borabanda Hyd

Please take Notice that the Plaintiff has filed Suit against you for the recovery of money of Rs 1,97,980.11/- with interest and costs. The summons sent to you were not of served. Hence, the Hon'ble Court has ordered substituted service of summons by way Paper Publication. Therefore, you are here by directed to appear before the Hon'ble Court either in person or through duly authorized Pleader on 21-10-2024 at 10-30 a.m. without fail as otherwise the case will be heard and decided against you on merits.

//BY ORDER OF THE COURT//
B.YOGENDRA PRASAD
Advocate.
H.No. 3-5-2 1 8/55, Krishna nagar Colony, Moula ali ,Hyderaba

---

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT::L.B.NAGAR
E.P.No.189 OF 2022

BETWEEN:-
Smt. Madduru Savitri & others ...D.Hrs.
AND
R.M.Jaya Babu ...J.Dr.

To,
R.M.JayaBabu, S/o.R.V.Subrahmanyam, aged about 52yrs, Occ: Employee, R/o.H.No.11-61, Telephone Colony, Sri Ramakrishna puram, Kothapet, Saroornagar, Ranga Reddy District.

It is informed to you that a suit was filed by the D.Hrs., herein against you earlier vide O.S.No. 1843/2019 on the file of the above said Hon'ble Court seeking for the relief of specific performance of Regd. Agreement of Sale-Cum-GPA bearing document No.19140/2006 dated 18.09.2006 on the file of the Sub-Registrar, Champapet, pertaining to the schedule properties and the same was also decreed on 29.10.2021 and directed you to execute a regular registered sale deed in favour of my client, but have failed to respond for the same. Hence my clients filed the above E.P., seeking the above said Hon'ble Court to execute a Regd.Sale deed in favour of the J.Drs., herein and the draft sale deed was also approved by the Hon'ble Court to go for registration. Hence you are informed the same and if you are having any kind of objection, you can raise the same either in person or through your counsel duly instructed by you **at 10.30.A.M, on 14.10.2024.** Otherwise, the matter will be decided exparte i.e., in your absence.

SUIT SCHEDULE-A PROPERTY

All that open Plot No.236 admeasuring 136 Sq.Yardsin Sy.No.139 situated at Badangpet Village, Balapur Revenue Mandal (erstwhile Saroornagar Revenue Mandal), Ranga Reddy District, bounded as follows:-
North: 20 feet wide Road,
South: Plot No.235,
East: Plot No.225,
West: 30 feet wide Road.

SUIT SCHEDULE-B PROPERTY

All that open Plot No.285 admeasuring 240 Sq.Yardsin Sy.No.139 situated at Badangpet Village, Balapur Revenue Mandal (erstwhile Saroornagar Revenue Mandal), Ranga Reddy District, bounded as follows:-
North: 33 feet wide Road,
South: Plot No.286,
East: Plot No.284,
West: 30 feet wide Road.

//By order of the Court//
GAJJALA VENKATA REDDY (NALSAR), ADVOCATE
Office: Chamber of Lawyers' Collective Plot No. 80/B, H.No.11-13-177/1, Road No. 3, Green Hills Colony, Swarnakanchi Show Room Lane, R.K. Puram, Kothapet, Hyderabad-35.
Cell: 9989286688

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT::L.B.NAGAR
E.P.No.191 OF 2022

BETWEEN:-
Smt.Madduru Savitri & others ...D.Hrs.
AND
Y.Srinivas ...J.Dr.

To,
Y.Srinivas, S/o.Y.Narsaiah, aged about 44 yrs, Occ: Business, R/o. H.No.3-28, Hanuman Nagar, Chaitanyapuri, Saroornagar, Ranga Reddy District

It is informed to you that a suit was filed by the D.Hrs., herein against you earlier vide O.S.No.1521/2019 on the file of the above said Hon'ble Court seeking for the relief of specific performance of Regd. Agreement of Sale-Cum-GPA bearing document No.7106/2002 dated 17.09.2002 on the file of the Sub-Registrar, Champapet pertaining to the schedule properties and the same was also decreed on 27. 6.2022 and directed you to execute a regular registered sale deed in favour of my client, but have failed to respond for the same. Hence my clients filed the above E.P., seeking the above said Hon'ble Court to execute a Regd.Sale deed in favour of the J.Drs., herein and the draft sale deed was also approved by the Hon'ble Court to go for registration. Hence you are informed the same and if you are having any kind of objection, you can raise the same either in person or through your counsel duly instructed by you **at 10.30A.M., on 14.10.2024.** Otherwise, the matter will be decided exparte i.e., in your absence.

SUIT SCHEDULE-A PROPERTY

All that open Plot No.217 admeasuring 180Sq. Yardsin Sy.No.139 situated at Badangpet Village, Balapur Revenue Mandal (erstwhile Saroornagar Revenue Mandal), Ranga Reddy District, bounded as follows:-
North: Plot No. 218,
South: Plot No. 216,
East: Plot No. 208,
West: 30 feet wide Road.

SUIT SCHEDULE-B PROPERTY

All that open Plot No.218 admeasuring 180 Sq. Yardsin Sy.No. 139 situated at Badangpet Village, Balapur Revenue Mandal (erstwhile Saroornagar Revenue Mandal), Ranga Reddy District, bounded as follows:-
North: Plot No. 219,
South: Plot No. 217,
East: Plot No. 207,
West: 30 feet wide Road.

SUIT SCHEDULE-C PROPERTY

All that open Plot No.219 admeasuring 180 Sq.Yardsin Sy.No.139 situated at Badangpet Village, Balapur Revenue Mandal (erstwhile Saroornagar Revenue Mandal), Ranga Reddy District, bounded as follows:-
North: 20' Wide Raod,
South: Plot No. 218,
East: Plot No. 206,
West: 30 feet wide Road.

//By order of the Court//
GAJJALA VENKATA REDDY (NALSAR), ADVOCATE
Office: Chamber of Lawyers' Collective Plot No. 80/B, H.No.11-13-177/1, Road No. 3, Green Hills Colony, Swarnakanchi Show Room Lane, R.K. Puram, Kothapet, Hyderabad-35.
Cell: 9989286688

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
I.A.NO.934 OF 2022
IN
O.S.No.336 OF 2022

Between:
Bandanadam Innashamma and others ....Petitioners/ Plaintiffs
AND
Madanu Alphones and others ....Respondents/Defendants

To,
4. Sheelam Sabina, W/o. Sudhakar, Age 56 years, Occ: House Wife,R/o.H.No.6-292/3/D/1, Venkateshwara Nagar, Chinthal, Kuthbullapur, Hyderabad - 500 054.

NOTICE

That the above case is filed by the petitioners/plaintiffs against the Respondents/defendants for Partition and Separate Possession of the Suit Schedule Property and also to declare the Registered Documents as null and void and not binding on them and the Interlocutory Application for interim relief and said matter is posted on 28-10-2024 for your appearance. If you fail to appear on 28-10-2024 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
Advocate,Bhongir.
Cell:9391099207.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S.No.336 OF 2022

Between:
Bandanadam Innashamma and others ...Plaintiffs
AND
Madanu Alphones and others ...Defendants

To,
4.Sheelam Sabina, W/o. Sudhakar, Age 56 years, Occ: House Wife, R/o. H.No.6-292/3/D/1, Venkateshwara Nagar, Chinthal, Kuthbullapur, Hyderabad-500 054.

NOTICE

That the above case is filed by the plaintiffs against the defendants for Partition and Separate Possession of the Suit Schedule Property and also to declare the Registered Documents as null and void and not binding on them and said matter is posted on 28-10-2024 for your appearance. If you fail to appear on 28-10-2024 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
Advocate,Bhongir.
Cell:9391099207.

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT COURTS AT :: KUSHAIGUDA
O. S. No. 121 OF 2024

Between:
Rollakanti Radha Devi & others ...**Plaintiffs**
AND
D.Chandra Shekar Rao & All Concerned ...**Defendants**

To,
2) ALL CONCERNED

Please take NOTICE that the above named plaintiffs has filed the above Suit for DECLARATION to declare them as Legal Heirs of Late Sri Rollakanti Lakshma Reddy and to declare the plaintiffs are successors and entitle to succeed the Suit Schedule property before the Hon'ble Prinicipal District and Sessions Judge, Medchal Malkajgiri District Courts at Kushaiguda.
Therefore the General Public are hereby informed that if any person or persons have any objection or interest should appear & file the same before the above said Hon'ble Court on **29/10/2024 AT 10:30 AM** through counsel or in person failing which the said Suit will be decided on merits.

// By Order //
Hon'ble Judge
Principal District & Sessions Judge, Medchal Malkajgiri District Courts At Kushaiguda
M/s K. VEDHAMBER REDDY ADVOCATES
Flat No.202, Silverline Apts Vivekanandapuram, Sainikpuri, Secunderabad

---

PUBLIC NOTICE

Under the instructions of My Client **Sri.Mirigila Venkataiah S/o Ramulu** R/o Plot No.84 in Sy No.87/P,Vigneswara Colony, Gandhamguda,KK Nagar,Phase-II,Gandipet (Mo), Hydershakote, Ranga Reddy Dist.. Do hereby issue this public notice as follows:
My Client Sri.Mirigila Venkataiah is an abolute owner and possessor All that the H.No.44-87/12/2, on Plot No.133, admeasuring 115.55 Sq.Yds and All that the PlotNo.134, admeasuring 115.55 Sq.Yds, in Sy.No.118/ఆ, 188/ఆ, situated at Wanaparthy Town and Municipality, Wanaparthy Mandal, Wanaparthy District having purchased through Regd.Sale Deed bearing Nos .2806/2017 and 2807/2018.
It is to inform General Public that My Client Sri.Mirigila Venkataiah lost Original Registered Rectification Deed No.16848/2012 dated 06/11/2012 executed by Sri.P.Ravi in favour of Smt.Rakasi Manjula which pertains to rectification of typo error i.e., Sy.Numbers wrongly mentioned as 118/ఆ. 118/ ఆ, instead of Sy.No. 118/ఆ,188/ఆ, in the Regd. Sale Deed No.14967/2012,the said document was registered at SRO, Wanaparthy.The said document is one of the previous link document for aforementioned property. The General Public are hereby informed and cautioned that in case any person have claim or whatsoever on the said property and in case of finding the Regd.Rectification Deed No. 16848/2012 dated 06/11/2012 to any person. The said document should be returned to undersigned within 7 days from the date of this notice.

E.A.SRIKANTH RAJU
Advocate
#202,2 nd Floor,Sarala Apartments Umesh Chandra Statue Road Beside Axis Bank,SR Nagar ,Hyderabad-38
Cell:9959531522

IN THE COURT OF THE 1 ADDL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: RAJENDERNAGAR
I.A.No.359 OF 2022
IN
O.S.No.445 OF 2009

Between:
Mr.Rashed Ali Khan & Others ...Pet/Proposed Defendants
AND
Jitender Kumar Gupta & Others ...Res/Plaintiffs/Defendants

NOTICE TO RESPONDENT NO. 3 to 7.

1.Jitender Kumar Gupta S/o, late, Bal Kishan Gupta Aged 47 years Occ: Business
2.Navneet Kumar Gupta S/o.late. Bal Kishan Gupta Aged 42 yrs Occ: Business, Both are R/o.H.No. 6-3-249/2, Road No.1, Banjam Hills , Hyderabad.
3.Smt.Vikarunnisa W/o.Abdul Mateen Khan Aged about 57 yrs Occ: House hold (R-3)
4.Abdul Moid Khan S/o.Abdul Mateen Khan Aged 33yrs Occ: Business (R-4)
5.Abdul Moiz Khan S/o. Abdul Mateen Khan Aged 23yrs Occ: Business All are R/o.H.No.10-2-38 5/3, Vijaynagar Colony Hyd (R-5)
6.Mr.Mujeeb Ur Rahaman S/o. Tanzeem Ur Rahaman Aged 38yrs Occ: Business R/o.H.NO.12-2-82 3/C/33, SBI Colony Humayun Nagar Mehdipatnam Hyd (R-6)
7.Mr.Syed.Haseebuddin S/o.Syed, Raheemuddin Ansari aged 43yrs Occ: Business R/o.H.No.22-4-409 /10, Hussaini MohallaBasheerbagh Hyderabad. (R-7)
8.Mr.Abood Bin Jaffar S/o.Jaffar Bin Salam aged 48 yrs Occ: Business R/o.H.No.22-800 Noor Khan Bazar Hyderabad (R-8)

Sirs,
It is hereby informed you that our clients Mr.Rashed Ali Khan & Others have filed I.A.No.359 of 2022 in O.S.No.445 of 2009 on the file of I Addl. Junior Civil Judge Rajendernagr R.R.Dist for implending them as parties to the suit and the said I.A.No.359 of 2022 is posted **to 16/10/2024,** for your appearance. So, make it convenient to appear before the said court **at about 10.30 A.M** without fail., either by person or by pleader.

(ISSUED BY ORDER OF THE COURT)
MOHAMMED RIYAZ PASHA
Advocate
Off: Flat No. 402, 4th Floor. A.N.Square, Pillar No.214, Beside Bajaj Electronics, Rajendranagar X Road, Upperpally village, R.R.District

---

IN THE COURT OF THE 1 ADDL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: RAJENDERNAGAR
I.A.No.359 OF 2022
IN
O.S.No.445 OF 2009

Between:
Mr.Rashed Ali Khan & Others ...Pet/Proposed Defendants
AND
Jitender Kumar Gupta & Others ...Res/Plaintiffs/Defendants

NOTICE TO RESPONDENT NO. 3 to 7.

1.Jitender Kumar Gupta S/o, late, Bal Kishan Gupta Aged 47 years Occ: Business
2.Navneet Kumar Gupta S/o.late. Bal Kishan Gupta Aged 42 yrs Occ: Business, Both are R/o.H.No. 6-3-249/2, Road No.1, Banjam Hills , Hyderabad.
3.Smt.Vikarunnisa W/o.Abdul Mateen Khan Aged about 57 yrs Occ: House hold (R-3)
4.Abdul Moid Khan S/o.Abdul Mateen Khan Aged 33yrs Occ: Business (R-4)
5.Abdul Moiz Khan S/o. Abdul Mateen Khan Aged 23yrs Occ: Business All are R/o.H.No.10-2-38 5/3, Vijaynagar Colony Hyd (R-5)
6.Mr.Mujeeb Ur Rahaman S/o. Tanzeem Ur Rahaman Aged 38yrs Occ: Business R/o.H.NO.12-2-82 3/C/33, SBI Colony Humayun Nagar Mehdipatnam Hyd (R-6)
7.Mr.Syed.Haseebuddin S/o.Syed, Raheemuddin Ansari aged 43yrs Occ: Business R/o.H.No.22-4-409 /10, Hussaini MohallaBasheerbagh Hyderabad. (R-7)
8.Mr.Abood Bin Jaffar S/o.Jaffar Bin Salam aged 48 yrs Occ: Business R/o.H.No.22-800 Noor Khan Bazar Hyderabad (R-8)

Sirs,
It is hereby informed you that our clients Mr.Rashed Ali Khan & Others have filed I.A.No.359 of 2022 in O.S.No.445 of 2009 on the file of I Addl. Junior Civil Judge Rajendernagr R.R.Dist for implending them as parties to the suit and the said I.A.No.359 of 2022 is posted **to 16/10/2024,** for your appearance. So, make it convenient to appear before the said court **at about 10.30 A.M** without fail., either by person or by pleader.

(ISSUED BY ORDER OF THE COURT)
MOHAMMED RIYAZ PASHA
Advocate
Off: Flat No. 402, 4th Floor. A.N.Square, Pillar No.214, Beside Bajaj Electronics, Rajendranagar X Road, Upperpally village, R.R.District





ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, నాయకులు నవీన్ యాదవ్, కార్పొరేటర్లు తదితరులతో కలిసి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటపాటలతో కోలాటంగా మహిళా మనుల నృత్యాలతో మేయర్ బతకమ్మను నెత్తినెత్తుకొని బయలుదేరారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

ఆదివారం | అక్టోబర్ 06, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 7 సెంట్రల్ బ్యాటరీ కాలనీ లోని వెంకటేశ్వర పెరుమాళ్ దేవాలయంలో శని వారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక పూజలు చేశారు అలాగే ప్రాంగణంలో ఉన్న అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- కర్బలా మైదానంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బేగంపేట్

ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం నెక్లెస్ రోడ్ లోని బుద్ధ భవన్ వద్ద గల కర్బలా మైదానంలో ఈ నెల 10న నిర్వహించే బతుకమ్మ పండుగ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. వేలాదిమంది మహిళలు పాల్గొన నున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా బతుకమ్మ పూర్తయ్యే వరకు వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ట్రాఫిక్ మళ్ళించేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. బతుకమ్మ ఆడే ప్రాంతం మొత్తం లైట్లను ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా బతుకమ్మలను నిమజ్జనం చేసే హుస్సేన్ సాగర్‌లోని బతుకమ్మ ఘాట్ లో కూడా లైట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. బతుకమ్మ పాటలతో కూడిన సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రాంతం, బతుకమ్మ ఘాట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే పండుగ బతుకమ్మ అన్నారు.



వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి 9 రోజులపాటు మహిళలు ఎంతో ఘనంగా జరుపుకుంటారని వివరించారు. ప్రతి సంవత్సరం కర్బలా మైదానంలో నిర్వహించే బతుకమ్మకు వచ్చే మహిళలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లను చేస్తూ వస్తున్నామని, ఈ సంవత్సరం కూడా అన్ని ఏర్పాట్లను చేస్తామన్నారు. తెలంగాణ ప్రాంతానికే పరిమితమైన బతుకమ్మ పండుగ దేశ విదేశాలలో నిర్వహిస్తున్నారని, ఇది మనకెంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, రాంగోపాల్ పేట మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లికార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, శానిటేషన్ డీఈ దేవేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి డీఈ మనోహర్ బాబు, ఇరిగేషన్ అధికారి శ్యామ్ సుందర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ సుష్మిత, స్ట్రీట్ లైట్ డీఈ ప్రసన్న, ఎస్సై కిరణ్, ట్రాఫిక్ సీఐ ఉప శంకర్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ఎండీ పర్యటన

- ఇబ్బందులు, సమస్యలపై స్థానికంగా ఆరా
- మూడో రోజు ఖైరతాబాద్‌లో పర్యటన

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎండీ అశోక్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. స్థానికంగా నెలకొన్న ఇబ్బందులు, సమస్యలపై స్థానిక ప్రజలు, అధికారుల నుంచి అడిగి తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలో మూడో రోజు జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-4 లోని ఖైరతాబాద్, ఏసీ గార్డ్స్‌లో సమస్యాత్మకమైన ప్రాంతాలను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. మొదటగా ఓల్డ్ సీబీఐ క్వార్టర్స్‌లో వర్షం పడ్డప్పుడు ఔట్ లెట్ లేకపోవడంతో ఆ వర్షపు నీరు కాలనీల్లో నిలిచి ఇబ్బంది పడేవాళ్లు. దాంతో జీహెచ్ఎంసీ వర్షం నీటి కాలువను నిర్మించి ఐమాక్స్ వైపు మళ్లించింది. అయితే అందులో పూడిక పేరుకుపోయి. మరికొన్ని సీవరేజ్ లైన్లు సైతం కలిశాయి. ఆ మురుగు నెక్లెస్ రోడ్ లేక్ వ్యూలోకి చేరుతుంది. దీంతో స్థానికులు లేక్ ను పరిరక్షించడం కోసం ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేసినా సమస్య పరిష్కారం



కాలేదు. దీంతో సీబీఐ కాలనీ, బడా గణేష్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి ఐమాక్స్ అక్కడి నుంచి ఎన్టీఆర్ గార్డెన్ ముందు రహదారిపై ఉన్న ఏ-ట్రంక్ మెయిన్ లోకి చేరుతున్న సీవరేజ్ లైన్‌లను అధికారులతో కలిసి ఎండీ పరిశీలించారు. అయితే, హెచ్ఎండీఏ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించిన సమయాల్లో అక్కడ పార్కింగ్ ఏర్పాటుచేయడంతో అక్కడున్న మ్యాన్ హోళ్లు పూడుకుపోయినట్టు గుర్తించారు. దాంతో పాటు మరో సీవరేజ్ లైన్‌లో పూడిక నిండి, మురుగు ప్రవాహానికి ఆటంకం కలిగేది. గుర్తించిన ఏండీ సమస్యలను వెంటన పరిష్కరించాలని ఆదేశించారు.

వందల కిలోమీటర్ల నుంచి తరలిస్తున్న మంచినీరు

గవర్నర్ దత్తత తీసుకున్న ఇందిరా నగర్, ఏసీ గార్డ్స్ ఎండీ పర్యటించారు. కొన్ని నివాసాలకు నల్లా కనెక్షన్లకు ట్యాప్‌లు లేవని గుర్తించారు. వందల కిలోమీటర్ల నుంచి మంచినీరును తీసుకొస్తున్నామని, నిర్లక్ష్యం వహించవద్దని స్థానికులకు సూచించారు. నల్లా నీళ్లను వదిలేస్తే కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా పిట్ ట్యాప్‌లు బిగించుకోవాలని సూచించారు. ఏసీ గార్డ్స్ పీటీఐ బిల్డింగ్‌కు ఆనుకుని ఉన్న బిస్తీ వాడ నుంచి లక్డీకాపూల్ వరకు చాలా కాలం నుంచి రహదారులపై మురుగు పారడం, నిత్యం సీవరేజ్ సమస్యలు తలెత్తుతున్నాయి. సాధ్యమైనంత త్వరలో సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-1 విజయరావు, సీజీఎం ప్రభు, జీఎం, డీజీఎం, మేనేజర్ పాల్గొన్నారు.



డిజిటల్ సర్వేలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

యూసుఫ్‌గూడ డివిజన్ లక్ష్మీ నరసింహ నగర్ కాలనీలో డిజిటల్ సర్వేలో జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా స్వయంగా పాల్గొని ఇంటింటికి తిరిగి సర్వే సేకరించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే నిర్వహించాలని కింది స్థాయి అధికారులను డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో యూసఫ్ గూడా డివిజన్‌లో మాత్రమే డిజిటల్ సర్వే చేస్తున్నామని, మిగిలిన డివిజన్లతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరిగి కొనసాగిస్తామని, ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రతి ఇంటికి వచ్చి డిజిటల్ సర్వే చేసి కార్డులు ఇవ్వడం జరుగుతుందని.. ఆ కార్డులకు అన్ని ప్రభుత్వ పథకాలకు వర్తిస్తాయని చెప్పారు. సర్వేలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటకష్ణ, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అహ్యా కమాల్, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

R.S. Brothers™

దసరా ఆఫర్లతో స్వాగతం పలుకుతున్న ఆర్.ఎస్. బ్రదర్స్

నవతెలంగాణ-బేగంపేట్

కస్టమర్లకు పెద్ద పీట వెయ్యడంలో ఎప్పుడూ ముందుండే ఆర్. ఎస్. బ్రదర్స్ ఈ దసరా రోజుల్లో ఛాలెంజ్ ఆఫర్ల తో ఆకర్షణీయమైన అమ్మకాల పథకాలు ప్రకటించారు. స్త్రీలకు, పురుషులకు చిన్నారులకు సంబంధించిన వివిధ రకాల వస్త్ర శ్రేణి పై అత్యధిక సేవింగ్స్‌తో కూడిన అద్భుతమైన ఛాలెంజ్ ఆఫర్స్ అబ్బురపరిచే లాగా ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు ఈఎంఐ పై ఇన్సెంటివ్ రూ. 10,000 ఇన్స్టంట్ డిస్కౌంట్ ప్రకటించారు. ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకుని కుటుంబ సమేతంగా ఈ విజయ దశమి పర్వదినాన్ని అత్యంత ప్రత్యేకంగా జరుపుకోవాల్సిందిగా ఆర్.ఎస్ బ్రదర్స్ వారు తమ కస్టమర్లకు పిలుపునిస్తున్నారు.

దసరా పండుగకు సరికొత్త పండుగ కలెక్షన్లలో పట్టుచీరలు, మెన్స్‌వేర్, కిడ్స్ వేర్ అతితక్కువ ధరలకే అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవలసిందిగా ఆర్.ఎస్ బ్రదర్స్ తమ అభిమాన కొనుగోలుదారులను ఆహ్వానిస్తోంది

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ దసరా ఆఫర్లు



నవతెలంగాణ-బేగంపేట్

పండగ అనగానే పదిమంది నీ సంతోష పెట్టడం మన సంస్కృతిలో భాగం. ఈ నేపథ్యంలో నెంబర్ వన్ షాపింగ్.. నంబర్ వన్ సేవింగ్.. షరతులు లేని ఆఫర్లు... అధికమైన సేవింగ్స్ నినాదంతో ప్రసిద్ధికెక్కిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు ఈ దసరాను ఆఫర్లతో భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. కస్టమర్ల నుంచి విశిష్ట స్పందన లభించిందని వారు తెలిపారు. ఇందులో భాగంగా మహిళలు మక్కువ పడే వివిధరకాల శ్రేణులకు చెందిన వైవిధ్య భరితమైన పట్టు చీరలు, ఫాన్సీపై, అదే విధంగా పురుషులకు హుందా ను అందించే మెన్స్ వేర్ పైన, చిన్నారులు ఇష్టపడే కిడ్స్ వేర్‌పైన అద్భుత ఆఫర్లు, హెచ్‌డీఎఫ్‌సీ డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు ఈఎంపై పై రూ 10,000 ఇన్సెంటివ్ డిస్కౌంట్ ప్రకటించారు. అన్ని తరాల వారికీ, వర్గాల వారికీ అందుబాటు ధరల్లో లభిస్తున్న నాణ్యమైన వస్త్ర శ్రేణితో దసరా పండగను చేసుకోవాల్సిందిగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేతలు తమ కస్టమర్లకు హృదయ పూర్వక స్వాగతం పలుకుతూ, దేవీ నవరాత్రుల సందర్భంగా శుభా కాంక్షలు తెలియ జేస్తున్నారు. సంస్థ యాజమాన్యం మాట్లాడుతూ, కస్టమర్ల కోసం ప్రత్యేకమైన తమ షోరూంలో శారీస్ వేర్, మెన్స్‌వేర్, లేడీస్ వెస్టన్ వేర్, కిడ్స్ వేర్, చూడీదార్స్, లెహంగాస్, లెగ్గింగ్స్, గౌన్లు, బ్రాండెడ్ లేడీస్ వేర్ లేటెస్ట్ ట్రెండ్కి అనుగుణమైనవి దసరా-దీపావళి సందర్భంగా ప్రతిరోజూ అద్భుతమైన కలెక్షన్లు అతితక్కువ ధరలకే లభిస్తాయని వివరించారు.

కార్మికులకు ప్రయోజనాలు కల్పించాలి



- బి. పద్మావతి..

నవతెలంగాణ - బంజారా హిల్స్

దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోని హైదరాబాద్,గుంటూరు, విజయవాడ, గుంతకల్, నాందేడ్ డివిజన్ గూడ్స్ షెడ్‌లలో పనిచేస్తున్న కార్మికులకు ప్రయోజనాలు కల్పించాలని భారతీయ రైల్వే మాల్ గోడౌన్ వేర్హౌస్ వర్కర్స్ యూనియన్ సౌత్ సెంట్రల్ జోన్ ప్రెసిడెంట్ బి.పద్మావతి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావులు కోరారు. ఈ మేరకు సెంట్రల్ లేబర్ కమీషనర్ దేవరకొండ శ్రీనివాసులుకు శనివారం వారు వినతి పత్రాన్ని అందజేశారు. తదనంతరం శ్రీనగర్ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గూడ్స్, గోడౌన్స్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీస జీతభత్యాలు, వసతులు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారని తెలిపారు. వారికి రైల్వే ఉద్యోగుల వసతులు అందించేలా కృషి చేయాలని కమిషనర్‌ను కోరినట్టు తెలిపారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరితగతిన కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ నాగప్రసాద్, వైస్ సెక్రటరీ బి.శ్రీనివాస్, ట్రెజరర్ దేవిరెడ్డి ఫణీంద్ర, వైస్ ట్రెజరర్ నాగేందర్, జోనల్ ప్రచారి స్వాతి పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జూబ్లీహిల్స్ ఎక్సైజ్ అధికారులు శుక్రవారం రాత్రి జూబ్లీహిల్స్ రోడ్ 36 సమీపంలో అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా వాసి గుండెపూడి సూర్య అజయ్, వరంగల్ జిల్లా వాసి దుగ్యాల రాజ్కుమార్, కరీంనగర్ జిల్లా వాసి పాత వర్షిత్‌లు ముగ్గురు ఖమ్మం జిల్లాలో గంజాయిని కేజీ రూ. 10,000 చొప్పున కొనుగోలు చేసి వాటిని 20 గ్రాముల ప్యాకెట్లుగా తయారు చేసేవారు. అనంతరం హైదరాబాద్‌లోని కస్టమర్లకు ప్యాకెట్ రూ. 1000 చొప్పున అమ్ముతున్నారు. ఈ మేరకు ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టు ముందు ప్రవేశపెట్టి రిమాండ్ చేశారు. నిందితులను జూబ్లీ హిల్స్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. వారి వద్ద 3.2 కేజీల గంజాయి, 34 గ్రాముల ఓజీ కుష్ ,ఓసియన్ గ్రౌండ్ హైబ్రిడ్ హై క్వాలిటీ గాంజాను స్వాధీనం చేసుకున్నారు. వారిని జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించి వారి నుంచి రెండు బైక్‌లను ,మూడు సెల్ ఫోన్లను సీజ్ చేశారు. రైడ్‌లో ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, వాసుదేవరావు, ఎస్సైలు శ్రీనివాసులు, బ్రహ్మాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

పార్ట్ టైం లెక్చరర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించండి.

- టీజీ ఆప్ట



నవతెలంగాణ-ఓయూ

పార్ట్ టైం లెక్చరర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టీజీ ఆప్ట ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, విద్యాశాఖ త్రిసభ్య కమిటీ సభ్యులు, డా జిల్లెల చిన్నారెడ్డిని, ఐఏఎస్ దివ్యను ప్రజావాణిలో కలిశారు. పార్ట్ టైం లెక్చరర్లందరికీ ఒకే విధంగా క్లాస్‌లతో సంబంధం లేకుండా రూ. 50,000 నెలకు, 12 నెలలు ఇవ్వాలని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో తక్షణమే అమలు చేయాలని కోరారు. సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళతానని, న్యాయం జరిగేలా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీ ఆప్ట గౌరవ అధ్యక్షులు డా. రవీందర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎర్రం నాగేంద్రం, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. ఎం కుమార స్వామి , డా.పి. శ్రీ లక్ష్మీ రెడ్డి , డా. మంచాల లింగస్వామి, డా కంచి రాజేష్, డా.భిక్షపతి, డా. శ్రీనివాస్, డా ఏడు కొండల్ డా.శంకర్, డా. రాము.డా. భీం రావు డా విఠల్, డా మాధవి,డా. పల్లవి, డా. శ్రీ వైష్ణవ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా.. జాగ్రత్తలు పాటించండి.

- ఎస్ఆర్‌నగర్ డివిజన్ ఏసీపీ వెంకటరమణ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



ఎస్ ఆర్ నగర్, బోరబండ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు దసరా పండుగకు, ఇండ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు ఊర్లకు వెళ తుంటారు. అలాంటివారు దొంగలకు అవకాశం ఇవ్వకుండా, దొంగతనాలు జరగకుండా, మీ ఇండ్లలోని వస్తువులు దోపిడీ జరగకుండా, కొన్ని జాగ్రత్తలు పాటించాలి" అని ఎస్సార్ నగర్ డివిజన్ ఏసిపి. వెంకట రమణ ప్రజలకు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఎవరూ లేకుండా తాళాలు వేసి ఊర్లకు వెళ్లేవారు, బంగారు ఆభరణాలు, లేదా ఇతర విలువైన ఆభరణాలు, డబ్బు ఇంట్లో పెట్టి వెళ్ళవద్దని సూచించారు. బ్యాంకు లాకర్లలో పెట్టుకోవాలని హెచ్చరిం చారు. మీ ఇరుగు, పొరుగు వారికి తెలియపరచి, ఎవరైనా మీ ఇంటి పరిసరాలలో సంచరించిన యెడల గమనిస్తూ ఉండాలని తెలియపరచి వెళ్లాలని అన్నారు. అదేవిధంగా మీరు ఊరు నుంచి తిరిగి వచ్చేవరకు న్యూస్ పేపర్లు కానీ, పాల ప్యాకెట్లు గాని వేయవద్దని చెప్పి వెళ్లాలని, ఒకవేళ న్యూస్ పేపర్లు, పాల ప్యాకెట్లు ఇంటిముందు ఉన్న యెడల ఇంట్లో ఎవరూ లేరని దొంగలు గమనించి రాత్రిపూట దొంగతనాలు చేయుటకు వీలు కల్పించిన వారు అవుతారని హెచ్చరించారు. బోరబండ పరిసర ప్రాంతాలలో ఎక్కువగా అనేక ప్రాంతాల నుండి వచ్చిన వారు నివసిస్తున్నారని సీసీ కెమెరాలు అన్నిచోట్ల లేనందున దొంగతనాలు చేసే వారు భయం లేకుండా ఇండ్లలో చోరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించేవారు మీ ఇంటి నెంబరు, ల్యాండ్ మార్క్ బోరబండ పోలీస్ స్టేషన్ లో తెలియపరచాలని, ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిసరాలలో నివసించేవారు ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్‌లో తెలియపరచాలన్నారు. అలా తెలియపరచినందున రాత్రిపూట గస్తీ తిరిగే పోలీసులు తాళాలు వేసుకున్న మీ ఇంటిని గమనించి, పరిసరాలలో ఎవరైనా అనుమానాస్పదంగా ఉన్న యెడల వారిని వెంటనే స్టేషన్‌కు తీసుకొని వచ్చి విచారించుటకు అవకాశం కలుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉన్నవారు మీ సెల్ ఫోన్‌లకు లింకు చేసుకొని ఎప్పటికప్పుడు సెల్‌ఫోన్‌లను గమనిస్తూ ఉండాలని హెచ్చరించారు. ఇంటి లోపల బయట లైట్లు వేసి ఉంచుకొని వెళ్లాలని, లైట్లు వెలుగుతు న్నప్పుడు దొంగలు ప్రవేశించే అవకాశం ఉండదని అన్నారు. దొంగలు బయట ప్రాంతం నుండి కూడా వస్తారని ,అలాంటి గుర్తు తెలియని వ్యక్తులు మీ కాలనీలో కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని, ప్రతి విషయంలో జాగ్రత్తలు పాటించాలని బోరబండ, ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని కాలనీల వారికి సూచించారు.

సమాజ సేవపై యువత దృష్టి కేంద్రీకరించాలి



- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర...

నవతెలంగాణ - బంజారాహిల్స్

సమాజ సేవ పై యువత దష్టి కేంద్రీకరించాలని సమాజానికి ఉపయోగపడే ప్రతి అంశంలో యువత పాత్ర కీలకమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ లోని ఓ హెూటల్లో రూట్స్ కాలేజియమ్ గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకలకు అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందించారు. అనంతరం రూట్స్ కాలేజియమ్స్ ఫ్రెషర్స్ డే వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో, పలు సందేశాత్మక నాటికలనూ ప్రదర్శింపజేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి బత్తుల బాలకష్ణ, బొందాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ చైర్మెన్ బొందాడ రాఘవేంద్రరావు,రూట్స్ కాలేజియమ్ చైర్మెన్ బీపీ పడాల, ప్రిన్సిపాల్ జి.విద్య, సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

నవతెలంగాణ-ఓయూ

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అసత్య ప్రచారాలతో మూసీ బాధితులను రాజకీయంగా వాడుకుంటున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆరోపించారు. శనివారం ఓయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. బీఆర్ఎస్ పాలనలో అక్రమ కట్టడాలకు ఆజ్యం పోశారని తెలిపారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళనతో ఉమ్మడి నల్గొండ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఒకనాడు ఔటర్ రింగ్ రోడ్, శంషాబాద్ ఎయిర్ పోర్టుల అభివద్ధి క్రమంలో అనేక నిరసలు వచ్చినా దేశానికి కొలమాకంగా నిలిపామన్నారు. మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఏ ఒక్క బాధితుడికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మల్లన్న సాగర్ బాధితుల దగ్గరకు బీఆర్ఎస్ నాయకులు వెళ్లి మాట్లాడాలన్నారు. మల్లన్న సాగర్ బాధితులు అప్పుడు ఎంత దారుణంగా వ్యవహరించారో చెబుతారన్నారు. ఈటెల రాజేందర్ కొత్త బిచ్చ గాడు పొద్దుఇరుగడు అన్నా చందంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారాలు, అబద్ధాలు మానుకోవాలన్నారు. నగర ప్రజల మద్దతు తో మూసీ అభివృద్ధి చేసి చూపెడతామన్నారు. ఎన్ఎస్‌యూఐ ఓయూ అధ్యక్షుడు మేడా శ్రీను, మొగిలీ రవి సాయి గౌడ్, వినయ్, సతీష్, గణేష్, భార్గవ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ కంటోన్మెంట్ బోర్డులో ప్రసిద్ధిచెందిన ఎంఈఎస్ క్వార్టర్స్ షాపెర్స్ లైన్ లోని శ్రీ కాళీ దుర్గ దేవి ఆలయంలో శనివారం జంపన ప్రతాప్ విద్యావతి ముఖ్య అతిథిగా హాజరై చేశారు. అమ్మవారి ఆశీష్షులు ప్రజలపై ఉండాలని అందరిని చల్లంగా అమ్మవారిని ఉండాలని ప్రార్థించినట్లు జంపన ప్రతాప్ తెలిపారు. నవతెలంగాణ-కంటోన్మెంట్



నవరాత్రి మూడో రోజు సందర్భంగా శనివారం కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డా. కోట నీలిమ కనకదుర్గ ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారి అలంకరణను ప్రత్యేకంగా ప్రారంభించిన ఆమె.. దేవీని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యతను వారు. వివరించారు. భక్తులకు అమ్మవారి ఆశీర్వాదాలు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఇక అమ్మవారి అలంకరణ అత్యంత వైభవంగా సాగింది, మూడో రోజు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, నాయకులు ఎస్.ఎస్. రెడ్డి, కష్ణ యాదవ్, సత్యనారాయణ యాదవ్, నవీన్ రాజ్, గోవింద్ రాజ్, రాజేశ్వరి, అమత, జి. నవీన్, సాయి గౌడ్, నరేష్, పద్మావతి, శోభా, రాజేష్, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట

నవతెలంగాణ
మానవి
www.navatelangana.com
ఆదివారం
6 అక్టోబరు 2024
హైదరాబాద్

కనుపర్తి వరలక్ష్మమ్మ... ప్రముఖ తెలుగు రచయిత్రి, స్వాతంత్ర పోరాట యోధురాలు, మహిళా అభ్యుదయానికి కృషి చేసిన సామాజిక సేవకురాలు. విద్యలో పాటు విషయ పరిజ్ఞానం ఉన్న మహిళలు తమ సమస్యలనే కాకుండా సమాజంలో తనలాంటి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించగలుగుతారు. సమస్యలను చర్చిస్తూ పరిష్కారాలను సూచిస్తూ అవగాహన కల్పిస్తారు. ఈ ప్రయత్నమే చేసిన ఆ గొప్ప రచయిత్రి జయంతి ఈరోజు. ఈ సందర్భంగా ఆమె గురించి మరిన్ని విశేషాలు.



స్త్రీ హితైషిణి కనుపర్తి వరలక్ష్మమ్మ

కనుపర్తి వరలక్ష్మమ్మ బాపట్లలో 1896, అక్టోబర్ 6న జన్మించారు. తల్లిదండ్రులు హనుమాయమ్మ, పాలపర్తి శేషయ్య. శేషయ్య మిక్కిలి సనాతన పరాయణుడు. ఆడపిల్లలకు చదువెందుకని భావించే వ్యక్తి. అలాంటి కుటుంబంలో పుట్టిన వరలక్ష్మికి చదువెలా సాధ్యమయిందనే ఆలోచన రాక మానదు. ఆమె ఐదుగురు అన్నలు చదువుపై చెల్లెలికున్న ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించారు. అలా వరలక్ష్మి నాలుగవ తరగతి పూర్తి చేశారు. చిన్నతనంలోనే సాహిత్యంపై ఆసక్తితో ఎన్నో పుస్తకాలు చదివేవారు. పదమూడేండ్ల వయసులో హెల్త్ ఇనిస్పెక్టర్‌గా పనిచేసే కనుపర్తి హనుమంతరావుతో 1909లో వివాహం జరిగింది. పెండ్లి తర్వాత భర్త ప్రోత్సాహంతో ఎన్నో రచనలు, అనువాదాలు చేశారు. ఎన్నో పదవులు అలంకరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నుంచి ఉత్తమ రచయితగా పురస్కారం అందుకున్నారు.



శారద పాత్ర ద్వారా...

వరలక్ష్మమ్మ మొదటి కథ సౌధామిని, 1919లో ఆంగ్లానువాదం చేశారు. ఆ తర్వాత ప్రముఖ మాస పత్రిక గృహలక్ష్మిలో 1929 నుంచి 1934 వరకు ధారావాహికంగా శారదలేఖలు పేరుతో ఒక శీర్షిక రాశారు. ఆ కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, వాటికి పరిష్కారాలు సూచిస్తూ సాగే ఆ శీర్షికకు పాఠకుల ఆదరణ ఎంతగానో ఉండేది. సమస్యలపై అవగాహన కల్పించిన రచయిత్రిగా ఆమె మహిళా పాఠకుల్లో అభిమానం సంపాదించుకున్నారు. ఆ తర్వాత వాటినే శారద లేఖలు పేరుతో పుస్తకంగా ప్రచురించారు. ఆధునిక భావాలు గల శారద పాత్ర ద్వారా స్త్రీలను చైతన్యవంతం చేయడానికి ఇవి దోహదం చేశాయి. ఒక రచయిత్రి ఒక పత్రికలో అంత కాలం ఒకే కాలమ్ నిర్వహించడం అదే మొదటిసారి. సాహిత్యంలోని అనేక ప్రక్రియల్లో ఆమె రచనలు చేశారు.

స్వర్ణకంకణం అందుకున్నారు

లేడీస్ క్లబ్, రాణి మల్లమ్మ, మహిళా మహోదయం, పునఃప్రతిష్ఠ వంటి నాటికలు, ద్రౌపది వస్త్ర సంరక్షణ అనే ద్విపద కావ్యం, సత్యా ద్రౌపది సంవాదం, నాదు మాట మొదలైన పద్య రచనలు చేశారు. గేయాలు రాశారు. గాంధీ మీద దండకం కూడా రచించారు. ఇవే కాకుండా పిల్లల కోసం అనేక పాటలు, నవలలు, కథలు రచించారు. ప్రముఖుల జీవిత చరిత్రలు రచించారు. అంతేకాదు ఆమె రచనలు కొన్ని తమిళ, కన్నడ, హిందీ భాషల్లోకి అనువదించారు. తన రచనలకుగాను గృహలక్ష్మి స్వర్ణకంకణాన్ని అందుకున్న మొదటి మహిళ ఈమె. మద్రాస్, విజయవాడ ఆకాశవాణి కార్యక్రమాలలో పాల్గొన్న మొదటి మహిళ. అంతేకాదు ప్రపంచ తెలుగు మహాసభలో సన్మానం పొందిన రచయిత్రి కూడా కావడం విశేషం.

స్త్రీ హితైషిణి మండలి

సామాజిక సేవా రంగంలోనూ ఆమె విశేష కృషి చేశారు. బాపట్లలో స్త్రీల కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, మహిళా చైతన్యానికి మార్గదర్శిగా నిలిచారు. సమాజం స్త్రీల పట్ల అనాదిగా చూపుతున్న వివక్షతను ఖండిస్తూ వారి అభ్యుదయానికై 1931లో స్త్రీ హితైషిణి మండలిని స్థాపించారు. అంతేకాకుండా మండలికి అనుసంధానంగా సీతా పుస్తక సదనాన్ని ఏర్పాటు చేశారు. 1952 నాటికి మండలికి సొంత భవనాన్ని ఏర్పాటు చేశారు. దానికి గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. కుల, మత విచక్షణ లేకుండా మహిళలకు కుట్లు, సంగీతం, హిందీ తరగతులు నిర్వహించారు. మహిళలను సమాజం పట్ల జాగృతం చేసేందుకు సమావేశాలు ఏర్పాటు చేశారు.

కవితా ప్రవీణ

గుంటూరు జిల్లా బోర్డు సభ్యురాలిగా ఎంపికయ్యారు. ఆ సమయంలో జిల్లా బోర్డు హైస్కూల్‌కి సరియైన భవనం లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. కమిటీ సభ్యులతో మాట్లాడి హైస్కూల్‌కి అన్ని వసతులతో చక్కని భవనం నిర్మించడంలో ఆమె ఎంతో కృషి చేసారు. గుడివాడ ప్రజలు ఆమెను ప్రేమగా కవితా ప్రవీణ అని పిలుచుకునేవారు. ఎన్నో కట్టు బాట్లు, ఆంక్షలు ఉన్న రోజుల్లో సమాజం కొరకు, మహిళల్లో చైతన్యం నిపడం కొరకు ఆమె చేసిన కృషి, పట్టుదల మాటల్లో వివరించలేనివి. అటువంటి గొప్ప వ్యక్తి 1978 ఆగస్టు 13న మరణించారు. భౌతికంగా దూరమైనా తన ఆలోచనలతో మనలో స్ఫూర్తి నింపారు. కనుపర్తి వరలక్ష్మమ్మ ఎందరికో ఆదర్శం. ఆమె చూపిన మార్గంలో నడవటమే మనం ఆమెకిచ్చే నిజమైన నివాలి.

- పాలపర్తి సంధ్యారాణి

జాతీయోద్యమంలో...

రచయితగానే కాదు స్వాతంత్ర సమరంలోను ఆమె పాల్గొన్నారు. 1921లో విజయవాడ వచ్చిన మహాత్మా గాంధీని కలిసి జాతీయోద్యమంలో భాగస్వామి అయ్యారు. ఆ సమయంలో తాను స్వయంగా వడికిన నూలును, ఒక ఉంగరాన్ని బాపూజీకి సమర్పించారు. అది స్వీకరించిన బాపూజీ ఆమెతో 'రోజూ నూలు వడుకుతున్నావా' అని అడిగారు. ఆమె అవునని చెప్పారు. అయితే ఈరోజు ఖద్దరు కట్టుకుంటావా అని ఆమెను తిరిగి ప్రశ్నించారు. దానికి ఆమె కట్టుకుంటాను అని సమాధానం చెప్పారు. ఆ నాటి నుంచి ఆమె ఆఖరి క్షణం వరకు బాపూజీకి ఇచ్చిన మాటకు కట్టుబడి ఖద్దరు వస్త్రాలనే ధరించేవారు. 'నా జీవము ధర్మము, నా మతము నీతి, నా లక్ష్యము సతీ శ్రేయము. ఈ మూడింటినీ సమర్థించుటకే నేను కలము బూనితిని' అని చెప్పుకున్న రచయిత్రి ఆమె. తన రచనల ద్వారా మహిళల్లో పోరాట పటిమను పెంచారు.

గురకతో ఇబ్బంది పడుతున్నారా..?

ప్రస్తుత కాలంలో చాలా మందిని వేధించే సమస్య గురక, గురక కారణంగా పక్కన ఉన్నవారికి నిద్ర అసలు పట్టదు. పక్కన ఉన్నవారు కూడా ఇబ్బంది పడాల్సి ఉంటుంది. గురక రావడం ఆరోగ్యానికి మంచిది కాదు. గురక ఎక్కువగా వస్తూ ఉంటే.. నిద్రలేమి సమస్య ఏర్పడుతుంది. నోరు లేదా ముక్కు ద్వారా గాలి తీసుకునేటప్పుడు అడ్డంకులు ఏర్పడినప్పుడు.. నోటి ద్వారా గాలి తీసుకునే క్రమంలో గురక వస్తుంది. గురక ఎక్కువగా



వస్తుంటే... ఇతర అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి ఇలాంటి గురకను ముందుగానే నియంత్రించుకోవాలి. మరి ఇంటి చిట్కాలతోనే గురకను ఎలా తగ్గించుకోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

అధిక బరువు:

అధిక బరువుతో బాధ పడేవారిలో గురక అనేది కచ్చితంగా వస్తుంది. ఎందుకంటే మెడ చుట్టూ కొవ్వు అనేది పేరుకుపోతుంది. దీని వల్ల వాయు మార్గాల్లో అడ్డంకులు ఏర్పడి గురక వస్తుంది. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవాలి. అదే విధంగా కొలెస్ట్రాల్ లేకుండా చేసుకోవాలి.

సరైన దిశలో పడుకోవాలి:

పడుకునే పొజిషన్ బట్టి కూడా గురక వచ్చేందుకు అవకాశాలు ఉన్నాయి. కాబట్టి నిటారుగా కాకుండా పక్కకు తిరిగి పడుకోవడం మంచిది. ఎక్కువగా ఎడమ వైపు తిరిగి పడుకుంటే మంచిది. దీని వల్ల వాయు మార్గాలు ఫ్రీగా ఉండి.. గాలి ప్రవాహం సులువగా జరుగుతుంది. గుండె మీద కూడా ఒత్తిడి పడదు.

తల ఎత్తుగా ఉండాలి:

నిద్రించే సమయంలో తల పైకి ఎత్తుగా ఉండేలా తలగడ ఏర్పాటు చేసుకోవాలి. తల కిందుకు ఉంటే శ్వాస తీసుకునే క్రమంలో ఇబ్బంది ఏర్పడుతుంది. కాబట్టి తల ఎత్తుగా ఉంటే వాయు మార్గం తెరచుకోవడానికి అవకాశం ఉంటుంది. దీని వల్ల గురక ఆగుతుంది.

నీటిని తీసుకోవాలి:

శరీరం డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కూడా గురక సమస్య వస్తుంది. నీళ్లు ఎక్కువగా తీసుకోకపోతే.. గొంతు భాగంలో శ్లేష్మం ఉండి.. గాలి తీసుకోవడం కష్టంగా ఉంటుంది. కాబట్టి పగలు నీటిని ఎక్కువగా తీసుకోవాలి.

డ్రగ్స్ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ

(మొదటిపేజి తరువాయి)

డ్రగ్స్ కేసు గురించి ప్రస్తావించారు. యువతను కాంగ్రెస్ పార్టీ మాదకద్రవ్యాల వైపు నెట్టి.. ఆ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని భావిస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్‌ను అర్బన్ నక్సల్స్ ముఠా పాలిస్తోందని..ఆ పార్టీ ప్రమాదకరమైన ఎజెండాను ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులతో కాంగ్రెస్ ఎంత సన్నిహితంగా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ కూడా దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులను తమతో సమానంగా పరిగణించదని దుయ్యబట్టారు. భారతదేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారు భావిస్తారని ఆరోపించారు.మహారాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ స్థానికంగా ఉన్న జగదాంబ మాత ఆలయంలో పూజలు చేశారు. అనంతరం సంత్ సేవా లాల్ మహారాజ్ సమాధి వద్దకు వెళ్లి సంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్ మ్యూజియాన్ని ప్రారంభించారు. ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రో లైన్‌ను ప్రారంభించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 18వ విడత నిధులు విడుదల చేశారు. దీని ద్వారా సుమారు 9.4 కోట్ల మంది రైతులకు సుమారు రూ.20,000 కోట్ల సహాయం అందింది. సరిగ్గా ఎన్నికల ముందు ప్రధాని విపక్షాలను టార్గెట్ చేయటం, పలు పథకాలకు మోడీ శంకుస్థాపనలు చేయటం ఆనవాయితీగా మారింది.అంతవరకూ కేంద్ర ఎన్నికల సంఘం కూడా వంత పాడుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

ఇప్పుడు తలవంచి నమస్కరిస్తే లాభమేంటి?

(మొదటిపేజి తరువాయి)

చేస్తూ.. ఇప్పుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమస్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. శివాజీ అందించిన సందేశం దేశమంతటికీ వర్తిస్తుంది. ఛత్రపతి, షాహూ మహరాజ్ లాంటి యోధులు లేకపోయి ఉంటే.. నేడు మనకు రాజ్యాంగం ఉండేది కాదు" అని ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు.

శివాజీ విగ్రహం కూలిన ఘటన..
నా తలవంచి క్షమాపణలు చెప్తున్నా: మోడీ

కాగా.. భారీ వర్షాల కారణంగా ఆగస్టులో రాజ్‌కోట్ కోటలో 35 అడుగుల శివాజీ విగ్రహం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. నాణ్యతా లోపం కారణంగా విగ్రహం కూలిపోయిందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. ఈ ఘటన చోటుచేసుకున్న తర్వాత రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని మోడీ.. శివాజీకి తల వంచి క్షమాపణలు చెప్పారు. మనకు ఈ దైవం కంటే గొప్పది ఏమీ లేదన్నారు. తాజాగా కొల్హాపూర్‌లో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాహుల్.. నాడు ప్రధాని ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ తీవ్ర విమర్శలు గుప్పించారు.

బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్లకు నోటిఫికేషన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్ల కోసం కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (వరంగల్) శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. టీజీ ఈఏపీసీఈటీ 2024-25 పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లను ఈ నెల 6 నుంచి 14 వరకు అప్‌లోడ్ చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన తర్వాత తాత్కాలిక, తుది మెరిట్ జాబితా విడుదల చయనున్నట్టు యూనివర్సిటీ పేర్కొంది. దరఖాస్తు సమర్పించడంలో ఇబ్బంది ఎదురైతే 9392685856, 7842136688, 9059672216 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌తో అప్పులపాలు

నవతెలంగాణ-ఎడపల్లి

ఒక్కగానొక్క కొడుకు అని అపురూపంగా చూసుకున్నారు.. కొడుకుకు చదువబ్బకపోవడంతో పొలంతో పాటు కిరాణా షాప్‌ను నిర్వహించుకుంటూ అన్యోన్యంగా జీవిస్తున్న కుటుంబాన్ని ఆన్‌లైన్ బెట్టింగ్ చిన్నాభిన్నం చేసింది. బెట్టింగ్‌లో లక్షలాది రూపాయలు అప్పుల పాలుకావడంతో లోన్‌యాప్‌ల వేధింపులు తట్టుకోలేక, వాటిని తీర్చేమార్గం లేక కొడుకుతో పాటు తల్లిదండ్రులు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. శనివారం తెల్లవారు జామున ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లిలో తీవ్ర విషాదం నింపింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. వడ్డెపల్లి గ్రామానికి చెందిన రంగనేని సురేశ్(53), హేమలత(45) దంపతులకు హరీశ్(22) ఒక్కగానొక్క కొడుకు. పదోతరగతి వరకు చదువుకున్నాడు. చదువు అబ్బకపోవడంతో తల్లిదండ్రులతో కలిసి కిరాణాషాప్‌తో పాటు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో హరీశ్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్నాడు. అప్పులు ఎక్కువ కావడంతో గతంలో తల్లిదండ్రులు 20 గుంటల భూమిని విక్రయించి అప్పులు చెల్లించారు. అయినా కుమారుడు తీరు మారక.. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లతో పాటు అప్పులు చేశాడు. సుమారు రూ.18 లక్షల వరకు అప్పు ఉన్నట్టు సమాచారం. కాగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెట్టిన డబ్బులు కట్టకపోవడంతో యాప్‌ల నిర్వహకుల వేధింపులు ఎక్కువైయ్యాయి. దాంతో అప్పులు తీర్చే మార్గం లేక తల్లిదండ్రులతో సహా.. కొడుకు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

శనివారం ఉదయం పొరుగువారు తలుపు కొట్టినా తీయకపోవడంతో ఇంటి వెనకాల ఉన్న కిటికీ గుండా చూడగా ముగ్గురు ఉరివేసుకొని ఉండటం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ వంశీకృష్ణారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబంలో ఉన్న ముగ్గురూ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం పట్ల వడ్డేపల్లి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

కంచుకోటలో ఎదురు దెబ్బలు

(మొదటిపేజి తరువాయి)

వారికి మరో మార్గం లేదని అన్నారు.

అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలోని యాభై శాతం ప్రదేశాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నామని భద్రతా దళాలు అంటున్నాయి. దట్టమైన అబూజ్‌మడ్ ప్రాంతం నాలుగు వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. నారాయణ్‌పూర్‌లోనే ఈ అటవీ ప్రాంతం అధికంగా ఉన్నప్పటికీ బిజాపూర్, దంతెవాడలోని కొన్ని ప్రదేశాలు కూడా ఇందులో కలిసి ఉన్నాయి. మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉండడంలో అబూజ్‌మడ్‌లోని అనేక ప్రాంతాలను అధికారులు సర్వే చేయలేకపోయారు. ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇప్పటి వరకూ కేవలం పది శాతం భూమిని మాత్రమే సర్వే చేశారు.

జూలై 2న అబూజ్‌మడ్‌లో నిషిద్ధ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ)కి చెందిన ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. వీరంతా మావోయిస్టు కీలక నేతలకు రక్షణ కవచంలా పనిచేశారు. వీరి తలపై రూ.40 లక్షల రివార్డు ఉంది. కాగా అబూజ్‌మడ్ అడవులలో సీపీఐ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి బసవరాజ్ అలియాస్ నంబాల కేశవరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను అలియాస్ భూపతి, దేవ్‌జీ అలియాస్ తిరుపతి, సెంట్రల్ కమిటీ సభ్యులు కోస అలియాస్ సత్యనారాయణ రెడ్డి, మరోనేత రామచంద్రారెడ్డి అలియాస్ గుడ్సా యుసెండీ సహా పలువురు ప్రముఖ మావోయిస్టు నేతలు తలదాచుకుంటున్నారని పేరు చెప్పడానికి ఇష్టపడని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు.

హైడ్రాకు చట్టబద్ధత

(మొదటిపేజి తరువాయి)

అయ్యింది. దీనిపై గవర్నర్ పలు సందేహాలను లేవనెత్తారు. ఇటీవల పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ స్వయంగా గవర్నర్‌ను కలిసి, వివరణ ఇచ్చారు. దీనితో గవర్నర్ ఈ ఆర్డినెన్స్‌ను ఆమోదించారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆట స్థలాలు సహా ప్రభుత్వ ఆస్తుల్ని పరిరక్షించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాలు కురిసినప్పుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపకశాఖ సేవలకు నిరభ్యంతర పత్రాలు (ఎన్‌వోసీ) జారీచేయడం తదితర లక్ష్యాలను నిర్దేశిస్తూ ప్రభుత్వం ఈ ఏడాది జులై 19న జీవో ఎమ్మెస్-99 జారీ చేసి, హైడ్రాను ఏర్పాటు చేసింది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. దీని ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు పనిచేస్తున్నాయి. ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదంతో మరిన్ని అధికారాలు హైడ్రాకు లభించాయి. ఇటీవలే ఈ విభాగాన్ని బలోపేతం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంఖ్యను కూడా ఖరారు చేస్తూ, ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

ప్రభుత్వ విద్యే కావాలి

(మొదటిపేజి తరువాయి)

కలిపారు. రోజారియో, కార్డోబా, శాన్‌మిగ్వెల్, తదితర నగరాల్లో కూడా ప్రదర్శనలు జరిగాయి. అర్జెంటైనా విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న అవసరాలను దృష్టిలో వుంచుకుని యూనివర్శిటీ బడ్జెట్‌ను పెంచాలని కోరుతున్న యూనివర్శిటీ ఫైనాన్సింగ్ లాను అధ్యక్షుడు మిలీ వీటో చేయరాదని వారు డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది. కానీ ఇది ఆచరణ సాధ్యం కానిదిగా వుందంటూ మొత్తంగా ఈ చట్టాన్ని వీటో చేయాలనుకుంటున్నానని అధ్యక్షుడు ప్రకటించారు. ఈ చట్టాన్ని వర్తింపచేసినట్లైతే, జిడిపిలో ప్రజా వ్యయం చాలా స్వల్పంగా పెరుగుతుందని ఇందుకు సంబంధించిన నిపుణులు తెలియచేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా అర్జెంటైనాను విశృంఖలమైన ద్రవ్యోల్బణం పట్టి పీడిస్తున్నప్పటికీ బడ్జెట్‌లో ఉద్యోగాలు వేతనాలు గణనీయంగా పెరగలేదని ప్రదర్శనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల యూనివర్శిటీ సిబ్బంది కొనుగోలు సామర్థ్యం క్షీణిస్తోందని, దాంతో వారు ఇతర ఉద్యోగాలను వెతుక్కోవాలని చూస్తున్నారని, పైగా దీనివల్ల విశ్వవిద్యాలయాల పని సామర్థ్యం బాగా దెబ్బతింటోందని చెప్పారు. తమ అవసరాలు తీరేలా ఇతర ఉద్యోగాలను వెతుక్కోవడంపై దృష్టి పెట్టడంతో వారు తరగతుల్లో బోధనకు సరిగా సన్నద్ధమవలేకపోతున్నారని తెలిపారు. దీనివ్ల విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయన్నారు.

మూసీ నిర్వాసితుల కోసం ప్రత్యేక కమిటీ

(మొదటిపేజి తరువాయి)

ఉత్తర్వులు జారీ చేశారు. సెర్ప్ సీఈవో చైర్మెన్‌గా, జీహెచ్ఎంసీ కమిషనర్ వైస్ చైర్మెన్‌గా వ్యవహరించనున్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఎండీ దాన కిషోర్ కన్వీనర్‌గా ఉన్న ఈ కమిటీలో మైనార్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమశాఖతో పాటు పాఠశాల విద్య కమిషనర్, తెలంగాణ గురుకుల పాఠశాలల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆరేండ్లలోపు పిల్లల సంఖ్యకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, యువతకు నైపుణ్య శిక్షణ, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు వడ్డీ రహిత రుణాలు, వ్యక్తిగత రుణాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మూసీ నిర్వాసితుల పిల్లల అడ్మిషన్లపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయనుంది. కమిటీలోని సభ్యులు.. తమ శాఖలకు సంబంధించిన కార్యాచరణను రూపొందించి 30 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది.

హర్యానా హస్తందే

(మొదటిపేజి తరువాయి)

స్థానాలు ఉన్న హర్యానా అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 55 నుండి 62 సీట్లు లభించబోతున్నాయి. అధికార బీజేపీ కేవలం 20-32 స్థానాలకే పరిమితం కాబోతోంది. దైనిక్ భాస్కర్ సర్వే ప్రకారం కాంగ్రెస్‌కు 44-54, బీజేపీకి 15-29, జేజేపీకి 0-1, ఐఎన్ఎల్‌డీకి 1-5, ఆప్‌కు 0-1 స్థానాలు లభించవచ్చు. స్వతంత్రులు 4 నుండి 9 స్థానాలలో విజయం సాధించే అవకాశం ఉంది. పీపుల్స్ పల్స్ ప్రకారం కాంగ్రెస్‌కు 49 నుండి 61 స్థానాలు వస్తాయి. బీజేపీ 20-32 సీట్లతో సరిపెట్టుకోవాల్సి ఉంటుంది. జేజేపీకి 0-1, ఐఎన్ఎల్‌డీకి 2-3 స్థానాలు దక్కవచ్చు. స్వతంత్రులు మూడు నుండి ఐదు స్థానాలలో గెలిచే అవకాశం ఉంది. ఆప్‌కు ఒక్క సీటు కూడా రాకపోవచ్చు. రిపబ్లిక్ భారత్-మాట్రిజ్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం కాంగ్రెస్ 55-62 సీట్లు గెలుచుకుంటుంది. బీజేపీకి 18-24 స్థానాలు మాత్రమే వస్తాయి. జేజేపీకి 0-3, ఐఎన్ఎల్‌డీకి 3-6 స్థానాలు వస్తాయి. స్వతంత్రులు రెండు నుండి ఐదు స్థానాలలో గెలవవచ్చు. ఆప్‌కు ఒక్క స్థానం కూడా రాదు. న్యూస్ 24 సర్వే ప్రకారం కాంగ్రెస్‌కు 55 నుండి 62 స్థానాలు లభిస్తాయి. అధికార బీజేపీ 18-24 సీట్లకే పరిమితం అవుతుంది. ధ్రువ్ రిసెర్చ్ సంస్థ ప్రకారం కాంగ్రెస్‌కు 50-64, బీజేపీకి 22-32 స్థానాలు లభిస్తాయి. పీ-మార్క్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం కాంగ్రెస్ 51 నుండి 61 స్థానాలు గెలుచుకుంటుంది. బీజేపీ 27-35 స్థానాలు వస్తాయి. కాంగ్రెస్‌కు 50-64 స్థానాలు వస్తాయని టైమ్స్ నౌ సర్వే అంచనా వేసింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెజారిటీ పోల్ సర్వేలు బీజేపీకే పట్టం కట్టాయి. అయితే హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. చివరికి జేజేపీ, స్వతంత్రుల మద్దతుతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

చతికిలపడిన ప్రాంతీయ పార్టీలు

ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన సంస్థలన్నీ కాంగ్రెస్‌కే స్పష్టమైన మెజారిటీ లభిస్తుందని స్పష్టం చేశాయి. ప్రాంతీయ పార్టీలైన జన్‌నాయక్ జనతా పార్టీ (జేజేపీ), ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డీ) ప్రజల మద్దతును ఏ మాత్రం పొందలేకపోయాయి. పొరుగు రాష్ట్రాలైన ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ హర్యానాలో కూడా సత్తా చాటాలని ప్రయత్నించినప్పటికీ ఫలితం దక్కలేదు. శాసనసభ ఎన్నికలలో ఆ పార్టీకి చేదు అనుభవాలు తప్పవని ఎగ్జిట్ పోల్స్ తేల్చేశాయి.

కొంపముంచిన ప్రభుత్వ వ్యతిరేకత

పది సంవత్సరాల పాటు హర్యానాను పరిపాలించిన బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక పవనాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ ట్రాక్ రికార్డును మాత్రమే ఓటర్లు పరిగణనలోకి తీసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇమేజ్, ఆయనకు ఉన్న ప్రజాదరణ బీజేపీని గట్టెక్కించలేకపోయాయి. ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ ఎన్నో ప్రజాకర్షక హామీలు గుప్పించినా ప్రజలు వాటిని విశ్వసించలేదు. రాష్ట్రంలో నిరుద్యోగం ప్రబలడం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని దెబ్బతీయటానికి కారణమవ్వవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జమ్మూకాశ్మీర్‌లో...

జమ్మూకాశ్మీర్ ఎన్నికలకు సంబంధించి వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ మిశ్రమ ఫలితాలు అందించాయి. మూడు ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికే ఆధిక్యతను కట్టబెట్టాయి. అయితే ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాదని తేల్చాయి. హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని, పీడీపీ నిర్ణయాత్మక శక్తిగా అవతరిస్తుందని కొన్ని సర్వేలు అంచనా వేశాయి. బీజేపీకి 20-25 స్థానాలు లభిస్తాయని, కాంగ్రెస్-ఎన్‌సీ కూటమికి 35-40 సీట్లు వస్తాయని దైనిక్ భాస్కర్ తెలిపింది. పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ)కి 4-7, ఇతర పార్టీలకు 12-16 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం బీజేపీకి 23-27, కాంగ్రెస్-ఎన్సీకి 46-50, పీడీపీకి 7-11, ఇతరులకు 4-6 స్థానాలు రావచ్చు. 33-35 సీట్లతో నేషనల్ కాన్ఫరెన్స్ అతి పెద్ద పార్టీగా అవతరిస్తుందని చెప్పింది. ఇండియా టుడే-సీ ఓటర్ ప్రకారం బీజేపీకి 27-32, కాంగ్రెస్-ఎన్సీ కూటమికి 40-48, పీడీపీకి 6-12, ఇతర పార్టీలకు 6-11 స్థానాలు లభిస్తాయి. రిపబ్లిక్-గులిస్తాన్ న్యూస్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం బీజేపీ, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. రెండు పార్టీలకూ 28-30 స్థానాల చొప్పున లభించవచ్చునని ఈ సర్వే తెలిపింది. పీడీపీకి 5-7, కాంగ్రెస్‌కు 3-6 స్థానాలు రావచ్చు. మాట్రిజ్ పోల్ సర్వే మాత్రం భిన్నమైన ఫలితాలు అందించింది. పీడీపీకి అత్యధికంగా 28 స్థానాలు లభిస్తాయని తెలిపింది. బీజేపీకి 25, ఎన్‌సీకి 15, కాంగ్రెస్‌కు 12, ఇతరులకు 7 స్థానాలు దక్కుతాయి. కాంగ్రెస్-ఎన్‌సీ కూటమికి సుమారు 43 స్థానాలు వస్తాయని పోల్ ఆఫ్ పోల్స్ అంచనా. బీజేపీకి 24 సీట్లు రావచ్చు. శాసనసభలో బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరిస్తే ఇతర పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నదని కొన్ని పోల్స్ అంచనా వేశాయి.

ఐసీసీ టీ20 ప్రపంచకప్ చాంపియన్ టీమ్ ఇండియా.. స్వదేశంలో తొలి సవాల్‌కు సిద్ధమైంది. రసవత్తర టెస్టు సీజన్ నడుమ జరుగుతున్న టీ20 సిరీస్‌తో యువ భారత్ శకం షురూ కానుంది. ఐపీఎల్ ఆటగాళ్ల వేలంపై కన్నేసి భారత్, బంగ్లాదేశ్ ఆటగాళ్లు ధనాధన్ ఆట చూపించేందుకు సిద్ధమవుతున్నారు. భారత్, బంగ్లాదేశ్ తొలి టీ20 నేడు.

ఇక కుర్రాళ్ల శకం!

- యువ ఆటగాళ్లతో ఉరకలేస్తోన్న సూర్యసేన
- భారత్, బంగ్లాదేశ్ తొలి టీ20 నేడు

రాత్రి 7 గంటలకు జియో సినిమాలో..

నవతెలంగాణ-గ్వాలియర్



భారత్, బంగ్లాదేశ్ పోరు పొట్టి ఫార్మాట్‌కు మారింది. ఐదు రోజుల ఆటలో ఆతిథ్య జట్టు తిరుగులేని జోరు చూపించగా.. పొట్టి ఫార్మాట్‌లో గట్టి పోటీ ఇచ్చేందుకు బంగ్లాదేశ్ ఎదురు చూస్తుంది. స్టార్ క్రికెటర్ల వీడ్కోలు, కీలక ఆటగాళ్లకు విశ్రాంతితో భారత జట్టులో కుర్రాళ్లు ఎక్కువగా కనిపిస్తున్నారు. మరోవైపు బంగ్లాదేశ్ శిబిరంలో సీనియర్ క్రికెటర్లు నిలిచారు. బంగ్లాదేశ్ దిగ్గజం షకిబ్ రిటైర్మెంట్ తర్వాత తొలి సిరీస్ కావటంతో.. నజ్ముల్ సేనకు ఇది కీలకంగా మారింది.

కుర్రాళ్ల జోష్

సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, సంజు శాంసన్ మినహా జట్టులోని అందరూ కుర్ర క్రికెటర్లే. కానీ ఐపీఎల్‌లో కుర్రాళ్లకు విశేష అనుభవం ఉంది. దీంతో ఎవరినీ తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, రింకూ సింగ్‌లు ఐపీఎల్‌లో విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడారు. జాతీయ జట్టు తరఫున ఆ తరహా మెరుపులు చూపించాలని తపిస్తున్నారు. పేస్ సంచలనం మయాంక్ యాదవ్ అరంగ్రేటం చేసే అవకాశం కనిపిస్తుంది. అర్షదీప్ సింగ్‌తో కలిసి మయాంక్ యాదవ్ కొత్త బంతిని పంచుకునే వీలుంది. వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్ స్పిన్ బాధ్యతలు చూసుకోనున్నారు. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య ప్రదర్శన జట్టు విజయావకాశాలను ప్రభావితం చేయనుంది. హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మ ఆల్‌రౌండ్ ప్రతిభ చాటేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు.

బంగ్లా మెరిసేనా

పాక్‌పై చారిత్రక టెస్టు విజయంతో భారత్‌కు వచ్చిన బంగ్లాదేశ్.. పూర్తిగా తేలిపోయింది. కనీసం పొట్టి ఫార్మాట్‌లోనైనా సత్తా చాటాలని ఆ జట్టు భావిస్తోంది. లిటన్ దాస్, నజ్ముల్ శాంటో ఫామ్‌లో ఉన్నారు. ఆల్‌రౌండర్ మెహిది హసన్ మిరాజ్ ప్రమాదకర ఆటగాడు. తౌహిద్ హృదయ్, మహ్మదుల్లా ఈ ఫార్మాట్‌లో సత్తా చాటగల ఆటగాళ్లు. ముస్తాఫిజుర్ రెహమాన్, టస్కిన్ అహ్మద్ బంతితో భారత్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. సమిష్టి ప్రదర్శనతో భారత్‌పై పైచేయి సాధించాలని బంగ్లాదేశ్ ఆలోచన.

పిచ్, వాతావరణం

14 ఏండ్ల తర్వాత గ్వాలియర్‌లో జరుగుతున్న మ్యాచ్ ఇదే. సహజంగా ఇక్కడి పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. సచిన్ వన్డేల్లో డబుల్ సెంచరీ చేసింది ఇక్కడే. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. 190-200 పరుగులు ఇక్కడ సగటు స్కోరు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండనుంది. ఎటువంటి వర్షం సూచనలు లేవు.

తుది జట్లు (అంచనా)

భారత్ : అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రియాన్ పరాగ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్.

బంగ్లాదేశ్ : లిటన్ దాస్ (వికెట్ కీపర్), పర్వేజ్ ఎమన్, తంజిద్ హసన్, నజ్ముల్ శాంటో (కెప్టెన్), మెహిది మిరాజ్, తౌహిద్ హృదయ్, మహ్మదుల్లా, రిషద్ హొస్సేన్, తంజిమ్ హసన్ , టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహమాన్.



తిలక్ వర్మకు చోటు

హైదరాబాద్ స్టార్ ఆటగాడు తిలక్ వర్మ భారత టీ20 జట్టులోకి ఎంపికయ్యాడు. ఆల్‌రౌండర్ శివం దూబె వెన్నునొప్పితో బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో తిలక్ వర్మను సీనియర్ సెలక్షన్ కమిటీ జట్టులోకి తీసుకుంది. నేడు ఉదయం గ్వాలియర్‌లో సూర్యసేనతో తిలక్ వర్మ చేరనున్నాడు.

ముంబయిదే ఇరానీ కప్

తనుశ్ కొటియన్ సెంచరీ



లక్నో (ఉత్తరప్రదేశ్) : ముంబయి 27 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. రెస్టాఫ్ ఇండియాపై తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించిన ముంబయి ప్రతిష్టాత్మక ఇరానీ కప్‌ను సొంతం చేసుకుంది. సర్ఫరాజ్ ఖాన్ (222), రహానె (97) మెరుపుగా ముంబయి తొలి ఇన్నింగ్స్‌లో 537 పరుగుల భారీ స్కోరు చేసింది. అభిమన్యు ఈశ్వరన్ (191), ధ్రువ్ జురెల్ (93) పోరాడినా రెస్టాఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులకే ఆలౌటైంది. తనుశ్ కొటియన్ (114 నాటౌట్) అజేయ సెంచరీతో ముంబయి రెండో ఇన్నింగ్స్‌లో 78 ఓవర్లలో 329/8 పరుగులకు డిక్లరేషన్ ప్రకటించింది. ఐదో రోజు ఆటలో సమయం లేకపోవటంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ముంబయి చాంపియన్‌గా నిలిచింది. ద్వి శతక హీరో సర్ఫరాజ్ ఖాన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కించుకోగా, ముంబయి కెప్టెన్ అజింక్య రహానె ఇరానీ కప్ ట్రోఫీని అందుకున్నాడు. 1997/98 తర్వాత ముంబయి ఇరానీ కప్‌ను సొంతం చేసుకోవటం ఇదే ప్రథమం.

ఉత్సాహంగా సీఎం కప్ టార్చ్ రిలే



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి : సీఎం కప్ పోటీల టార్చ్ రిలే మూడో రోజు సైతం ఉత్సాహంగా సాగుతుంది. శనివారం కామారెడ్డి నుంచి క్రీడా జ్యోతి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ధర్మారం నుంచి పాలీటెక్నిక్ కాలేజ్ (గ్రౌండ్స్) వరకు 10కె పరుగుతో టార్చ్ రిలే సాగింది. టీపీసీసీ అధ్యక్షులు, తెలంగాణ కరాటె సంఘం అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, భారత వర్ధమాన బాక్సర్ మహ్మద్ హుస్సాముద్దీన్ సహా పలువురు క్రీడాకారులు, కోచ్‌లు క్రీడా జ్యోతిని అందుకున్నారు. జాతీయ జెండాలతో సాగిన 10కె పరుగు టార్చ్ రిలే ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగవన్, జిల్లా యువజన, క్రీడల అధికారి సహా అధికారులు క్రీడా జ్యోతి రిలే కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు అలెన్ పుల్లెల గోపీచంద్



నవతెలంగాణ- హైదరాబాద్: అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్ క్రమశిక్షణకు మారు పేరు అని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మట్లాడుతూ 'అలెన్ హైదరాబాద్‌లో క్యాంపస్ పెట్టడం శుభ పరిణామం' అని గోపీచంద్ చెప్పారు. 'బ్యాడ్మింటన్‌కు గోపీచంద్ అకాడమీ ఎలానో పోటీ పరీక్షల శిక్షణకు అలెన్ కేరాఫ్. ఇక నుంచి అక్షర-అలెన్ విద్యా సంస్థలు కలిసి పని చేస్తాయని' హెచ్‌సీఏ అధ్యక్షుడు, అక్షర విద్యాసంస్థల చైర్మన్ జగన్‌మోహన్ రావు తెలిపారు. తొలి దశలో ఐదు క్యాంపస్‌లను ప్రారంభిస్తున్నామని అలెన్ సంస్థల సీఈఓ నితిన్ కుక్రేజా వెల్లడించారు. అర్జున అవార్డీ అనుప్ యమ, సౌత్ ఇండియా హెడ్ మహేష్ యాదవ్, అలెన్, అక్షర సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారత్, పాకిస్థాన్ క్రికెట్ వైరం మహిళల క్రికెట్‌లో ఎన్నడూ పెద్దగా కనిపించలేదు. కానీ ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ టీ20 ప్రపంచకప్ పోరు అందుకు భిన్నం. తొలి మ్యాచ్‌లో భారత్ ఓటమి చవిచూడగా.. పాకిస్థాన్ విజయంతో మొదలెట్టింది. ఆదివారం ఈ రెండు జట్లు ముఖాముఖి సమరానికి సై అంటున్నాయి.

దాయాదుల ధనాధన్

- భారత్, పాకిస్తాన్ ఢీ నేడు
- ఒత్తిడిలో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్

దుబాయ్ (యుఏఈ)



భారీ అంచనాలతో ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు వచ్చిన టీమ్ ఇండియా అమ్మాయిలకు ఆశించిన ఆరంభం దక్కలేదు. గ్రూప్ దశ తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో 58 పరుగుల తేడాతో పరాజయం ఎదురైంది. ఈ ఓటమి నుంచి కోలుకునే సమయం లేకుండానే అమ్మాయిలు మెగా మ్యాచ్‌కు సిద్ధమవుతున్నారు. ప్రియ ప్రత్యర్థి పాకిస్థాన్‌తో నేడు టీమ్ ఇండియా తలపడనుంది. తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై పాకిస్థాన్ సాధికారిక విజయం సాధించి ఉత్సాహంతో కనిపిస్తుంది. కచ్చితంగా విజయం సాధించాలనే తపనతో కనిపిస్తున్న హర్మన్‌ప్రీత్ కౌర్ సేన నేడు దాయాదితో సమరంలో ఏం చేస్తుందో చూడాలి. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ఆరంభం కానుంది.

పుంజుకుంటారా?

డబ్ల్యూపీఎల్ విజయవంతం కావటంతో భారత మహిళల క్రికెట్ మరింత బలోపేతమైంది. ఇటీవల కాలంలో భారత మహిళల క్రికెట్ అత్యుత్తమ జట్టు ఇదే. బ్యాటింగ్, బౌలింగ్ సహా ఆల్‌రౌండ్ విభాగంలోనూ మన జట్టులో నాణ్యమైన ప్లేయర్లు అందుబాటులో ఉన్నారు. అయినా, న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో మనోళ్లు నిరాశపరిచారు. ఎదురుదాడి వ్యూహం తిప్పికొట్టినా.. నేటి మ్యాచ్‌లోనూ అదే ప్రణాళిక అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. స్మృతీ మంధాన, షెఫాలీ వర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లు టాప్-3లో బ్యాటింగ్‌కు వస్తున్నారు. ఈ ముగ్గురు బ్యాటర్లు రాణిస్తేనే భారత్ భారీ స్కోరు చేయగలదు. మిడిల్ ఆర్డర్‌లో జెమీమా రొడ్రిగస్, రిచా ఘోష్, దీప్తి శర్మలు మంచి ఫామ్‌లో ఉన్నారు. యుఏఈ పిచ్‌లు, పరిస్థితులను అమ్మాయిలు వేగంగా అర్థం చేసుకుంటే పని మరింత సులువు కానుంది. హైదరాబాదీ అమ్మాయి అరుంధతి రెడ్డి బంతితో కీలకం కానుంది. రేణుక సింగ్, శ్రేయాంక పాటిల్, పూజ వస్త్రాకర్‌లు రాణించటంపై విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.

జోరుమీదున్న పాక్

భారత్‌తో పోల్చితే పాకిస్థాన్ మహిళల క్రికెట్ జట్టు అండర్ డాగ్ అనే చెప్పాలి. పొట్టి ఫార్మాట్‌లో పాకిస్థాన్‌తో 15 మ్యాచులు ఆడితే మన అమ్మాయిలు 12 విజయాలు సాధించారు. టీ20 ప్రపంచకప్‌లో ఏడు మ్యాచుల్లో.. భారత్ ఐదింట విజయఢంకా మోగించింది. దీంతో నేటి మ్యాచ్‌లోనూ భారత్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. పాకిస్థాన్ లెఫ్టార్మ్ స్పిన్నర్ సదియా ఇక్బాల్ జోరుమీదుంది. ఈ ఏడాది టీ20ల్లో సదియా వికెట్ల వేటలో ముందుంది. 15 మ్యాచుల్లోనే 24 వికెట్లు పడగొట్టింది. కెప్టెన్ ఫాతిమా సనా, అలియా రియాజ్, దయాన బేగ్, మునీబా అలీలు పాకిస్థాన్‌కు కీలకం.

అండర్-19 విజేత కరీంనగర్



హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) నిర్వహించిన అండర్-19 మెన్స్ ఇంటర్ డిస్ట్రిక్స్ వన్డే టోర్నమెంట్‌లో కరీంనగర్ విజేతగా నిలిచింది. శనివారం వరంగల్‌లోని మొగిలిచెర్ల గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్లో మహబూబ్‌నగర్‌పై కరీంనగర్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత మహబూబ్‌నగర్ 50 ఓవర్లలో 240/8 పరుగులు చేయగా.. ఛేదనలో కరీంనగర్ 49.5 ఓవర్లలోనే 241/8 పరుగులు చేసింది. ఆరేండ్ల తర్వాత హెచ్‌సీఏ తొలిసారి నిర్వహించిన ఈ టోర్నీలో టైటిల్ సాధించటం గర్వకారణమని కరీంనగర్ జిల్లా క్రికెట్ అధ్యక్షుడు ఆగం రావు ఆనందం వ్యక్తపరిచారు. కెప్టెన్ తక్షిల్ ఎర్రోజు, వైస్ కెప్టెన్ అర్షద్ సహా కీలక ప్రదర్శన చేసిన మహ్మద్, విఘ్నేశ్, సయ్యద్, రిత్విక్, సార్థక్, విష్ణువర్ధన్, వంశీలను ఆగం రావు అభినందించారు.

రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి మృతి



గాయత్రి

నవ్వుల రారాజు రాజేంద్రప్రసాద్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన కుమార్తె గాయత్రి (38) కన్నుమూశారు. శుక్రవారం ఛాతిలో నొప్పి రావడంతో ఆమెను హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌కి తరలించారు. చికిత్స పొందుతూ గాయత్రి శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. చిన్న వయసులోనే రాజేంద్రప్రసాద్ కుమార్తె చనిపోవడం అత్యంత బాధాకరం. చిరంజీవి, వెంకటేష్, అల్లుఅర్జున్, త్రివిక్రమ్ శ్రీనివాస్, సాయికుమార్ తదితరులు గాయత్రి పార్థీవ దేహాన్ని సందర్శించి, తల్లిగా భావించే కుమార్తెని కోల్పోయిన రాజేంద్రప్రసాద్‌కి ధైర్యం చెప్పారు.

అత్యంత బాధాకరం : చిరంజీవి

ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ,'నా మిత్రుడు రాజేంద్రప్రసాద్ బిడ్డ కాలం చెందటం మనస్తాపానికి గురిచేసింది. నా మిత్రుడు ఈ బాధను ఎలా తట్టుకుంటాడు?, ఎప్పుడూ నవ్వించే అతన్ని ఎలా ఓదార్చాలి అంటూ బయలుదేరాను. తనకున్న బాధను దిగమింగుకుని తన వ్యక్తిత్వంతో భగవంతుడు చాలా పరీక్షలు పెడుతుంటాడు. అన్నింటిని తీసుకోగలగాలి అంటూ వేదాంతిలా మాట్లాడుతుంటే నాకు మరింత బాధ అనిపించింది. చిన్నవాళ్ళు కనుమరుగైతే పెద్ద వాళ్ళ బాధ వర్ణనాతీతం.నా మిత్రుడు ఈ విషాదం నుంచి కోలుకుని త్వరలో మళ్ళీ అందరినీ నవ్వించాలని కోరుకుంటున్నా' అని అన్నారు.

రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి మృతికి నివాళి అర్పిస్తూ పవన్‌కళ్యాణ్, ఎన్టీఆర్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ మంత్రి నారా లోకేష్, సాయి దుర్గ తేజ్ తదితరులతోపాటు పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేశారు. నేటి (ఆదివారం) ఉదయం 9.30లకు గాయత్రి అంత్యక్రియలు కూకట్‌పల్లిలోని కైలాసవాసంలో నిర్వహిస్తున్నట్లు రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు తెలిపారు.

ఓ అభిమాని కోరిక..



నటుడు, నిర్మాత, జర్నలిస్ట్ సురేష్ కొండేటి హీరోగా 'అభిమాని' అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ది డిజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్ (ఓ అభిమాని కోరిక) అనేది ట్యాగ్‌లైన్. భూలోకం, యమలోకం చుట్టూ తిరిగే కథలో ఈ చిత్రం రానుంది. రాంబాబు దోమకొండ దర్శకత్వంలో ఎస్‌కే రెహ్మాన్, కంద సాంబశివరావు నిర్మిస్తున్నారు. నేడు (ఆదివారం) హీరో సురేష్ కొండేటి పుట్టిన రోజు నేపథ్యంలో దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఈచిత్ర గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మూవీ గ్లింప్స్ చాలా బాగుంది. 'అభిమాని' అంటే కేవలం ఫస్ట్ డే ఫస్ట్ షోకి వెళ్లి సినిమా చూసి కాగితాలు ఎగరవేయడమే కాదు, తన అభిమాన హీరో చేసే మంచి కార్యక్రమాలు, వారిలో ఉన్న మంచి లక్షణాలు, వారు ఎంత కష్టపడి పైకి వచ్చారో తెలుసుకుని, తాను పాటిస్తూ పదిమందికి చెప్పాలి. అదే ఈ సినిమా ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. స్ఫూర్తిదాయకంగా ఈ మూవీ తీశారని అనుకుంటున్నాను' అని తెలిపారు.

'గతంలో నేను కొన్ని సినిమాలలో నటించినా, అవన్నీ ఒక ఎత్తు... ఈ సినిమా ఒక ఎత్తు. ఇందులో నాది ప్రధాన పాత్ర. రాఘవేంద్రరావు ఆశీస్సులతో ఈ సినిమా మంచి విజయాన్ని పొందుతుందని, నటుడిగా నేను మరో స్థాయికి చేరుకోవడానికి ఆ విజయం దోహదం చేస్తుందని భావిస్తున్నాను' అని సురేష్ కొండేటి అన్నారు.

నవచిత్రం

18న ఖడ్గం రీ-రిలీజ్



శ్రీకాంత్, ప్రకాష్‌రాజ్, రవితేజ

కృష్ణవంశీ దర్శకత్వంలో శ్రీకాంత్, ప్రకాష్‌రాజ్, శివాజీ రాజా, రవితేజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'ఖడ్గం'. 22 ఏళ్ళ తర్వాత ఈ సినిమా రీ-రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో దర్శకులు కృష్ణవంశీ మాట్లాడుతూ, 'మాకు ఈ సినిమా తీయడంలో సహాయం చేసిన నిర్మాత మధు మురళికి ధన్యవాదాలు. భారతీయ జెండా ఒక ఖడ్గం అనే ఉద్దేశంతో ఈ సినిమాకి ఆ టైటిల్ పెట్టి సినిమా తీశాం. ఈ సినిమాకి సహకరించిన నటీనటులందరికీ థ్యాంక్స్' అని చెప్పారు.

'జనరేషన్స్ మారినా పేట్రియాటిక్ ఫిల్మ్ అన్నింటిలో 'ఖడ్గం' గొప్ప చిత్రం. ఈ సినిమాలో నిర్మాత మధు మురళి నన్ను వద్దు అన్నారు. కానీ వంశీ ధైర్యం చేసి ఆయన్ని ఒప్పించి, నన్ను సినిమాలోకి తీసుకున్నారు. నా లైఫ్‌లో ఈ సినిమాని మర్చిపోలేను. ఈ సినిమా మళ్ళీ రిలీజ్ అవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉంది' అని హీరో శ్రీకాంత్ అన్నారు. షఫీ మాట్లాడుతూ, 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో చదివి ఏడేళ్లుగా వెయిట్ చేస్తున్న సమయంలో నాకు దొరికిన అవకాశం 'ఖడ్గం'. ఈ సినిమాలో అవకాశం ఇచ్చి నా వనవాసంకి ఎండ్ చెప్పడానికి కారణమైన కృష్ణవంశీకి కృతజ్ఞతలు' అని తెలిపారు.

'నిర్మాత మధు మురళికి స్పెషల్ థాంక్స్. ఇటీవలే 'మురారి' పండుగ చేసుకున్నాం. ఇప్పుడు 'ఖడ్గం' రీ రిలీజ్ అవుతుంది. నాకు చాలా సంతోషంగా ఉంది' అని శివాజీ రాజా చెప్పారు.

బర్నింగ్ ఇష్యూతో విశ్వం




శ్రీను వైట్ల

గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'విశ్వం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. దోనేపూడి చక్రపాణి సమర్పిస్తున్నారు. దసరా కానుకగా ఈ సినిమా ఈనెల 11న గ్రాండ్‌గా విడుదల కానుంది.

ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనువైట్ల శనివారం మీడియాతో మాట్లాడుతూ, 'యాక్షన్‌తోపాటు హిలేరియస్ ఎంటర్‌టైన్ మెంట్ ఉన్న సినిమా ఇది. ఇందులో పాప పాత్ర కీలకంగా ఉంటుంది. ఈ సినిమా చాలా పెద్ద స్పాన్ ఉన్న కథ. అందుకే మార్కెట్ పరంగా ఛాలెంజ్‌గా తీసుకుని దానికి అనుగుణంగా డిజైన్ చేశాను. అందుకు నిర్మాతల సపోర్ట్ బాగుంది. నేను విశ్వంను ఎలా ఊహించుకున్నానో అలా తీయగలిగాను. బర్నింగ్ ఇష్యూని తీసుకుని దాన్ని ఎంటర్‌టైన్‌మెంట్ వేలో ఎలా చెప్పొచ్చో చేశాను. మేకింగ్ వైజ్‌గా వినూత్నంగా ఉంటుంది. నాకూ, గోపీకి చాలా ఫ్రెష్ సినిమా అవుతుంది. గోపీచంద్ పాత్రలో చాలా షేడ్స్ ఉంటాయి. సినిమా చూస్తే మీకే తెలుస్తుంది. అలాగే రెగ్యులర్ ఫైట్స్ కాదు. సహజంగా ఉంటాయి. ప్రతి యాక్షన్ హీరోయిజంలా ఉంటుంది. 'వెంకీ' సినిమాలో మాదిరిగా ఇందులోనూ ట్రైన్ ఎపిసోడ్ కథకు అవసరం అని పెట్టాను. 30 నిముషాల పాటు వెన్నెల కిశోర్, గణేష్, నరేష్, కవిత, చమక్ చంద్ర, షకలక శంకర్ వీరందరితో ట్రైన్ జర్నీ చాలా బాగుంటుంది. 'ఢీ' సీక్వెల్ చేయమని అడుగుతున్నారు. కానీ శ్రీహరిని రీప్లేస్ మెంట్ చేయడం కష్టం' అని అన్నారు.

కుమారి ఖండం ఆధారంగా త్రికాల



శ్రద్ధాదాస్

శ్రద్ధాదాస్, అజయ్, మాస్టర్ మహేంద్రన్ ప్రధాన పాత్రధారులుగా రిత్విక్ సిద్దార్థ్ సమర్పణలో మినర్వా పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న భారీ చిత్రం 'త్రికాల'.

స్ప్రిప్ట్ ఆఫ్ గాడ్ అనేది ట్యాగ్ లైన్. మణి తెల్లగూటి దర్శకత్వంలో రాధికా శ్రీనివాస్ నిర్మాతగా, శ్రీసాయి దీప్ చాట్ల, వెంకట్ రమేష్ దాడి, ఓంకార్ పవన్ సహ నిర్మాతలుగా ఈ చిత్రాన్ని నిర్మించారు. చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసే పనిలో ఉంది. విజువల్ గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర టైటిల్ పోస్టర్‌ను నిర్మాత దిల్ రాజు ఆవిష్కరించారు.

భారీ బడ్జెట్‌తో ఫాంటసీ, హారర్ జోనర్ మూవీగా కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని, నేటి కాలానికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి సినిమాను తెరకెక్కించారు. కుమారి ఖండాన్ని పరిచయం చేస్తూనే మూల కథకు పురాణ నేపథ్యంతో పాటు నూతన హంగులను అద్దుతూ సినిమాను టీమ్ ఆవిష్కరించింది. దేవి చిత్రంలో బాల నటుడిగా మెప్పించిన మాస్టర్ మహేంద్రన్ ఈ చిత్రంతో ప్రధాన పాత్ర దారుడుగా మీ ముందుకు వస్తున్నారు. సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేలా ఈ సినిమాను దర్శకుడు మణి తెల్లగూటి అండ్ టీమ్ రూపొందిస్తున్నారు.

మాస్ ఎంటర్‌టైనర్



ప్రవీణ్‌రెడ్డి, వెంకట్, రాజ్ తాళ్ళూరి

వెంకట్ తొలిసారి మాస్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరుడు'. డాక్టర్ ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాజ్ తాళ్ళూరి దర్శకుడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది.

ఈ సందర్భంగా ఈ చిత్ర గ్లింప్స్‌ను శనివారం ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు.

నిర్మాత డాక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, 'సినిమా ఈ స్థాయికి రావడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశారు. వెంకట్, శ్రీహరి, సలోని, హెబ్బాపటేల్ నటించారు. పాటలకు జిన్నా సంగీతం అద్భుతంగా సమకూర్చారు. లేటెస్ట్‌గా రిలీజైన గ్లింప్స్‌కి కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా' అని అన్నారు.

'నిర్మాత డాక్టర్ ప్రవీణ్ రెడ్డికి థ్యాంక్స్. ఐదు నిముషాల్లోనే కథ విని ఓకే చేశారు. వెంకట్‌తో ఐదేళ్ళ జర్నీ ఉంది. లవర్ బాయ్‌గా చేసిన ఆయన ఇందులో మాస్ హీరోగా చేశారు. సంగీత దర్శకుడు జిన్నా, ఎడిటర్ మారుతీతోపాటు అందరి సహకారంతో అవుట్‌ఫుట్ అత్యద్భుతంగా వచ్చింది' అని దర్శకుడు రాజ్ తాళ్ళూరి చెప్పారు.

హీరో వెంకట్ మాట్లాడుతూ, 'ఈ చిత్రం కమర్షియల్ ఎలిమెంట్‌తో మాస్ ఎంటర్ టైనర్‌గా ఉంటుంది. పోస్ట్ ప్రొడక్షన్ 60 శాతం పూర్తయ్యింది. వచ్చే నెలలో సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం. ఈ సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని చెప్పారు.

భిన్న టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్



సాయి రోనక్, అమృత చౌదరి

సాయి రోనక్, అమృత చౌదరి హీరో హీరోయిన్లుగా క్రాస్ వైర్ క్రియేషన్స్ పై కళ్యాణ్ చక్రవర్తి నిర్మాతగా, దర్శకుడిగా వస్తున్న సినిమా 'రివైండ్'.

ఈనెల 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం శనివారం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించింది.

ఈ సందర్భంగా హీరోయిన్ అమృత చౌదరి మాట్లాడుతూ, 'బిగ్ స్క్రీన్ మీద నాకు ఇది ఫస్ట్ సినిమా. నాకే కాదు మా డైరెక్టర్, ఎడిటర్, సినిమాటోగ్రాఫర్ అందరికీ కూడా. కథ చాలా భిన్నంగా, ఫ్రెష్ స్క్రీన్ ప్లేతో సినిమా చాలా బాగుంటుంది. ఖచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులందరికీ నచ్చుతుంది అని ఆశిస్తున్నాను' అని తెలిపారు.

'ఒక మంచి కంటెంట్ ఉన్న లైన్‌తో ఈ సినిమా చేశాం. తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఉంటే కచ్చితంగా సినిమాను ఆదరిస్తారు. ఆనమ్మకంతోనే ఈ సినిమా చేశాం. ప్రేక్షకులు అందరూ సినిమా చూసి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని హీరో సాయి రోనక్ అన్నారు.

నిర్మాత, డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, 'టైం ట్రావెల్ మీద తీసిన లవ్, సై ఫై జోనర్ మూవీ. టైమ్ ట్రావెల్ మీద వచ్చిన సినిమాలు ఎప్పుడూ సక్సెస్ అవుతాయి. ఈ మూవీ స్క్రీన్ ప్లే చాలా బాగా వచ్చింది. మా ఈ టైం ట్రావెల్ మీద తీసిన రివైండ్ మూవీ కూడా ప్రేక్షకులు అందరినీ కచ్చితంగా మెప్పిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

'ఆన్‌లైన్' బెట్టింగ్‌కు కుటుంబం బలి

- తల్లిదండ్రులు, కుమార్తె మృతి
- కుమారుడు పరిస్థితి విషమం



పెద్ద చదువులు చదివి, బాగా అభివృద్ధిలోకి వస్తాడనుకున్న కొడుకు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసయ్యాడు. లక్షలాది రూపాయలు అప్పులు చేశాడు. ఉన్నదంతా ఇచ్చినా అప్పులు తీర్చే పరిస్థితి లేకపోవడంతో ఆ కుటుంబం ఆత్మహత్యే శరణ్యమనుకుంది. తల్లిదండ్రులు, సోదరి ప్రాణాలు కోల్పోగా, ఆ యువకుడు చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఈ ఘటన సంచలనం కలిగించింది.

స్థానికుల కథనం ప్రకారం... గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో నాగరాజురెడ్డి (61) తన కుటుంబంతో నివాసం ఉంటున్నారు. వ్యవసాయ పనులు, ప్రభుత్వం ఇచ్చే పింఛను డబ్బులతో ఆ కుటుంబం గుట్టుగా జీవనం సాగిస్తోంది. తన కొడుకు దినేష్‌ను చిత్తూరులో బిటెక్ చదివిస్తున్నారు. తన భార్య జయంతి (54)ని కొడుక్కి తోడుగా చిత్తూరు పంపించి, నాగరాజురెడ్డి గ్రామంలోనే ఉంటున్నారు. తల్లీకొడుకులిద్దరూ చిత్తూరులో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. నాగరాజురెడ్డి కుమార్తె సునీత (26) రాజస్థాన్‌లో ఓ ప్రయివేట్ కంపెనీలో పనిచేస్తూ మూడు నెలల క్రితం ఇంటికి వచ్చారు. దినేష్ 'ఆన్‌లైన్' బెట్టింగ్‌లకు బానిసయ్యాడు. రూ.20 లక్షల వరకూ అప్పులు చేసినట్టు సమాచారం. నాగరాజురెడ్డి ముగ్గురు అన్నదమ్ములూ ఇటీవల ఆస్తి పంపకాలు చేసుకున్నారు. ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున ఆస్తులు వచ్చాయి. ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వల్ల కొడుకు అప్పుల పాలయ్యాడని తెలిసి నాగరాజురెడ్డి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. కూతురు పెళ్లికి, ఇతర అవసరాలకు పనికొస్తాయనుకున్న రూ.20 లక్షలలో రూ.10 లక్షల వరకూ కొడుక్కి సర్దుబాటు చేశారు. మరికొంత డబ్బులు కావాలని తండ్రితో దినేష్ గొడవ పడ్డాడు. దీంతో, ఆ కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైంది. చివరికి బలవన్మరణానికి పాల్పడాలని నిర్ణయించుకున్నారు. కుటుంబంలోని నలుగురూ పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడ్డారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నాగరాజురెడ్డి (61) శుక్రవారం రాత్రి చనిపోయారు. ఆయన భార్య జయంతి (54), వారి కుమార్తె సునీత శనివారం మరణించారు. వారి కుమారుడు దినేష్ (23) చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అందిన ఫిర్యాదు మేరకు సిఐ లక్ష్మీనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఒకే కుటుంబంలో ముగ్గురి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

సామ్‌సంగ్ కార్మికులకు మద్దతుగా వామపక్షాల ర్యాలీ



చెన్నయ్ : తమిళనాడులోని సామ్‌సంగ్ తయారీ యూనిట్‌లో వేతనాల పెంపు, ఇతర సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న కార్మికులకు వామపక్షాలు మద్దతు ప్రకటించాయి. వీరి ఉద్యమానికి సంఘీభావంగా సామ్‌సంగ్ యాజమాన్యం తీరును నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ చెన్నయ్‌లో శనివారం భారీ ర్యాలీ చేపట్టాయి. యూనియన్‌కు గుర్తింపు ఇవ్వాలని, వేతనాలను పెంచాలని, పని వేళలను క్రమబద్ధీకరించాలని కోరుతూ గత కొన్ని నెలలుగా సామ్‌సంగ్ కార్మికులు సమ్మె చేస్తున్న సంగతి విదితమే. వీరికి మద్దతుగా చేపట్టిన ర్యాలీలో సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి కె బాలకృష్ణన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె కనగరాజన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ముదరాసన్, సిపిఎం (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి పి అసైతంబి, సిఐటియు ప్రధానకార్యదర్శి జి సుకుమారన్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా సంఘీభావం


సామ్‌సంగ్ కార్మికులకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తమిళనాడు రాష్ట్ర కమిటీ కూడా సంఘీభావం ప్రకటించింది. ఐద్వా జాతీయ నాయకులు పి సుగంతి, యు వాసుకి తదితరులు సామ్‌సంగ్ కార్మికుల ఆందోళన శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలియజేశారు. న్యాయసమ్మతమైన పోటానికి రాష్ట్ర మహిళలంతా అండగా నిలుస్తారని తెలిపారు.

మంత్రి ఉత్తమ్‌కు డిప్యూటీ సీఎం పరామర్శ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరామర్శించారు. ఇటీవల ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి మరణించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో డిప్యూటీ సీఎం విదేశీపర్యటనలో ఉన్నారు. శనివారం మంత్రి ఉత్తమ్ సోదరి రుక్మిణి నివాసంలో ఆయన సోదరుడు గౌతమ్ కుమార్‌ను కూడా కలిసి సంతాపం, సానుభూతి తెలిపారు. వారి తండ్రి పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

టిటిడిలో రివర్స్ టెండరింగ్ రద్దు



తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)లో రివర్స్ టెండరింగ్ విధానం రద్దయింది. ఈ మేరకు టిటిడి ఇఒ శ్యామలరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుమలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన ముగిసిన వెంటనే ఇఒ ఈ మేరకు ప్రకటన చేశారు. గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తున్నట్లు టిడిపి కూటమి ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రకటించింది. ఈ నేపథ్యంలో 2019లో వైసిపి సర్కార్ తీసుకొచ్చిన ఇఒ 67ని రద్దు చేస్తూ గత నెల 16న చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేసి.. పాత టెండరింగ్ విధానాన్నే అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు టిటిడి కూడా అదే విధానాన్ని అనుసరిస్తూ చర్యలు చేపట్టింది.

తిరుపతి నుంచి ఢిల్లీకి విమాన సర్వీస్

- ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

తిరుపతి : తిరుపతి నుంచి ఢిల్లీకి విమాన సేవలు ప్రారంభమయ్యాయి. తొలి ఇండిగో విమానాన్ని తిరుపతి విమానాశ్రయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతి నుంచి ఢిల్లీకి వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులను గ్రహించి ఇండిగో విమానాన్ని ప్రారంభించామని తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఉన్నారు. అంతకుముందు తిరుచానూరు పద్మావతి అమ్మవారిని కేంద్ర మంత్రి దర్శించుకున్నారు.

'టాప్' లేచిపోతోంది!

- బెంబేలెత్తిస్తున్న కూర'గాయాలు'
- టమాటా, ఉల్లి, ఆలూ ధరలపై ఆర్‌బిఐ, క్రిసిల్ ప్రత్యేక అధ్యయనం

న్యూఢిల్లీ : ప్రజల జీవన ప్రమాణాలు, నిత్యావసర వస్తువుల ధరల అదుపునకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చెబుతున్న మాటలకు భిన్నమైన పరిస్థితి క్షేత్రస్థాయిలో నెలకొంది. 'ధరల పెరుగుదల వాస్తవమే'నని పేర్కొంటూ కొద్ది రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక శాఖ ఒక నివేదిక రూపొందించిన సంగతి తెలిసిందే. తాజాగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా మరింత విస్తృతంగా అధ్యయనం చేసి, ఒక నివేదిక విడుదల చేసింది. రిజర్వుబ్యాంకుకు చెందిన ఎకానమిక్ అండ్ పాలసీ రీసెర్చి విభాగం టమాటో, ఉల్లి (ఆనియన్), ఆలు (పొటాటో) ధరలపైనే కేంద్రీకరించి ఈ అధ్యయనం చేయడం విశేషం. ఆంగ్ల భాషలో ఈ మూడింటి మొదటి అక్షరాలను కలిపి (టిఓపి-టాప్)గా ఆర్‌బిఐ పేర్కొంది. కొన్ని సంవత్సరాలుగా 'టాప్' ధరలు చుక్కలు దాటి ఎలా పరుగులు తీస్తున్నాయో ఈ నివేదికలో వివరించారు. గత ఏడాది ఆగస్టు నుండి ఈ ఏడాది ఆగస్టు వరకు వీటి ధరల్లో సగటున 30 శాతం పెరుగుదల నమోదైనట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. 'క్రిసిల్ ఎంఐ అండ్ ఎ' సెప్టెంబర్ నెలాఖరు వరకు చేసిన మరో అధ్యయనంలో ఏడాది కాలంలో టమాటా 18శాతం, ఉల్లి 50శాతం, ఆలూ 53 శాతం ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయి. ఈ రెండు నివేదికలు కూడా వీటి ధరలు ఇప్పుడిప్పుడే తగ్గే అవకాశం లేదనే సంకేతాలు ఇస్తుండటం సామాన్యుడికి శరాఘాతమే!



ఆర్‌బిఐ అధ్యయనంలో ...

ఆర్‌బిఐ అధ్యయన నివేదిక ప్రకారం దేశ వ్యాప్తంగా ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలలో టమాటా, ఉల్లి, ఆలూ ధరలే కీలక పాత్ర పోషిస్తున్నాయి. సాధారణంగా కూరగాయల ధరలు పెరిగితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుందని, కూరగాయల ధరల్లోనూ ఈ మూడింటి ప్రభావమే ఎక్కువగా ఉంటోందని పేర్కొన్నారు. గత ఏడాది జులై, ఆగస్టు, నవంబర్, డిసెంబర్‌లలో ఆహార ద్రవ్యోల్బణం అత్యధికంగా నమోదు కాగా, ఆ అన్ని నెలల్లో కూరగాయల ద్రవ్యోల్బణం అధికంగా నమోదైంది. అదేవిధంగా కూరగాయల ధరలు దేశ వ్యాప్తంగా అత్యధికంగా నమోదైన నెలల్లో టమాటో, ఉల్లి, ఆలూ ధరలు గణనీయంగా తగ్గాయని, వీటి ధరలు తక్కువగా ఉన్న సమయంలో కూరగాయల ద్రవ్యోల్బణం కూడా తక్కువగానే ఉందని పేర్కొంది. ఉల్లిపాయల ధరలు సెప్టెంబర్ - డిసెంబర్ మధ్యకాలంలో అత్యధికంగా పెరుగుతున్నాయని, ఆలూ ధరలు అక్టోబర్-నవంబర్ నెలల్లో గరిష్ట స్థాయికి చేరుతున్నాయని పేర్కొన్నారు. టమాటా ధరలు ఒక సంవత్సరం పెరిగితే, మరో సంవత్సరం తగ్గుతున్నాయని ఆర్‌బిఐ పేర్కొంది. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు టమాటా ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపింది.

క్రిసిల్ నివేదికలో ...

క్రిసిల్ నివేదిక ప్రకారం శాఖాహార భోజనం ఖరీదు ఏడాదికేడాదికి గణనీయంగా పెరుగుతోంది. గత ఏడాది సెప్టెంబర్‌తో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఇళ్లలో చేసుకునే శాఖాహార భోజనం ఖర్చు 11 శాతం పెరిగిందని, అదే హోటళ్లు, రెస్టారెంట్లలో 31.3 నుండి 37 శాతం దాకా ఈ పెరుగుదల ఉందని పేర్కొంది. టమాటా, ఉల్లి, ఆలూ ధరలు భారీగా పెరగడమే ఈ పరిస్థితికి కారణమని వివరించింది. ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రల్లో భారీ వర్షాల కారణంగా మార్కెట్లోకి డిమాండ్ మేరకు ఇవి రాలేదని, ధరలు ఈ స్థాయిలో పెరగడానికి ఇదే కారణమని పేర్కొంది. శాఖాహార భోజనంలో 9శాతంగా ఉండే పప్పుల ధరలు కూడా ఈ ఏడాది కాలంలో 14శాతానికి పెరిగాయని తెలిపింది.

ఢిల్లీలో సీఐటీయూ భారీ ర్యాలీ

న్యూఢిల్లీ : కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ శనివారం ఢిల్లీలో భారీ ర్యాలీ చేపట్టింది. ఢిల్లీకి చెందిన పలువురు పారిశ్రామిక, భవన నిర్మాణ కార్మికులు, ఆశా, అంగన్ వాడీ వర్కర్లు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. ఢిల్లీలోని పలు ప్రాంతాల నుండి లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం వరకు ఈ చేపట్టారు. నంతరం ఎల్‌జీ వి.కె. సక్సేనాకు ప్రధాన డిమాండ్లతో కూడిన మెమోరాండం సమర్పించారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, నెలకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (డీటీసీ)లో 10,000 మంది బస్ మార్షల్స్‌ను తిరిగి నియమించాలని, అగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, ఇతర పథకాల కార్మికులను ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి జీతం, సామాజిక భద్రత, పదవీ విరమణ అనంతరం గ్రాట్యూటీ వంటివి అమలు చేయాలని మెమోరాండంలో పేర్కొన్నారు.

నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్, పునరుద్ధరణ ఇతర ప్రయోజనాల్లో అడ్డంకులను తొలగించాలని, వీధివ్యాపారులకు తగిన స్థలాన్ని కేటాయించాలని, వారిపై మునిసిపల్ కార్పొరేషన్ , పోలీసుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసుకున్న అసంఘటిత కార్మికులందరికీ కార్మిక హోదా కల్పించాలని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌ను అమలు చేసే దిశగా అడుగులు వేస్తే, ఢిల్లీ వ్యాప్తంగా సమ్మెతో తగిన సమాధానం ఇస్తామని సీఐటీయూ (ఢిల్లీ) ప్రధాన కార్యదర్శి అనురాగ్ సక్సేనా పేర్కొన్నారు. నేడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలతో పాటు ఉల్లిపాయలు, టామాటాలతో పాటు ఇతర కూరగాయలు, పాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని కానీ ద్రవ్యోల్బణానికి అనుపాతంగా కార్మికుల వేతనాలు పెరగడానికి బదులుగా తగ్గుతున్నాయని అనురాగ్ సక్సేనా మండిపడ్డారు.



'పర్స' ఆశయాలకు పునరంకితమవుదాం

- స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఉద్యమిద్దాం : సిఐటియు ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు



విజయనగరం : కార్మిక హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన పర్స సత్యనారాయణ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు పునరంకితం అవుదామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. పర్స సత్యనారాయణ శత జయంతి సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా నర్సింగరావు హాజరై మాట్లాడారు. ముందుగా పర్స సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత విశేషాలను తెలియచేసే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టివి రమణ అధ్యక్షతన జరిగిన సదస్సులో నర్సింగరావు మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఆనాడు రాజీనామా చేసిన 52 మంది ఎమ్మెల్యేల్లో పర్స సత్యనారాయణ ఒకరని తెలిపారు. స్వాతంత్ర్యానికి పూర్వమే సింగరేణి కంపెనీలో కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. తెలుగు రాష్ట్రంలో సిఐటియును ఏర్పాటు చేసిన తర్వాత మొదటి రాష్ట్ర అధ్యక్షులు ఆయనేనని తెలిపారు. 32 ఏళ్ల పాటు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి కార్మిక హక్కుల కోసం, కార్మిక వర్గ రాజ్యం కోసం, సోషలిస్టు వ్యవస్థ కోసం పని చేశారని వివరించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తుంటే దాని గురించి మాట్లాడకపోవడం దారుణమన్నారు. మోడీకి తొత్తులుగా రాష్ట్ర పాలకులు మారారని విమర్శించారు. ఇటువంటి పరిస్థితిలో పర్స సత్యనారాయణ స్ఫూర్తితో కార్మిక వర్గ హక్కుల కోసం, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు ఐక్యంగా కదలాలని కోరారు. సిఐటియు పూర్వ నాయకులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని కార్మికుల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి పర్సా సత్యన్నారాయణ అని కొనియాడారు. సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సూర్యనారాయణ, యుఎస్ రవికుమార్, వి.రాములు, ఎం.రమణ, ఎ.గౌరినాయుడు, బి.సుధారాణి కార్మికులు పాల్గొన్నారు.

బీరుట్ శివార్లలో, దక్షిణ, ఉత్తర లెబనాన్‌లో
కొనసాగుతున్న ఆర్మీ దాడులు

- సెంట్రల్ గాజాను ఖాళీ చేయాలని ఆదేశాలు
- అక్కడి దాడుల్లో 9మంది మృతి

బీరుట్, గాజా : లెబనాన్ దక్షిణ సరిహద్దు ప్రాంతంలో ఇజ్రాయిల్ బలగాలతో తమ ఫైటర్లు పోరు సల్పుతున్నారని హిజ్బుల్లా శనివారం తెలిపింది. లెబనాన్ సరిహద్దుకు 45కిలోమీటర్ల దూరంలో ఉత్తర ప్రాంత నగరమైన హైఫాకు సమీపంలో గల ఇజ్రాయిల్ వైమానిక స్థావరంపై శనివారం మధ్యాహ్నం ఫాది-1 రాకెట్లతో దాడి జరిపినట్లు హిజ్బుల్లా వెల్లడించింది. కాగా ఒక మసీదులో హిజ్బుల్లా తీవ్రవాదులను బందీగా చేసినట్లు ఇజ్రాయిల్ మిలటరీ వెల్లడించింది. బీరుట్ శివార్లలో, ఉత్తర ప్రాంతంలో లక్ష్యాలపై 12సార్లు ఇజ్రాయిల్ విరుచుకుపడింది.

మొట్టమొదటిసారిగా ఉత్తర లెబనాన్‌లోని పాలస్తీనా శరణార్థ శిబిరంపై దాడి చేసింది. ఉత్తర ప్రాంతంలో మారుమూల నగరమైన ట్రిపోలికి సమీపంలో బెడవి శరణార్థ శిబిరంపై దాడి చేసి హమాస్ మిలటరీ అధికారి కుటుంబాన్ని మట్టుబెట్టారు. దక్షిణ లెబనాన్‌లో హిజ్బుల్లా మౌలిక సౌకర్యాలను ధ్వంసం చేశామని మిలటరీ ఒక ప్రకటనలో తెలిపింది. క్షిపణులను, లాంచ్‌పాడ్‌లను, వాచ్‌టవర్లను, ఆయుధ నిల్వల కేంద్రాలను విధ్వంసం చేశామని వెల్లడించింది. ఇజ్రాయిల్ సరిహద్దు వద్దకు వచ్చేందుకు హిజ్బుల్లా ఉపయోగించే సొరంగాన్ని కూడా పూర్తిగా కూలగొట్టినట్లు తెలిపింది.

గాజా దాడుల్లో 9మంది మృతి

సెంట్రల్ గాజా, ఉత్తర గాజా ప్రాంతాల్లో ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో 9మంది మరణించారని పాలస్తీనా మెడికల్ అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు పిల్లలు వున్నారు. ఉత్తర ప్రాంత పట్టణమైన బీట్ హనూన్‌లో జరిగిన దాడిలో ఇద్దరు చిన్నారులతోసహా ఐదుగురు మరణించగా, నుసృత్ శరణార్థ శిబిరంలోని ఒక ఇంటిపై జరిగిన దాడిలో మరో నలుగురు మరణించారు.



సెంట్రల్ గాజాను ఖాళీ చేయాలి మరోసారి ఇజ్రాయిల్ ఆర్మీ ఆదేశాలు

సెంట్రల్ గాజాను వీడి వెళ్ళాల్సిందిగా అక్కడి ప్రజలకు ఇజ్రాయిల్ ఆర్మీ హెచ్చరికలు జారీ చేసింది. ఆ ఏరియాలో హమాస్ ఫైటర్లపై మరింత పెద్ద ఎత్తున దాడులకు దిగడానికి సన్నద్ధమవుతున్నామని వెల్లడించింది. ఇటీవలి వారాల్లో ప్రధానంగా లెబనాన్‌లో హిజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుపుతున్న ఆర్మీ, ఒక్కసారిగా ఇలా గాజాలో ప్రజలకు హెచ్చరికలు చేసింది. తాము దాడి చేసే ప్రాంతాల మ్యాప్‌లను కూడా ఆ హెచ్చరికలతో జత చేసింది. దీంతో సెంట్రల్ గాజాలోని నెత్‌జరీమ్ కారిడార్‌కు సమీపంలో నివసించే పాలస్తీనియన్లు అక్కడ నుండి తరలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకసారి దాడి చేసి ఇతర ప్రాంతాలకు మిలటరీ వెళ్ళిపోయినా మళ్లీ వెనక్కి వచ్చి మరోసారి దాడులకు దిగుతోంది. ఇలా ఇప్పటికి ఏడాది కాలంగా బీభత్సంగా దాడులకు దిగుతుండడంతో గాజాలో ప్రధాన ప్రాంతాలన్నీ ధ్వంసమై పోయాయి. దాదాపు 24లక్షల మంది ప్రజలు నిర్వాసితులయ్యారు. 41,825మంది మరణించారు. వీరిలో ఎక్కువమంది మహిళలు, పిల్లలే వున్నారు.

ఎక్కడివారక్కడే వుండండి

దక్షిణ లెబనాన్‌లో శాంతి పరిరక్షకులు ఎక్కడి వారక్కడే వుండాల్సిందిగా ఐక్యరాజ్య సమితి ఆదేశాలు జారీ చేసింది. దక్షిణ లెబనాన్‌లోకి చొచ్చుకుని పోయి భూతల దాడులకు ఉధృతంగా దిగుతున్నందున ఇతర ప్రాంతాలకు తరలిపోవాల్సిందిగా ఇజ్రాయిల్ గత నెల 30న ఆదేశించిందని, కానీ తాము ఇక్కడే వున్నామని లెబనాన్‌లో ఐక్యరాజ్య సమితి తాత్కాలిక బలగాలు (యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్) తెలిపాయి. ఒకవేళ తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే అందుకు కూడా పూర్తి సన్నద్ధంగా వున్నామని తెలిపింది.

గత నెల 23 నుండి లెబనాన్‌లో హిజ్బుల్లా స్థావరాలపై ఉధృతంగా దాడులు జరుపుతూ ఇప్పటికి 1400మందికి పైగా హతమార్చింది. దీంతో వందలు వేల సంఖ్యలో ప్రజలు తమ ఇళ్లను వీడి సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ వెళ్లిపోయారు. ఇప్పటివరకు 12లక్షలమంది నిర్వాసితులైనట్లు అంచనా. రెండు వారాల్లో దాదాపు 3,75వేల మంది లెబనాన్ నుండి సిరియాలోకి పారిపోయారు.

జమ్మూకాశ్మీర్‌లో బీజేపీ రాజకీయం

- ఐదుగురిని నామినేట్ చేసి అసెంబ్లీని చేజిక్కించుకునేందుకు యత్నం
- వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష పార్టీలు
- ఢిల్లీలోనూ అదే తీరున పోయిన పరువు
- సుప్రీంకోర్టు జోక్యంతో ఆప్‌కు ఢిల్లీ మేయర్ పదవి



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

జమ్మూ కాశ్మీర్‌లో శాసనసభకు ఐదుగురు సభ్యులను నామినేట్ చేసేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జీ)కు అధికారం ఇచ్చి శాసన సవరణలను దుర్వినియోగం చేసి, ప్రజల తీర్పును తారుమారు చేసేందుకు బీజేపీ కుయుక్తులు ప్రదర్శిస్తోంది. పదేండ్ల తరువాత జరిగే ఎన్నికల్లో హంగ్ అసెంబ్లీ ఏర్పడే అవకాశం ఉందన్న ఊహాగానాల నేపథ్యంలో ఐదుగురు సభ్యులను నామినేట్ చేసేందుకు ఎల్‌జీ ముందుకు వచ్చారు. వారికి అసెంబ్లీలో ఓటు హక్కు కల్పించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2019 ప్రకారం అసెంబ్లీలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం లేకపోతే ఇద్దరు మహిళలను నామినేట్ చేయడానికి లెఫ్టినెంట్ గవర్నర్‌కు అధికారం ఉంటుంది. సాధారణంగా ప్రభుత్వం ఏర్పడిన తరువాత శాసనసభల్లో సభ్యులను నామినేట్ చేస్తుంటారు. వారికి ఓటు హక్కు లేదా ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో పాల్గొనడానికి వీలులేదు. కానీ, జమ్మూ కాశ్మీర్ శాసనసభను పుదుచ్చేరి తరహాలో తీర్చిదిద్దామని, నామినేటెడ్ అభ్యర్థులకు కూడా ఓటు హక్కు ఉంటుందని కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ, వాదనలకు తెరలేపింది. 90 మంది సభ్యుల జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో పూర్తి మెజారిటీకి 46 మంది సభ్యుల మద్దతు అవసరం. నామినేటెడ్ సభ్యులు కలిపితే సంఖ్య 48కి పెరుగుతుంది. ఈ క్రమంలోనే హంగ్ అసెంబ్లీ ఏర్పడితే అధికార దుర్వినియోగానికి పాల్పడి బీజేపీ అసెంబ్లీని చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. జమాతే ఇస్లామీ స్వతంత్రులు, ఇంజనీర్ రషీద్ పార్టీకి చెందిన వారికి కేంద్ర ప్రభుత్వం సౌకర్యాలు కల్పించి, వారిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, సీపీఐ(ఎం), పీడీపీలు ప్రభుత్వ ఏర్పాటుకు ముందు ఐదుగురు సభ్యులను నామినేట్ చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని విమర్శించారు.

ఢిల్లీ మున్సిపల్ మేయర్ ఎన్నికలోనూ ఇదే తరహా..

2023లో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మెన్ ఎన్నిక విషయంలోనూ లెఫ్టినెంట్ గర్నవర్ వీకే సక్సేనా ద్వారా బీజేపీ ఇదే రకమైన కుట్రలకు పూనుకుంది. పది మంది మున్సిపల్ కౌన్సిలర్లను నామినేట్ చేసి కార్పొరేషన్ చైర్మెన్ పదవిని చేజిక్కించుకోవడానికి ప్రయత్నించింది. అయితే అప్పుడు ఆప్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం జోక్యంతో కమలానికి ఎదురుదెబ్బ తగిలింది. నామినేట్ చేసే కౌన్సిలర్లకు ఓటు హక్కు లేకుండా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయినా ఆ పార్టీకి బుద్ధి రాలేదు. మళ్లీ అదే తరహాను జమ్మూకాశ్మీర్‌లో ఉపయోగించేందుకు ప్రయత్నిస్తోంది.

పాలస్తీనా ప్రజలకు
ఎస్‌ఎఫ్‌ఐ సంఘీభావం

- లండన్ ప్రదర్శనలో యూకే కమిటీ భాగస్వామ్యం



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా లండన్ ప్రదర్శనలో ఎస్ఎఫ్ఐ యూకే కమిటీ భాగస్వామ్యం అయింది. శనివారం వివిధ ప్రగతిశీల సమూహాలు లండన్‌లో జరిగిన నేషనల్ మార్చ్ ఫర్ పాలస్తీనాలో భాగస్వామ్యం అయ్యాయి. రస్సెల్ స్క్వేర్‌కు వెళ్లే వీధులు ప్రతిఘటనలతో దద్దరిల్లాయి. పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిధులు సేకరించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్ నిండిపోయాయి. జాతీయ విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, అనేక కార్మికుల సంఘాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా - యునైటెడ్ కింగ్‌డమ్ (ఎస్ఎఫ్ఐ-యూకే) కూడా ఇందులో భాగస్వామ్యమయింది. స్కాటిష్ పాలస్తీనా సాలిడారిటీ క్యాంపెయిన్‌తో సహా అనేక సోదర సంఘాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై మారణహోమం తీవ్రతరమై ఏడాది అవుతోందని, అప్పటి నుంచి అంతర్జాతీయ చట్టాలు, మానవతా పరిస్థితులను పూర్తిగా విస్మరించడంతో ఇజ్రాయిల్ రాజ్య హింస విస్తరిస్తోందనిరా విమర్శించారు. విస్తరణవాద స్వభావాన్ని సంతరించుకున్న ఈ దాడులను ఎస్ఎఫ్ఐ ఖండిస్తోందన్నారు. పాలస్తీనాలో న్యాయం కోసం పోరాటానికి అవిశ్రాంతంగా, అలుపెరగని పోరాటం అవసరమని అన్నారు. ఇతర ప్రగతిశీల వ్యక్తులు, సంఘాలు సంఘీభావంతో పాలస్తీనా మద్ధతుగా చేరాలని కోరారు.

ఎన్‌సిపి నేత దారుణ హత్య


ముంబై: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అజిత్ పవార్ వర్గానికి చెందిన నాయకుడు సచిన్ కుర్మీ శుక్రవారం రాత్రి ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో హత్యకు గురయ్యారు. ఈ సంఘటన అర్ధరాత్రి 12:30 ప్రాంతంలో జరిగింది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన సచిన్‌ను సమీపంలోని జెజె ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరీక్షించిన తర్వాత కుర్మీ చనిపోయినట్లు ప్రకటించారు. పోలీసులు మృతదేహాన్ని తమ కస్టడీలోకి తీసుకుని పోస్టుమార్టం కోసం పంపించామని ముంబై పోలీసులు తెలిపారు. సచిన్ కుర్మీపై ఎవరు దాడి చేశారన్నది ఇంకా స్పష్టంగా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు ఈ దాడిలో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌సిపి (అజిత్ పవార్ వర్గం) నాయకుడు సచిన్ కుర్మీని గత రాత్రి ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు పదునైన ఆయుధంతో హత్య చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నామని అన్నారు. ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో కుర్మీపై పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు ముంబై పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో శాంతిభద్రతలు ఆందోళన కలిగిస్తున్నాయి. దీనిపై ముంబై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఇరాన్ అణు కేంద్రాలపై దాడి చేయండి : ట్రంప్

వాషింగ్టన్ : అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి ఇస్లామిక్ రిపబ్లిక్ చేసిన క్షిపణి బారేజీకి ప్రతిస్పందనగా ఇరాన్ యొక్క అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి చేయాలని ఆయన పేర్కొన్నారు. నార్త్ కరోలినాలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ%Ô% ఇటీవల డెమొక్రాటిక్ అధ్యక్షుడు జో బైడెన్‌ను విలేకరులు అడిగిన ప్రశ్నను ప్రస్తావించారు. ఇరాన్ అణు కేంద్రాలపై దాడులకు మద్దతు ఇస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు "సమాధానం లేదు" అంటూ బైడెన్ అన్నారని తెలిపారు. అదే ప్రశ్న తనను అడిగితే అణు కేంద్రాలపై దాడులు చేసి, తరువాత మిలిగిన వాటి గురించి విచారిద్దామని చెబుతానని పేర్కొన్నారు.

సనాతన ధర్మం కాదు...సమతా మార్గం కావాలి

(పవర్ స్టార్‌కు బహిరంగ లేఖ)



అయ్యా...

ఒక సాధారణ కానిస్టేబుల్ కొడుకుని, చేగువేరా, భగత్‌సింగ్‌లు ఆదర్శం అన్నావ్.

ముఖానికి రంగులు వేసుకుని సినిమాల్లో హీరోగా నటించి లక్షల కోట్లు సొమ్ము ఆర్జించావు.

అది చాలదన్నట్టు ప్రజా సేవచేస్తాను అంటూ రాజకీయ పార్టీ పెట్టి ఊరూరా తిరిగావు.

విప్లవ భావాలు, అభ్యుదయ భావాలు ఉన్నవాడ్ని ,కులం లేదు, మతం లేదు అందరూ సమానమే అంటూ కమ్యూనిస్టులతో నాలుగు అడుగులు వేసావు, ఓడిపోగానే చంద్రబాబును నానా విమర్శలు చేస్తూ బీజేపీ పంచన చేరి మోడీ భజన చేసావు.మళ్ళీ ఎన్నికలు రాగానే అధికార దాహంతో ఉన్న చంద్రబాబుతో కలిసి వెళ్లావు. 21 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచారు.నువ్వు ఉప ముఖ్యమంత్రివి అయ్యావు.

అంతా బాగానే ఉంది.

అయ్యా పవన్ కళ్యాణ్..

నువ్వు ఎప్పుడు ఏం మాట్లాడుతూ ఉన్నావో అర్థం అవుతుందా? ఒక రాజకీయ పార్టీ అధ్యక్ష స్థానంలో.ప్రజలందరూ ఓట్లు వేస్తే 21 మంది ఎమ్మెల్యేలు గెలిచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ సన్యాసిలాగా కాషాయ దుస్తులు ధరించి,పూజలు, దీక్షలు, దేవాలయాల మెట్లు శుభ్రం చేయడం, నీ దేవుళ్ళ దర్శనం కోసం వెళ్తూ మీడియా షూటింగ్‌లు, ఫోటో ఎగ్జిబిషన్‌లు ఏమిటి? నువ్వు సాధారణ భక్తుడు లాగా వెళితే ఎవడూ పట్టించుకోడు, ఎక్కడికి వెళ్తే అక్కడ , ఏ మత విశ్వాస మందిరం చర్చి, మసీదుల వద్దకు వెళ్లి వారికి అనుకూలంగా ఇతర విశ్వాసాల వారిపై రెచ్చగొట్టే ఉపన్యాసం చేయడం నీకే చెల్లుబాటు అయిందా?

పిల్లి పాలు తాగుతూ తనను ఎవరూ చూడటం లేదని అనుకుంటూ ఉంటుందని అంటారు.

ఉప ముఖ్యమంత్రి అవ్వగానే నేనేం చేసినా ఏం మాట్లాడినా ఫర్వాలేదు, అనే గర్వంగా ఫీల్ అవుతూ ఉన్నావా?

గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ తప్పుడు పను లు చేసినట్టు, ప్రజా వ్యతిరేక పాలన చేశారంటూ ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత నువ్వు మాత్రం చేస్తున్న పని ఏమిటి?

ఇస్లాం, క్రైస్తవ విశ్వాసులు హిందూ దేవాలయంలోకి వెళ్ళడానికి ఆ దేవుడుపై విశ్వాసం ఉన్నట్టు డిక్లరేషన్ ఇవ్వాలా?

ఒక మతాన్ని మత దైవాన్ని ఆరాధించే వాళ్ళు ఇతర మత దైవ దర్శనం కోసం ఎలాగూ వెళ్ళరు.

నీలాంటి రాజకీయ నాయకులు, దొంగలే ఓట్లు, సీట్లు కోసం వెళుతూ మత రాజకీయాలు చేస్తూ ఉంటారు.

మరి నువ్వు నీలాంటి హిందూ ధర్మం పరిరక్షకులు మసీదు చర్చిలకు వెళితే అప్పుడు కూడా ఆ దేవుణ్ణి విశ్వసిస్తానని డిక్లరేషన్ ఏదైనా ఇచ్చారా?ఆయా సమూహాల సభలకు వెళితే లేదా నెత్తి మీద ఇస్లాం పద్ధతిలో ఉండే టోపి పెట్టుకుని ప్రజల నెత్తిన టోపీలు పెడుతూ ఉంటారా?మతం, దేవుడు వ్యక్తిగతం ఆ దేవుణ్ణి నీ ఇంటి పూజా గదిలోనే ఉంచుకోవాలి, నీ కులాన్ని మతాన్ని నీ ఇంటి గడప లోపల ఉంచుకోవాలి. వాటిఅన్నిటినీ దాటుకుని బయటకు వస్తే అందరూ సమానమే. అన్న విషయం తెలుసా మీకు?మీ ఇంట్లో వయసులో ఉన్న భార్య, ఆడపిల్లల్ని 40 రోజులు దీక్షమాల వేసి శబరిమల అయ్యప్ప దర్శనంకు తీసుకుని వెళ్లే దమ్ము నీకు ఉందా?



మోతుకూరి అరుణకుమార్
9948024789

హిందూ, క్రైస్తవ, ఇస్లాం, బౌద్ధ మతాలకు రెస్పెక్ట్ ఇవ్వడం ఏమిటి ?

మనిషికి రెస్పెక్ట్ ఇవ్వడం నేర్చుకో.

మతం విశ్వాసం మీద ఆధారపడి ఉంటే సైన్స్ వాస్తవం మీద ఆధారపడి నిత్య పరిశోధనలు చేస్తూ ఉంటుంది.

ముందు నువ్వు రాజకీయ పార్టీ అధ్యక్షుడువి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నావు.

ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి కదా!

సనాతన ధర్మాన్ని కాపాడటానికి నువ్వు ఎవడివి, దానికి ప్రత్యేకంగా బాబాలు, స్వాములు, పీఠాధిపతులు ఉన్నారు. లేదా పాస్టర్లు, ముల్లాలు లేదా మత పెద్దలు ఉన్నారు.వాళ్ల చూసుకుంటారు.ప్రజాపాలనలో మత పరమైన జోక్యం ఉండకూడదు. అలాగే మత పరమైన అంశాల్లో రాజకీయ జోక్యం ఉండకూడదు.

రాజ్య పాలకుడువు గా నువ్వు చేయవలసిన పని నువు చెయ్. ధర్మో రక్షతి రక్షిత్త అని అంటారు కదా .లేదంటే కాషాయ గోచి కట్టుకుని, ఒక గుళ్లో పూజారిగా వెళ్ళు కోట్లు డబ్బులు వస్తాయి. పీఠాధిపతి గా అవతారం ఎత్తు.

నువ్వు చెప్పే పురాణ కథలు, పిట్ట కథలు, రామాయణ,భారత, భగవద్గీత చదువుతూ

జై శ్రీరాం అంటూ ఉండాలా?

సనాతన ధర్మం ప్రకారం.

ప్రతి ఒక్కడు తన భార్యల్ని అనుమానించి అడవికి పంపించి వేయాలా? అగ్నిపరీక్ష పెట్టాలా?

వెంకన్న స్వామి లాగా ఇద్దర్నీ పెళ్లి చేసుకోవాలా? భార్యలు అణిగిమణిగి ఉండాలా, విష్ణుమూర్తి కాళ్లను భార్య లక్ష్మీదేవి ఒత్తుతూ ఉన్నట్టే నేటి ఆడవాళ్లు వంటగదికి పరిమితమవ్వాలా?

బ్రహ్మ అనే దేవుడు ఎలా అయితే తన స్వంత కూతురు సరస్వతి దేవత అందాన్ని చూసి మోహించి భార్యగా చేసుకున్నట్టుగా నేడు ప్రతి తండ్రి తన కుమార్తెలను మోహించి పెళ్లి చేసుకోవాలా? సీత ,సావిత్రి, అనసూయ, అరుంధతి లాగా అణిగిమణిగి ఉండాలా?

విద్య లేకుండా ఓటు హక్కు లేకుండా ఇంటికే పరిమితం చేయాలా?

భర్తలు మరణిస్తే భార్యల్ని కూడా చితిమీద పెట్టి కాల్చినట్టే సతీసహగమనం పాటించాలా?

లేదంటే అల్లా చెప్పాడని మా ఆడవారికి నల్ల ముసుగులు వేసి పరాయి మగాడు కన్ను పడకుండా ఉంచాలా?

పెళ్ళానికి తలాక్ చెప్పి మరో పెళ్లికి సిద్ధం కావాలా?

ఇదేకదా సనాతన ధర్మం అంటే?

అలాగే సమాజంలో నాటుకుని ఉన్న మూఢ నమ్మకాల్ని ప్రశ్నిస్తూ, రచనలు చేసే మేధావులు, రచయితలు, జర్నలిస్టులు, నాస్తికులు అయిన నరేంద్ర దబోల్కర్, గోవిందాపన్సారే, కల్బుర్గి, గౌరీ లంకేశ్ లను దారుణంగా హత్యలు చేసినపుడు మీరు ఏమైన ప్రశ్నించారా, వారి కుటుంబాలకు అండగా నిలిచారా?సినీ నటులు ప్రకాష్ రాజ్ గారి మేనత్త గౌరీ లంకేశ్ హత్య జరిగితే సాటి సినీ రంగ మిత్రునిగా మీరు వెళ్లి అండగా నిలిచారా?పేదల కోసం పాటుపడుతూ సాహిత్యం వ్రాసే మేధావులు ప్రొఫెసర్ సాయి బాబా , వరవరరావు, స్టాన్ స్వామి, లేదా జర్నలిస్టులపై అక్రమ కేసులు జైళ్లు, నిర్బంధాలు విధించినపుడు ఎప్పుడైనా మీ గొంతెత్తారా?

సనాతన ధర్మం ఒక వైరస్ లాంటిది అని ఒక సాహిత్య పుస్తకావిష్కరణ సభలో తమిళనాడు రాష్ట్ర మంత్రి , నీలాంటి ఒక సినిమా హీరో అయిన ఉదయనిధి మాట్లాడిన మాటల్ని వక్రీకరించి అతన్ని తల నరికిన వారికి వంద కోట్లు డబ్బులిస్తాం అని ఒక కాషాయ సన్యాసి అన్నటు వంటి వ్యాఖ్యలు చేస్తే మీ స్పందన ఏమిటో చెప్పారా?

కోవిడ్ రోజుల్లో రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఏడాదికి పైగా ఉద్యమం చేసినపుడు ఒక్కసారైనా వారికి మద్దతుగా నిలిచారా?ప్రభుత్వరంగ సంస్థలు కార్పొరేట్ పరం చేస్తున్నపుడు, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ఉంటే మీ వంతు బాధ్యతగా మీరేం చేశారు?

మహిళపై అత్యాచారాలు హత్యలు జరిగితే ఒక్కసారైనా మీ గొంతు విప్పారా?

కృష్ణా గోదావరి బేసిన్ లో ఉన్న ఆయిల్ నిక్షేపాలు అంబానీ, అదానీ కి దారాదత్తం చేస్తూ ఉంటే చూస్తూ కూర్చున్నారా?

లేదంటే నిత్యావసర సరుకులు, ఉల్లిపాయలు ధరలు నియంత్రణలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా మీ బాధ్యత ఏమిటి?

ఇవన్నీ కాకుండా దేవుడు లడ్డూలో కల్తీ జరిగింది అని నానా యాగి చేశారు.

ప్రాయశ్చిత్తం దీక్ష అంటూ ప్రజల్ని, సమాజాన్ని తప్పుతోవ పట్టిస్తారా?

ఇవన్నీ నాకెందుకు నా మతం, నా కులం నా దేవుడు అంటూ ప్రజల్ని రెచ్చగొడుతు ఉంటారా?

మీరు నటించే సినిమాలు కేవలం నీ మతం వాళ్లే, నీ కులం వాళ్లే డబ్బులు ఖర్చు పెట్టి మరీ తల నొప్పి తెచ్చుకుంటూ ఉన్నారా?

మీరు కేవలం మీ కులం మీ మతం వాళ్ల ఓట్లు వేస్తేనే గెలిపించారా?

ఇంత పెద్ద విశ్వంలో ఒక నీటిబొట్టు లాంటి వాళ్లం. ఇంతకూ మీ దేవుడు మీ సనాతన ధర్మం, మిమ్మల్ని సృష్టించిన దేవుడా లేక మీరు సృష్టించిన దేవుడా?

అందుకేనేమో 'మతములన్నియు మాసిపోవును జ్ఞానమొక్కటి నిలచి ఉండును' అని గురజాడ వారు ఎప్పుడో అన్నారు.

దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో చెత్త సేకరణ, విభజన,జరిగినప్పటికీ పునఃశుద్ధి చేయించడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తుంది.మరోవైపు పారిశుధ్య కార్మికుల మురికి బతుకుల్లో ఆర్థిక పరిస్థితి మారడం లేదు. తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాల వారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వానంగా ఉన్నాయి. "స్వచ్ఛభారత్" కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాలలోని చెత్తను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల మురికి బతుకల్లో వెలుగులు రాలేదు.

'స్వచ్ఛభారత్'- సఫాయి కార్మికులు

'దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజా శ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణప్రదం' అని వందేండ్ల క్రితమే గాంధీ పిలుపునిచ్చారు. అంతేకాదు ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధవహించాలని నొక్కిచెప్పారు. మన దేశ ప్రజానీకం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటానికి పారిశుధ్య (సఫాయి)కార్మికులు కోడికూత పొద్దున్నే నిద్ర లేచి చెత్త చెదారం, అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధమయమైన కాలనీలను శుభ్రపరిస్తేనే కదా!. ఉదయానికల్లా అందమైన రోడ్లులు, వాడలు కూడళ్ళ పరిశుభ్రంగా కలకలలాడుతాయి. అలాంటి వారి సేవలు అనన్య సామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పు రావడం లేదు. ప్రజారోగ్యం బాగుండాలంటే ఇళ్లు వాకిళ్లతో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాలు పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుంది. స్వతంత్ర భారతంలో 1981నాటికి ఒక్కశాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉండేవి.1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు.1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి అది కాస్త పారిశుధ్య వసతులు ఉన్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7శాతానికి చేరింది. ఈ నత్తనడక ప్రగతి వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న, "స్వచ్ఛ భారత్"కు శ్రీకారం చుట్టారు. కానీ అది ఆశించిన ఫలితాలు సాధించలేదు. కారణం, సరిపోని నిధులు, కొరవడిన పర్యవేక్షణ, చిత్తశుద్ధి లోపం. పారిశుధ్య పనులు, మరుగు దొడ్ల నిర్మాణాల వాడకంలో ప్రజల్లో కొంతమేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మల విసర్జన సమస్యలు తీరనే లేదు. "స్వచ్ఛభారత్" కింద నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయి సంఘం ఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాలలో టాయిలెట్ల వాడకం తగ్గుతుందని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం కమిటీ నిరుడు పేర్కొంది.



మేకిరి దామోదర్
9573666650



దీన్నిబట్టి చూస్తే స్వచ్ఛభారత్ లక్ష్యాలు ఇంకా సంపూర్ణంగా సాధించలేదనేది వాస్తవం. కానీ మన ప్రధాని "అక్టోబర్2 గాంధీ జయంతి" రోజు స్వచ్ఛభారత్ కు పదేళ్ళ పూర్తయిన సందర్భంగా ఈ ఉద్యమం విజయవంతమైందని పాఠశాలలో పిల్లలతోపాటు చీపురు పట్టి ఊడుస్తూ ప్రచారం చేశారు.కానీ పరిశుభ్రతలో కీలక భూమిక పోషించిన సఫాయి కార్మికుల మురికి జీవితాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో , పట్టణాల్లో పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరుస్తున్నారు. ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యే చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు పదిహేను వేల ఎకరాల్లో విస్తరించిన 2411డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో చెత్త సేకరణ, విభజన,జరిగినప్పటికీ పున:శుద్ధి చేయించడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తుంది.మరోవైపు పారిశుధ్య కార్మికుల మురికి బతుకుల్లో ఆర్థిక పరిస్థితి మారడం లేదు. తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాల వారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వానంగా ఉన్నాయి. "స్వచ్ఛభారత్" కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాలలోని చెత్తను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల మురికి బతుకల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో, మహానగరాల్లో పారిశుధ్య మురికి పనులు చేస్తున్న కార్మికులు ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ వర్గాల వారే 92 శాతానికి పైగా ఉన్నారు. మురుగు నీరు కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే సఫాయి కార్మికులు అధిక భాగం వారే ఉన్నారు. భారత్‌లోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వ సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది.

దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు (యూటీ) నుంచి 3వేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న 38వేల మంది కార్మికుల్లో 91.9 శాతంమంది ఎస్సీ , ఎస్టీ, ఓబీసీల నుంచే ఉన్నారు. వీరిలో ఎస్సీ వర్గం నుంచి అధికంగా 68.9శాతంమంది ఉండగా, 14.7 శాతం మంది ఓబీసీలు, 8.3 శాతం మంది ఎస్టీలు ఉన్నారు. 8శాతం మంది జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు.దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377 మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం సమాచారాన్ని వెల్లడించింది. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల మురికి బతుకులను ప్రజా పాలనలో కూడా మార్చలేకపోతున్నారు. కానీ "స్వచ్ఛ భారత్" పేరుతో ప్రచారం పొందడం కోసం సఫాయి కార్మికుల కాళ్ల కడిగి ఆ నీళ్లని తలపై చల్లు కోవడం పాలకులు మానవీయతకు నిదర్శనం. వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పారిశుధ్య కార్మికుల చేసే పనుల్లో ఎన్నో నూతన యంత్రాలను ప్రవేశింపజేసి వారికి ప్రమాదాల బారిన పడకుండా చూడాలి. పాలకులు వారి వేతనాలు పెంచి ఆ వృత్తి పట్ల గౌరవం, భరోసా, భద్రత కల్పించి వారి బతుకుల్లో వెలుగు నింపాలి. సఫాయి కార్మికులు యాచకులు కాదు.వారి వెల కట్టలేని శ్రమశక్తిని గుర్తించి న్యాయం చేయాలి.

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయంపై ఆధారపడే జానాభా శాతం?

1. ఈ క్రింది వాటిని సరిగా జతపర్చుము (2016-17 ప్రకారం).

1. నికరసాగు విస్తీర్ణం — ఎ.5.42%
2. బంజరు భూములు — బి.2.67%
3. శాశ్వత గడ్డి భూములు — సి.7.60%
4. వ్యవసాయేతర ప్రయోజనాలకు అట్టిపెట్టిన భూములు — డి.42.59%

1.1-ఎ,2-బి,3-సి,4-డి　2.1-డి,2-ఎ,3-బి,4-సి
3.1-సి,2-డి,3-ఎ,4-బి　4.1-బి,2-సి,3-డి,4-ఎ

2. ఈ క్రింది వాటిని సరిగా జతపర్చుము.

1. అటవీ విస్తీర్ణం — ఎ.24.07%
2. ప్రస్తుత బీడు భూములు — బి.5.97%
3. ఇతర బీడు భూలులు — సి.1.62%
4. సాగుకు పనికి వచ్చే వ్యర్థ భూములు — డి.9.06%

1.1-ఎ,2-డి,3-బి,4-సి　2.1-డి,2-సి,3-బి,4-ఎ
3.1-డి,2-బి,3-సి,4-ఎ　4.1-బి,2-ఎ,3-డి,4-సి

3. తెలంగాణలో సాధారణ వర్షపాతం ఎంత (2017-18)?
1.903.5 మి.మీ　2. 904.5 మి.మీ
3.906.6 మి.మీ　4. 906.7 మి.మీ

4. 2016-17లో నైరుతి నమోదయింది రుతుపవనాలవల్ల వర్షపాతం ఎంత నమోదయింది?
1.611.2 మి.మీ　2. 755.2 మి.మీ
3. 905.3 మి.మీ　4. 912 మి.మీ

5. 2010-11 నాటికి తెలంగాణ రాష్ట్రంలో సగటు భూకమతం పరిమాణం ఎంత?
1. 1.30 హెక్టార్లు　2. 1.15 హెక్టార్లు
3. 1.12 హెక్టార్లు　4. 1.11 హెక్టార్లు

6. కమతాల సంఖ్య 2005-06లో 48.28 లక్షలు ఉండగా 2010-11 నాటికి ఎన్ని లక్షలకు పెరిగింది?
1. 54.55 లక్షలు　2. 55.54 లక్షలు
3. 55.59 లక్షలు　4. 57.56 లక్షలు

7. తెలంగాణలో సన్న కమతాలు ఎంత శాతం ఉన్నాయి?
1. 60%　2. 62%
3. 80%　4. 89%

8. ఈ క్రిందివాటిని సరిగా జతపర్చుము.

1. చిన్న కమతాలు — ఎ. 23.9%
2. దిగువ మధ్య కమతాలు — బి. 10.8%
3. మధ్య కమతాలు — సి. 3%
4. భారీ కమతాలు — డి. 0.3%

1.1-ఎ,2-బి,3-సి,4-డి　2.1-డి,2-బి,3-సి,4-ఎ
3.1-సి,2-డి,3-బి,4-ఎ　4.1-బి,2-సి,3-డి,4-ఎ

9. 2017-18లో ప్రస్తుత ధరలవద్ద (ముందస్తు అంచనాల ప్రకారం) భారత ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ యొక్క భాగం?
1) 4.37%　2) 4.11%
3) 4.06%　4) 4.28%

10. 2005-06లో రాష్ట్రంలో సగటు భూకమతం 1.30 హెక్టార్లుండగా 2010-11 నాటికి ఎంతకి పడిపోయింది?
1) 1.9　2) 1.12
3) 1.45　4) 1.0

11. తెలంగాణ రాష్ట్రంలో నైరుతి ఋతుపవనాల వల్ల నమోదయ్యే సాధారణ వర్షపాతం (మి.మీ.) ఎంత?
1) 713.5 మి.మీ　2) 600 మి.మీ
3) 500 మి.మీ　4) 800 మి.మీ

12. 2016-17 వార్షిక రుణ ప్రణాళికలో పంట రుణాలకు ఎంత శాతం కేటాయించారు?
1) 32%　2) 10%
3) 20%　4) 40%

13. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయంపై ఆధారపడే జానాభా శాతం?
1) 55.49%　2) 56%
3)57.28%　4) 56.17%

14. 2017-18 సంవత్సరంలో రంగాలవారీగా జిఎస్‌విఎ స్థూల విలువ చేర్పులో ప్రస్తుత ధరల ప్రకారం తృతీయ రంగం వాటా?
1)65.4%　2)62.4%
3)54.4%　4) 67.4%

15. 2017-18 సంవత్సరంలోలో జిఎస్‌విఎ స్థూల విలువ చేర్పులో స్థిరధరల ప్రకారం వ్యవసాయ అనుబంధ రంగాల వాటా?
1) 14.8%　2) 12.8%
3)13.8%　4) 12.8%

16. జతపర్చుము :

1) ఉత్తర తెలంగాణ వ్యవసాయ వాతావరణ మండలం — ఎ) పాలెం
2) దక్షిణ తెలంగాణ వ్యవసాయ వాతావరణ మండలం — బి) పొలస
3) మధ్య తెలంగాణ వ్యవసాయ వాతావరణ మండలం — సి) చింతపల్లి
4) ఎక్కువ ఎత్తులో వ్యవసాయ వాతావరణ మండలం — డి) వరంగల్

1) 1-బి,2-డి,3-ఎ,4-సి　2) 1-బి,2-ఎ,3-డి,4-సి
3) 1-బి,2-సి,3-డి,4-ఎ　4) 1-బి,2-ఎ,3-సి,4-డి

17. తెలంగాణలో కమతాల సంఖ్య
1) 55.62 లక్షలు　2) 55.54 లక్షలు
3) 55.64 లక్షలు　4) 55.58 లక్షలు

18. సన్న కమతాలు, చిన్న కమతాలు కలిపి మొత్తంగా ఎంతశాతం కలవు?
1)86%　2) 88%
3)80%　4) 84%

19. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పంటల సాంద్రత గల జిల్లా ఏది?
1) కామారెడ్డి　2) కరీంనగర్
3) నిర్మల్　4) నిజామాబాద్

20. తెలంగాణ రాష్ట్రంలో అత్యల్ప పంటల సాంద్రత గల జిల్లా ఏది?
1) పెద్దపల్లి　2) ఆదిలాబాద్
3) కొమురం భీం ఆసిఫాబాద్　4) జగిత్యాల

21. రబీ కాలం ప్రధానంగా వేసే పంట ఏది?
1) ప్రత్తి　2) వరి
3) గోధుమ　4) మొక్క జొన్న

22. సెంట్రల్ రైస్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్ ఎక్కడ కలదు?
1) కోల్‌కత్తా　2) భోపాల్
3) ముంబాయి　4) కటక్

23. మొక్కజొన్న ప్రధానంగా పండించే జిల్లాలు ఏవి?
1) కరీంనగర్, పెద్దపల్లి　2) నిజామాబాద్, కామారెడ్డి
3) మహబూబ్‌నగర్, గద్వాల　4) పైవన్నీ

24. వరిసాగు విస్తీర్ణంలోనూ, ఉత్పత్తిలోనూ అగ్రస్థానంలో ఉన్న జిల్లా?
1) నల్గొండ　2) సూర్యాపేట
3) పెద్దపల్లి　4) నిజామాబాద్



25. ఈ క్రింది వాటిలో గోధుమను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న జిల్లా ఏది?
1) ఆదిలాబాద్　2) నిజామాబాద్
3) మెదక్　4) ఖమ్మం

26. జొన్న అధిక విస్తీర్ణంలో సాగుచేయబడుతున్న జిల్లా ఏది?
1) మహబూబ్‌నగర్　2) ఆదిలాబాద్
3) కరీంనగర్　4) మెదక్

27. పెసర అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న జిల్లా ఏది?
1) సూర్యాపేట　2) మెదక్
3) నల్గొండ　4) సంగారెడ్డి

28. సోయాబీన్ ఉత్పాదకతలో ప్రథమ స్థానంలో ఉన్న జిల్లా ఏది?
1) నిజామాబాద్　2) కామారెడ్డి
3) సంగారెడ్డి　4) మెదక్

29. మినుముల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న జిల్లా ఏది?
1) మెదక్　2) సిద్ధిపేట
3) సంగారెడ్డి　4) నల్గొండ

30. శనగల ఉత్పత్తి మరియు ఉత్పాదకతలో ప్రథమ స్థానంలో ఉన్న జిల్లా ఏది?
1) నిజామాబాద్　2) కామారెడ్డి
3) సంగారెడ్డి　4) మెదక్

31. నూనె గింజల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న జిల్లా ఏది?
1) వనపర్తి　2) నాగర్ కర్నూల్
3) జోగులాంబ గద్వాల్　4) మహబూబ్‌నగర్

32. ప్రత్తి ఉత్పత్తి మరియు విస్తీర్ణంలోను అగ్రస్థానంలో ఉన్న జిల్లా ఏది?
1) నిర్మల్　2) మహబూబాబాద్
3) ఆదిలాబాద్　4) వరంగల్

33. మిరప ఉత్పత్తిలోనూ, విస్తీర్ణంలోనూ అగ్రస్థానంలో ఉన్న జిల్లా?
1) మహబూబాబాద్　2) ఖమ్మం
3) వరంగల్　4) భద్రాద్రి కొత్తగూడెం

34. ద్రాక్షను అత్యధికంగా పండించే జిల్లలు ఏవి?
1) రంగారెడ్డి　2) మహబూబ్‌నగర్
3) పై రెండు　4) ఏదీకాదు

35. ఏ జిల్లాలో జామను అధికంగా పండిస్తున్నారు?
1) వనపర్తి　2) మహబూబ్‌నగర్
3) జోగులాంబ గద్వాల్　4) రంగారెడ్డి

36. టమాట ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం ఎన్నవ స్థానంలో కలదు?
1)4　2) 3
3) 2　4) 1

37. జీడిపప్పు అధికంగా సాగుచేస్తున్న జిల్లా ఏది?
1) భద్రాద్రి కొత్తగూడెం　2) వరంగల్ రూరల్
3) ఖమ్మం　4) మహబూబాబాద్

38. దేశంలో పసుపు అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం?
1) గుజరాత్　2) ఆంధ్రప్రదేశ్
3) మహారాష్ట్ర　4) తెలంగాణ

39. ఉల్లి విస్తీర్ణంలో అగ్రస్థానంలో ఉన్న జిల్లా ఏది?
1) వనపర్తి　2) జోగులాంబ గద్వాల్
3) మెదక్　4) మహబూబాబాద్

40. అరటిని ఎక్కువగా పండించే జిల్లాలు?
1) ఖమ్మం　2) మెదక్
3) నిజామాబాద్　4) పైవన్నీ

41. 2012 పశుగణన ప్రకారం దేశంలో పశువుల జనాభాలో తెలంగాణ రాష్ట్రం ఎన్నవ స్థానంలో కలదు?
1) 12　2) 10
3) 14　4) 16

42. దేశంలో గొర్రెల జనాభాలో తెలంగాణ రాష్ట్రం ఎన్నవ స్థానంలో కలదు?
1)4　2) 3
3)2　4) 1

43. ఈ కింది వాటిలో సరైన దానిని గుర్తించండి:

ఎ. 2016-17 వార్షిక ఋుణ ప్రణాళికలో వ్యవసాయ అనుబంధ రంగాలకు 3% కేటాయించారు.
బి. 2016-17 వార్షిక ఋుణ ప్రణాళిక కాలానికి అప్రాధాన్యత రంగానికి 33% కేటాయించారు
సి. 2016-17 వార్షిక ఋుణ ప్రణాళిక కాలానికి పంట ఋుణాలు 32% కేటాయించారు.
డి. 2016-17 వార్షిక ఋుణ ప్రణాళికలో వ్యవసాయ ఋుణాలు 10% కేటాయించారు

1) ఎ,బి,సి,డి　2) బి,సి,డి
3) ఎ,సి,డి　4) ఎ,బి,సి

44. 2016-17 నాటికి పంట తీవ్రత ఎంత?
1) 1.25　2) 1.27
3) 1.04　4) 1.35

45. తెలంగాణ రాష్ట్రంకు జాతీయ స్థాయిలో పాల ఉత్పత్తిలో గల స్థానం?
1)13　2) 12
3) 14　4) 15

సమాధానాలు

1.2	2.1	3.3	4.4	5.2
6.2	7.1	8.1	9.1	10.2
11.1	12.1	13.1	14.1	15.1
16.2	17.2	18.1	19.4	20.3
21.3	22.4	23.4	24.1	25.1
26.1	27.3	28.2	29.3	30.1
31.4	32.3	33.1	34.3	35.4
36.1	37.3	38.4	38.2	40.4
41.2	42.3	43.1	44.1	45.1